సమావేశము - II
వాల్యూం - I
నెం. 1

వెల : రూ. 48-50
09 ఫిబ్రవరి, 2024
శుక్రవారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1.	సభా సమక్షంలో పెట్టే పత్రం	...	01
2.	సభా సమక్షంలో ఉంచే పత్రాలు	...	01
3.	గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదన	...	02

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి
		శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
		శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ
		శ్రీ ఎస్. సుజిత్ కుమార్
		శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(రెండవ సమావేశము - మొదటి రోజు)

శుక్రవారం, ఫిబ్రవరి 09, 2024

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

MR.SPEAKER:- I have an announcement.

ANNOUNCEMENT

I have to acquaint the House that on 8th February, 2024, Hon'ble Governor was pleased to address the Members of this House. A true copy of the Address has been laid on the Table of the House.

I have to announce to the House that amendments to the Motion of thanks to the Address by the Governor will be received by the Secretary, Legislature up to 11.00 AM today the 9th February, 2024.

I am to announce to the House that seating arrangements have been made to the Hon'ble Members in the House and the Members are requested to sit at their respective allotted seats.

All the papers are deemed to have been placed/laid on the Table of the House.

PAPER PLACED ON THE TABLE

" A copy of the Report on the 'Decisions of the Business Advisory Committee' taken at its meeting held on 8th February, 2024."

PAPERS LAID ON THE TABLE

" A copy of the 102nd Annual Report & Accounts of the Singareni Collieries Company Limited, for the year, 2022-23, as required under Section 394 of the Companies Act, 2013."

" A copy of the 6th Annual Report & Accounts of the Telangana State Renewable Energy Development Corporation Limited, for the year, 2019-20, as required under Section 394 of the Companies Act, 2013."

" A copy of the 6th Annual Report of the Telangana State Film Development Corporation Limited, for the year, 2022-23, as required under Section 394(2) of the Companies Act, 2013."

MR.SPEAKER:- I request Sri Vemula Veeresham to propose Motion of thanks on the Governor's Address.

SRI VEMULA VEERESHAM:- Speaker Sir, I beg to move :

"That an address be presented to the Governor as follows:

"That the Members of the Telangana Legislative Assembly assembled at this 2nd Session are deeply grateful to the Governor for the Address which she had been pleased to deliver to the Members of the 3rd Legislative Assembly on 8th February, 2024."

MR.SPEAKER:- Motion moved. I request Sri Yennam Srinivas Reddy to second the motion of Thanks on the Governor's Address moved by Sri Vemula Veeresham.

SRI YENNAM SRINIVAS REDDY:- Speaker Sir, I second the motion of thanks on the address by the Governor as proposed by Sri Vemula Veeresham.

Now discussion on Motion of thanks on Governor's Address.

శ్రీ వేముల వీరేశం (నకిరేకల్):- అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అవకాశం నాకు ఇచ్చినందుకు మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి, గౌరవ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, గవర్నర్ గారి ప్రసంగంలోని కాళోజీ గారు అన్నట్లుగా .. అధికారం ఉన్నదని హద్దు, పద్దు లేక అన్యాయ మార్గాల నార్జింపబూనిన అచ్చి వచ్చే రోజులంతమైనాయి చెప్పి....

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

యస్, గతంలో మీ పార్టీలోనే ఉన్నాను, మీరు చేసిన పాపాలన్నింటిని చెబుతాను, మీకు వినే ఓపిక ఉన్నదా అని అడుగుతున్నాను. మనిషిగా చూడలేని మిమ్మల్ని వదిలిపెట్టి ఆదరించే కాంగ్రెస్ పార్టీకి వచ్చాను. అవమానించిన మీ బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆదరించే కాంగ్రెస్ పార్టీకి వచ్చాను. నన్ను గెలకొద్దు, మీరు గెలికించుకోవద్దని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈరోజు కాళోజీ గారి మాటలను ఒకసారి గుర్తుచేస్తూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం ఏర్పడి, ఏర్పడినటువంటి ప్రభుత్వం ఎల్.బి.స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేస్తుండగానే ప్రగతి భవన్ దగ్గర ఉన్న ఇనుప కంచెలు బద్దలై తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పుడు ప్రజలు ఎలాంటి స్వేచ్ఛతో ఉన్నారో అదే పద్ధతిలో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేస్తున్నప్పుడు తెలంగాణ సమాజమంతా స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నదని సగర్వంగా నేను తెలియజేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటూ ప్రగతి భవన్ ఇనుప కంచెలను బద్దలు కొట్టించి ప్రజా పాలనకు స్వీకారం చుట్టిందని సగర్వంగా మనం మాట్లాడుకోవాల్సిన అవసరమున్నదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ప్రగతి భవన్ ఏ ప్రజల కోసమైతే నిర్మించబడిందని చెప్పారో ఆ ప్రజలకు ప్రవేశం లేనటువంటి సందర్భంలో, ఆ ప్రజలకు ప్రవేశం కరువైనటువంటి పరిస్థితులలో తెలంగాణ సాయుధ పోరాటం నుంచి మొదలుకొని అనేక ఉద్యమాలు, అనేక పోరాటాలు ఏ దొరల దోపిడీలకు వ్యతిరేకంగా సాగాయో, ఆ దొరల గడీలలాగ నిర్మించబడి ప్రజలకు దూరమైన ప్రగతి భవన్‌ను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ప్రగతి భవన్ దగ్గర ఉన్న కంచెలు బద్దలు కొట్టి ప్రజల సంక్షేమం కోసం జ్యోతీరావు పూలే భవనంగా పేరు మార్చి ప్రజలు ఏ సమస్య ఉన్నా, ఎలాంటి అంశాన్నైనా స్వేచ్ఛగా వెళ్లి చెప్పుకునే విధంగా ఒక గొప్ప అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కనిపించిందని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను.

10.10 ఉ. అధ్యక్షా, ఆరోజు ప్రగతి భవన్ కంచె బద్దలు అవుతున్నప్పుడు ఇది మేము వేసింది కాదు, ఫలానా వారు వేశారని చెప్పారు. అంటే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అలాంటి వాతావరణం ఉన్నది కాబట్టే, తెలంగాణ ప్రజలు కొట్లాడి తెచ్చుకొని ఏర్పాటు చేసుకున్నటువంటి తెలంగాణలో పది సంవత్సరాలపాటు ఇంకా అదనపు కంచెలు వేసుకొని పరిపాలనను కొనసాగించారు. కానీ, ఎందుకు దానిని తొలగించాలనే ఆలోచన వారికి రాలేదు. ప్రజల సంక్షేమం కోసం, ప్రజలకు స్వేచ్ఛాయుతమైన వాతావరణాన్ని కల్పించాలనే ఆలోచన ఎందుకు రాలేదో ఒకసారి ఆలోచన చేసుకోవాలని నేను వారిని కోరుతున్నాను.

రోజూ చాలా అంశాల్ని మాట్లాడుతున్నారు. ఈ ప్రభుత్వం ప్రజలు ఎన్నుకొన్న ప్రభుత్వం, ప్రజలు ఏర్పాటు చేసుకొన్న, ప్రజలు నిర్మించుకున్న ప్రభుత్వం. ఈ ప్రభుత్వాన్ని రెండు నెలల్లో, ఆరు నెలల్లో పడగొడతాం అని మాట్లాడుతున్నారు. అధ్యక్షా, పడగొట్టడానికి, కూలగొట్టడానికి ఇది ప్రభుత్వ భవనాలు కాదు. ఈ ప్రభుత్వం ప్రజల మనోభావాలు, ఆకాంక్షలతో, విశ్వాసంతో, వారి నమ్మకాలతో, ప్రజలు వెయ్యి కళ్లతో, ఆశతో ఎదురుచూస్తూ ఉన్నటువంటి ప్రజల ఆశలు నెరవేర్చడం కోసం ఏర్పడినటువంటి ప్రభుత్వం మా ప్రభుత్వమని చాలా గర్వంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇలాంటి మాటలు మాట్లాడుతుంటే, మేము గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు ప్రజలు మాకు ఏమని చెబుతున్నారంటే, పది సంవత్సరాలుగా వారు చేసినటువంటి దోపిడి, అక్రమాలు, అన్యాయాలు, మోసాలు, వారు చేసినటువంటి అనేక అవకతవకలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. కాబట్టి, ప్రజల మైండ్‌ను డైవర్ట్ చేయడం కోసం, ప్రజలను తప్పుదారి పట్టించడం కోసం, ప్రజల దృష్టిని మళ్లించడం కోసమే ఈ పదాలు వాడుతున్నారు, ఈ పదాలు మట్లాడుతున్నారని చెప్పి ప్రజలు చాలా స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని తెలియజేస్తున్నాను.

తెలంగాణ ఏర్పడ్డాక తొలి ముఖ్యమంత్రి దళితుడే అని అన్నారు. ఉప ముఖ్యమంత్రిగా రాజయ్యను చేసి, తదుపరి వారిని తొలగించి దళిత జాతిని ఘోరంగా అవమానించినటు వంటి ప్రభుత్వం గత ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. రాజయ్యను ఎందుకు తొలగించారు, ఏ కారణం చేత తీసివేశారు, ఏ కారణం చేత పక్కకు పెట్టారనేది ఈనాటికి సమాధానం లేదని తెలియజేస్తున్నాను. కాబట్టి, ఈరోజు దళిత జాతి అంతా తీవ్రమైన నిరసనతో, ఆవేదనతో ఉన్నది. కాబట్టే, ఆ సామాజిక వర్గం మా ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిందని సగర్వంగా తెలియజేస్తున్నాను.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దళితుడు అయినటువంటి శ్రీ భట్టి విక్రమార్కగారిని డెప్యూటీ సిఎంగా చేసి సగర్వంగా అదే ప్రగతి భవన్‌లో కూర్చోబెట్టి తన హుందాతనాన్ని చాటుకున్నటువంటి ముఖ్యమంత్రి గారు మా ముఖ్యమంత్రి గారని తెలియజేస్తున్నాను.

దళితులను ఉద్ధరిస్తున్నాం, దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం తోడ్పడుతుందని చెప్పి గత పదేళ్లుగా చెప్పారు వారు. దళితులకు ఏమి చేశారు అధ్యక్షా? సబ్ ప్లాన్ అన్నారు, అది బాగా లేదని సబ్‌ప్లాన్‌ను తొలగించారు. కానీ, గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఆనాడు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్‌ను తీసుకువచ్చి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి గ్రామంలో, ప్రతి సంవత్సరం ఎస్సీలకు ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ వచ్చేవి. బిసిలకు బిసి కార్పొరేషన్ లోన్స్ వచ్చేవి, ఎస్టీలకు ఎస్టీ కార్పొరేషన్ లోన్స్ వచ్చేవి. పెద్ద గ్రామాలైతే ఒక్కో గ్రామానికి పది యూనిట్స్, పదిహేను, ఇరవై యూనిట్స్ వచ్చేవి. బిసిలకు కూడా పది, పదిహేను, ఇరవై యూనిట్స్ కూడా వచ్చేవి. అట్లాగే వీటితోపాటు పరిశ్రమల లోన్స్ కూడా ఎస్సీలకు ఉండేవి. ఇలా ఒక్కో సంవత్సరానికి ఇరవై యూనిట్స్ వచ్చినా, పెద్ద గ్రామాలుంటే ఐదు సంవత్సరాల్లో ఒక్కో గ్రామానికి వంద యూనిట్స్ వచ్చేవి. అలా పది సంవత్సరాల్లో ఒక్కో గ్రామానికి దాదాపుగా రెండు వందల యూనిట్స్ ఇచ్చినటువంటి పరిస్థితిని మనం చూశాం. ఆ యూనిట్స్ కూడా ఒక్కోటి పది లక్షలో, తొమ్మిది లక్షలో, ఎనిమిది లక్షలు, ఐదు లక్షలు, లక్ష రూపాయల వరకు ఉండేవి. వీటన్నింటిని కూడా తీసివేసి, వాటన్నింటినీ కూడా బొందపెట్టారు. వాటన్నింటిని ఖతం చేసి దళిత బంధు అని ఒక ముద్దు పేరు పెట్టి కొంత మందికే ఇవ్వడం జరిగింది. ఇచ్చిన వాటిలో కూడా రక రకాల అవినీతి జరిగిందని అన్నారు. అది నేను చెప్పింది కాదు. అప్పటి ముఖ్యమంత్రి అవినీతి గురించి బయట పెట్టిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఇలా, ఈ విధంగా దళిత జాతిని మోసం చేయడంతోపాటు అనేక రంగాల్లో బిసిలను కూడా మోసం చేశారు. బిసి కార్పొరేషన్ లోన్స్ పోయాయి, బిసి ఇండస్ట్రియల్ లోన్స్ పోయాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఈ వర్గాలకు అభ్యున్నతి, మేలు జరగాలంటే, న్యాయం జరగాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీనే శ్రీరామ రక్ష అని చెప్పి తెలంగాణ సమాజం భావించి కాంగ్రెస్ పార్టీని ఆదరించారని సగర్వంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రెండు విషయాలను మనం గుర్తు చేసుకోవాలి. తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియమాకాల మీదనే నడిచింది. నీళ్లు, నిధులు, నియమాకాలనే ట్యాగ్‌లైన్ ఎగిరిపోయి, పూర్తిగా కనుమరుగైపోయి ఉద్యోగాలు రాక యువత ఆత్మహత్యలు చేసుకొనేటువంటి పరిస్థితిని మనం గమనించాం. ఏ ఉస్మానియా యునివర్సిటీ ఉద్యమానికి ఊపిరి ఊదిందో, ఏ ఉస్మానియా యునివర్సిటీ ఉద్యమానికి ఆయువు పట్టు అయిందో, ఆ ఉస్మానియా యునివర్సిటీలో 1200 పోస్టులు ఉండాల్సిన చోట కనీసం 40 శాతం పోస్టులు

కూడా లేని పరిస్థితుల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టనటు వంటి దయనీయమైనటువంటి పరిస్థితి ఉంది. ఒకసారి బడ్జెట్ పరిశీలిస్తే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉస్మానియా యూనివర్సిటీకి కేటాయించిన నిధుల కంటే, గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయించినటువంటి దాఖలాలు లేవని తెలియజేస్తున్నాను.

ఎందుకంటే, నాకు ఒక మాట గుర్తుకు వస్తుంది. ఆనాడు నేను ఎక్కడనో మనుధర్మ శాస్త్రంలో చదువుకున్నాను. కింది వర్గాలు చదువుకోవద్దు, కింది వర్గాలు చదువులకు దూరంగా ఉండాలని చెప్పి ఉన్నట్లుగా నేను ఎక్కడనో చూశాను. తెచ్చుకున్న పది సంవత్సరాల తెలంగాణలో ఎస్సీ/ఎస్టీ, బిసిలు చదువుకునేటటువంటి కళాశాలల్ని, యూనివర్సిటీలను నిర్వీర్యం చేసి, వారిని చదువుకు దూరం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఇది దుర్మార్గం కాదా? ఇది మోసం కాదా? ఇది దగా కాదా? అని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అధ్యక్షా, ఇవన్నీ కూడా నేను మాట్లాడుతున్నటు వంటి మాటలు కాదు. ఇవన్నీ కూడా పత్రికల్లో వచ్చినవే, వీటన్నింటినీ కూడా సమాజం చూసింది.

వారు అభివృద్ధి, అభివృద్ధి, అభివృద్ధి అని చెప్పి అంటున్నారు. సంక్షేమం, సంక్షేమం అని చెప్పి పదే, పదే మాట్లాడుతున్నారు. సంక్షేమానికి మేమే ఉదాహరణ, సంక్షేమానికి మేమే పెద్దపీట, సంక్షేమం అంటేనే మేము, మేమంటేనే సంక్షేమం అని వారు మాట్లాడుతున్నారు. అధ్యక్షా, నిజంగానే వారి సంక్షేమాన్ని ప్రజలు విశ్వసిస్తే, వారి సంక్షేమాన్ని ప్రజలు నమ్మితే, వారు చేసినటువంటి సంక్షేమాన్ని ప్రజలు వంద శాతం గుర్తిస్తే ఎందుకు ఖమ్మంలో ఒక్క సీటుకు పరిమితం అయ్యారు, ఎందుకు నల్లగొండలో ఒక్క సీటుకు పరిమితమయ్యారు, ఎందుకు వరంగల్‌లో ఒకటి, రెండు సీట్లకు పరిమితమయ్యారు. ఎందుకు మహబూబ్‌నగర్‌లో ఒకటి, రెండు సీట్లకు పరిమితమయ్యారు. ఎందుకు వారిని ప్రజలు విశ్వసించలేదు. ఇప్పటికైనా వారు గుణపాఠంగా తీసుకొని అహంకారాన్ని తగ్గించుకొని రియలైజ్ అయితే ప్రజలు క్షమిస్తారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, మా ముఖ్యమంత్రి గారిని పట్టుకొని అనేక సందర్భాల్లో నోటికి వచ్చినట్లుగా మాట్లాడుతుంటారు. వారు భాషా పండితులు అయినట్లు, ఇవతలి వారు భాషను మార్చుకోవాలి అన్నట్లు, ఇవతలి వారు మాట్లాడుతున్నది తప్పు, అవతలి వారు మాట్లాడుతున్నదే సత్యం అన్నట్లుగా మాట్లాడుతుంటారు. వారి భాషను ప్రస్తావిస్తే, వారి భాషను ఇక్కడ మీ ముందు పెడితే చరిత్ర మనల్ని క్షమించదని తెలియజేస్తున్నాను. వారి భాషా విషయమై నేను మా ముఖ్యమంత్రి గారి వద్ద, శ్రీధర్‌బాబు గారి వద్ద ప్రస్తావించగా మనం వారి భాషను చదవవద్దు, వారు చేస్తున్నటువంటి తప్పు మనం చేయవద్దని చెప్పి వారు మాకు సూచనలు ఇస్తుంటారు. గౌరవ ముఖ్యమంత్రి గారిని పట్టుకొని ఒక మాజీ శాసనసభ్యుడు, ఒక మాజీ ఎంపి చెప్పు చూపిస్తూ మాట్లాడటం అంటే ఎంత దుర్మార్గం!

ఆనాడు ఉద్యమ నాయకుడిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు ప్రగతి భవన్‌ను బద్దలు కొడుతాం, ఆ ప్రగతి భవన్‌ను ప్రజా సంక్షేమ భవన్‌గా మారుస్తామని అంటే అదేదో తప్పు అయినట్టు, అదేదో నేరం అయినట్టు దమ్ముందా, ఇదా, అదా అని చెప్పి మాట్లాడారు. ఈరోజు వారు మాట్లాడుతున్నటువంటి భాష ఏమిటీ అధ్యక్షా? అందుకనే, మీద్వారా, ఈ సభద్వారా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ భాష మీద, మాట్లాడుతున్నటువంటి మాటల మీద ఏదైనా ఒక చట్టం చేయాలని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు ఏర్పడినటువంటి ప్రభుత్వం యొక్క ఆకాంక్ష ఒక్కటే. ఈ ప్రభుత్వం దళిత పక్షపాతి, గిరిజన, మైనారిటీ పక్షపాతి. గత ప్రభుత్వం మైనారిటీ వ్యతిరేక ప్రభుత్వం, దళిత, గిరిజన వ్యతిరేక ప్రభుత్వం, అనేక రకాల, అనేక వర్గాల, అనేక రంగాలను విధ్వంసం చేసిన ప్రభుత్వమని చెప్పి తెలియజేస్తున్నాను.

10.20 ఉ. దానికి ఉదాహరణ.. ముస్లిం రిజర్వేషన్‌ను 12 శాతం ఇస్తామన్నారు ఇవ్వలేదు. అలాగే గిరిజన వ్యతిరేక ప్రభుత్వమనేందుకు దానికి సంబంధించిన ఆధారాలు కూడా ఉన్నాయి. అందుకనే ఈరోజు ఈ రాష్ట్ర ప్రజలు

కోరుకుంటుంది ఒక్కటే అధ్యక్షా. ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలోకి పోవాలి, సంక్షేమ పథంలోకి పోవాలి, ఈ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆ కోరికతోనే ఈ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉంటేనే అవి చేయగలుగుతుంది, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారితోనే అది సాధ్యమవుతుందని ప్రజలు ఆదరించారని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఆత్మగౌరవం, స్వేచ్ఛ అనే అంశాల కోసమే తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాము. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ఉద్యమం నడుస్తున్నప్పుడు అనేక సందర్భాలలో మనం మాట్లాడినాము. తెలంగాణలో స్వేచ్ఛలేదు. తెలంగాణలో ప్రజాస్వామ్యం లేదు, తెలంగాణలో నిర్బంధం ఉంది, తెలంగాణలో దుర్మార్గం ఉందని మేము అనేక సందర్భాలలో మాట్లాడాము. గడిచిన పది సంవత్సరాలలో తెలంగాణలో మాట్లాడే స్వేచ్ఛను, భావ స్వేచ్ఛను హరించారు. తెలంగాణలో సభ పెట్టుకునే హక్కు లేదు, మాట్లాడే హక్కు లేదు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం వల్ల వచ్చిన అభిప్రాయాన్ని చెప్పుకునే స్వేచ్ఛ లేకుండా ఒక నియంతృత్వాన్ని, ఒక అప్రకటిత ఎమర్జెన్సీని ఏర్పరిచారని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను.

ఈరోజు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అవన్నీ ఒక్కదెబ్బతోనే ఎగిరిపోయాయి. ప్రజలకు ఒక స్వేచ్ఛ వచ్చింది, ఎవరైనా ముఖ్యమంత్రి గారిని కలవచ్చు. ఎవరైనా మంత్రులను కలుస్తున్నారు. తమకు నచ్చిన అభిప్రాయాలను చెప్పుకునే వేదికలను ఏర్పాటు చేసుకుంటున్నారు, సభలు ఏర్పాటు చేసుకుంటున్నారనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. తెలంగాణ సమాజం కోరుకున్నది, ఆశించింది ఇదే. తెలంగాణ ప్రజలు ఇలాంటి సమాజం కావాలనే ఇష్టపడ్డారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి అలాంటి తెలంగాణ సమాజం సాధ్యపడుతుందని ఈ సందర్భంగా మీకు గుర్తుచేస్తున్నాను.

రెండు విషయాలను ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేస్తామని చెప్పాము. 48 గంటల్లోనే రెండు స్కీములను అమలు చేసి, మిగతా స్కీముల కోసం దరఖాస్తులను స్వీకరించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాము. దరఖాస్తులను కూడా స్వీకరిస్తున్న క్రమంలో అప్పుడే ఆరు గ్యారెంటీలను ఎప్పుడు అమలుచేస్తారు, ఎప్పుడు ఇస్తారు అని పదేపదే అంటున్నారు. వంద రోజులంటే 3 నెలల 10 రోజులు. ఇప్పుడు రెండు నెలలు అయింది. ఇంకా 40 రోజులు ఉంది. అప్పుడే ఆరాటపడే పరిస్థితి వస్తోంది. అప్పుడే తొందరపడుతున్న పరిస్థితి, ఎందుకు తొందరపడుతున్నారు? మీరే కదా 2018వ సంవత్సరం ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. వారికి సంబంధించిన మేనిఫెస్టో ఇక్కడే ఉంది అధ్యక్షా. ఐదు సంవత్సరాల కాలం గడిచింది. ఈరోజు ప్రతిపక్షంలో కూర్చున్నారు మీరు. ఇచ్చారా నిరుద్యోగ భృతి, ఇచ్చారా మూడెకరాల భూమి, ఇచ్చారా రెండు పడకల ఇళ్ళు.. ఇచ్చారా?

(మీరు ఇవ్వండని బి.ఆర్.ఎస్ సభ్యులు వ్యాఖ్యానించారు)

ఇస్తాము, ఓపిక ఉండాలి.. ఓపిక ఉండాలి, ఐదు సంవత్సరాల కాలం ఉంది. ఓపిక ఉండాలి. ఓపిక లేకపోతే రాజకీయాలల్లో నిలబడలేము. ఓపిక ఉండాలి. అధ్యక్షా, మిగతా రెండు గ్యారెంటీలు కూడా త్వరలోనే అమలుచేస్తామనే విషయాన్ని ఈ సందర్భంగా మేము గుర్తుచేస్తున్నాము.

అధ్యక్షా, నిజంగా వారు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా ఉంది. ఈరోజు మా ముఖ్యమంత్రి గారు, మా మంత్రులు చాలా స్పష్టంగా చెప్పారు. మిగతా రెండు గ్యారెంటీలను త్వరలో అమలుచేస్తాము, ఆ అమలు కార్యక్రమం సందర్భంగా ప్రియాంకగాంధీగారిని పిలుస్తామంటే ఆమెని ఎట్లా పిలుస్తారు, నల్ల బెలూన్లను ఎగురవేస్తామని ఒక పెద్ద మనిషిమాట్లాడుతున్నారు. తెలంగాణ ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ గారు., వారి కాళ్ళు మొక్కినపుడు లేని వ్యతిరేకత, దండం పెట్టినపుడు

లేని వ్యతిరేకత ఒక కార్యక్రమానికి వస్తారంటే ఎందుకంత భయం? అంటే వారి మొహాలు తెలంగాణ ప్రజలకు కనిపిస్తే రాబోయే పార్లమెంటు ఎన్నికలలో నీళ్ళు జీరో అవుతారనే భయం తప్ప ఇంకోటి లేదని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు ఈ రాష్ట్రంలో జరిగినటువంటి అవినీతి ఒక్కొక్కటీ బయటకు వస్తుంటే ప్రజలు నిజంగా ఆశ్చర్య పోతున్నారు. మిషన్ భగీరథలో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని నేను మొన్న పేపర్లో చూశాను. మిషన్ భగీరథ చాలా ప్రతిష్ఠాత్మకమైనటువంటి చాలా గొప్ప కార్యక్రమమని చెప్పారు. నా నియోజకవర్గంలో 126 గ్రామాలుంటే మెజారిటీ గ్రామాలల్లో మిషన్ భగీరథ నీళ్ళు రావట్లేదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. నా ఒక్క నియోజకవర్గం మాత్రమే కాదు దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి ఉంది. గతంలో ఇంటింటికీ నల్లా లేనపుడు ప్రతి వార్డుకు ఒకటో రెండో నల్లాలు ఉండి అద్భుతంగా నీళ్ళు వచ్చే పరిస్థితి ఉండేది. ఈరోజు నీళ్ళు రాక నానా అవస్థలు పడుతున్నారు. ఈ మిషన్ భగీరథ కార్యక్రమం వచ్చిన తరువాత ఎక్కడైనా నీటి ఇక్కట ఉంటే కనీసం బోరు వేసుకునే అవకాశం కూడా లేకుండా పోయింది. వాటికి ఏ నిధులు కేటాయించకుండా జీ.ఓలు, చట్టాలు తీసుకువచ్చి గ్రామాలు నీళ్ళు లేక ఇబ్బంది పడుతుంటే ఆ ఇబ్బందులు తీర్చడానికి ఏ నిధులు కేటాయించలేని దయనీయమైన పరిస్థితిని తీసుకువచ్చారని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను.

ఇరిగేషన్ ప్రాజెక్టులను తీసుకుంటే– అనేక ప్రాజెక్టులను కట్టాము, తెలంగాణాని కోటి ఎకరాల మాగాణి చేశాము, అత్యధిక పంట, అత్యధిక దిగుబడి వస్తుందని చెప్పారు. అధ్యక్షా మా నల్గొండ జిల్లాలో నా నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి గడిచిన పది సంవత్సరాలలో మూసీ మురికి నీళ్ళు తప్ప చుక్క గోదావరి నీళ్ళు కానీ, కృష్ణా నీళ్ళు కానీ, చుక్క నీళ్ళు ఇంచ్ భూమికి వచ్చిన దాఖలాలు లేవని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

ఈవిధంగా చెప్పుకుంటూ పోతే మా నల్గొండ జిల్లాలో ఏ ప్రాజెక్టూ పూర్తి కాలేదు. గడిచిన రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వంలో ప్రారంభమైనటువంటి ప్రాజెక్టులు ఒక్కటి కూడా పూర్తిచేసిన దాఖలాలు లేవు. ఇట్లా నీటి రంగంలో కూడా ఘోరంగా, దుర్మార్గంగా మోసం చేశారు. దక్షిణ తెలంగాణానైతే పూర్తిగా ఎడారి చేశారు. దక్షిణ తెలంగాణపైన వివక్షత చూపారని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. మా గ్రామాలల్లో నాట్లు వేసుకున్న భూములు ఎండిపోతున్నాయి. నాగార్జునసాగర్‌లో ఎన్నికల ముందు నీళ్ళను వదిలి హడావిడి చేసి అప్పటికే నాగార్జున సాగర్‌లో నీటి లభ్యత లేదు. 20 టిఎంసిలే మన వాటా వుంది. జూన్ నెలలో వర్షాలు రాకుంటే కనీసం త్రాగడానికి నీళ్ళియ్యలేమనే ఒక పరిస్థితి ఉందని తెలిసి కూడా రెండు, మూడు టిఎంసి నీళ్ళను వేస్టు చేసి ఈరోజు నల్గొండ జిల్లా ప్రజలను ఘోరంగా మోసం చేశారు కాబట్టే మొన్న ఎన్నికలలో 11కి 11 సీట్లతో బుద్ధి చెప్పారని కూడా ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా ఒకటి కాదు, రెండు కాదు. ఈరోజు గొప్పగా చెప్పుకుంటున్న ఎస్.సి., ఎస్.టి. కమిషన్లు.. ఈ కమిషన్లలో దాదాపు మూడు సంవత్సరాల నుంచీ పదవులను భర్తీ చేయనటువంటి పరిస్థితి. మూడు సంవత్సరాల నుంచీ ఖాళీగా ఉన్న పరిస్థితిని చాలా స్పష్టంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎవరికైనా పేదవాడికి అన్యాయం జరిగితే హెచ్.ఆర్.సికి పోతారు. ఇక్కడ సభ్యులుగా జడ్జినో, రిటైర్డ్ జడ్జినో నియమిస్తారు. గడిచినటువంటి ప్రభుత్వంలో మూడు సంవత్సరాల పాటూ హెచ్.ఆర్.సిలో సభ్యులను నియమించలేని దయనీయమైన పరిస్థితి చూశాము. అట్లా ఒకటి కాదు రెండు కాదు, ప్రతీ రంగాన్ని ఘోరంగా మోసం చేసి, దగా చేసి ఒక దుర్మార్గమైన, నికృష్టమైన ఏకస్వామ్యాన్ని కొనసాగించారు తప్ప ప్రజాస్వామ్యాన్ని బొందపెట్టారని చెప్పి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అలాగే విద్య, వైద్యాన్ని పూర్తిగా కుంభ నిద్రలోకి నెట్టేసారు. వైద్య రంగాన్ని పూర్తిగా ధ్వంసం చేసిన పరిస్థితిని మనం చూస్తున్నాము. కరోనా లాంటి ఒక భయంకరమైన పరిస్థితి వస్తే లక్షల రూపాయలు ఖర్చు పెట్టి శవాలను తెచ్చుకున్నారు

తప్ప పేదవాడికి ఈ ప్రభుత్వం నుంచి అందినటువంటి సహాయం వైద్యపరంగా జీరో అని చెప్పి ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

10.30 ఉ. నేను వింటున్నా అధ్యక్షా, పక్క రాష్ట్రాలలో ఆరోగ్య శ్రీ క్రింద కరోనాను చేర్చి, అక్కడున్న పేదవాళ్లను ఆదుకున్న కొన్ని ప్రభుత్వాలు కూడా ఉన్నాయి. కాని ఈ ప్రభుత్వాన్ని ఆనాటి ప్రతిపక్ష నాయకులుగాని, మా రేవంత్‌రెడ్డిగారు గాని, అట్లాగే ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు, మా భట్టన్నగారు గాని కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చండని కోరినా కూడా, చేర్చనటువంటి పరిస్థితిని మనం చూశాము. వైద్య రంగానికిసంబంధించి వాళ్లు చెప్పారు– ఇక్కడ బిల్డింగు, అక్కడ బిల్డింగు, వెయ్యి పడకల ఆసుపత్రి, వంద పడకల ఆసుపత్రులు అని చెప్పారు. కాని అందులో వైద్యులను, అవసరమైన సిబ్బందిని నియమించకుండా ఎలా వైద్యం జరుగుతుందో ఆలోచన చేయవలసిన అవసరం ఉంది అధ్యక్షా.

ఈ రకంగా చెప్పుకుంటూ పోతే ఒక్క రంగం కాదు అధ్యక్షా, అన్ని రంగాలను, అన్ని విధాలుగా ధ్వంసం చేసినటువంటి పరిస్థితి. అదొక భాగమైతే, మరొక పక్క ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను అనేక రకాలుగా వేధించిన పరిస్థితి, అనేక రకాలుగా వాళ్లను ఇబ్బంది పెట్టిన పరిస్థితి మనం చూశాం. ఎవ్వరి మీదా గౌరవం లేదు అధ్యక్షా. తెలంగాణ ఉద్యమం అంటే సబ్బండ వర్గాలు, సబ్బండ కులాలు కలిసి పనిచేసినటువంటి పరిస్థితి ఉంది. వారిలో గద్దర్‌గారి లాంటి ఒక గొప్ప వాగ్గేయకారుడు, ఒక గొప్ప ఉద్యమకారుడికి ఘోరమైనటువంటి అవమానం జరిగిన విషయాన్ని ఈ సందర్భంగా నేను ప్రస్తావిస్తున్నాను. నేను చిన్నప్పుడు చదువుకునే రోజులనుండి వింటున్నాను. తెలంగాణ ఐక్యవేదిక, తెలంగాణ సంఘర్షణ సమితి ఇలా అనేక వేదికల ద్వారా తెలంగాణ సమాజాన్ని చైతన్యవంతం చేసిన వ్యక్తి గద్దర్‌గారు. అలాంటి వ్యక్తిని ఘోరంగా అవమానించారు. ప్రగతిభవన్ గేటు దగ్గర, మూడు గంటలు ఎర్రటి ఎండలో ఆయనను కూర్చోబెట్టిన పరిస్థితి చూస్తుంటే, ఇంత అవమానం, ఇంత ఘోరం ఏ ఉద్యమకారుడికి జరగకూడదని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అలాంటి గద్దరన్నను మన ప్రభుత్వం గొప్పగా గౌరవిస్తూ, గద్దరన్న జయంతిని అధికారికంగా జరుపుతూ, ఉద్యమకారులందరికి కూడా ఒక భరోసాను, ఒక విశ్వాసాన్ని ఇచ్చినటువంటి ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారని ఈ సందర్భంగా తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారికి శిరస్సువంచి, మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇలా ఒక్కటి కాదు అధ్యక్షా. ఉద్యమంలో పాల్గొన్న చాలా మంది యూనివర్శిటీలో కలుస్తుంటారు. ఉద్యమ జేఏసిని నడిపిన రాజారాం లాంటి వారి పక్కన తిరిగినా కూడా, వారిని కూడా ఘోరంగా అవమానించి, ఏ పదవికి, ఏ అవకాశానికి నోచుకోకుండా చేసినటువంటి దుర్మార్గమైన పరిస్థితి ఉండేది. ఈ దుర్మార్గమైన పాలనను అంతమొందిస్తూ, ఈ రోజు ప్రజా పాలన వచ్చింది, ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని ఈ సందర్భంగా చెబుతున్నాను. ఇలా ఒక్క రంగం కాదు, ఒక్క అంశం కాదు. గురుకుల పాఠశాలలను పెట్టారు. కాని అందులో దాదాపు పదివేల అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇంత పెద్ద ఎత్తున అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉంటే, బీదవాళ్లు ఎస్సీ, ఎస్టీలు, బీసీలు ఏ విధంగా చదువుకోవాలో ఒక ఆలోచన చేయమని మేము అడుగుతున్నాము.

ఇంత దుర్మార్గం చేసినా, అన్ని వ్యవస్థలను ధ్వంసం చేసినా, వీరిని ప్రజలు ఏమనుకుంటున్నారో అనే ఆలోచన చేయకుండా, అడ్డగోలుగా మాట్లాడుతున్న తీరు చూస్తుంటే, నిజంగా ఆశ్చర్యం కలుగుతుంది అధ్యక్షా. ఇంకా అనేక అంశాలున్నాయి. వీరి గురించి ఎంత మాట్లాడినా తక్కువే అనిపిస్తుంది. ఉద్యోగ నియామకాలలో కూడా చాలా అవకతవకలు, పేపర్ లీకేజీలు మనం చూశాము. కనీసం పరీక్షా పేపర్ కూడా దిద్దలేని దయనీయమైన పరిస్థితి. పరీక్షలు కూడా సరిగ్గా నిర్వహించలేక పోయారు. అక్కడా లోపమే. రాసిన పరీక్ష పేపరు దిద్దడంలో కూడా ఎంత నిర్లక్ష్యం అంటే, ఈ రాష్ట్ర నిరుద్యోగ యువత పట్ల వారికి ఎంత బాధ్యత ఉందో ఒక్కసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. ఇంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నటువంటి వీరిని ప్రజలు ఈసడించుకున్నా, తిరస్కరించినా ఇంకా ఆలోచన మారకుంటే

ఎట్లా అని నాకు అప్పుడప్పుడు వారిని చూస్తే జాలేస్తుంది. ప్రభుత్వ యూనివర్శిటీలను ఘోరంగా ధ్వంసం చేశారు. ప్రైవేట్ యూనివర్శిటీలకు అడ్డగోలుగా అనుమతులిచ్చారు. ఎవరికొచ్చాయి ఈ ప్రైవేట్ యూనివర్శిటీలు? ఎవరి ప్రయోజనాల కొరకు? ఉద్యమం చేసిన, కొట్లాడిన తెలంగాణ బిడ్డల ఆకాంక్షలతో, తెలంగాణ బిడ్డల రక్తపు చుక్కలతో, తెలంగాణ బిడ్డల త్యాగాలతో ఏర్పడిన రాష్ట్రంలో గత ప్రభుత్వం వారిని ఘోరంగా మోసం చేసి, అవమానించారని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వాళ్లు 1200 మంది ఉంటారని అనేక వేదికల మీద చెప్పాము. కాని అమరవీరుల కుటుంబాలను ఆదుకునే విషయానికి వచ్చేసరికి ఎంతమందిని వారు ఆదుకున్నారు? ఉద్యమంలో చెప్పిన ప్రతిమాటను అమలు చేస్తామని చెప్పారు. కాని అమరవీరుల త్యాగాలను కూడా ఘోరంగా అవమానించిన పరిస్థితి మనం కళ్లారా చూశాము. తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడైనటువంటి శ్రీకాంతాచారి తల్లిని ఎంత ఘోరంగా అవమానించారో కూడా మనం కళ్లారా చూశాము. ఇలా చాలా పాపాలు, చాలా ఘోరాలు ఉన్నాయి. మీరు అవకాశం ఇస్తే మరొకసారి చెబుతానని తెలియజేస్తూ, గవర్నరు గారు చాలా హుందాగా మాట్లాడారు. నాకు తెలిసి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వారికి స్వేచ్ఛ, గౌరవం లభించాయని నేను భావిస్తున్నాను. తనను కూడా చాలా ఘోరంగా, ఒక ఆడబిడ్డను కూడా అవమానించిన పరిస్థితిని చూశాము. తెలంగాణకు ఎంత స్వేచ్ఛ వచ్చిందో అదే ఒక ఉదాహరణగా భావించాలని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి(మహబూబ్‌నగర్):- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఆఖరి శాసనసభలో అన్ని పార్టీలకు చెందిన సహచర శాసన సభ్యులందరితో తెలంగాణ కొరకు గొంతు విప్పిన అనుభవం మాది. మళ్లీ పది సంవత్సరాల అనంతరం, ప్రజా తీర్పుతో స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటూ, ప్రజా ఆకాంక్షల మేరకు చట్టాలను చేసే ఈ పవిత్ర స్థలంలో, మళ్లీ ఒకసారి నా గొంతును విప్పే అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అలాగే జయజయహే తెలంగాణ, జననీ జయకేతనం, ముక్కోటి గొంతుకలు ఒక్కటైన చేతనం .. అందెశ్రీగారు తెలంగాణ జాతికిచ్చిన స్ఫూర్తి గీతం. కోట్లాది ఉద్యమకారుల యుద్ధగీతం ఇది. లక్షలాది విద్యార్థుల ప్రభాత గీతం. తెలంగాణ ఉద్యమంలో పోలీసు లాఠీ దెబ్బలు తింటూ కూడా, పెదవుల పై నాట్యమాడిన ఈ గీతం, ఆ దెబ్బలు కూడా పూలదండలైన వైనం ప్రత్యక్షంగా చూసిన తరుణం అధ్యక్షా. అటువంటి స్ఫూర్తి గీతాన్ని ఈరోజు తెలంగాణ రాష్ట్రగీతంగా తెలంగాణ ప్రజలకు మరొకసారి పరిచయం చేసిన మన గౌరవ ముఖ్యమంత్రిగారికి, వారి క్యాబినెట్ సహచరులకు తెలంగాణ ఉద్యమకారులందరి తరఫున శతకోటి వందనాలు తెలియజేసుకుంటున్నాను.

ప్రతి సంవత్సరం బడ్జెట్ ముందు గవర్నరుగారి ప్రసంగం ఉండడం ఆనవాయితీ. ప్రభుత్వం భవిష్యత్తులో తీసుకోబోయే నిర్ణయాలు, ప్రజాస్వామ్య పాలనలో ప్రజలకు పారదర్శకంగా వివరించే ప్రయత్నం గవర్నరుగారి ప్రసంగంలో పొందు పరుస్తారు అధ్యక్షా. మాకు గతం లేదు. పది సంవత్సరాలు అంతా అరాచకమే. భవిష్యత్తు కొరకు మాకు తీర్పు ఇచ్చారు. ఆ భవిష్యత్తును బంగారుమయం చేయడానికి మా ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసిన కొద్ది గంటల్లోనే ప్రజాస్వామ్య పరిపాలన ఎట్లా ఉంటుందో చేసి చూపించాము అధ్యక్షా. దానికి స్వర్గాన ఉన్న ప్రజాయుద్ధ నౌక గద్దరన్న గారు, ప్రజాకవి కాళోజీగారు, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్‌గారు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీగారు ... వీళ్లందరూ కూడా పైన స్వర్గం నుండి మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారు. ప్రజాస్వామ్య పరిపాలన అంటే ఏమిటి? పరిపాలనలో స్వేచ్ఛ ఉండాలి. భావ వ్యక్తీకరణలో స్వేచ్ఛ ఉండాలి. చేసే పనిలో స్వేచ్ఛ ఉండాలి. మంత్రివర్గంలో అందరూ స్వేచ్ఛగా పరిపాలన చేయాలి. అధికారులు స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోవాలి. ముఖ్యమంత్రి వారికి ఆ అధికారాలు ఇవ్వాలి. ఇదే కదా స్వేచ్ఛ. ఆ స్వేచ్ఛ కొరకే కదా మనం కొట్లాడింది? ఆ స్వేచ్ఛ కొరకే కదా తెలంగాణలో అనేక ఉద్యమాలు వచ్చాయి!

10.40 ఉ. ఆ స్వేచ్ఛ కోసమే సీమాంధ్ర పరిపాలన నుంచి విముక్తం కావాలని మనం కోరుకుంటున్నది. పది సంవత్సరాలలో ఆ స్వేచ్ఛ మనకు లభించిందా అంటే అది

లభించలేదు. ఆ స్వేచ్ఛ ప్రగతిభవన్ గడీలో, ఫామ్ హౌజ్ నీడలో బందీ అయిపోయిన విషయం తెలంగాణ ప్రజలు గమనించారు కాబట్టి నేడు అద్భుతమైన మెజారిటీతో అఖండమైన తీర్పును తెలంగాణ ప్రజలు ప్రపంచానికి ఇచ్చి చూపించారు. గవర్నరు గారిచ్చిన ప్రసంగం ఒక్కొక్కటి కూడా మేము తయారు చేసుకున్న మేనిఫెస్టోకు ప్రతిరూపం. గౌరవ ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో అనుభవజ్ఞులు, విద్యావంతులు, అపార రాజకీయ అనుభవం ఉన్న మా శ్రీధర్‌బాబు గారు ఛైర్మన్‌గా మేము ఒక మేనిఫెస్టోను తయారు చేసి ఉన్నాము. ఆ మేనిఫెస్టో తెలంగాణలోని అన్ని వర్గాలు, అన్ని సమాజాలు కలిసి గాంధీభవన్‌కు వచ్చి 10 సంవత్సరాలలో మాకు ఈ కష్టాలు వచ్చాయి, మా కష్టాలు తీర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే కాబట్టి వీటన్నింటిని మేనిఫెస్టోలో చేర్చమంటే అవన్నీ తీసుకొని కూర్పుకట్టి ఒక హారంగా మేనిఫెస్టోలో చేర్చుకున్నాము. ఆ మేనిఫెస్టోనే గవర్నర్ గారి ప్రసంగంలో తూ.చా తప్పకుండా ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పడం జరుగుతున్నది.

ఈ సభలో వారు లేరు. నేను వారి పేరును ప్రస్తావించను. వారు చెప్పిన మాటలను నేను ప్రస్తావించదలచుకున్నాను. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 420 అంశాలున్నాయని హేళనగా మాట్లాడారు. నేను ఈ మేనిఫెస్టోను చూపుతున్నాను. ఎన్ని అంశాలున్నాయని నేను కూడా లెక్కపెట్టాను. బహుశా 220 అంశాలుంటాయి, లేదంటే మరో 30 నుంచి 40 అంశాలు ఛాప్టర్‌లను కలుపుకుంటే 250 అంశాలుంటాయి. నాకు అర్థం కాని విషయమేమంటే 420 సంఖ్య ఎందుకొచ్చింది, ఎక్కడి నుంచి వచ్చింది, దానికి మూలమేమిటని ఒకసారి మనం ప్రశ్నించుకోవాలి. ఒకవేళ 2014లో వాళ్లిచ్చిన మేనిఫెస్టో అంశాలు.. 2018లో బీఆర్ఎస్ వాళ్లిచ్చిన మేనిఫెస్టో అంశాలు అన్నీ కూడగడితే 420 అయ్యిందా అని ఒకసారి వాళ్లను చూడమంటున్నాను. మొత్తం ఇచ్చిన అంశాలు, ఇచ్చిన మేనిఫెస్టో, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ప్రతి పేజీలో అసత్యం ఉంది. ఇది 2014లో టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో వాళ్లకు పంపుతాను. (సంబంధిత ప్రతిని చూపిస్తూ) వాళ్ల సీనియర్ నాయకులను పేజీ, పేజీ చూసుకోమని చెబుతున్నాను. గుండె మీద చేయి వేసుకొని ఆత్మసాక్షిగా చెప్పమనండి. వాళ్లిచ్చిన మేనిఫెస్టో తొమ్మిదిన్నర సంవత్సరాలలో వాళ్లు ఎన్ని అమలు చేశారు, ఎన్ని అమలు చేయలేదని ప్రతిఒక్క పేజీలో నేను టిక్ పెట్టాను. ప్రతి ఒక్క పేజీలో అబద్ధం, వంచన, మోసం దాగి ఉన్నది. అది తెలంగాణ ప్రజలు గుర్తించారు కాబట్టే ఇక్కడున్న వాళ్లు అక్కడకు వెళ్లారు, అక్కడున్న వాళ్లము ఇక్కడికి వచ్చాము. ఇది వాళ్లు గుర్తించాలని నేను కోరుతున్నాను.

420 అంటే 4+2+0=6, ఆరు ఎవరి లక్కీ నెంబరు? చేసిన మోసాలు మనసులో ఉన్నాయేమో, అందుకే 420 అనే పదం మాటిమాటికి ఆ నాయకుల నోటి నుంచి బయటకు వస్తున్నది. హుందాగా ఉండాల్సిన అవసరం వచ్చింది. ఒక జాతీయ పార్టీ మేనిఫెస్టో ఇచ్చింది. ప్రజల ఆంకాక్షల మేరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన చేస్తామంటే మేనిఫెస్టోలో అంశాలను ప్రస్తావించాలే తప్ప 420 అంశాలని ప్రజలకు చెబితే ప్రజలు నవ్వుకుంటున్నారు. ఓటమి నుంచి వీళ్లు ఇంకా బయటకు రాలేదు, వాళ్ల మానసిక స్థితి ఏందని ప్రజలు నేడు ప్రశ్నిస్తున్నారు. అలాగే టి.వి. ఇంటర్వ్యూలలో చూస్తున్నాము. ఇవన్నీ చెప్పాల్సిన అవసరం ఉంది కాబట్టి చెబుతున్నాను. గతంలో ప్రగతి భవన్‌లో కేసీఆర్ ఎందుకు ఉంటున్నారు, సెక్రటేరియట్‌కు ఎందుకు రావట్లేదంటే బిఆర్ఎస్ నాయకులు ఆరోజు ఇచ్చిన సమాధానమేమంటే ఎక్కడుంటే ఏందీ, అధికారులు పని చేస్తున్నారా లేదా? మేము ఎక్కడుంటే ఏమిటి, ఫైళ్లు మా దగ్గరికే వస్తాయి సంతకాలు పెడతామని ఆరోజు చెప్పారు. కానీ ప్రజాస్వామ్య పరిపాలన ఎక్కడ నుంచి జరగాలి? ఫామ్ హౌజ్ నీడలో, ప్రగతి భవన్ నీడలో కాదు, సెక్రటేరియట్‌లో జరగాలి. నేడు గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవ మంత్రివర్యులు సెక్రటేరియట్‌లో కూర్చొని పరిపాలన చేస్తున్నారు. విజిటింగ్ అవర్స్‌లో అసంఖ్యాక ప్రజానీకం సంబరంతో జాతరలాగా ఈ రోజు సెక్రటేరియట్‌కు వెళ్లి అధికారులకు దరఖాస్తులు ఇస్తున్నారు, మంత్రులను కలుస్తున్నారు, వీలైతే ముఖ్యమంత్రిగారిని కూడా కలుస్తున్నారు. ఇదే కదా ప్రజాస్వామ్యమని నేను అడుగుతున్నాను. ఈ ప్రజాస్వామ్యం కోసమే ఓటర్లు మాకు

అనుకూలంగా తీర్పునిచ్చింది. అందుకే ఈ రోజు తెలంగాణ ఎడ్డి తెలంగాణ, గుడ్డి తెలంగాణా కాదు, కర్రు కాల్చి వాత పెట్టే నైపుణ్యం గల తెలంగాణ కాబట్టి నేడు మళ్లీ అధికారంలోకి నమ్మిన కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ రోజు అధికారంలోకి వచ్చిన విషయాన్ని మీరెవ్వరూ మరవద్దని నేను కోరుకుంటున్నాను.

వారు మొదటి పేజీని చూడనట్టుంది, మొదటి పేజీ చాప్టర్-1లో అవినీతిని అంతు తేలుస్తామన్నాము. కమిషన్ వేస్తామన్నాము. చట్టబద్ధంగా అవినీతి ఎంతటివాళ్లు చేసినా అది బయటకు తీస్తామని చెప్పాము. అది మాత్రం చక్కగా మర్చిపోయారు కానీ మిగతా 420 అంటూ లెక్కలు కట్టి తెలంగాణ ప్రజలను మైమరిపించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని చులకన చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ఎంత మాత్రం సబబు కాదని నేను మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు, మంత్రివర్యులు ప్రమాణ స్వీకారం చేసిన రోజున మేము పాలకులము కాదు, సేవకులమనే గొప్పమాట చెప్పారు. పాలకులము కాదు సేవకులమన్నప్పుడు మేము ప్రజలకు జవాబుదారీగా ఉంటాము. మేము ప్రజలకు జవాబుదారీగా ఉన్నాము కాబట్టే మా మేనిఫెస్టోలోని ఈ అంశాలు భవిష్యత్తులో మేము ఏమి చేయబోతున్నామో గవర్నర్‌గారి నోట అక్షరం తప్పకుండా వాటిని పెట్టాము, వారు చదివారు. తెలంగాణ ప్రజలు విన్నారు. వాటి మీదే నేడు డిబేట్ జరుగుతున్నది. ఇచ్చిన మాటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నది.

గతంలో తెలంగాణ కోసం మాట ఇచ్చింది. తెలంగాణ కోసం ఎన్ని కష్టాలైనా, నష్టాలైనా పార్టీ నష్టపోయినా పక్క రాష్ట్రంలో ఉనికి కోల్పోతామని తెలిసినా ఇచ్చిన మాట కోసం కట్టుబడి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు కచ్చితంగా మా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తుంది. వారు ఐదు సంవత్సరాలు కదా అని సంఖ్యలు లెక్కపెట్టుకోవాల్సిందే తప్ప పది సంవత్సరాల తర్వాత కూడా వారు 420 పదంలోనే మునిగి తేలుతారు కానీ మా ప్రభుత్వం మాత్రం ఇక్కడే కూర్చుంటుందని సభాముఖంగా నేను తెలియజేస్తున్నాను.

మా హామీలు ఎటువంటి హామీలంటే పేద ప్రజలకు ఉపయోగపడే గ్యారెంటీలు, అదే గవర్నరుగారు చెప్పారు. ఆర్‌టిసిలో మహిళలకు ఉచిత ప్రయాణం విషయంలో ఎద్దేవా చేశారు. ఆటో డ్రైవర్లతోటి చెట్టాపట్టాలేసుకొని ఆటోలను ఎక్కారు. చార్టర్డ్ ఫ్లైట్లలో విదేశాలకు వెళ్లే వాళ్లు నేడు ఆటోలో తిరిగే దుస్థితి పట్టిందంటే అది మా ప్రభుత్వం ఘనత, మా ప్రజలు ఇచ్చిన తీర్పు ఘనత. 15కోట్ల ట్రిప్‌లలో అక్కాచెల్లెళ్లు నేడు ఆర్‌టిసి బస్సులల్లో ప్రయాణం చేస్తే నిన్ననే ఆర్‌టిసి ఎండిగారు ఒక ప్రకటన ఇచ్చారు. రూ.532కోట్లు ప్రజాధనం ఆదా అయింది. కేవలం 62రోజుల్లో రూ.532కోట్లు ప్రజాధనం ఆదా అయిందంటే నెలకు ఎంత అవుతుంది, సంవత్సరానికి, అయిదు సంవత్సరాలకు ఎంత అవుతుందో లెక్కలేసుకోండి. 14వేల కోట్ల రూపాయల ప్రజాధనం మా ఒక్క గ్యారెంటీతోనే ఆదా అవుతున్నది. ఇది ప్రజలకు ఇచ్చిన మేలు కాదా, ప్రజలకు జరుగుతున్న మేలు కాదా అని నేను మిమ్మల్ని అడుగుతున్నాను.

ఆ తర్వాత టిఎస్‌పిఎస్సీని ప్రక్షాళన చేస్తామన్నాము. చేయలేదా? గతంలో నిరుద్యోగులు ఎన్ని ఉద్యమాలు చేశారు? ఆ బోర్డును రద్దు చేయాలి, పేపర్లను అమ్ముకుంటున్నారు, లీకేజీ జరుగుతున్నది. అధికార పార్టీ సభ్యులు పేపర్లను అమ్ముకుంటున్నారని చెప్పి మేము అనడం లేదు, కడుపుమండిన నిరుద్యోగులు రోడ్ల మీదకు వచ్చి గతంలో ఉద్యమాలు చేశారు. ప్రవళిక అనే యువతి ఆత్మహత్య చేసుకుంటే లవ్ యాంగిల్‌ను అంటగట్టిన దుర్మార్గపు, నీచమైన ప్రభుత్వం గత ప్రభుత్వమని నేను చెబుతున్నాను. నేడు మేము ప్రక్షాళన చేసి కొత్త ఛైర్మన్‌ను, కొత్త మెంబర్లను నియమించి పారదర్శకంగా పరిపాలన చేయాలన్న సంకల్పం మా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నది. ఉద్యోగాలు ఇచ్చామని చెప్పే వాళ్లు ఎన్నికల ముందు ఎన్నో మాటలు చెప్పారు. కాని ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో మీకు తెలుసు, మాకు తెలుసు. గుండెమండిన నిరుద్యోగులను అడిగితే తెలుస్తుంది ఎన్ని ఉద్యోగాలు వచ్చాయో, ఎన్ని పేపర్ లీకేజీలయ్యాయో, ఎన్ని కుటుంబాలు రోడ్డున పడ్డాయో తెలుస్తుంది.

ధరణి గురించి కూడా మాట్లాడుకోవాలి. ధరణి లక్షల మంది రైతాంగానికి కంటి మీద కునుకు లేకుండా చేసింది. పంచాయతీలు పెట్టింది. అన్నదమ్ముల మధ్య, ఇరుగు పొరుగు మధ్య గొడవలు పెట్టింది. హత్యలకు కూడా దారి తీసింది. అటువంటి ధరణిని ప్రక్షాళన చేస్తామని చెప్పాము. ఆ దిశగా మా ప్రయత్నం కొనసాగుతుంది. మా సీనియర్ మంత్రుల నాయకత్వంలో అధికారులతో కమిటీ వేశాము. ఖచ్చితంగా ధరణిలోని లోపాలను సవరిస్తాము. అవసరమైతే ప్రక్షాళన చేస్తాము. రెవ్యూ సందర్భంగా నేను కూడా అక్కడ ఉన్నాను. మా ముఖ్యమంత్రిగారు ఒక వ్యాలిడ్ పాయింట్ అక్కడ లేవనెత్తారు. ధరణి యొక్క మాస్టర్ కీ ఎక్కడో ఉండే టెరాసిస్ అనే సంస్థ చేతిలో ఉన్నది. అది విదేశీ సంస్థ. దాని మూలాలు ఎక్కడున్నాయో, దాని డైరెక్టర్లు ఎవరో, దాని ఓనర్లు ఎవరో కూడా ఎవరికీ తెలియదు. ఒక విదేశీ సంస్థకు మన భారత భూభాగంలో ఆస్తుల విలువ, మనుషుల సమాచారమంతా ఇస్తే అది దేశ సమగ్రతకు ముప్పు కాదా అని ఆరోజు మన గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రశ్న లేవనెత్తారు. అందుకోసమే రాష్ట్ర ప్రభుత్వానికే ఈ సమాచారమంతా ఉండాలని చెప్పి మళ్లీ రాష్ట్ర ప్రభుత్వ కంట్రోల్‌కే ఆ సమాచారమంతా తీసుకొచ్చిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను.

ఆర్థిక క్రమశిక్షణ గురించి కూడా మళ్లీ మనం మాట్లాడుకోవాలి. ఏ ప్రభుత్వమైనా పారదర్శకంగా ఉందంటే దానికి ఉదాహరణగా శ్వేత పత్రం ప్రకటిస్తుంది. ఆర్థిక శ్వేత పత్రం మేము ప్రకటించాము. విద్యుత్తు మీద శ్వేత పత్రం మేము ప్రకటించాము. ఎంత నిష్పక్షపాతంగా ఉన్నామనడానికి ఇదొక్కటి చాలు. మా ప్రభుత్వం లైన్ ఎట్లా ఉండబోతుంది, మా ప్రభుత్వం భవిష్యత్తులో ఎటువంటి కార్యక్రమాలు చేస్తుంది. ప్రజా పాలన, ప్రజా సంక్షేమమే దృష్టిగా మా పాలన కొనసాగుతుంది. మాకు దాపరికం ఉండదు. ఏ విషయానైనా ప్రజలతో చర్చిస్తాము. ఈ అసెంబ్లీ సాక్షిగా నిర్ణయాలుంటాయి. ఈ అసెంబ్లీ సాక్షిగా డిబేట్ జరుగుతుంది. ప్రతిపక్ష సభ్యులకు కూడా సముచితంగా వాళ్లకు కావాల్సినంత సమయం ఇస్తామని ఆరోజు ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. కానీ గతంలో ఏమి జరిగింది? ఎన్ని వందల దొంగ జి.ఓలు వచ్చాయి? కుటుంబం కోసం కొన్ని జి.ఓలు, అధికారుల కోసం కొన్ని జి.ఓలు, ప్రజల కోసం కొన్ని జి.ఓలు, ఎవరికి కనపడకుండా మాయమైన కొన్ని జి.ఓలు, ఈ విధంగా వేల జీ.ఓలు ఆరోజు ఎవరికి తెలియకుండా ఇచ్చి ఎన్ని వందల ఎకరాల భూమిని హాంఫట్ చేశారో లెక్కలు కూడా తేల్చాల్సిన సందర్భం ఇప్పుడొచ్చిందని తెలియజేస్తున్నాను.

10.50 ఉ. సి.ఎం. కుర్చీ అంటే సింహాసనం కాదు, అధికారమంటే రాచరికం కాదు. ఇదే కాంగ్రెస్ పార్టీ ఫిలాసఫీ. అధికారమున్నది ప్రజలకు సేవ చేయడానికి. కాని గత పది సంవత్సరాల కాలంలో ఏం జరిగింది అధ్యక్షా? ప్రగతి భవన్‌లో పాలన జరిగింది. రజనీకాంత్ గారి డైలాగ్ ఒకటి ఉంటుంది. చాలా మందికి తెలిసే ఉంటుంది పంచ్ డైలాగ్. అప్పుడప్పుడు ప్రతిపక్ష సభ్యులు కూడా కొన్ని పంచ్ డైలాగ్‌లు కొడుతూ ఉంటారు. 'దేవుడు శాసిస్తాడు, అరుణాచలం పాటిస్తాడు'. అక్కడ ప్రగతి భవన్‌లో దేవుడు శాసిస్తాడు, ఇక్కడ అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు అందరూ కూడా పాటిస్తారు. అందుకే పరిపాలన ఇంత అగమ్యగోచరంగా తయారైంది. అందుకే ప్రజలు వాళ్లను తిరస్కరించారు. ఈరోజు ఒక పారదర్శక పరిపాలన, ఆర్థిక క్రమశిక్షణతో కూడిన పరిపాలన రావాలని మా ప్రభుత్వం కృషి చేస్తోంది.

మనకు తెలంగాణ వచ్చిన తరువాత రూ.16,000 కోట్ల మిగులు బడ్జెట్‌తో మనం రాష్ట్రాన్ని చూసుకున్నాం. ధనిక రాష్ట్రంగా మనం భావించుకున్నాం. కాని 10 ఏళ్ల పరిపాలన తరువాత దాదాపుగా ఈరోజు రూ.7 లక్షల కోట్లు అప్పుగా మిగిల్చిపోయింది గత ప్రభుత్వం. మరి దీన్ని సమర్థించు కుంటూ, కొంతమంది నాయకులు ఏమంటున్నారంటే, మేము ఆస్తులను క్రియేట్ చేశాము, సంపదలను పెంచుతున్నామని చెప్పారు. ఏం ఆస్తులు క్రియేట్ చేశారు అధ్యక్షా? లక్ష కోట్ల రూపాయలు కాళేశ్వరం ప్రాజెక్టులో పెడితే మేడిగడ్డ బ్యారేజ్ మునిగిపోతా ఉంది, సుందిళ్ల, అన్నారం పరిస్థితి ఏముందో తెలియదు. అవా ఆస్తులు? గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆస్తులు నిలబెట్టింది. 60 సంవత్సరాల క్రితం కట్టిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు, 40 సంవత్సరాల క్రితం కట్టిన శ్రీశైలం

ప్రాజెక్టు, 30 సంవత్సరాల క్రితం కట్టిన జూరాల ప్రాజెక్టు నిటారుగా నిలబడి కాంగ్రెస్ పార్టీ డెవలప్‌మెంట్ మోడల్ ఇదీ అని చెప్పి ఈరోజు ప్రపంచానికి సగర్వంగా చాటుతోంది, అదే మా కాంగ్రెస్ మోడల్. మరి బీఆర్ఎస్ మోడల్ ఏంది అంటే కూలిపోతున్న మేడిగడ్డ, శిథిలమవుతున్న పాఠశాలలు, బాత్రూమ్‌లు, టాయిలెట్‌లు లేని వసతి గృహాలు ఇవి బీఆర్ఎస్ పార్టీ మోడల్ అని ప్రజలు నిర్ద్వందంగా తిరస్కరించారు. ఇవన్నీ కూడా చాలా చిన్న విషయాలంటా. కొంతమంది గౌరవ మాజీ మంత్రులు అంటారు కాళేశ్వరం ప్రాజెక్టు కృంగిపోవడం, కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు రాకపోవడం ఇవి చాలా చిన్న విషయాలంటా. మరి పెద్ద విషయాలేందో మాకు అయితే అర్థం కాదు. తెలంగాణ సమాజానికి ఇది చాలా పెద్ద విషయం. లక్షల కోట్ల ప్రజాధనం గోదావరి నీళ్లలో ముంచేసిన విషయం ఇది. అంతకంటే పెద్ద విషయం ఇంకొకటి ఉండదు.

మా పాలమూరు ప్రాజెక్టులకు కూడా వస్తాం. బీఆర్ఎస్ పార్టీ మ్యానుఫెస్టో చూస్తే అన్నీ కూడా అబద్ధమే. ఒక మాట చెప్పాలంటే మా పాలమూరు వాసులకు తెలుసు, మా మహబూబ్‌నగర్ జిల్లా వాసులకు అబద్ధమంటే ఎంత అందంగా ఉంటుంది, అబద్ధమంటే ఏంది అని. అబద్ధమంటే దానికి ప్రతిరూపం కేసీఆర్ గారని చెప్పి మా పాలమూరు వాసులు అంటారు. ఖచ్చితంగా దానికి ఈరోజు రుజువు చూపిస్తాను. 2009 సంవత్సరంలో కేసీఆర్ గారు కరీంనగర్, మెదక్ నుంచి వచ్చి పాలమూరులో ఎంపిగా పోటీ చేశారు. మా ప్రాంతం వాడు కాదు, మాకు అనుబంధం లేదు. అయినా కూడా పాలమూరు ప్రజలు నెత్తిన పెట్టుకొని ఆయనకు రాజకీయ భిక్ష పెట్టి ఎంపీగా గెలిపించారు. ఆరోజు నేను ఆ జిల్లా అధ్యక్షుడిగా కేసీఆర్ గారి వెంబడి వందల సభలలో పాల్గొన్నాను. ఆరోజు కేసీఆర్ గారు మా పాలమూరు ప్రజలకు ఏం చెప్పిండని ఇప్పటికీ గుర్తుకు చేసుకుంటారు. కృష్ణానదిలో కాళ్లు అడ్డం పెట్టి నీళ్లు మలుపుతా, పెండింగ్ ప్రాజెక్టులను 6 నెలల్లో క్లియర్ చేస్తాను, పాలమూరును సస్యశ్యామలం చేస్తానని 2009లో మాటలు చెప్పిన కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తరువాత కూడా పాలమూరుకు మొండి చేయి చూపించిన విషయం మా పాలమూరు ప్రజలు గుర్తు చేసుకుంటూ ఉంటారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదు, జూరాల నుంచి రావలసిన పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్‌ను పైపులకో, కాసులకో, కమీషన్‌లకో కక్కుర్తి పడి శ్రీశైలం బ్యాక్‌వాటర్‌కి తీసుకుపోయి ఇప్పటికీ కూడా ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ కావాలని, ఫారెస్ట్ క్లియరెన్స్ కావాలని రకరకాల క్లియరెన్స్‌లతో ఆ ప్రాజెక్టును త్రిశంఖు స్వర్గంలా మార్చిన ఘనత గత బీఆర్ఎస్ పాలకులది కాదా అని నేను అడుగుతున్నాను. అందుకే ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు ఎడారిగా మారిన పశ్చిమ మహబూబ్‌నగర్ జిల్లాను సస్యశ్యామలం చేయడానికే ఆగమేఘాల మీద కొడంగల్, నారాయణపేట ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసి, శాంక్షన్ చేయించారు. వారికి మా పాలమూరు జిల్లా ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

ఇక ఇండస్ట్రీల విషయానికి వస్తే, మా శ్రీధర్‌బాబు గారి నేతృత్వంలో, గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కి వెళ్లారు. మొదటి రోజు ఏం న్యూస్ రాలేదు. సోషల్ మీడియాలో వాళ్ల పెయిడ్ వారియర్స్ రాసేశారు. అక్కడ ఏం జరుగుత లేదు. గతంలో పోయిన మంత్రి గారు చాలా అద్భుతంగా ఇంగ్లీష్‌మాట్లాడతారు కాబట్టి అందరినీ మైమరపించి MOUలు చేసుకున్నారు, వీళ్లకి ఏమి చేతకాదు విందులు, వినోదాల్లో మునిగి తేలుతున్నారని చెప్పి ట్రోలింగ్ వచ్చింది అధ్యక్షా. కాని తెల్లారి లేచి చూస్తే పేపర్లో హెడ్డింగ్స్ ఏమున్నాయి, గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో, గౌరవ ఐ.టి. ఇండస్ట్రీ శాఖ మంత్రి నేతృత్వంలో రూ.40,000కోట్ల MOUలు సంతకాలు చేసింది మన తెలంగాణ ప్రభుత్వం. మింగుడు పడలేదు అధ్యక్షా. రూ.40,000కోట్ల MOUలు ప్రభుత్వం ఏర్పాటైన తొలి నాళ్లలోనే పోయిన ఫస్ట్ విజిట్‌లోనే ఎట్లా చేయగలుగుతారు, మేము నాలుగైదుసార్లు స్పెషల్ ఫ్లైట్‌లు వేసుకొని వెళ్లినా, ఇంతింత తాటికాయంత అక్షరాలతో ఇంగ్లీష్ పేపర్లో దేశమంతా రాయించుకున్నా, మేము నాలుగుసార్లు పోయినా రూ.19కోట్ల MOUలు దాటలేదు, వీళ్లకు ఒకటేసారి ఫస్ట్ విజిట్‌లోనే రూ.40,000కోట్ల MOUలు ఎట్లా వచ్చింది అని

ముక్కున వేలేసుకున్నారు. అట్లా ముక్కున వేలేసుకొని కామ్‌గా ఉంటే బాగానే ఉండేది కాని ఏం చేశారు అధ్యక్షా? ఇంగ్లీష్ సరిగా మాట్లాడలేదు, డ్రెస్ సరిగా లేదు, అది సరిగా లేదనుకుంటూ మళ్లీ ట్రోలింగ్ చేశారు.

అధ్యక్షా, నేను ఒక మాట చెబుతున్నాను. అదే దావోస్‌లో తమిళనాడు ముఖ్యమంత్రి ఇంగ్లీష్‌లో నిష్ణాతుడు, అయినా కూడా మాతృ భాష తమిళంలోనే అక్కడ అంతర్జాతీయ ప్రతినిధులతో వారు స్పీచ్ ఇచ్చారు. రష్యా దేశ అధిపతి పుతిన్ గారు ఎక్కడికి పోయినా రష్యా భాషలోనే మాట్లాడుతాడు. చైనా దేశ అధ్యక్షుడు ఎక్కడికి పోయినా చైనీస్ భాషలోనే మాట్లాడతాడు. జపాన్ దేశ అధ్యక్షుడు ఎక్కడికి పోయినా జపాన్ భాషలోనే మాట్లాడుతాడు. కొరియా దేశ అధ్యక్షుడు కూడా కొరియా భాషలోనే మాట్లాడుతాడు. అంటే వారి మాతృభాషలోనే మాట్లాడుతారు. అంటే ఇంగ్లీష్ రాకుంటే వాళ్లు పరిపాలనాదక్షులు కాదా? ఇంగ్లీష్ వస్తేనే వాళ్లకి అడ్మినిస్ట్రేషన్ వస్తుందా? ఇంగ్లీష్ నేర్చుకొని వెలగబెట్టి ఎంత బ్రహ్మాండమైన అడ్మినిస్ట్రేషన్ చేశారో ఈ పది సంవత్సరాలలో మనం చూశాం కదా అధ్యక్షా. మా రేవంత్‌రెడ్డి గారు గ్రామీణ తెలంగాణలో చదువుకున్నాడు. ఇంటర్మీడియెట్, డిగ్రీ వనపర్తిలోనే మాతృభాషలో చదువుకున్నాడు కాని గొప్ప పరిపాలనాదక్షుడు. అందుకే పోయిన మొదటి విజిట్‌లోనే రూ.40,000కోట్ల MOU లతోటి మా శ్రీధర్‌బాబు గారు, వారు వచ్చి తెలంగాణకే ఈరోజు గర్వకారణమయ్యారు. ఇది చెప్పడానికి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా నేను సంతోషపడుతున్నాను.

MSME లు మూతబడ్డాయి. ఒక పాలసీ లేదు. కేవలం అసోసియేషన్ మీటింగులకు పోయి ఇంగ్లీష్ మాట్లాడటం తప్ప, వాళ్ల సమస్యలేంది, ఎందుకు లాకౌట్ అవుతుంది, ప్రభుత్వం నుంచి వాళ్లకి ఏం సహకారం కావాలి ఇవన్నీ కూడా ఏరోజు చర్చకు రాలేదు. అందుకే మా ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలు తీసుకుంటది, వాళ్లకు చేయూతనిస్తది, వాళ్లకు ఉపశమనం కలిగించే పాలసీ డెసిషన్‌లు కూడా రాబోయే రోజుల్లో మా మంత్రి గారు, ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ఖచ్చితంగా జరుగుతాయి. మరొక స్వర్ణయుగం manufacturing industry, IT sectorలో తెలంగాణలో రాబోతోంది. మేము అది చేసినాం, ఇది చేసినామని ట్విట్టర్‌లో, ఫేస్‌బుక్‌లో, ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టారు. ఏమి చేశారు అధ్యక్షా, గత పది సంవత్సరాలలో. ఔటర్ రింగ్ రోడ్డులు కట్టారా, ఎయిర్‌పోర్టులు కట్టారా, హైటెక్ సిటీ నిర్మాణం చేశారా, మెట్రో రైల్ తెచ్చారా, ఏమి తెచ్చారు? కొత్త ఐ.టి. పార్కు తెచ్చారా, SEZ లను తెచ్చారా? ఇవన్నీ కూడా గత ప్రభుత్వాలు తెచ్చినవే కదా. ఆ.. తెచ్చుకున్నారు, సెల్ఫీలు తీసుకున్నారు, ఫేస్‌బుక్‌లో పెట్టుకున్నారు దానికి ఫాలోయింగ్, లైక్‌లు తెచ్చి ఖుషీ అయిపోయారు. అది తప్ప తెలంగాణలో పది సంవత్సరాలుగా ఏమి జరగలేదు. ఇప్పుడు నిజంగా తెలంగాణకు స్వర్ణయుగం రాబోతోంది. ఇన్వెస్ట్‌మెంట్‌ల పరంగా పరిశ్రమల పరంగా ఈరోజు ఖచ్చితంగా స్వర్ణయుగం రాబోతోంది.

విద్య గురించి కూడా మనం మాట్లాడుకోవలసిన అవసరమున్నది. ఈరోజు చాలా దారుణమైన పరిస్థితి. తెలంగాణ తెచ్చుకున్నదే మన పిల్లల బాగుకోసం, వాళ్ల భవిష్యత్తు కోసం. కాని పది సంవత్సరాలలో ఏమి జరిగింది? పాఠశాలలు పెరగలేదు. గురుకులాల పేరు మీద Oasis of Excellence నిర్మాణం చేశారు. మా మిత్రులు చెప్పినట్లు ఇంకా అద్దె భవనాలలోనే అక్కడ చదువు కొనసాగుతోంది. మౌలిక వసతుల కల్పన లేదు. అక్కడ టీచర్ల కొరత ఉంది. 20 వేల మంది టీచర్లు రిటైర్ అయిపోతే కనీసం ఒక్క టీచర్‌ని కూడా నియామకం చేసుకునే సోయి గత ప్రభుత్వానికి లేదు. అంతేకాదు 9 వేల మంది విద్యా వాలంటీర్లను ఉన్నఫలంగా ఏకకాలంలో రద్దు చేసి పిల్లలకు విద్యను దూరం చేశారు. ఈరోజు కొన్ని గణాంకాలను నేను ఇవ్వదలచుకున్నాను. అవి తెలిస్తే తెలంగాణ ప్రజలు షాక్ అవుతారు. ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం స్కూళ్ల పరిస్థితిని, విద్యాశాఖ పరిస్థితిని, లేకుంటే ఆ ప్రాంతంలో ప్రతి రాష్ట్రంలో ఎడ్యుకేషన్ ఎట్లా ఉంది అని సర్వే చేస్తుంది. ఆ సర్వేలో ఏం తేలింది అధ్యక్షా, వింటే తెలంగాణ ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటారు. ఈరోజు పాఠశాలల పనితీరులో 36 రాష్ట్రాలు ఉంటే మనది 31వ స్థానం అధ్యక్షా. మౌలిక వసతుల సదుపాయాల

కల్పనలో మనది 32వ స్థానం. Learning outcomes అనేది చాలా పెద్ద సబ్జెక్టు అధ్యక్షా, ఇది టీచర్లకు, విద్యానేత్తలకు తెలుసు. ఆ learning outcomes లో 36 రాష్ట్రాలలో మనది 35వ స్థానం. అంటే కేవలం మేఘాలయ రాష్ట్రం కంటే మనం ముందు ఉన్నాం. ఇదీ పది సంవత్సరాలలో విద్యలో మనం తెచ్చుకున్న పురోగతి, మనం ముందుకు పోయిన పరిస్థితి.

11.00 ఉ. ఉపాధ్యాయ శిక్షణలో 25వ స్థానం, అడ్మినిస్ట్రేషన్‌లో 27వ స్థానంలో ఉన్నాము. నేను విద్యా యాత్ర అనే పేరుతో మా నియోజకవర్గంలో తిరుగుతూ మౌలిక సదుపాయాలు ఏమున్నాయి, వారికేమైనా రెమిడీ ఇవ్వవచ్చా, వెనువెంటనే వారికి ఉపశమనం కలిగించవచ్చా అని ప్రతి పాఠశాలను, ప్రతి హాస్టల్‌ను విజిట్ చేశాను. మా నియోజకవర్గంలో రెండు బీసీ హాస్టల్స్ బాలికలకు, బాలురకు ఉన్నాయి, 350 మంది బాలికలు ఒక అద్దె భవనంలో ఉంటారు, ఒక్కొక్క గదిలో పదిహేను, ఇరవైమంది ఉంటారు. కాళ్లు చాపుకుంటే ఒకరి మోహం ఒకరికి తగులుతుంది, బెడ్స్ లేవు, బెడ్‌షీట్స్ లేవు, టాయిలెట్స్ లేవు, వంట గది కూడా లేనటువంటి దుర్భర పరిస్థితులలో మన చిన్నారులు గడిపారు. ఇదా అభివృద్ధి, ఇదేనా మనం గొప్పగా చెప్పుకోవాలి? ఇన్‌ఫ్యాక్ట్ ఇండియా టుడే మ్యాగజైన్‌లలో పత్రికా ప్రకటనలు వేసుకొని మేము గొప్పగా పరిపాలన చేశామని, మేము నెంబర్ వన్ అని చెప్పుకుంటే సరిపోదు. గ్రామాలలోకి వెళ్లి ఏ రోజైనా పాఠశాలలు ఏ విధంగా ఉన్నాయని గానీ మా పిల్లలు ఏ విధంగా చదువుకుంటున్నారు, వారి ఆర్థిక పరిస్థితి ఏంటని ఎప్పుడైనా సర్వే చేయించారా? పెయిడ్ సర్వేలు తప్ప నిజమైన సర్వేలు ఏనాడు చేయలేదు. పెయిడ్ సర్వేలను నమ్ముకొని బిఆర్ఎస్ పార్టీ సభ్యులు ప్రతిపక్షస్థానంలో కూర్చున్నారు, ప్రజలను నమ్ముకున్న మేము అధికార పక్షంలో కూర్చున్నామని చెప్పడానికి మాకు ఎటువంటి సందేహం లేదు.

అదే విధంగా ఇంజనీరింగ్ కళాశాలల గురించి మాట్లాడితే .. మన రాష్ట్రంలో 2014వ సంవత్సరం నుండి ఇప్పటివరకు 150 ఇంజనీరింగ్ కళాశాలలు మూతబడ్డాయి. గ్రామీణ ఇంజనీరింగ్ కళాశాలలు మూతబడితే, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆగిపోతే మన పేద విద్యార్థులు ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీ చదువులకు నోచుకోవద్దా? వారి గురించి ఏమైనా చర్యలు తీసుకున్నారా లేదంటే కేవలం గత ప్రభుత్వం నాలుగు ఇంజనీరింగ్ కాలేజీలు మాత్రమే ఏర్పాటు చేసిందంటే వారికి సాంకేతిక విద్య మీద ఉన్న శ్రద్ధ మనకు ఈ రోజు అర్థమైతున్నది. గ్రామీణ ప్రాంతాలలో నివసించే విద్యార్థుల కోసం 50 ఐటిఐ కాలేజీలకు రెండు వేల కోట్ల రూపాయలను ఇచ్చి ప్రపంచంలోనే దిగ్గజ సంస్థలైన టాటా, విప్రో, మహేంద్ర లాంటి సంస్థలను తీసుకొచ్చి మన తెలంగాణ విద్యార్థులను స్కిల్డ్ వర్క్‌ఫోర్స్‌గా ప్రపంచానికి అందించే విధంగా మా గౌరవ ముఖ్యమంత్రిగారు, మా ఐటి మినిస్టరుగారు, మా మంత్రి వర్గం బాధ్యత తీసుకుంటుందని గర్వంగా చెబుతున్నాను. రాబోయే అయిదు సంవత్సరాలలో మేము లక్షల మంది స్కిల్డ్‌వర్క్ మ్యాన్‌పవర్‌ను ప్రపంచ దేశాలకు అందిస్తామని తెలియజేస్తున్నాను. అలాగే గత ప్రభుత్వంలో జరిగిందేమిటంటే విద్యా వ్యవస్థ విధ్వంసం, ఆర్థిక వ్యవస్థ విధ్వంసం, హాస్పిటల్ వ్యవస్థ విధ్వంసం..విధ్వంసాల చరిత్ర గల పదేండ్ల బీఆర్ఎస్ పరిపాలన తప్ప అభివృద్ధి ఎక్కడా మాకు కనపడలేదు. కేవలం పత్రికలలో, అడ్వర్‌టైజ్‌మెంట్‌లలో తప్ప వాస్తవంగా ఎక్కడా అభివృద్ధి జరుగలేదు.

అదే విధంగా మూసీ రివర్ ఫ్రంట్ అథారిటీ – మొన్న లండన్‌కి వెళ్లారు, అక్కడ థేమ్స్ నదికి సంబంధించి ఏ విధంగానైతే అభివృద్ధి జరిగిందో అదే విధంగా మూసీ రివర్ ఫ్రంట్‌లో కూడా జరుగుతుందని మాకు నమ్మకం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గతంలో కేసిఆర్‌గారు అన్న మాటలు ఇంకా జోకులుగా పేలుతున్నాయి. హుస్సేన్‌సాగర్ నీళ్లు టెంకాయ నీళ్లలా మారుతాయి, తాగవచ్చు అన్నారు మరి ఆ నీళ్లను మనం తాగుతున్నామా? టెంకాయ నీళ్లు కాదు కదా ఆఖరికి "మిషన్ భగీరథ" నుండి వచ్చే నీళ్లను కూడా త్రాగడం లేదు. ఎందుకంటే ఆ నీళ్లు ఫిల్టర్ కాకుండా మురికి నీళ్లు వస్తున్నందున మళ్లీ ప్రజలు భూగర్భ జలాలను ఆశ్రయించి వాటర్ ఫిల్టర్ ప్లాంట్లను పెట్టుకొని మంచినీళ్లు తాగుతున్నారు. చాలా ప్రాంతాలలో ఈ మిషన్

భగీరథ నీళ్లు త్రాగడానికి అనర్హంగా ఉన్నాయనే విషయాన్ని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేస్తున్నాను.

ఇంకొక విషయమేమంటే క్యాస్ట్ సెన్సెస్/ కులగణన. ఈ రోజు బిసి, ఎస్సి, ఎస్టి వర్గాలు మా వాటా ఎంత, మా జనాభా ఎంత, మా లెక్కలు మాకు కావాలని చెప్పి వెనుకబడిన తరగుతులన్నీ అడుగుతున్నాయి. అదెంత పెద్ద విద్య అధ్యక్షా? మా జాతీయ నాయకత్వం కూడా కులగణన జరుపుతామని నిర్ణయం తీసుకున్నది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా నిర్ణయం తీసుకుంది. రేపు అసెంబ్లీలో కూడా నిర్ణయం ఖచ్చితంగా ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇతర రాష్ట్రాలలో అధికారంలో ఉంది, అక్కడ కులగణన అనేది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం ఉన్న రాష్ట్రాలలో శ్రీకారం చుట్టింది. బీజేపి పాలిత రాష్ట్రాలు కాకుండా ఇతర రాష్ట్రాలు కులగణనకు అంగీకారం తెలిపి ఇప్పటికే ఆ ప్రక్రియ కూడా మొదలు పెట్టడం జరిగింది.

ఇంకొక విషయం.. సామాజిక తెలంగాణ గురించి మాట్లాడితే నిన్ననే మన గౌరవ మాజీ ముఖ్యమంత్రిగారి కుమార్తె వచ్చి జ్యోతిరావు పూలే గారి విగ్రహం శాసనసభ ఆవరణలో ఏర్పాటు చేయాలని కోరడం ఎంత ఆశ్చర్యం? ఎంత హాస్యాస్పదమని ప్రజలు నవ్వుకుంటారని కూడా వారికి తెలీదు. గడచిన పది సంవత్సరాల నుంచి వారిని ఎవరు అడ్డుకున్నారని నేను అడుగుతున్నాను. గత ప్రభుత్వంలో మంత్రివర్గాలు ఎవరి దగ్గర ఉన్నాయనేది ఒక్కసారి లెక్క తీసుకుందాము. బీసి, ఎస్సి, ఎస్టి వర్గాలకు ఏ మంత్రి పదవులు వారి పరిపాలనలో దక్కాయనేది చెప్పాలి. మా పరిపాలనలో ఏ విధంగా దక్కాయెూ ఒక్కసారి లెక్క తేల్చుకుందాము. గత ప్రభుత్వంలో పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖలకు ఒక మంత్రి, బిసి వెల్ఫేర్ శాఖకు బిసి మంత్రి, ఎస్.సి వెల్ఫేర్‌కు ఎస్.సి మంత్రి, ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంటు, ట్రైబల్ వెల్ఫేర్‌కు ఎస్.టి మంత్రి, ఎక్సైజ్ అండ్ టూరిజం శాఖకు ఒక బిసి శాసనసభ్యునికి ఇచ్చారు. మరి ఈ ప్రభుత్వంలో పన్నెండు మంది శాసనసభ్యులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తే ఇందులో చాలా పవర్‌ఫుల్ పోర్ట్‌ఫోలియెూ ఫైనాన్స్ శాఖ ఎస్.సి. శాసనసభ్యుని చేతిలో ఉన్నది. హెల్త్ అండ్ వెల్ఫేర్ అనేది చాలా పెద్ద పోర్ట్‌ఫోలియెూ అయినప్పటికీ ఇది కూడా ఒక దళిత శాసనసభ్యుని చేతిలో ఉంది. ట్రాన్స్‌పోర్ట్‌కు బిసి శాసనసభ్యులు మంత్రిగా ఉన్నారు, పంచాయితీరాజ్‌కు సంబంధించి అత్యధిక నిధులు ఈ శాఖనుండే ఖర్చు చేస్తాము ఈ శాఖ ఒక గిరిజన బిడ్డ చేతిలో ఉన్నదంటే ఇంతకంటే సాక్ష్యం ఏమి కావాలి అధ్యక్షా? సామాజిక తెలంగాణ కోసం, తెలంగాణ బ్రతుకు కోసం, తెలంగాణ భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ తప్ప ఇంకొక పార్టీ పని చేయదు అనడానికి ఇంతకంటే గొప్ప సాక్ష్యం ఏమి కావాలి? మా మిత్రులు మా మాట వినరు, మేము చెప్పేది ఏది కూడా వారికి ఎక్కదు ఎందుకంటే అధికార మత్తులో ఉన్నారు కాబట్టి అటువంటి వారి కోసం నేను కూడా ఈ మధ్య వేమన పద్యం, సుమతీ శతకం చదువుతున్నాను. ఎందుకంటే ఆ మధ్య ప్రధాన ప్రతిపక్షంలో కూర్చున్న ఒక నాయకుడు వేమన పద్యం చెప్పారు. ముఖ్యమంత్రి గారిని ఉద్దేశించి చాలా బ్యాడ్‌గా అన్నారు. నేను కూడా వీళ్లనుద్దేశించి ఒక మాట చెప్పి ముగిస్తాను. "తివిరి యిసుమున తైలంబు దీయవచ్చు, దవిలి మృగతృష్ణలో నీరు ద్రావవచ్చు, తిరిగి కుందేటి కొమ్ము సాధింపవచ్చు, చేరి మూర్ఖుల మనస్సును రంజింపరాదు". దీనితో నేను ముగిస్తున్నాను.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి(జనగాం):- అధ్యక్షా, మొట్టమెదటిసారిగా ఈ శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. అదే విధంగా మా భారత రాష్ట్రసమితి పక్షాన మాట్లాడే అవకాశం ఇచ్చిన మా నాయకుడు కేసిఆర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగం అంటే బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజున గవర్నర్ గారి మొదటి ప్రసంగం ఉంటుంది కనుక ఒక స్థూలమైన, నిర్దిష్టమైన ప్రణాళికతో కూడిన అంశాల మీద గవర్నర్ గారి ప్రసంగం ఉంటుందని మేమందరం భావించాము. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు వారు ఏదైతే చెప్పారో నిర్దిష్టమైన హామీలు, గ్యారంటీలకు సంబంధించి రకరకాలు ఇస్తారు కాబట్టి వాటిని గురించి గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరచి సమయానుకూలంగా ఎప్పుడు ఏం చేస్తారో, నిధులకు

సంబంధించి మెన్షన్ చేస్తారని అనుకున్నాము. కానీ కొన్ని విషయాలు తప్ప నిర్దిష్టమైన విషయాలు, ప్రణాళికలు గానీ, వారిచ్చిన హామీల గురించి గానీ పొందుపరచకపోవడం నిజంగా చాలా బాధాకరం.

ప్రజాపాలన అని గొప్పగా ఇందులో చెప్పుకున్నారు కానీ గవర్నర్ గారి ప్రసంగంలో మొత్తంగా ఒక్క మాటలో చెప్పాలంటే ముప్పై మోసాలు, అరవై అబద్ధాలుగా కనిపిస్తున్నది. మీ ప్రభుత్వమే 420 హామీలు ఇచ్చిందని చెప్పినప్పుడు మా మిత్రులు ఆనాడు ఉద్యమంలో కూడా మిత్రులుగా ఉన్న శ్రీనివాస్‌రెడ్డి గారు, వీరేశం గారు కూడా కొత్తగా ఏమైనా భిన్నంగా చెబుతారా అని అనుకుంటే మేము నాలుగు వందల ఇరవై అన్నామని వారు కూడా 420 హామీలనిచ్చి ఈ హామీలను 420 ఫీట్ల లోపటికి పాతిపెట్టినట్లు ఉంది తప్ప ఈ ప్రసంగంలో వాటి గురించి మాత్రం ప్రస్తావించలేదు. మొత్తం ప్రసంగం చూస్తే అరచేతిలో వైకుంఠం చూపినట్లు ఉంది, అరవై రోజులలో చేతులు ఎత్తివేసేట్లు ఉన్నారు. గొప్పగా ప్రజావాణి గురించి చెప్పారు. ముఖ్యమంత్రి గారు ప్రమాణ స్వీకారం చేసే రోజునే ప్రజాదర్బారు పెట్టి ప్రగతి భవన్ దగ్గర ఉన్న ముండ్ల కంచెలను బద్దలు కొడతామని చెబితే రాష్ట్ర ప్రజలందరు కూడా ఈయన ఏదో కొత్త మోడల్ చెబుతున్నారు ఈయనేదో చేస్తారేమోనని అనుకున్నారు. ఆ తరువాత ప్రజా దర్బారు కాదు ప్రజావాణిని పెడతామని అన్నారు. అదే ప్రగతి భవన్‌లో భాగంగా ఉన్న జనహితలోనే మేము వెయ్యి మంది జర్నలిస్టులతో సమావేశాన్ని ఏర్పాటుచేసి జర్నలిస్టులకు వంద కోట్ల రూపాయలు రిలీజ్ చేసింది కూడా అక్కడే. అదే భవనంలో అంగన్‌వాడీలకు అన్నం పెట్టి వాళ్ల జీతభత్యాలను పెంచింది కూడా అక్కడే. దళితుల జీవితాల్లో మార్పును తీసుకురావాలని చెప్పి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తే అందులో గౌరవ మంత్రివర్యులు భట్టి విక్రమార్క గారు ఆనాడు కూడా వచ్చి మొత్తం చర్చించి నిర్ణయం తీసుకున్నది కూడా అక్కడే. ఆనాటి వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి గారి నాయకత్వంలో రైతు నాయకులందరూ అక్కడికి వచ్చినపుడు రైతులతో మాట్లాడి రైతుబంధును ప్రవేశపెట్టింది కూడా అదే జనహితలోనేనని తెలియజేస్తున్నాను. అదే జనహితలో సింగరేణి కార్మికులకు కూడా భోజనం పెట్టి వారి సమస్యలు తీర్చింది కూడా అక్కడే. అంతే తప్ప అదేదో ప్రజలకు దూరంగా ఉన్న భవనం కాదు. ప్రజల భవనంగా ప్రగతి భవన్ విరాజిల్లింది.

11.10 ఉ. వేలాది, లక్షలాది మంది ప్రజలు ముఖ్యమంత్రి గారిని కలిసిన ప్రగతి భవన్ పేరును మార్చారు, బాగుంది. ప్రజా దర్బార్ అన్నారు, ప్రజావాణి అన్నారు. ప్రతి రోజు ఒక గంట సేపు ప్రజా భవన్‌లో కూర్చొని ప్రజల బాధలను స్వయంగా వింటాను, స్వయంగా వింటేనే ప్రజల సమస్యలు తీరుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు చెప్పారు. మేము నిజంగానే ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రజల బాధలు వింటారని అనుకున్నాము, ప్రజాభవన్‌కు ఒక్క రోజు వచ్చారు మొత్తం మీద 6 నిమిషాలు ప్రజల బాధలు విన్నారు, అప్లికేషన్లు తీసుకున్నారు. ఆ తరువాత మంత్రులందరూ రోజుకు ఒకసారి ప్రజావాణి కార్యక్రమానికి వెళ్లాలని వారే అన్నారు. వారానికి ఒకరు, అప్పుడో ఇప్పుడో ఒక్కొక్కరు వెళ్లారు, ఆ తరువాత మంత్రులు మాకు కూడా శాఖలు వచ్చాయి, మేము కూడా బిజీగా ఉంటామని చివరికి కీలక అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి వెళతారని చెప్పారు. కానీ ఆ అధికారులు కూడా రెండు, మూడు రోజులపాటు వెళ్లారు. ఒక అధికారి వచ్చారు, మళ్లీ ఆ అధికారి మారారు, చివరికి రెండు నెలలు అంటే 60 రోజుల తరువాత ఔట్ సోర్సింగ్‌లో ఉన్న డేటా ఎంట్రీ ఆపరేటర్లు తమ సమస్యలను చెప్పుకుందామని వందల కిలోమీటర్ల దూరం నుండి వచ్చిన వారి అప్లికేషన్లు తీసుకునే దుస్థితి ఉంది. ఇవ్వాళ ముఖ్యమంత్రి గారికి సమయం లేకపోయినట్లయితే మంత్రులు, కీలక అధికారులు, అధికారులు లేకపోతే ఇంక ఎవరో వస్తారని అన్నారు. అధికారులే లేకుండా డేటా ఎంట్రీ ఆపరేటర్లతో అప్లికేషన్లను తీసుకునే పరిస్థితి వచ్చింది, చివరికి ఒక డ్రాప్ బాక్స్ పెడతారని మాకు అర్థమవుతున్నది.

ఇప్పుడే మా మిత్రులు శ్రీనివాస్‌రెడ్డి గారు చెప్పారు, ఇంతకుముందు కేసిఆర్‌గారు ఎవరో ఆదేశిస్తే ఇంకెవరో పాటిస్తారని చెప్పారు. ముఖ్యమంత్రి గారు రెండు నెలల సమయంలో తప్పనిసరిగా అధిష్టానం దగ్గరికి వెళ్లాలి కాబట్టి

సగటున వారానికి ఒకసారి వెళ్లారు, ఆ పక్కనే ఉన్న ప్రజా దర్బార్ నుంచే ముఖ్యమంత్రిగారు వెళతారు కాబట్టి కనీసం వారానికి ఒకసారైనా వస్తే బాగుండేది. వారు ఏదైతే చెప్పారో అదే విధంగా వాళ్ల అధిష్టానం దేవుడు శాసిస్తాడు, ఇక్కడ అరుణాచలం పాటిస్తాడు. ఇప్పుడు అదే కదా వారు చెప్పింది, ఎవరు శాసిస్తున్నారు? ఎవరు పాటిస్తున్నారు? 60 రోజుల్లో 6 నిమిషాలు కూడా ప్రజావాణి కార్యక్రమానికి వెళ్లనిది ప్రజా పాలన ఎట్లా అవుతుందని మేము ప్రశ్నిస్తున్నాము. మేము ఒకటే కోరుతున్నాము, ఇవ్వాళ ఖచ్చితంగా ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు సత్తుపల్లి నుంచి అలంపూర్ వరకు వందల కిలోమీటర్ల నుంచి ఇక్కడికి వస్తున్న వారి అప్లికేషన్లు తీసుకుంటున్నారు, వారికి ఒక ఎస్ఎంఎస్ పంపిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు దయచేసి ఇప్పటికైనా ప్రతి రోజు ఒక గంట సమయం ప్రజావాణి కార్యక్రమానికి కేటాయించాలని కోరుతున్నాము. ఇది మేము కోరడంలేదు, మీరు చెప్పిందే పాటించమని అడుగుతున్నాము. లేనట్లైతే ఈ రెండు నెలలలో.... మీరు శ్వేత పత్రాలంటే బాగా ఇష్టపడుతున్నారు, ఒక దాని మీద ఇచ్చాము, రెండో దానిమీద ఇస్తాము, మూడో దాని మీద ఇస్తామని అన్నారు. రెండు నెలల్లో ఎన్ని సమస్యలు వచ్చాయి, ఎన్ని సమస్యలను పరిష్కరించాము, 60 రోజుల్లో ఏమైందో, ఒక్కరి సమస్య అయినా పరిష్కరించారా? పరిష్కరిస్తే ఈ సభలో ప్రవేశ పెట్టాలని మేము కోరుతున్నాము.

ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేశామని గొప్పగా చెప్పారు. ప్రజలందరూ పిచ్చోళ్లు కాదు, ఇది అత్యున్నత సభ, చట్ట సభలలో అబద్ధాలు ఆడడం చాలా నేరం, గవర్నర్ గారి ప్రసంగంలో చేర్చడం చాలా ఘోరం. అన్నదాతలను ఆగం చేసుకుంటూ, మహిళలను మోసం చేసుకుంటూ రెండు గ్యారంటీలను నెరవేర్చామని చెప్పుకుంటున్నారు. ఇది కాంగ్రెస్ గ్యారంటీ కార్డు (కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను చూపుతూ) ఆరు గ్యారంటీలలో 13 అంశాలు ఉన్నాయి. ఆ 13 అంశాలలో ఒక్క అంశం, మొదటి గ్యారంటీ మహాలక్ష్మి అనే పథకంలో మొదటి హామీ రూ.2,500/- ప్రతి మహిళకు ఇవ్వాలి, రెండవది రూ.500/-లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని, మూడవది ఉచిత బస్సు ప్రయాణం. ఒక గ్యారంటీలో ఒక పథకాన్ని అమలు చేసి పదిహేను కోట్లమంది ప్రయాణించారని చెప్పారు, బాగుంది.

మరో విషయాన్ని కూడా కాంగ్రెస్ నేతలు చెప్పారు, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10,00,000/-... చేయూత అనే పథకం ద్వారా మొదటి భాగంలో నాలుగు వేల మందికి ఇస్తామని చెప్పారు, ఇందులో పది లక్షల రూపాయలు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఇచ్చారా? మొన్న జనవరి 26న గవర్నర్ గారు మాట్లాడుతూ ఇప్పటివరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.20 కోట్లు ఖర్చు పెట్టామని చెప్పారు, సంతోషం. ఇరవై కోట్లు ఖర్చు పెట్టారు, అరవై కోట్ల ప్రచారం చేసుకున్నారు. ఇవ్వాళ భారతదేశంలో ఎక్కడ చూసినా రెండు హామీలు అమలు చేశామని చెప్పుకుంటున్నారు. ఏ టీవీ, ఏ పేపర్, ఏ హోర్డింగ్, ఏ బస్సు చూసినా ప్రచారం తప్ప ఏమీ లేదు. 13 అంశాలలో రెండు చేసి, రెండు హామీలు అమలు చేశామని చెప్పుకోడానికి ఎట్లా మనసొప్పుతుంది, దాన్ని గవర్నర్ ప్రసంగంలో ఎట్లా చేర్చారని నేను ప్రశ్నిస్తున్నాను. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించారు బాగుంది, కానీ మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. బస్సుల సంఖ్య పెంచలేదు, బస్సుల ట్రిప్పులు పెంచలేదు, చాలా చోట్ల, చాలా సమస్యలు ఉన్నాయి. కావాలంటే ఇంకా బస్సుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉన్నది, దానికి ఏం చర్యలు తీసుకుంటున్నారో చెప్పండి. అంతేకాదు మహాలక్ష్మి పథకంలో మిగతా వాటికోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు, వంద రోజుల సమయం కావాలని చెప్పాం కదా, మీరు ఎందుకు ఆగరని అడుగుతున్నారు. మేము ఆగడానికి సిద్ధం, కానీ మీరు ఏం చెప్పారు?

రైతు బంధు డిసెంబర్ నాలుగో తారీఖునే ఇస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు, అదే కాదు తొమ్మిదో తారీఖున రైతు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. మీరు చెప్పిన దానినే మేము అడుగుతున్నాము తప్ప మీరు వంద రోజులు అన్నారా లేదంటే ఏమన్నారనేది ఒక్కసారి మీరు మాట్లాడిన వీడియోలు అన్నీ చూడండి. మేము కాదు మీరే డెడ్‌లైన్ పెట్టారు, మూడో తారీఖున కాగానే నాలుగో

తారీఖున ఇస్తాము, తొమ్మిదో తారీఖున ఇస్తాము, గత ప్రభుత్వం చేయలేదని మీరు చెప్పారు, కాబట్టి ఇవ్వాళ చేయని వాటిని చేసినట్లు ప్రచారం చేసుకోవడం కరెక్ట్ కాదు.

ఆరున్నర లక్షల మంది ఆటో డ్రైవర్లు రోడ్ల మీదకు వచ్చారు. ఆరున్నర లక్షల మందిలో కొంత మందికే సొంత వాహనాలు ఉన్నాయి, కొంతమంది రుణం తీసుకున్నారు, మరి కొంతమంది రోజుకు రూ.300/- ఖర్చు పెట్టి కిరాయి ఆటో నడిపిస్తున్నారు. నిన్నటి వరకు 21 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఏ మహిళలకు అయితే మీరు ఉచితంగా ప్రయాణం చేయాలని గొప్పవరం ఇచ్చారని మీరు భావిస్తున్నారో.. ఈ 21 మంది ఆటో డ్రైవర్ల భార్యలకు రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని వారి తరఫున కోరుతున్నాను. అంతేకాదు మీరు కూడా ఇందులో ప్రకటించారు, ఆరున్నర లక్షల మందికి ఇవ్వాళ 70 నుంచి 80 శాతం ఆదాయం తగ్గిపోయి వారికి కేవలం 20, 30 శాతమే ఆదాయం వస్తున్నది. ఇవ్వాళ వాళ్ల పొయ్యిలో పిల్లి లేవలేని పరిస్థితి ఉన్నది. ఎందుకంటే వాళ్లు రోజుకు రూ.300/- కిరాయి కట్టాలి, రూ.200/- డీజిల్ పోయించుకోవాలి, వాళ్లకు కనీసం వెయ్యి రూపాయలైనా రావాలి, కానీ ఐదు వందలు, ఆరు వందల రూపాయలు వస్తుంటే EMIలు కట్టలేక, ఇంట్లో భోజనం పెట్టలేక 21 మంది ఆటో డ్రైవర్లు చనిపోయారు, ఈ ఆత్మహత్యలు ఆగాలంటే ఖచ్చితంగా వాళ్లకు ఉన్న ఆటో రుణ మాఫీని దయచేసి.... (మైక్ కట్)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- ఆయన ఆవేదన, ఆందోళన చూసి ఒక్క నిమిషం మాట్లాడదామని అనుకున్నాను. గౌరవ సభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారు ఒక సందర్భంలో మేనిఫెస్టో గురించి మాట్లాడుతున్నారు, ఇంకో సందర్భంలో తనకు అనుకూలమైన సబ్జెక్టు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. నేను ఈ రోజు గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 13 అంశాలలో ఒక ప్రధానమైన అంశం, మేము పెట్టుకున్న గ్యారంటీలలో ఒక ప్రధానమైన అంశం. నేను సూటిగా వారిని గానీ, వారి పార్టీ వారిని అడుగుతున్నాను, రాజకీయాలకు సంబంధించి ఏదైనా ప్రజలకు ఉపయోగపడే ఒక విధానపరమైన నిర్ణయం తీసుకున్నప్పుడు వారు వ్యతిరేకమా, లేకుంటే అనుకూలమా అనే విషయం చెప్పాల్సి ఉంది. మేము ప్రవేశపెట్టిన మహిళల ఉచిత బస్సు ప్రయాణం పథకానికి టిఆర్ఎస్ పార్టీ/బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకమా? వారి స్టాండ్ చెప్పమని కోరుతున్నాను.

రెండవది – ఆనాడే మేనిఫెస్టోలో పెట్టినప్పుడు చిన్నచిన్న సమస్యలు ఏర్పడతాయనే ఆటో డ్రైవర్ల సంక్షేమం మా బాధ్యత అని, ఆ బాధ్యతలో భాగంగానే సంవత్సరానికి రూ.12,000/-లు ఆటో డ్రైవర్లకు ఇచ్చే సంక్షేమ పథకాన్ని కూడా ఆ రోజు మేనిఫెస్టోలో పెట్టాము. వంద రోజులలో అన్ని పథకాలను మొదలు పెడతామని చెప్పినా ఓపిక లేకుండా ఈ రోజు ప్రజలను పక్కదారి పట్టించేందుకు, ప్రతి సందర్భంలో కూడా వంద రోజులు కాకపోయినా ఇంతకుముందు మా సోదరులు శ్రీనివాస్ రెడ్డిగారు చెప్పినట్లు 48 గంటల్లోనే మా బాధ్యతలో భాగంగా 13 అంశాలకు సంబంధించి రెండు ప్రధానమైన వాగ్దానాలను అమలు చేస్తామంటే మీరు ఖచ్చితంగా అమలు చేశారు, ఇంకా అమలు చేయాల్సింది. ఇంకా అరవై రోజులు కాలేదని మంచి సలహాలు, సూచనలు ఇస్తారని మేము ఆశిస్తున్నాము. ఈ రోజుకి కూడా మేము చెబుతున్నాము, ఈ రోజు గవర్నర్‌గారి ప్రసంగంలో మేము ఎక్కడా మరిచిపోలేదు, ఇంకా వంద రోజులు కాలేదు, మరో రెండు గ్యారంటీలకు సంబంధించిన అంశాన్ని గౌరవ గవర్నర్ గారు వారి ప్రసంగంలో పెట్టడం జరిగింది. ఈ రోజు మేము సభా ముఖంగా చెబుతున్నాము, ఆటో డ్రైవర్ల సంక్షేమమే మా ప్రాధాన్యత, మా బాధ్యతగా ఖచ్చితంగా చెబుతున్నాము, వారికి కూడా అభయం ఇస్తున్నాము, ఆటో డ్రైవర్ల సంక్షేమం ప్రధానమైన బాధ్యతగా ప్రాధాన్యతనిచ్చి రాబోయే బడ్జెట్‌లో వారికి ఇస్తామన్న రూ.12,000/-లు ప్రతి సంవత్సరం ఖచ్చితంగా ఇవ్వడం జరుగుతుందని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

11.20 ఉ.

డా.పల్లా రాజేశ్వర్‌రెడ్డి:- అధ్యక్షా, శ్రీధర్‌బాబు గారు అడిగిన దానిని మేము ఖచ్చితంగా ఆహ్వానిస్తున్నాము, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించేందుకు ఇంకా బస్సుల సంఖ్యను పెంచాలి, అదే విధంగా

ఆర్‌టిసి ఉద్యోగులందరిని ప్రభుత్వోద్యోగులుగా గుర్తిస్తూ జి.ఓను మా ప్రభుత్వం విడుదల చేసిన దానిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా అమలు చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అమలు చేశామని చెప్పారు, ఈ ప్రభుత్వం చెప్పింది ఎలా ఉందంటే ....

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

అధికారపక్ష సభ్యులు ఇందాక మాట్లాడినప్పుడు మేం విన్నాము. నేను మాట్లాడుతుంటే మధ్యలో మంత్రిగారు లేచి మాట్లాడడం, అధికారపక్ష సభ్యులు కామెంట్స్ చేస్తే ఎలా? మేం మాట్లాడిన తరువాత మళ్లీ మీరు కావాలంటే కామెంట్స్ చేసుకోండి, మాకు అభ్యంతరం లేదు. ఈ కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారంటీలు ఎలా ఉన్నాయంటే "పంచ పాండవులంటే మంచం కోళ్లవలె ముగ్గురని రెండే వేళ్లు చూపించారట". ఆ విధంగా ఆరు గ్యారంటీలలో పదమూడు అంశాలతోబాటు 420 హామీలు, ఈ 420 హామీల గురించి మేం అడగడం లేదు. కేవలం ఈ పదమూడు అంశాల గురించే అడుగుతున్నాము. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఖచ్చితంగా ఎవరైతే ఆటో డ్రైవర్లు ఉన్నారో వారి గురించి మేం మూడు డిమాండ్లను ప్రభుత్వం ముందు పెడుతున్నాము. చనిపోయిన 21మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలకు తక్షణమే 20 లక్షల రూపాయల నష్టపరిహారం ప్రకటించాలి. రెండవది వారి కుటుంబాలు ఎవరైతే ఇవ్వాళ 300 రూపాయల కిరాయి తీసుకొని 200 రూపాయల డీజిల్ తీసుకొని 500 రూపాయల కూలీ కూడ పడటం లేదు కాబట్టి ఆ కుటుంబాలకు సంబంధించి వ్యవసాయానికి రుణమాఫీ ఎలా ఇస్తున్నామో ఆటో డ్రైవర్ల కుటుంబాలు కూడా బీదవాళ్లు, చదువుకోని వాళ్లు, వారందరు గ్రామీణ ప్రాంతాల నుంచి బ్రతుకుదెరువు కోసం వచ్చినందున ఆటో రుణమాఫీ కూడా చేయాలని ఈ సందర్భంగా మేం కోరుతున్నాము. మూడవది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కుటుంబాలకు సంవత్సరానికి 12వేల రూపాయలు ఇస్తామని చెప్పింది కానీ అది సరిపోదు, ఒక్కొక్క ఆటో డ్రైవర్ కుటుంబానికి నెలకు 12వేల రూపాయలు చెల్లించినట్లైతే ఆరున్నర లక్షల కుటుంబాలకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ ప్రభుత్వ ప్రచారం ఎంత ఉందనేది చెప్పాలంటే 20 కోట్ల రూపాయల పనిచేసి 60 కోట్ల రూపాయల ప్రచారం చేసుకుంటున్నారు. 15కోట్ల మందికి లబ్ధి కల్పించారు, మేం దానిని ఆహ్వానిస్తున్నాము. ఆర్‌టిసి బస్సులు పెంచి మహిళలందరికి మరింత సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని కోరుతున్నాను. ఆరు గ్యారంటీలు, పదమూడు అంశాలకు సంబంధించి వంద రోజుల్లో అమలు చేస్తామనే విషయాన్ని గవర్నర్‌గారి ప్రసంగంలో ప్రస్తావిస్తే బాగుండేది. ఈ తెలంగాణ రాష్ట్రంలో 57 నుంచి 60 శాతం గ్రామీణ ప్రజలంతా వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తారు. వ్యవసాయ ఆధారిత సంబంధిత పరిశ్రమల మీద ఆధారపడి ఉంటారు. వాటి గురించి గవర్నర్ గారి ప్రసంగంలో ఒక చిన్న పేరాను మాత్రమే మెన్షన్ చేశారు. గవర్నర్ గారి ప్రసంగంలో మెన్షన్ చేయని దాని గురించి కూడా వారి సభ్యులు మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాలలో ఏమీ అభివృద్ధి జరగలేదని చెబుతున్నారు. 2014లో సాగు విస్తీర్ణం ఎంత ఉన్నది, సాగు ఉత్పత్తి ఎంత అయింది, ఉత్పాదకత ఎంత అయింది అనే దాని గురించి రికార్డులు మొత్తం తీసుకోండి. నీతి ఆయోగ్ సభ్యులు రమేష్‌చంద్‌గారు మొన్ననే ప్రవేశపెట్టిన దాంట్లో భారతదేశంలో వ్యవసాయ రంగం నుంచి ఆర్థిక రంగానికి సిక్కిం తరువాత అత్యధికంగా వస్తున్నది ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అని చెప్పారు. సిక్కిం రాష్ట్రం జనాభా కేవలం ఆరు లక్షలు. అంటే భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ ఉత్పత్తుల్లో గాని వ్యవసాయం ద్వారా మనకు ఇప్పుడు వస్తున్నది కూడా ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రం నుంచి మాత్రమే వచ్చింది. ఇదంతా ఎలా వచ్చిందంటే తెలంగాణ రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరిగింది.

2014లో మొత్తం 1340 రైతు ఆత్మహత్యలు ఉంటే 2014 తరువాత 1400 నుంచి 138కి తగ్గాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారం 137 ఆత్మహత్యలే 2022 వరకు జరిగాయి. ఈ ఆత్మహత్యలు కూడా రైతులు ఆత్మహత్యలు చేసుకొని రైతు మీద, వ్యవసాయానికి సంబంధించిన దాని మీద అని ఎక్కడా రాసి పెట్టలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఊదరగొట్టి గడచిన పది

సంవత్సరాలలో ఆరు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. మన పక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రంలో గాని, మహారాష్ట్రలో గాని ఎన్ని రైతు ఆత్మహత్యలు జరిగాయని చూస్తే ఒక దగ్గర నాలుగు వేలు, ఇంకొక దగ్గర రెండు వేల అయిదు వందలు. కానీ ఈ తెలంగాణ రాష్ట్రంలో మా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు, సాగునీరు అందించడం, మొత్తం చెరువులను బాగు చేసుకోవడం, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వడం, యూరియా మరియు ఇతర రకాల ఎరువులను సకాలంలో అందించడం వల్ల 24 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఆనాడు తీసుకుంటే ఒక కోటి నలభై ఒక్క లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని 2021-22లో ఇదే ఎఫ్‌సిఐ కొన్నది. ఇవ్వాళ వెస్ట్ బెంగాల్ గాని, పంజాబ్ గాని లేదంటే వరి పండించే ఇతర రాష్ట్రాలన్నింటిని మొత్తం వెనక్కి తన్ని భారతదేశంలో మన తెలంగాణ రాష్ట్రం 2014లో ఎక్కడో 14, 15వ స్థానంలో ఉంటే ఇవ్వాళ వరి ఉత్పత్తిలో అంటే మొత్తం ఉత్పత్తి గాని, ఉత్పాదకత గాని వరి విస్తీర్ణంలో తెలంగాణను నెంబర్ వన్‌గా గత ప్రభుత్వం తీర్చి దిద్దింది. ఈ కాంగ్రెస్ పార్టీ కావాలంటే రికార్డులు పరిశీంచుకోవచ్చని తెలియజేస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగంలో ఇటువంటివి మెన్షన్ చేస్తే బాగుండేది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు ఎన్నికల సందర్భంగా మాట్లాడినప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే డిసెంబరు నాలుగవ తారీఖునాడే రైతు భరోసా కింద 15వేల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. కావాలంటే వీడియోలు కూడా చూపిస్తాము.

రైతులకు రుణమాఫీ కూడా రెండు లక్షల రూపాయలు ఒకటే దఫాలో మాఫీ చేస్తామని చెప్పడమే కాకుండా ఒకవేళ ఎవరైనా రైతులు ఒక లక్ష రూపాయల రుణమే బ్యాంకుల నుంచి తీసుకొన్న వాళ్లు ఉంటే వెంటనే బ్యాంకులకు వెళ్లి మిగతా ఇంకొక లక్ష రూపాయల రుణాన్ని తీసుకుంటే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబరు 9వ తారిఖునాడే 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పినందున రైతులందరూ రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ మధ్య వరంగల్ డిక్లరేషన్ పేరిట మొట్టమొదటి కాంగ్రెస్ మీటింగు జరిగింది. ఆ కాంగ్రెస్ మొట్టమొదటి డిక్లరేషన్‌లో రైతు భరోసా గురించి చెప్పారు, రైతు రుణమాఫీ గురించి చెప్పడమే కాకుండా రైతులకు అదనంగా కౌలు రైతులను కూడా గుర్తిస్తామన్నారు. ఆ కౌలు రైతుల విధి విధానాలను ఏమైనా గుర్తించారా అనేది గవర్నర్ గారి ప్రసంగంలో పెట్టి ఉంటే బాగుండేది గాని దాని గురించి ఎక్కడా ప్రస్తావించలేదు.

అదే విధంగా రైతులు పండించిన వరి ధాన్యానికి అదనంగా 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పారు. మొన్ననే వానాకాలం అయిపోయింది కానీ బోనస్ మాత్రం ఇవ్వలేదు. కనీసం ఈసారి యాసంగి పంటకైనా బోనస్ ఇస్తారా లేదంటే మళ్లీ రైతులను మోసం చేస్తారా అనే దాని గురించి రైతులందరూ ఎదురుచూస్తున్నారు. వ్యవసాయాన్ని గత ఉమ్మడి రాష్ట్రంలోని పాలకులు దండగ చేశారు గాని ఇవ్వాళ దరిదాపుగా దేశంలోనే మన తెలంగాణ రాష్ట్రం వరి పంటలో, మిర్చీ పంటలో మొదటి స్థానంలో ఉన్నది. పత్తి పంటలో మన తెలంగాణ రాష్ట్రం మూడవ స్థానంలో ఉన్నది.

(అధికార పార్టీకి చెందిన సభ్యుల నుంచి అంతరాయం)

రైతులకు రైతు భరోసా కింద ఇచ్చే డబ్బులు వాళ్ల ఖాతాలో జమచేయాలి కదా?

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారు ఇంకా అధికారంలోనే ఉన్నామని భావిస్తూ వారు చెప్పింది మేం వినాలనే సైకాలజీతో ఉన్నారు. దయచేసి సభ్యులు ఆ మైండ్‌సెట్‌ను మార్చుకోవాల్సిన అవసరమున్నది. గడచిన పది సంవత్సరాలు అధికారంలో ఉన్న వాళ్లు ఆర్‌టిసికి సంబంధించి తెలంగాణ ఉద్యమం కోసం నై చలేగా, బస్‌కా నై చలేగా అని ఉద్యమం చేసిన వాళ్ల గురించి పట్టించుకోని వాళ్లు, ఆర్‌టిసి కార్మికులు 60 రోజులు సమ్మె చేసినా పట్టించుకోని వాళ్లు ఇవ్వాళ ఆర్‌టిసి గురించి మాట్లాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు 15 కోట్ల మందికి పైగా మహిళా అక్కా, చెల్లెళ్లకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించామనే మాట మనవి చేస్తున్నాను. 536 కోట్ల రూపాయల విలువ గల బస్ ఫెయిర్స్‌ను ప్రభుత్వం భరించింది.

పెద్దలు మాజీ మంత్రి హరీష్‌రావు గారు ఆటో డ్రైవర్లకు నెలకు 15వేల రూపాయలు ఇవ్వాలని అనాలోచిత డిమాండ్ చేస్తున్నారు. గతంలో ఆటో డ్రైవర్లకు నెలకు కనీసం వెయ్యి రూపాయలైనా ఇచ్చారా? గత ప్రభుత్వంలో ఒకవైపు ఆటో పన్ను రద్దు చేస్తున్నామని వివిధ ప్రచార మాధ్యమాలలో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రచారం చేసుకున్నారు. ఇప్పుడు 21మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని సభను తప్పుదోవ పట్టించే విధంగా సభలో మాట్లాడుతున్నారు. అవన్నీ అనవసరంగా ఈ ప్రధాన ప్రతిపక్ష సభ్యులు వారిని ప్రేరేపిస్తున్నారు. ఇప్పుడు ఆర్‌టిసి బస్సు ప్యాసింజరు ఇంటికి వెళ్లడం లేదు. ప్రజలను బస్టాండుకు ఆటోలలోనే తీసుకొస్తున్నారు. గత ప్రభుత్వం అక్కా, చెల్లెళ్ల గురించి ఏమీ చెయ్యలేదు, మమ్మల్ని కూడా చెయ్యొద్దని అంటున్నారా అనేది చెప్పాలి. మీరు ఉచిత బస్సు సౌకర్యాన్ని వ్యతిరేకిస్తున్నారా అనేది చెప్పాలి. దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా పెద్ద, పెద్ద దొరలు ఆటోలలో వస్తున్నారు. ఎన్నడూ బెంజ్ కార్లు దిగనివారు ఇప్పుడు ఆటోల్లో వస్తున్నారు. ఆటో కార్మికులను అవమానపరుస్తున్నారు. ఆటో కార్మికులు కూడా తెలంగాణ బిడ్డలే, వారు తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించారు. ఇదేం ఫ్యూడలిజం అని అడుగుతున్నాను. ఈ ఫ్యూడల్ వాళ్లు వచ్చి ఆటో కార్మికులను అవమానపరుస్తారా? ఇది మంచి పద్ధతి కాదు. ఆర్‌టిసికి సంబంధించి ప్రక్షాళన చేస్తాము.

11.30 ఉ. అధ్యక్షా, తమ బంధువని చెప్పి రిటైర్డ్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌ను నాలుగు సంవత్సరాలు ఎం.డి.గా పెట్టారు. ఆటో డ్రైవర్లు అరవై రోజులు సమ్మె చేస్తే పట్టించుకోని వారు మాగురించా అధ్యక్షా మాట్లాడేది. కొత్తబస్సులు కొంటున్నాం. ఆర్‌టిసి కార్మికుల సంక్షేమమే మా బాధ్యత. ఆర్‌టిసి కార్మికులకు 2013లో ఉన్న బాండ్స్ ఇచ్చారు. ఈరోజు మా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. అందుకే దయచేసి సభను తప్పుదోవ పట్టించే విధంగా, ఆటో కార్మికులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడే మాటలను అలా చేయవద్దని గౌరవ సభాపతి గారిని కోరుతున్నాను.

శ్రీమతి డి. అనసూయ:- అధ్యక్షా, పదేండ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆర్‌టిసి ఆస్తులను ధ్వంసం చేసి, సంస్థను కుదేలు చేసి, కబ్జా చేసి ఆర్‌టిసి ఉద్యోగుల ఆత్మహత్యలకు కారణమైన వారు ఈరోజు ఆర్‌టిసి గురించి మాట్లాడుతున్నారు. అదే కాకుండా పేదవారు ఎక్కేది ఆర్‌టిసి బస్సులు. ఈరోజు మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తే తట్టుకోలేకపోతున్నారు. నేను ఈరోజు వారిని సూటిగా అడుగుతున్నాను. ఆర్‌టిసిలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించవద్దని కోరుకుంటున్నారా వారు అని అడుగుతున్నాను. గతంలో వ్యవసాయం చేయకుండా బీడు భూములుగా పడావుగా పడి ఉన్నటువంటి లక్షలాది, కోట్లాది రూపాయలు కలిగి ఉన్నవారికి వ్యవసాయం పేరుతోటి వారు రైతుబంధు కట్టబెడితే ఏ పేదవారైనా రోడ్లమీదకు వచ్చి వారి ఇండ్లముందు ధర్నా చేశారా? ఈరోజు ఆటోలను ముందు పెట్టి వారు అధికారంలోకి రావాలని, సెంటిమెంట్లను వాడుకొని ఒకర్ని ముందు పెట్టి ఆ తరువాత వారు వెనక నుండి వస్తారు. అది వారి నైజం. గతంలో అగ్గిపుల్లలు దొరకకవారు డ్రామాలు చేస్తే, పాపం వేరే పిల్లలు ఆత్మహత్యలు చేసుకున్నారు.

లక్షలు లక్షలు, కోట్ల కోట్ల రూపాయలు ప్రజల మీద పన్నులు వేసి అలా వచ్చిన ధనాన్ని రైతుబంధు పేరుతో లక్షాధికారులకు, కోటీశ్వరులకు అప్పజెప్పారు. కానీ, ఏ పేదవారికి, ఏ మహిళలకు రూపాయి దక్కలేదు. కానీ, వారు మాత్రం లక్షలు, లక్షలు ఎత్తుకున్నప్పుడు ఏ పేదవారైనా రోడ్ల మీదకు వచ్చి మాకెందుకు ఇవ్వలేదని అడిగేటట్లుగా మేమేమైనా రెచ్చగొట్టామా? ఆర్‌టిసి బస్‌లో ప్రయాణం చేయడం వల్ల నెలకు ఐదారు వేలు మిగులుతున్నాయని మహిళలు అంటుంటే వారు ఎందుకు తట్టుకోలేకపోతున్నారని నేను ఈరోజు అడుగుతున్నాను. కాబట్టి, మహిళలు ఆర్‌టిసి బస్సులల్లో ప్రయాణం చేస్తుంటే వారికి ఏమైనా సమస్య ఉందా? అది చెప్పాలని నేను కోరుతున్నాను.

డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారిని ప్రసన్నం చేసుకోవడానికి మంత్రులు తాపత్రయపడుతున్నారు, ఫరవాలేదు. పనులు బాగా

చేయండి ఫరవాలేదు. అధ్యక్షా, నేను ఐదు నిమిషాలు మాట్లాడకముందే వారందరు మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- మంత్రులకు అవకాశం ఇవ్వాలా, లేదా? హరీష్‌రావు గారూ, మీరు సీనియర్ శాసన సభ్యులు, లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గా పనిచేశారు. సభలో ఏమౌతుందనేది అందరికంటే ఎక్కువ మీకు తెలుసు. మీరు కూడా మధ్యలో కామెంట్ చేస్తే..... ఇప్పుడు శ్రీధర్ బాబు గారు మాట్లాడటానికి మైకు ఇస్తుంటే, అట్లా ఎట్లా ఇస్తారు అని అంటున్నారు. వారు శాసనసభ వ్యవహారాల మంత్రి గారు, వారికి అధికారం ఉంటుంది. వారు మధ్యలో కల్పించుకొని క్లారిఫికేషన్ ఇచ్చే అధికారం వారికి ఉంటుంది.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, నేను ఇంతకుముందు మాట్లాడినప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో లేరు. కాబట్టి, వారందరు కూడా కొద్దిగా వక్రీకరించి చెబుతున్నారు. ఆరు గ్యారంటీల్లో, 13 అంశాల్లో ఉన్న మహిళల ఉచిత బస్సు ప్రయాణం పథకం ఏదైతే ఉందో దానిని మేము ఆహ్వానిస్తున్నాం. అందుకు కావాల్సిన బస్సులు పెంచమని అడుగుతున్నాం. ప్రయాణికులందరు కూడా మంచిగా ప్రయాణం చేయాలని కోరుకుంటున్నాం. ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా చేస్తున్నామని ఏదైతే మేము చెప్పామో, అందుకు తగ్గట్లుగా వారందరినీ కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను.

అదే విధంగా ఆరున్నర లక్షల ఆటో డ్రైవర్లు నష్టపోతున్నారు. కాబట్టి, చనిపోయిన 21మంది డ్రైవర్ల కుటుంబాలకు 20 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, వారి కుటుంబం జీవనం సాగించడానికి పదివేల రూపాయలు ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, 21 మంది ఆటో కార్మికులు చనిపోయారని ఆటో కార్మికులను రెచ్చగొడుతున్నారు. మనందరం సమాజంలో బాధ్యతగల వ్యక్తులుగా ఉన్నాం. వారి సమస్యలు పరిష్కరించే విధంగా చెప్పాలి తప్ప, ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకునే విధంగా ప్రేరేపించే పరిస్థితి జరుగుతుంది. దయచేసి ఇది సమాజానికి మంచిది కాదని తెలియజేస్తున్నాను. వారి పది సంవత్సరాల కాలంలో ఆర్‌టిసి కార్మికులు 60 రోజులు సమ్మె చేస్తే పట్టించుకోలేదు. పిఆర్‌సి ఇవ్వలేదు, బాండ్స్ ఇచ్చారు. ఆ డబ్బులు ఇవ్వలేదు. వరంగల్‌లోని ఆర్‌టిసి ఆస్తులు.... వారి పార్లమెంట్ సభ్యులు పేర్లు చెప్పవద్దు. కరీంనగర్‌లో మాజీ పార్లమెంట్ సభ్యుడు ఒక మల్టీప్లెక్స్ కాంప్లెక్స్ కట్టుకున్నాడు. ఆర్మూర్ మాజీ శాసనసభ్యుడు ఇప్పటికీ ఆర్‌టిసికి బకాయి పడ్డాడు. ఆర్‌టిసి రక్షణ మా బాధ్యత. పది సంవత్సరాల్లో ఎన్నడూ ఆర్‌టిసి కార్మికుల గురించి ఆలోచించనోళ్లు మాకు చెబుతున్నారు. ఒక రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాజీ ముఖ్యమంత్రి గారి బంధువును నాలుగేండ్లు ఎం.డి.గా పెట్టుకొని ఆర్‌టిసిని నిర్వీర్యం చేశారు. ఆర్‌టిసి మంత్రిగా నేను చెబుతున్నాను. ఆర్‌టిసికి ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. ఆర్‌టిసి సంస్కరణ, అనేకమైనటువంటి సాంకేతిక విప్లవం, నూతన బస్సులు తీసుకువస్తున్నాం.

అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే ఎందుకు వారికి ఇబ్బంది అవుతుందో దయచేసి వారి ఆలోచన విధానాన్ని మార్పించేందుకు ప్రయత్నించాలని ఆ పార్టీలో ఉన్న మహిళా శాసనసభ్యులైన అక్క, చెల్లెళ్ళను కోరుతున్నాను. ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారు. ఆటోల గిరాకీని మేము దెబ్బతీయలేదు. ఆటో డ్రైవర్లకు కూడా మా ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చింది. దానివైపు కూడా ఆలోచన చేస్తున్నాం, వారికి కూడా న్యాయం చేసే బాధ్యత మాది. దయచేసి లేనిపోని ఆలోచనలతో ఆటో డ్రైవర్లను ప్రేరేపించకూడదని తెలియజేస్తున్నాను. వారు ఏనాడైనా ఆటోల్లో ప్రయాణం చేశారా అధ్యక్షా? బెంజి కార్లల్లో వెళ్లేవారు, ఫ్యూడలిస్ట్ మెంటాలిటీతో ఉండి ఆటో కార్మికులను అవమాన పరుస్తున్నారు. ఇది మంచిది కాదని, మరొక్కసారి ఆటో కార్మికుల పక్షాన ఒక బిసి బిడ్డగా, అందులో వృత్తి చేసుకుంటున్నటువంటి మైనారిటీ, ఎస్సీ/ఎస్టీ బిడ్డలను అవమానపరచ వద్దని కోరుతున్నారు. కాబట్టి, ఇది మంచిది కాదనే మాటను మనవి చేస్తున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మా రెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ, మా పార్టీలోని మహిళా శాసన సభ్యులం ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్న మహిళలకు సపోర్ట్ చేయడం లేదని చెబుతున్నారు. సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు మా పార్టీ తరఫున మాట్లాడుతూ, మహిళలకు ఏదైతే ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నారో దానిని మేము స్వాగతిస్తున్నాం అని స్పష్టంగా చెప్పడం జరిగింది. కాకపోతే మహిళలు, ఉద్యోగులు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు, ట్రిప్స్ కూడా తక్కువ అవుతున్నాయి కాబట్టి, వాటిని పెంచి మహిళలకు ఇంకా సౌకర్యవంతంగా ఉండాలంటే బస్సుల శాతాన్ని పెంచాలని వారు స్పష్టంగా చెప్పడం జరిగింది.

ఇంకోటి అధ్యక్షా, ఈరోజు ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడుతున్న విషయాన్ని సభ ద్వారా ప్రతిపక్ష నాయకులుగా వారు చెప్పడం జరుగుతోంది. చనిపోయిన ఆటో డ్రైవర్ల భార్యలు, వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. ఆటో డ్రైవర్లకు సంబంధించినటువంటి కుటుంబాల్లోని మహిళలు వారి కుటుంబ బాధ్యత వహిస్తారు. వారు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి, వారికి ప్రభుత్వం ఇచ్చేటువంటి రూ.1200/- సరిపోదు. కాబట్టి, వారికి నెలకు రూ.10,000/- ఇవ్వాలని మా పార్టీ తరఫున మేము డిమాండ్ చేస్తున్నాం. ఖచ్చితంగా ఇవ్వండి, ఆ కుటుంబాలను ఆదుకోండి. చనిపోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ప్రభుత్వం మహిళల గురించి మాట్లాడుతున్నారు. ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి అనే పథకాన్ని తీసుకురావడం జరిగింది. అందులో మూడు విషయాలున్నాయి. మహిళలకు రూ.2,500/- ఇస్తామని చెప్పారు. రూ.500/- గ్యాస్‌తోపాటు అది కూడా ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాం.

11.40 ఉ. **శ్రీ బీర్ల ఐలయ్య:-** ఒక్క నిమిషం అధ్యక్షా, ఇదే యాదగిరిగుట్ట అభివృద్ధి పేరుమీద 500 కుటుంబాల పొట్టను కొట్టినటువంటి వీళ్ళు ఈరోజు మహిళల గురించి, ఆటో కార్మికుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. అభివృద్ధి పేరు మీద చేపట్టిన చర్యల వల్ల 500 కుటుంబాలలో 15 కుటుంబాల మంది చనిపోయారు. ఈరోజు మూడు సంవత్సరాల నుంచి కనీసం ఉపాధి లేక రోడ్లమీద అడుక్కుతింటున్నారు అధ్యక్షా. అదే ఇప్పుడున్నటు వంటి మంత్రివర్యులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆటో కార్మికుల అంశం లేవనెత్తితే అప్పుడున్నటువంటి ప్రభుత్వం స్పందించలేదు. అయితే, ఈరోజు మా గౌరవ ముఖ్యమంత్రి గారు, మా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో వచ్చే 11వ తారీఖు నుంచి కొండపైకి ఆటోలను మన ప్రభుత్వం అనుమతించింది. ఈరోజు వేల కోట్లతో కొండను అభివృద్ధి చేశారు. ఈరోజు గౌరవ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారి చొరవతో పైన డార్మిటరీ హాలు నిర్మాణం చేపట్టారు. వచ్చే భక్తుల కోసం మన ప్రభుత్వం వసతులు కల్పిస్తోంది అధ్యక్షా. ఇన్ని వేల కోట్ల అభివృద్ధి అని చెప్పి మొత్తం దండుకున్నారు. అక్కడొక వైటిడిఏని పెట్టి, దానిని వీళ్ళ అడ్డాగా చేసుకొని ఉన్న నిధులలో 50 శాతం దోచుకున్నారు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే మా అక్కయ్య కొండా సురేఖ గారి ఆధ్వర్యంలో యాదగిరి గుట్టను ప్రక్షాళన చేశాం. ఇప్పుడు అక్కడ ఉన్న పంతుళ్ళకు కూడా ఏ రకమైన సౌకర్యాలు లేవు. నిజంగా పేరుకే యాదగిరిగుట్ట. [1]*** యాదగిరిగుట్ట పూర్తిగా అధ్వాన్న పరిస్థితుల్లో ఉంది, ఈరోజు మేము అధికారంలోకి వచ్చాక ప్రక్షాళన చేస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రి చొరవతో ఈరోజు యాదాద్రి మళ్ళీ..

(బిఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

(ఈ సందర్భంగా సభ్యులు శ్రీ కె.పి. వివేకానంద్.. ఆ పదాలను రికార్డు నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ వెల్‌లోకి రావడానికి ప్రయత్నించగా, సభ్యులు శ్రీ జగదీష్ రెడ్డి వారిని వెనక్కి తీసుకెళ్లారు.)

మిస్టర్ స్పీకర్:- వివేకానంద్ గారు వెల్‌లోకి రావొద్దండీ ప్లీజ్. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారూ..

డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, ఐదు నిమిషాలు కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వడం లేదు. మేము

1*** "Expunged as ordered by the Chair"

చెప్పదలచుకున్నది చెప్పిన తరువాత మంత్రులు కానీ ముఖ్యమంత్రి గానీ సమాధానం చెపుతారు.

(అంతరాయం)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, ఒక సబ్మిషన్.

మిస్టర్ స్పీకర్:– ప్రశాంత్ రెడ్డి గారూ మీరు మాట్లాడితే మళ్ళీ ఇక్కడ మాట్లాడతారు.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– ఒక సబ్మిషన్ సార్, వేరే ఏమీ మాట్లాడను. సార్, గౌరవ సభ్యులు ఐలయ్య గారు/విప్‌గారు సభలో లేని వ్యక్తి పేరు తీసుకుని ఆరోపణలు చేశారు. ఇది సభా నియమాలకు విరుద్ధం. దయచేసి ఆ పదాలను రికార్డుల నుంచి తొలగించాలని మిమ్మల్ని కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్:– తప్పకుండా. పరిశీలించి తొలగిస్తాము.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:– అధ్యక్షా, వ్యవసాయ రంగాన్ని నేను ప్రస్తావించడం లేదు. మీరు ఏవైతే 420హామీలు, 13 అంశాలు ప్రకటించారో, డిక్లరేషన్స్ ఇచ్చారో వాటిలో మీరు చెప్పిన రైతు భరోసా లేనట్లయితే... ఆ రైతు బంధు మొత్తం సీజన్ కంటే ముందు 11 సార్లు, 11 విడతలు 70 లక్షల మంది రైతులకు 75,000 కోట్లు గత ప్రభుత్వం వేసింది. ఈరోజు మీరు దాన్ని డైలీ సీరియల్‌లాగా సాగదీస్తున్నారు. దయచేసి ఆ రైతుబంధు నిధులను వేసి రైతులను ఆదుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీనిని మీరు గవర్నరు గారి ప్రసంగంలో మెన్షను చేసి ఉండాల్సింది. అలాగే యాసంగిని కూడా మోసంగిని చేయకుండా ఈ యాసంగికైనా ఖచ్చితంగా మీరేదైతే బోనస్ క్రింద 500 రూపాయలు ఇస్తామన్నారో దాన్ని దయచేసి ఇవ్వాల్సిందిగా, రేపు బడ్జెట్‌లో దాన్ని ఖచ్చితంగా పెట్టాల్సిందిగా కోరుతున్నాము. ఇందులోనే బోనస్ ఇస్తామని చెప్పారు, దాన్నే యాసంగిలో ఇవ్వాలని కోరుతున్నాము.

హైద్రాబాదు వైభవం పునరుద్ధరణ చేస్తామని గవర్నరు ప్రసంగంలో చెప్పారు. హైద్రాబాదు వన్నె తగ్గలేదు. వైభవం తగ్గలేదు. హైద్రాబాదు ఈరోజు లివబుల్ సిటీగా వుంది, లవబుల్ సిటీగా, గ్రీన్ సిటీగా, హ్యాపెనింగ్ సిటీగా, ఖచ్చితంగా హ్యాపీ సిటీగా ఉంది, దాన్ని మీరు కొనసాగిస్తామంటే సంతోషం. హైద్రాబాద్ బ్రాండ్ ఇమేజ్ ఖచ్చితంగా పెంచండి. హైద్రాబాదులో ఇంతకుముందు శాంతిభద్రతలు బాగా ఉన్నాయి, కర్ఫ్యూలు లేవు, ఇబ్బందులు లేవు కాబట్టి దాన్ని కొనసాగించాలనే మేము కోరుతున్నాము. తెలంగాణ ఆర్థిక ప్రగతి మీద శ్వేతపత్రం ప్రకటించామని చెప్పారు, ఆ శ్వేతపత్రంలో అంతా డొల్ల ఉందని మీరు చెప్పారు, మేము కూడా చెప్పాము. ఈరోజు ఆర్థిక ప్రగతికి చిహ్నాలైన మూడు నాలుగు ఎలిమెంట్లు ఉంటాయి. ఆ నాలుగింటిలో కూడా 2014వ సం.లో తెలంగాణ రాష్ట్రం ఎక్కడున్నది, ఈరోజు మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ఎట్లా ఉన్నదో దయచేసి గమనించాలి. ఆనాడు జిఎస్‌డిపి రూ.4.51 లక్షల కోట్లు ఉంటే ఈరోజు రూ.13.01 లక్షల కోట్లతో మీకు అప్పజెప్పాము. ఆనాడు పర్‌క్యాపిటా ఇన్‌కం రూ. 1,12,162 ఉంటే ఈనాడు అది రూ.3,12,398 లతో దేశంలో నెం.1గా ఈ రాష్ట్రాన్ని మీకు అప్పగించాము. అదేవిధంగా లోన్లను మీరు అందరి ఆస్తులు అని చెప్పారు. అందులో కూడా పైనుంచి 24వ స్థానంలో ఉన్నాము. ఇది రికార్డుగా చెపుతున్నాము. ఖచ్చితంగా ఉన్నది. పేదరికం – 2014 వ సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం వచ్చిన నాడు 21.92 శాతం పేదరికం ఉంటే ఈరోజు 5.08 శాతానికి వచ్చింది. ఖచ్చితంగా ఇవన్నీ మా విజయాలే. దీన్ని బేస్ చేసుకుని ఇంకా బాగా చేస్తే ఆహ్వానిస్తాం, సహకరిస్తాం.

అదేవిధంగా పరిశ్రమల గురించి ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన వారం పది రోజుల్లోనే దావోస్ వెళ్ళాలని నిర్ణయం తీసుకుని వెళ్ళారు. ఎం.ఓ.యు లు చేసుకున్నారు., 40,000 కోట్ల రూపాయల ఇన్వెస్టిమెంట్లు తీసుకొచ్చినట్టు పేపర్లో చూశాము. ఐటి మినిస్టరుగారు కూడా చెప్పారు, పేపర్లో చూశాము. అధ్యక్షా 2014వ సం.నుంచి 2023వ సం.వరకు మేము తీసుకువచ్చింది మేము చెప్పాము. ఈరోజు భారతదేశంలోనే టి.ఎస్.ఐపాస్ అని పెట్టి ఈరోజు సింగిల్ విండో క్లియరెన్సు ద్వారా దాదాపు నాలుగు లక్షల కోట్ల పెట్టుబడిని తీసుకొచ్చాం. 17 లక్షల మందికి ఉద్యోగాలు

ఇప్పించాము. మీరు ఇంకా తీసుకువస్తే బ్రహ్మాండంగా ఉంటుంది మేము కూడా ఆహ్వానిస్తున్నాము.

మేము గతంలో దావోస్ వెళ్ళాలి పెట్టుబడులు తేవాలి అంటే ఆనాడు ఇక్కడ కూర్చున్న మంత్రులు ఏం మాట్లాడారు .. ఏమన్నారు అధ్యక్షా., దావోస్ పోతున్నారు .. ఇండస్ట్రీస్ మినిస్టర్ దావోస్ పోతున్నారు, ఆయన విహారాలకు పోతున్నారా, విలాసాలకు పోతున్నారా అన్నారు. ఇప్పుడు వాళ్లకి తెలిసొచ్చిందా అధ్యక్షా? దావోస్‌కి వెళ్ళి ఎం.ఓ.యు అయ్యి కూడా ఏమి చేశారు? ఒకటే కంపెనీతో రూ. 12,000 కోట్ల అగ్రిమెంటు అయింది. నేను ఈరోజు రాహుల్ గాంధీగారిని కోట్ చేస్తున్నాను. ఈరోజు రాహుల్‌గాంధీ గారు చెప్పారు. పరిశ్రమలు పెరగాలి, పెట్టుబడులు రావాలి కానీ క్రోనీ క్యాపిటలిస్ట్‌లు రాకూడదు, ఈ భారతదేశంలో క్రోనీ క్యాపిటలిస్ట్‌గా ఎవరైతే అదానీ ఉన్నారో, ఆయన మొత్తం ప్రధానమంత్రిగారి మద్దతుతో చేస్తున్నారు కాబట్టి క్రోనీ క్యాపిటలిస్ట్‌లు వద్దు అంటే రానియ్యి క్యాపిటలిస్ట్‌లు అని ముఖ్యమంత్రిగారు వారితోనే ఎం.ఓ.యు చేసుకున్నారు. ఈరోజు 12,000 కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకువచ్చామన్నారు కానీ ఈరోజు అదానీ ఇక్కడకు వచ్చినట్లయితే తెలంగాణ ఆర్థిక ప్రగతి ఆగిపోతది. మేము సృష్టించి పెట్టిన తెలంగాణ సంపద మొత్తంకూడా మళ్ళీ కాకులకూ, గద్దలకూ వేసినట్లయితది కాబట్టి అదానీతో చేసుకున్న ఎం.ఓ.యు మన రాహుల్‌గాంధీగారు చెప్పినట్లే మీరు దయచేసి విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుందని కోరుతున్నాము. ఐటి ఎగుమతుల్లో ఏమి చేశారు..

మిస్టర్ స్పీకర్:– లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారు..

డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి:– సార్, నేను మాట్లాడిన తరువాత..

శ్రీ డి. శ్రీధర్ బాబు:– సార్, మనం శాసనసభ వేదిక ద్వారా రాష్ట్ర ప్రగతికి సంబంధించిన అంశం మాట్లాడుతున్నాము. మేము 1991 సంవత్సరం నుంచి ఆర్థిక సంస్కరణలను మొదలుపెట్టుకుని రాజీవ్‌గాంధీ గారి ఆశయాలను పి.వి.నరసింహారావుగారు ఏవిధంగా మొదలుపెట్టారో అక్కడ నుంచి ప్రయాణం మొదలుపెడుతూ, ఆ రోజు మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, ఆ తరువాత వేరే ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పటికీ ఆ తరువాత మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ, దాని తదుపరి వారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ ఆఖరుకి రాష్ట్ర ప్రజలు కోరేది ఏంటి అధ్యక్షా? రాష్ట్ర ప్రజలు రాష్ట్ర ప్రగతిని కోరుతున్న సందర్భంలో మాకు భేషజాలు లేవు. మేము రాష్ట్ర ఆర్థిక ప్రగతి విషయంలో రాజీ లేకుండా ఎక్కడైతే మంచి ఆలోచనలు ఉంటాయో, విధానపరమైన నిర్ణయాలు ఉంటాయో, గత ప్రభుత్వానికి సంబంధించి కూడా మేము భేషజాలు పోకుండా ముందుకు తీసుకువెళ్ళే ప్రయత్నంలో భాగంగానే ఈరోజు ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ముందుకు వెళ్ళడం జరిగింది. వారు రాహుల్‌గాంధీగారి గురించి చెప్పారు. ఈరోజు వారి ఫ్రెండ్లీపార్టీ అయిన బిజెపికి సంబంధించిన ఒకరు ఇద్దరికి దేశ ప్రజలకు సంబంధించిన సంపద చెందుతా వుంది. లెవల్ ప్లేయింగ్ ఫీల్డ్ ఇవ్వడం లేదు. బిజెపి కేంద్రప్రభుత్వం లెవల్ ప్లేయింగ్ ఫీల్డ్ ఇవ్వడం లేదని రాహుల్ గాంధీగారి ఆలోచనను ముందుకు పెట్టారు. ఈరోజు రాష్ట్రప్రభుత్వం ఏం చేస్తుంది? మీరు పెట్టిన పరిశ్రమ, ఇంకొకరు పెట్టిన పరిశ్రమ, ఇంకొక పది మంది పెట్టిన పరిశ్రమ .. ఈరోజు లెవల్ ప్లేయింగ్ ఫీల్డ్‌ద్వారా అందరికీ అవకాశం ఇవ్వాలనేది మా ప్రభుత్వ ఉద్దేశం. ఈరోజు మీరు పెడతారా, రాజేశ్వర్ రెడ్డిగారు పెడతారా, లేకుంటే మా రాజగోపాల్‌రెడ్డిగారు పెడతారా? అందరికీ సమానంగా ఈరోజు పరిశ్రమలను పెట్టే అవకాశం ఇస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. వారితోని ఒప్పందాలు చేసుకోవద్దు అంటారు. ఈరోజు మేము చెపుతున్నాము. వారికీ మాకూ .. అధ్యక్షా ఎవరు వచ్చారని కాదు.

11.50 ఉ. ఈ రాష్ట్రప్రగతిలో అందరం భాగస్వాములం కావాలి. We want partners. ఆ రకంగా ముందుకు వచ్చిన వారందరినీ కూడా స్వాగతిస్తాము. రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో పరిశ్రమలకు సంబంధించిగాని, ఐ.టి. రంగానికి సంబంధించిగాని పదింతలు పెంచే విధంగా మాకు మంచి సలహాలు, సూచనలు ఇచ్చే వారిని ఎవరినైనా స్వాగతిస్తాము, ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తాము.

కాని ఈరోజు level playing field create చేయరాదు. క్రోనీ క్యాపిటలిస్టులను మేము ఏ మాత్రం ఎంకరేజ్ చేయము. You take our word. మా దగ్గర ఏ క్రోనీ క్యాపిటలిస్టుని ఎంకరేజ్ చేసే ప్రతిపాదనే లేదు, ఆలోచనే లేదు. రేపు కూడా ఉండే ప్లానింగ్ కూడా లేదని అందరికీ మనవి చేస్తున్నాను. రాజేశ్వర్ రెడ్డిగారిని కూడా కోరుతున్నాను. ఎందుకంటే ప్రైవేట్ యూనివర్శిటీలను ఎస్టాబ్లిష్ చేసిన వ్యక్తిగా వాణిజ్యం, వ్యాపారం తెలిసిన వ్యక్తిగా.. ఈరోజు మీరు చెప్పే ప్రతి మాట ప్రజలందరూ చూస్తున్నారు. దేశ ప్రజలు చూస్తున్నారు. అంతర్జాతీయ సంస్థలు కూడా చూస్తుంటాయి.

అంతకుముందు చెప్పాము, మరల ఈరోజు కూడా చెబుతున్నాము. అంతకుముందు ప్రవేశపెట్టిన పాలసీలు, మంచిగా ఉంటే మేము ఇంకా మంచిగా చేస్తామని చెప్పాము. అవి బాగాలేవని చెప్పే ఆలోచన చేయలేదు. ఎందుకంటే, ఆఖరికి వచ్చేసరికి, రాజకీయాలు ఎలా ఉన్నాగాని, రాష్ట్రప్రగతి ముఖ్యం అని ఆలోచన చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ కనుకనే, ఒక మంచి ఆలోచనతో ముందుకు పోతున్న తరుణంలో సలహాలు ఇవ్వండి, సూచనలు చేయండి. మా ప్రయాణం ఇప్పుడే మొదలుపెట్టాం. ఈరోజు అనేక పాలసీ నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఉంది. MSME పాలసీ ఇప్పటివరకు లేదు. దానిని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాము. దానికి మంచి సలహాలు, సూచనలు ఇవ్వండి. రాజేశ్వర్‌రెడ్డిగారు మంచి విద్యావేత్త. వారు రాజకీయ ప్రసంగం చేయకుండా మంచి ఆలోచన ఇవ్వండి. ఈరోజు వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కి సంబంధించి చర్చ చేయండి. పార్లమెంట్ ఎన్నికల తరువాత మేము పెట్టే బడ్జెట్ చూస్తే, వారికి మాట్లాడడానికి కూడా అవకాశం ఉండదు. నేను ఈ రోజు గౌరవ స్పీకర్‌గారిని కోరుతున్నాను. ఇటు బీజేపి వాళ్లు గాని, అటు ఎంఐఎంగాని, బిఆర్‌ఎస్‌పార్టీ వాళ్లు గాని, ఎవరైనాగాని మనం కోరేది రాష్ట్ర ప్రగతి. రాష్ట్ర ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి. దాన్ని బ్రాడ్‌గా ముందు పెట్టి, వారిని సలహాలు, సూచనలు ఇవ్వమని కోరుతున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ, మాట్లాడితే భారతీయ జనతా పార్టీ, బిఆర్ఎస్‌ల అలయెన్స్ గురించి మాట్లాడుతున్నారు. ఈ రెండు పార్టీలకు అలయెన్స్ ఎప్పుడూ జరగలేదు. చరిత్రలోనే లేదు. కాని, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అలయెన్స్ చాలా సార్లు జరిగింది. వారు మంత్రివర్గంలో కలిసి పనిచేసినటువంటి చరిత్ర వారికి ఉంది. Friendly Party వాళ్లది. వాళ్లు ఒక అవగాహనతో ఆడుతున్న నాటకం. ఎప్పుడూ కూడా భారతీయ జనతా పార్టీ పారిశ్రామికవేత్తలను ప్రమోట్ చేయలేదు. అటువంటి చరిత్ర ఏదన్నా ఉంటే గతంలో కాంగ్రెస్ పార్టీ ధీరూభాయ్ అంబానీ లాంటివారిని ప్రమోట్‌చేసిన చరిత్ర వారికి ఉన్నది, అదే మాదిరి పారిశ్రామికవేత్తలను బ్లాక్‌మెయిల్ చేసి షేర్లు, పర్సెంటేజీలు తీసుకున్న చరిత్ర వీళ్లకు ఉన్నది తప్ప, భారతీయ జనతా పార్టీకి అలాంటి చరిత్ర ఎప్పుడూ లేదని తెలియజేసుకుంటున్నాను. గౌరవ శాసనసభ్యులు రాజేశ్వర్‌రెడ్డిగారు మాట్లాడుతూ అదానీగారి గురించి ప్రస్తావించారు. అదానిగారికి, మా నరేంద్రమోదీగారికి ఏం సంబంధం అధ్యక్షా? ఎంతోమంది పారిశ్రామికవేత్తలలో వారొకరు. మాకు ఎవరినీ ప్రమోట్ చేయవలసిన అవసరం లేదు. అలాంటి ఆలోచన మాకు లేదు. ఏ రకంగా నైతే మీరు ప్రమోట్ చేసి, బ్లాక్‌మెయిల్ చేసి పర్సెంటేజీలు తీసుకున్నారో, ఆ రకమైన చరిత్ర మా బీజేపి పార్టీకి లేదని తెలియజేస్తున్నాను.

డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి:- ఇలా ఉలికిపడడం ఎందుకు అధ్యక్షా? మేము చెప్పింది మా ఆలోచన కాదు. పెద్దలు, గౌరవనీయులు రాహుల్ గాంధీగారు ఈ విధంగా చెప్పారు. క్రోనీ క్యాపిటలిస్టులు రాకూడదని చెప్పారు. అది మీ ఇష్టం. మీరు 12 వేల కోట్ల రూపాయలు తెచ్చుకుంటారో, ఇంకా ఎక్కువ తెచ్చుకుంటారో అది మీ ఇష్టం. మేము స్పష్టంగా చెప్పింది ఏమిటంటే దావోస్ వెళ్లాల్సిన అవసరం ఏమిటి, ఎంవోయులు చేసి, డబ్బులు తెచ్చుకున్నందుకు సంతోషం. నేను చెప్పింది రాహుల్ గాంధీగారి మాట తప్ప, మాది కాదు. అదే విధంగా ఈ ప్రభుత్వం రెండు అంశాలను చెప్పింది. ఫార్మాసిటీని రద్దు చేస్తామన్నారు. వేరువేరు చోట్ల పది రకాలుగా చేస్తామన్నారు. అది సరైన నిర్ణయం కాదు అని మేము అనుకుంటున్నాము. ఎందుకంటే ఫార్మాకు హైదరాబాద్

క్యాపిటల్‌గా ఉంది. భారతదేశంలోనే మన నగరం ఐటీకి, ఫార్మాకు క్యాపిటల్‌గా ఉంది. వ్యాక్సిన్ క్యాపిటల్‌గా కూడా ఉంది. దాన్ని ఇంకా ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి, అందులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని చూడాలి తప్ప, మొత్తం ఫార్మాసిటీనే రద్దు చేస్తామని చెప్పడంతో పారిశ్రామికవేత్తలందరూ ఆందోళనలో ఉన్నారు. కాబట్టి దీనిని పునరాలోచించాలని మేము కోరుతున్నాము.

అలాగే ఐటీ ఎగుమతుల గురించి ఇంతకుముందు ఐ.టి. శాఖామాత్యులు చెప్పారు. ఇవ్వాళ భారతదేశంలో అత్యంత ఎక్కువగా ఐటీ ఎగుమతులు మన రాష్ట్రం నుండే జరుగుతున్నాయి. 2014లో రూ.57 వేల కోట్లు ఉంటే, ఈ సంవత్సరం ఐటి ఎగుమతులు రూ.2 లక్షల, 41వేల కోట్ల ఎగుమతులు జరిగినాయి. ఆనాడు ఐటీ ఉద్యోగులు 3 లక్షల మంది ఉంటే, ఈరోజున 10 లక్షల మంది ఐ.టి. మరియు ఐ.టి.యేతర ఉద్యోగులు ఉన్నారు. భారతదేశంలోనే నేడు అత్యంత ఎక్కువగా పేరుతెచ్చుకున్న సంస్థ టి.హబ్. దాన్ని ఏ విధంగా వృద్ధి చేయాలని మీరు ఆలోచించండి. నేడు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌గాని, రోబోటెక్‌గాని, డ్రోన్స్‌గాని, హైదరాబాద్ కేంద్రంగా ఉన్న అనేక అంకుర పరిశ్రమలను డెవలప్ చేయాలి. వాటి విషయంలో మేము తక్కువ చేసినట్లయితే మీరు డెవలప్ చేయండి. మనకు ఉన్న సిస్టంని డెవలప్ చేసినట్లయితేనే, మన యొక్క ప్రగతి కొనసాగుతుంది. ఐటీ ఎగుమతులు కొనసాగుతాయి, ఐటీ ఉద్యోగాలు పెరుగుతాయి. ఇవ్వాళ భారతదేశంలో గత సంవత్సరంలో అత్యంత ఎక్కువగా ఐటీ ఉద్యోగాలు ఏర్పడింది మన హైదరాబాద్ నగరంలోనే అని గుర్తుంచుకోవాలని కోరుతూ, చివరగా మీరు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. సంతోషం. కాని ఇంతకుముందు ఉద్యోగాలు ఇవ్వనట్లు మాట్లాడారు. ఏ డిపార్టుమెంట్‌లో ఏ ఉద్యోగమో అన్ని వివరాలు చెబుతాము. గత పది సంవత్సరాలలో లక్షా, పదివేల ఉద్యోగాలు, ప్రభుత్వంలోగాని, ప్రభుత్వ సంస్థల్లోగాని, సింగరేణి కావచ్చు, జెన్‌కో కావచ్చు, ట్రాన్స్‌కో కావచ్చు, రిక్రూట్ చేశాము. చాలామందికి తెలియదు, ఎన్ని సంస్థల్లో ఉద్యోగాలు ఇచ్చామనేది.

నిన్నగాక మొన్న కొన్ని ఉద్యోగాలకు మీరు నియామకాలు చేశారు అధ్యక్షా. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు, సంతోషం. కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌లో చెప్పింది ఉద్యోగాల భర్తీ గురించి. Congress Job Calendar.. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్-1 కి ఫిబ్రవరి ఫస్ట్‌కి నోటిఫికేషన్ ఇస్తామన్నారు. అది మీకు గుర్తుచేస్తున్నాము. ఫిబ్రవరి ఫస్ట్ పోయి 8 రోజులైంది కాబట్టి మీకు అది గుర్తు చేస్తూ, మేము ఒకటే చెబుతున్నాము. మేము లక్షా, అరవై వేల ఉద్యోగాలు ఇచ్చాము. పది సంస్థల ద్వారా రిక్రూట్‌మెంట్ చేశాము. ఒక పేపర్ లీకైతే, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో సంబంధిత వ్యక్తుల మీద చర్యలు కూడా తీసుకున్నాము. ఈరోజు మీరు ఆ సర్వీస్ కమిషన్ సభ్యులందరినీ కూడా తీసివేశారు. అక్కడ మీరు ఎవరిని వేశారు ? రాజకీయ సంబంధం లేని వాళ్లని వేస్తామన్నారు. కాని రాజకీయ నాయకులని కూడా వేశారు. ఈ తెలంగాణాకు సంబంధం లేని, ఆంధ్రా వ్యక్తిని కూడా వేశారు. 95 శాతం ప్రభుత్వ ఉద్యోగాలను తీసుకువచ్చింది గత ప్రభుత్వం. కేసీఆర్‌గారి నాయకత్వంలో, పార్లమెంట్‌లో ఒప్పందం చేసి, రాష్ట్రపతిగారి కన్సెంట్ ద్వారా చట్టాన్ని తెచ్చి, 95 శాతం ఉద్యోగాలు మన వాళ్లకే వస్తున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు మొన్న మాట్లాడుతూ నర్సుల నియామక పత్రాలు అందజేశారు. వాటి కొరకు నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చింది? డిసెంబర్ 30, 2022న. దానికి పరీక్ష ఎప్పుడు జరిగింది? ఆగస్టు 8వ తేదీ, 2023న. ఎన్నికల ప్రక్రియ ఉన్నందున, నియామకాలు మొన్న మీరు జరిపారు. సంతోషం. ఈ ప్రక్రియ కొనసాగుతూ ఉంటుంది. ఒక ప్రభుత్వంలో ఇచ్చింది, మరొక ప్రభుత్వంలో వస్తుంది. అక్కడ ముఖ్యమంత్రిగారు ఏం మాట్లాడారు అధ్యక్షా? అక్కడ గాని, సింగరేణిలో నియామక పత్రాలు అందజేసేటప్పుడు కూడా ఏం చెప్పారు? ముఖ్యమంత్రి హోదాలో ఉన్నవారు అందరికీ నేర్పాలి. అభ్యర్థులు 30, 35 సంవత్సరాలు ఉద్యోగాల్లో ఉండబోతున్నారు కాబట్టి, వారు ఏ విధంగా చేయాలో చెప్పాలి. కాని గత ప్రభుత్వాన్ని, నాయకులని ఇష్టమొచ్చినట్లు, తిట్టి, ఉద్యోగ నియామక పత్రాలు మాత్రం మీరు అందచేస్తూ, వంట మొత్తం ఒకరు చేస్తే, మీరు చివరన గంటె తిప్పినట్లుగా ఉంది.

ఆ స్థానంలో ఎవరున్నా చేయవలసిందే. కాని అక్కడ మీరు దుర్భాషలాడి, తిట్టడం సరైనది కాదు. ఈ ప్రక్రియ నిరంతం కొనసాగుతుంది.

12.00 మ. లక్షా అరవై వేల ఉద్యోగాలు ఆనాడు ఇచ్చాము, అందులో ఇంకా లక్షా పది వేలు మిగిలి ఉన్నట్లయితే .. ఇది వాస్తవం. అందులో మీరు మరొకటి మెన్షన్ చేశారు. యువ వికాసంలో అయిదు లక్షల విద్యా భరోసా, నిరుద్యోగ భృతి కూడా ఇస్తామన్నారు. కానీ ఇదే నిరుద్యోగ భృతి గురించి గత శాసనసభ సమావేశాలలో మాట్లాడినప్పుడు గౌరవ పెద్దలు భట్టి విక్రమార్క గారు అన్నారు. నేనెక్కడన్నాను అని చెప్పి అన్నారు. మీకు నేను చూపిస్తాను. మీరు మెన్షన్ చేయడమే కాకుండా నిరుద్యోగ భృతి గురించి మీరిచ్చిన డిక్లరేషన్ తొమ్మిదవ పేజీ రెండవ పేరాగ్రాఫ్ నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించే వరకు ప్రతి నెల నాలుగు వేల నిరుద్యోగ భృతి చెల్లింపు. ఇందులో పెట్టారు. ముఖ్యమంత్రిగారు పదేపదే చెప్పారు. ప్రియాంక గాంధీగారు చెప్పారు. మీరు చెప్పిన దాన్నే మేము అడుగుతున్నాము. మీరు దీన్ని చెప్పలేదు, అనలేదని భట్టివిక్రమార్కగారు అన్నారు కాబట్టి మీరు ఇందులో చెప్పిన దాన్ని కచ్చితంగా .. నేడు ముఖ్యమంత్రిగారే చెప్పారు. మేము ఇవ్వాలా పబ్లిక్ సర్వీస్ కమిషన్ చేస్తున్నాము, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగాల భర్తీ కోసం ముప్పై లక్షల మంది నిరుద్యోగులు వెయిట్ చేస్తున్నారు. వాళ్లందరూ చదువుకోండని అన్నారు. కచ్చితంగా వాళ్ల చదువుసాగాలంటే వాళ్లకు ఉద్యోగాలు రావాలంటే ముఖ్యమంత్రిగారు చెప్పిన విధంగా ప్రియాంక గాంధీగారు ఆదేశించిన విధంగా మీరు మీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నాలుగు వేల రూపాయల నిరుద్యోగ భృతిని ముప్పై లక్షల మంది నిరుద్యోగులకు వెంటనే ఇవ్వాలని నేను కోరుతున్నాను.

మీరు చేయూత పథకం క్రింద చెప్పిన వాటిని కొద్దిగ లేటు అయితే లేటు కావచ్చు కానీ మీరు గొప్పగా చెప్పారు. నేడు రాష్ట్రంలో పదకొండు లక్షల మంది ప్రభుత్వంలో కానీ లేకపోతే ప్రభుత్వ సంస్థల్లో అవుట్‌సోర్సింగ్, టెంపరరీ, అడ్‌హాక్ వంటి రకరకాల ఉద్యోగులున్నారు. కొద్దిమంది ప్రభుత్వోద్యోగులకు ప్రతి నెల మొదటి తారీఖున జీతాలు ఇస్తున్నారు. వారికేదో మొదటిసారి ఒకటవ తారీఖున జీతం వచ్చినట్లు పేపర్లలో అక్కడిక్కడ చెబితే మీరు మొత్తం వైరల్ చేసి ప్రచార పటాటోపం చేస్తున్నారు. దయచేసి వాళ్లే కాదు అవుట్ సోర్సింగ్, టెంపరరీ, అడ్ హాక్ రకరకాల ఉద్యోగస్తులున్నారు కాబట్టి వాళ్లకు కూడా ప్రతినెల ఒకటవ తారీఖున జీతాలు ఇవ్వాలని మేమందరం కోరుతున్నాము. చేయూత పథకం క్రింద నాలుగు వేల రూపాయల పెన్షన్ తర్వాత ఇవ్వవచ్చు. మీరు చెప్పిన ప్రకారం ఆరు నెలల్లో వంద రోజుల్లో ఇవ్వవచ్చు. కానీ గత నెలలో వాళ్లందరికి చాలా మందికి రెండు వేల రూపాయలు నలభై ఆరు లక్షల మందికి అనాథలకు ఆర్తనాథం చేస్తున్న అనేక బీడీ కార్మికులకు, వృద్ధులు, వికలాంగులకు వాళ్లందరికి ఆ రెండు వేల రూపాయలు అందడం లేదు. వారు దాని మీదనే ఆధారపడి ఉంటారు కాబట్టి వాళ్లకు కూడా కనీసం ప్రతి నెలా మేము గతంలో ఏ విధంగానైతే ఇచ్చామో అదేవిధంగా మీరు కూడా ఇవ్వాలని కోరుతున్నాను. మీరు ఇంతకు ముందు మాట్లాడారు. కేంద్రం నుంచి మనకు రావాల్సిన దాని గురించి ఒక్క మాట మీరు మాట్లాడలేదు. కేంద్రం ఇటీవల బడ్జెట్ పెట్టింది. ఆ బడ్జెట్‌లో తెలంగాణకు రావాల్సిన వాటాలో ఒక చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదు. ఒక్క మంత్రి మాట్లాడలేదు, ముఖ్యమంత్రిగారు మాట్లాడలేదు. అదేవిధంగా పన్నుల వాటాలు న్యాయంగా రావాల్సిన వాటి గురించి మాట్లాడలేదు. గ్రాంట్ల విషయం మాట్లాడలేదు. కానీ మన పక్కన మన సర్కారే కర్ణాటక కాంగ్రెస్ సర్కార్ నేడు ముఖ్యమంత్రిగారు అదే విధంగా మొత్తం మంత్రి మండలి వెళ్లి అక్కడ ధర్నా చేస్తున్నది. ఆ పక్కనే ఉన్న కేరళ కూడా ముఖ్యమంత్రిగారు, మంత్రులందరూ వెళ్లి ధర్నా చేస్తున్నారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు బిజేపీ ప్రభుత్వంతో కుమ్మక్కు అయ్యారా, లోపాయికారి ఒప్పందం అయిందా ఎందుకు మాట్లాడలేదు. ఒక్కపైసా కూడా మనకు చిల్లి గవ్వ కూడా ఇవ్వకపోతే అన్యాయం జరుగుతుంటే మీరందరూ మాట్లాడలేదు. మీరు ఉన్నట్లయితే మీతోపాటు మేము కూడా కలుస్తాము. కచ్చితంగా అక్కడకు కూడా వెళుదాము. మీకు నిజాయితీ ఉన్నట్లయితే మన పైసలు న్యాయబద్ధంగా అక్కడ నుంచి రావాల్సిన వాటిని తెచ్చుకోవడం

కోసం కచ్చితంగా కేంద్రప్రభుత్వాన్ని నిలదీయాలి. వాళ్ల దగ్గర నుంచి మన వాటా రావాలి. దాన్ని విషయంలో మీరు లోపాయికారి ఒప్పందం చేసుకుంటే మాత్రం తెలంగాణ సమాజం సహించదు. అది ఎవరైనా సహించదు.

అదేవిధంగా ఇంతకు ముందు చాలా మంది మాట్లాడుతూ ఈ గవర్నరు ప్రసంగం గురించి చెప్పారు. నేడు స్వాతంత్ర్యం ఎవరిచ్చారు? తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది, లేకపోతే సోనియాగాంధీగారు ఇచ్చారని చెప్పారు. అది అవాస్తవం. వాస్తవం ఏమిటో చెబుతాము. ఒక వేళ అదే వాస్తవమైతే తెలంగాణను కాంగ్రెస్‌పార్టీ ఇచ్చినట్లయితే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడివ్వాల్సింది 1956లోనే కలుపకపోయి ఉండాల్సింది. 1969లో 369మందిని చంపకపోయి ఉండాల్సిండే. 2004లో కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ పెట్టి మీరు మేము పొత్తు పెట్టుకున్నప్పుడు ఆరోజున 2009లో చిదంబరం గారు చెప్పినట్లయితే ఆనాడు ఇచ్చి ఉండేది. అప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని చెప్పి అనుకునేవాళ్లము. 2001నుంచి 2014తర్వాత పోరాటం చేసి అందరితో జై తెలంగాణ అనిపించి జెఏసి వేసి పోరాటాలు చేసి త్యాగాలు చేసి ఒక అనివార్యత కల్పించి తెలంగాణ తెచ్చుకున్నాము. తెలంగాణ ఇవ్వలేదు. తెలంగాణను తెచ్చుకున్నాము. స్వతంత్రం ఇచ్చిందని మీరు చెబుతున్నారు. నేడు బ్రిటీష్ వాళ్లు స్వాతంత్రం ఇవ్వలేదు. ఆనాటి నాయకులు, వ్యక్తులు, ఆనాటి పార్టీలు, నాడు మొత్తం కూడా బ్రిటీష్‌మీద పోరాటం చేసుకొని తెచ్చుకున్నారు తప్ప బ్రిటీష్‌వాళ్లు ఇచ్చారని మీరు ఒప్పుకుంటే ఇవ్వాళ కూడా కాంగ్రెస్ ఇచ్చిందని అనుకుంటాము. అంతే తప్ప అందులో ఎంతైతే వాస్తవం ఉందో ఇది కూడా అంతే. బ్రిటీష్‌దగ్గరి నుంచి స్వతంత్రాన్ని సాధించడంలో ఆనాడున్న కాంగ్రెస్ పార్టీ వారు కూడా భాగస్వాములే. నెహ్రూగారు, గాంధీగారు, పటేల్‌గారు అందరూ భాగస్వాములే. అది వాస్తవమైతే, ఇవాళ ఈ పోరాటం చేసి కేసీఆర్‌గారే తెలంగాణ తెచ్చారు తప్ప మరొకరు కాదు.

శ్రీ ఆది శ్రీనివాస్:- అధ్యక్షా, ఇదే నిండు అసెంబ్లీ సభలో ఈ స్థానంలో కేసీఆర్‌గారు ముఖ్యమంత్రిగారి హోదాలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది శ్రీమతి సోనియాగాంధీగారే అని చెప్పారు. చరిత్రను ఎవరూ కూడా మార్చలేరు. అంతేకాదు సాక్షాత్తు కుటుంబంతో సహా శ్రీమతి సోనియాగాంధీ గారిని కలిసి వారి కాళ్లను మొక్కారు. అంతేకాదు అక్కడ మా పార్టీని మీ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తామని అక్కడ మాట ఇచ్చి ఇక్కడ దిగిన తర్వాత మాట తప్పింది వారు. ఈరోజు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం నూటికి నూరు పాళ్లు నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ శ్రీమతి సోనియాగాంధీగారు, మన్మోహన్‌సింగ్ గారి నాయకత్వంలో తెలంగాణను ఇచ్చింది. వారు బహుశా గమనించారో లేదో ఆ రికార్డులను సరిచేయమని చెబుతున్నాము. ఒకసారి గతంలో ఉన్న ముఖ్యమంత్రిగారి మాటలకు వీరి మాటలు పోల్చి చూసుకోమంటున్నాము. ఈ క్రెడిబిలిటి ఈ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొని రావడానికి పోరాటం చేసింది కూడా కాంగ్రెస్ పార్టీనే. కేసీఆర్‌గారు అన్న మాటలు కూడా వారి సభ్యుడు తప్పుపడితే ఎట్లా? కేసీఆర్‌గారు కూడా గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటివారే. ఈరోజు వారు మాట్లాడిన మాటలు .. నిరుద్యోగ భృతి వాళ్లు ఇచ్చారా? గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇచ్చారా? దళితులకు మూడెకరాల భూమి ఇచ్చారా? ఈరోజు గవర్నరు గారి ప్రసంగం అద్భుతంగా ఉంది. వాళ్లేదో రైతులకు రుణమాఫీ చేసినట్లు, మీ రుణమాఫీ ఏదంటున్నారు. ఈ ప్రభుత్వం వచ్చి రెండు మాసాలైంది. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో ఇప్పటికే రెండు పథకాలు అమలు చేశాము. గవర్నరుగారి ప్రసంగంలో మరో రెండు అమలు చేస్తామని చెప్పాము. ఈరోజు రూ.500లకే సిలిండర్ ఇస్తామన్నాము. 200యూనిట్లకు ఉచిత విద్యుత్తును ఇవ్వబోతున్నాము. ఇవన్నీ కూడా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నందన్న భయంతో మాట్లాడుతున్నారు తప్ప మరొకటి కాదు.

మిస్టర్ స్పీకర్:- పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారూ గవర్నరుగారి ప్రసంగంపైననే మాట్లాడండి.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి :- అధ్యక్షా, నేను గవర్నరుగారి ప్రసంగంపైననే మాట్లాడుతున్నాను. వాళ్లు మాట్లాడు తున్నప్పుడు మీరు విన్నారు. వారు గవర్నరుగారి ప్రసంగంపై కాకుండా మమ్మల్ని తిట్టాలనే మాట్లాడుతున్నారు. మేము తిట్టడం లేదు. ఇండస్ట్రీలో ఏమి చేస్తున్నాము, వ్యవసాయంలో మేము ఏం చేశాము, మీరు ఏమి చేయాలని చెప్పాము తప్ప మేము ఏమి అనలేదు. తెలంగాణ తెచ్చుకున్న వాస్తవాన్ని కూడా చెప్పకపోతే ఎట్లా? తెలంగాణ తెచ్చుకున్నది కాంగ్రెస్ పార్టీ , ఆరోజు అందులో ఉంటే భాగస్వామ్యం ఉండవచ్చు కానీ చివరకు కేసీఆర్‌గారే కదా తెచ్చింది.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

వారు మాటిమాటికి మార్పు మార్పు అని అంటున్నారు కర్రెక్టే. మేము ఏమనుకుంటున్నామంటే, మొన్ననే అగ్రికల్చరల్ యూనివర్సిటీలో విద్యార్థులందరి మీద విరుచుకుపడ్డారు. మొత్తం మీద వాళ్లు ఏమన్నారు.. రాష్ట్ర హై కోర్టుకు వంద ఎకరాల భూమి కేటాయిస్తున్నామంటే పర్వాలేదు కాని అక్కడ మెడిసినల్ ప్లాంట్స్ ఉన్నాయి కాబట్టి ఇక్కడ కాకుండా ఎక్కడైనా వేరే దగ్గర కేటాయించండని చెబితే అక్కడ మొత్తం వాళ్లందరిని సిగబట్టి పోలీసు వాళ్లు గుంజుకొనిపోయిన సందర్భాన్ని మీరందరూ చూశారు. ఇదేనా మార్పు? ఉస్మానియా యూనివర్సిటీలోనికి కాంగ్రెస్ నాయకులు పోదామంటే అక్కడ విద్యార్థులందరిని కూడా ముందస్తు అరెస్టు చేశారు. అదేనా మార్పు?

అదేవిధంగా ప్రగతిభవన్ కంచెలు పగలగొట్టామన్నారు. అది వాస్తవమే. కంచెలు కూడా తీసేశారు. కానీ ఆ కంచెలకు డబుల్, త్రిబుల్ తీసుకొచ్చి 60రోజుల పాలన కాకముందే అసెంబ్లీ ముందు మొత్తం కంచెల మీద కంచెలు వేశారు. పోలీసులు గతంలో వెయ్యి మంది ఉంటే నేడు మూడు వేల మంది పోలీసులను పెట్టారు. ప్రజాస్వామ్య పాలన అన్నప్పుడు ఎందుకు కంచెలు, ఎందుకు ఇంతమంది పోలీసులు? మార్పు అంటే కట్టిన బిల్డింగులకు పేర్ల మార్పు కాదు. లేకపోతే నెంబరు ప్లేట్లకు మార్పు కాదు. ధరణి పోర్టల్‌ని భూమాతగా చేయడం మార్పు కాదు. ప్రజల జీవితాలలో మార్పులు తీసుకొని రావాలి తప్ప ఇవి కాదు. చివరిగా ఒక్క మాట మీకు చెబుతున్నాను. నిన్ననే కాళోజీ గురించి పదేపదే చెబుతూ అనేక అసత్యాలను వారు చెబుతున్నారు. కాళోజీ వరంగల్ జిల్లా ముద్దు బిడ్డ. మా జనగాం నియోజకవర్గం నుంచి ఒక పెద్దమనిషి ఒక కవిత పంపించారు. ఎందుకంటే మీరు రాసిన రాత చూసిన తర్వాత ఆయన కూడా చిన్న కవితను రాసి పంపించారు. 'అధికారం వచ్చిందని అహంకార పడుతున్నారు. ప్రాజెక్టుల హక్కులన్నీ పరాయిలకు ఇచ్చిండ్రు, ఇదేనా మార్పు అంటే, అంత ఎత్తున దూకుతున్నారు, తిట్ల పురాణం పెట్టి తిక్కతిక్క చేస్తున్నారు, విన్నావా కాళోజీ కాంగ్రెస్ పాఠం, మొదటికే మోసం తెచ్చిన మొండి చెయ్యి వాటం' జై తెలంగాణ.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

12.10 మ. **శ్రీ ఆది శ్రీనివాస్:-** అధ్యక్షా, మార్పు, మార్పు అంటున్నారు కదా, మార్పు ఈ ప్రభుత్వం, ప్రజలు చేయడం వల్లనే, నియంతృత్వ పరిపాలనకు తెర దించడం వల్లనే ఈరోజు పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారికి మాట్లాడే అవకాశం ఇచ్చాం తప్ప, లేకపోతే వారికి మాట్లాడే అవకాశం ఎక్కడిది కుటుంబ సభ్యులు హరీష్‌రావు గారు గాని, కేటీఆర్ గారు గాని కేసీఆర్ గారు గాని తప్ప. ఈరోజు మార్పు జరిగింది కాబట్టే మీకు మాట్లాడే అవకాశం వచ్చింది, మార్పు గురించి మీరు మాట్లాడవలసిన అవసరం లేదు. ప్రజలు గత తొమిదిన్నర సంవత్సరాల నియంతృత్వ పరిపాలనకు తెర దించే మార్పు చేశారు కాబట్టే మీకు మాట్లాడే అవకాశం వచ్చింది. అట్లా సంతోషపడండి. మేము సమూల మార్పు చేయబోతున్నాం. ఈ 5 సంవత్సరాల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం.

(ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు గారు ఒక విషయం చెప్పారు. బిజెపి మాకు ఫ్రెండ్లీ పార్టీ అని అసత్యమైన మాట ఒకటి వారన్నారు. ఇది ఖండిస్తున్నాను. మా ఫ్రెండ్లీ పార్టీ ఎంఐఎం పార్టీ అనే సంగతి మాకు తెలుసు గాని మాకు

బిజెపి పార్టీ ఫ్రెండ్లీపార్టీ అని తెలియదు. దానిని ఖండిస్తున్నాం, దయచేసి అది రికార్డుల నుంచి తొలగించండి. రెండవది – ఇవ్వాళ ముఖ్యమంత్రి గారు కూడా హౌస్‌లో ఉన్నారు. సమాధానం కూడా వారు చెప్పబోతున్నారు. ఈరోజు సమాధానం వారిదే ఉంది. ఎప్పుడూ కూడా మేము ఈర్ష్య పడతలేము. అధికారం వస్తుంది, పోతుంది. వారు ఇంత చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అయ్యారు. అందుకు మేము అభినందిస్తున్నాం, పూర్తిగా సహకరిస్తాం కూడా. 5 సంవత్సరాలు నిండుగా మీరు పరిపాలించాలని భగవంతుణ్ణి మేము వేడుకుంటాం. కాని చిల్లరమల్లర రాజకీయాలతో కాకుండా, సభా హుందాతనాన్ని దేశానికే ఆదర్శవంతంగా ఉండే విధంగా తమరు కూడా చర్యలు తీసుకోండి. ఇక్కడ ఎవరూ మాట్లాడినా గాని ఇది పవిత్రమైన సభ. వారు ముఖ్యమంత్రి అయ్యారు. మాకు ఈర్ష్య లేదు. అవుతుంటాం, పోతుంటాం ఎవరికీ అధికారం శాశ్వతం కాదు ఇక్కడ. ప్రజల ఇష్టం. వారిని అక్కడ కూర్చోబెట్టారు, మమ్మల్ని ఇక్కడ కూర్చోబెట్టారు. మేము ఒకటే కోరుకునేది ఏమిటంటే, తమరు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని చెప్పారు. ప్రతిపక్ష పార్టీగా వాటిని జ్ఞాపకం చేస్తున్నాం. అవి చేస్తే మీకే మంచి పేరు వస్తుంది. అన్నీ హామీలు ఫుల్‌ఫిల్ చేస్తే తప్పనిసరిగా హామీలు నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి గారు అని కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వస్తుందని ఆ హామీలను జ్ఞాపకం చేస్తున్నాం తప్పితే ఏదో పకడ్బందీగా దాన్ని పట్టుకొనే విమర్శించాలనే ఆలోచన మాకు లేదు. జస్ట్ మీకు జ్ఞాపకం చేయడం కోసమే ఆ ఆరు గ్యారంటీలను అమలు చేస్తే మీకు మంచి పేరు వస్తుందని చెబుతున్నాం.

అలాగే బస్సుల మీద చర్చ జరిగినప్పుడు పొన్నం ప్రభాకర్ గారు సంబంధిత మంత్రి కాబట్టి వారు లేచి మాట్లాడారు. కాని ప్రతి ఒక్కరూ లేచి మాట్లాడితే ఎట్లా అధ్యక్షా? ప్రతి ఒక్కరూ లేచి మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

వినండి, ఇదే వద్దంటున్నాను. పొన్నం ప్రభాకర్ గారు ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్‌గా బస్సుల మీద చర్చ జరిగినప్పుడు మాట్లాడే హక్కు ఉంది, కన్సర్న్డ్ మినిస్టర్‌గా సబ్జెక్ట్ జరిగేటప్పుడు వారికి మాట్లాడే హక్కు ఉంటుంది. కాని ప్రతి ఒక్కరూ లేచి మాట్లాడుతూ ఉంటే సభకు హుందాతనం ఉండదు కదా. వారు మీకు సమయమిస్తారు. వారు నాకు సమయమిచ్చారు, లేచి మాట్లాడుతున్నాను. అర గంట నుంచి చేతులు లేపుతున్నాను. మధ్యలో చేతులు లేపలేదు. ఛైర్ అనుమతిస్తేనే నేను లేచి మాట్లాడుతున్నాను. దయచేసి చాలామంది కొత్త వారున్నారు. తమ్ముళ్లు మనందరం కలిసి పని చేసుకుందాం. ఐదేళ్లు బ్రహ్మాండంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాం. పేదల సంక్షేమం కోసం పని చేద్దాం. హండ్రెడ్ పర్సంట్ మా సహకారముంటుంది, మేము దో సాల్‌కు, తీన్ సాల్‌కు వస్తాము అనేటువంటి ఆశలు మాకు లేవు. ప్రజల ఇష్టం మీరు అక్కడ, మేము ఇక్కడ. కాబట్టి అందరం కలిసి రాష్ట్రాన్ని కాపాడుకుందాం, ప్రజలను కాపాడుకుందాం. దయచేసి ఆ విధంగా అందరూ కూడా సహకరించవలసిందిగా, తమరు కూడా ఆ విధంగానే రూలింగ్ ఇవ్వవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:– స్పీకర్ సార్, పెద్దలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి గారు శాసన సభ్యులుగా, మంత్రిగా, ఇదే సభలో స్పీకర్‌గా సుదీర్ఘమైన అనుభవం వారికి ఉన్నది. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గారితో కలిసి పని చేసిన సుదీర్ఘమైన అనుభవం కూడా వారికి ఉన్నది. అయితే ఈ సందర్భంలో కొన్ని విషయాలు వారికి గుర్తు ఉందో, రాలేదో నాకు తెలియదు, మీద్వారా వారికి గుర్తు చేయదలచు కున్నాను. 2011 సంవత్సరంలో శాసనమండలి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ, బీఆర్ఎస్ పార్టీ పొత్తు పెట్టుకున్నది. ఆనాడు ఇదే సభలో ఉన్న ఈరోజు కేంద్ర మంత్రి బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి గారు, ఎండ్ల లక్ష్మీనారాయణ గారు, ఒక శాసన సభ్యుడు బిజెపి నుంచి టీఆర్ఎస్ పార్టీకి అధికారికంగా ఓటు వేశారు ఒకటి. రెండవది – ఆనాడు ముగ్గురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కిరణ్‌కుమార్ రెడ్డి గారికి ఓటు వేశారు. ఆ ముగ్గురు ఎవరయ్యా అంటే, ఏనుగు రవీందర్‌రెడ్డి గారు, కావేటి సాంబయ్య గారు, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గారు. ఆ ముగ్గురు టీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయకుండా కిరణ్‌కుమార్

రెడ్డి గారికి మద్దతు ఇచ్చినందుకు చంద్రశేఖర్ రావు గారు వారిని పార్టీ నుంచి బహిష్కరించడం జరిగింది. ఆ సందర్భంగా ఎమ్మెల్యేలు ఏం చెప్పారంటే, అయ్యా! మీ అల్లుడు గారే మమ్మల్ని ఇక్కడ ఓటు వేయమని చెబితే మేము పోయి అక్కడ ఓటు వేశాం. ఓటు వేయమన్న అల్లుడినేమో ఇంట్లో పెట్టుకున్నావు, మమ్మల్ని పార్టీ నుంచి ఎట్లా బహిష్కరిస్తావని వారు మాట్లాడటంతో తిరిగి 2014 సంవత్సరంలో వారికి టికెట్లు ఇవ్వడం జరిగింది.

మూడవది – 2014 నుంచి 2023వ సంవత్సరం వరకు పార్లమెంటులో ఏ సందర్భం వచ్చినా అధికారికంగా అక్కడ రికార్డులున్నాయి. కావాలంటే పెద్దలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి గారు, నామ నాగేశ్వర్ రావు గారికో, లేకపోతే కేశవరావు గారికో వారు అడిగితే తెలుస్తుంది. లోక్‌సభలో గాని, రాజ్యసభలో గాని ఎన్ని బిల్లులు వచ్చాయి, వారు ఎవరి పక్షాన నిలబడి ఎవరికి మద్దతు పలికారో అక్కడ సజీవంగా సాక్ష్యాలుంటాయి. త్రిపుల్ తలాక్ కావచ్చు, ఆర్టికల్ 370 కావచ్చు, రైతు వ్యతిరేక నల్ల చట్టాలు కావచ్చు, జిఎస్‌టి కావచ్చు, నోట్ల రద్దు కావచ్చు.. ఇట్లా చెప్పుకుంటూ వెళితే కొన్ని వందల బిల్లులు లోక్‌సభలో, రాజ్యసభలో వచ్చినప్పుడు టీఆర్ఎస్ పార్టీ స్పష్టంగా ఒక సందర్భంలో రాజ్యసభ సభ్యుడు అక్కడ బిల్లు ఉన్నదంటే ప్రత్యేకమైన విమానం వేసుకొని పోయి మోదీ గారికి అనుకూలంగా ఓటు వేయడం జరిగింది. టీఆర్ఎస్, బిజెపి ఒకే రకమైన ఆలోచన విధానంతో గత పది సంవత్సరాలు ప్రభుత్వాలను కలిసి నడుపుకున్నారు. వారిద్దరూ కలిసి చర్చించుకున్నారు. ఇంతెందుకు, వాళ్ల పార్టీ అంతర్గత విషయం, ముఖ్యమంత్రి గారిని మార్చాలని ఇక్కడ చాలా మంది మాజీ మంత్రులు చంద్రశేఖర్ రావు గారిని దించేసేయాలి, తారక రామారావు గారిని ముఖ్యమంత్రిని చేయాలని ఆ మంత్రి వర్గంలో ఉన్నవాళ్లే చంద్రశేఖర్ రావు గారి మీద అవిశ్వాసం ప్రకటించి, తారక రామారావు గారిని ముఖ్యమంత్రిగా చేయాలని వారు మాట్లాడారు. వాళ్లందరి ఒత్తిడి తట్టుకోలేక చంద్రశేఖర్ రావు గారు వెళ్లి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ గారిని కలిసి అక్కడి నుంచి మా వాళ్లు నన్ను తప్పుకోమంటున్నారు, తప్పుకుంటా తారక రామారావు గారిని తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేస్తా మీరు నాకు అనుమతి ఇవ్వమని అడిగితే.. వారసత్వ రాజకీయాలు గాని లేకపోతే రాచరికాలను గాని నేను సమర్థించను వ్యతిరేకిస్తున్నాను, అది ఎలా సాధ్యమని నేను చంద్రశేఖర్ రావు గారిని నిలదీశానని భారత ప్రధానమంత్రి తెలంగాణ రాష్ట్రానికి వచ్చినప్పుడు స్పష్టంగా ప్రకటన చేశారు. ఇప్పుడు పెద్దలు శ్రీనివాస్‌రెడ్డి గారిని నేను అడుగుతున్నాను. మీకు ఎలాంటి సంబంధాలు గాని, అనుబంధాలు గాని లేకపోతే ఆయన అనుమతితోనే మీరు నిర్ణయాలు తీసుకోకపోతే మీ పార్టీ అంతర్గత వ్యవహారం ముఖ్యమంత్రిని మార్చుకోవడమనేది. అట్లాంటి విషయాన్ని కూడా మోదీ గారి అనుమతి అడిగారంటే మీ బంధం ఫెవికాల్ బంధం. ఒకవేళ మీకు కేసీఆర్ గారు చెబుతున్నారో, లేదో వాస్తవాలు. ఒకసారి ఇప్పుడు నేను చెప్పిన చరిత్రను మొత్తం వారు తెలుసుకోవలసిందిగా నేను కోరుతున్నాను. మీకు కొన్ని చెబుతడు, కొన్ని దాస్తడు. కాబట్టి దాచినవి మీకు ఎప్పుడైనా అనుమానం వస్తే మీరు ఎప్పుడైనా నన్ను అడగొచ్చు, స్వేచ్ఛగా వచ్చి కలవొచ్చు, మిగతా వివరాలన్నీ కూడా నేను మీ దృష్టికి తీసుకువస్తాను.

12.20 మ. **శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు, మేమందరం తెలుగుదేశం పార్టీలో కలిసి పని చేశాము.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

వినండి, శాసనసభలో వినే ఓపిక కూడా ఉండాలి, మాట్లాడే ఓపిక ఒక్కటే కాదు, వినే ఓపిక కూడా ఉండాలి. సభాపతి గారు మీకు మాట్లాడే అవకాశం ఇస్తే మీరు మాట్లాడండి, దయచేసి సహకరించండి. గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడినట్లు ఒకవేళ మాకు బీజేపీతో ఫెవికాల్ సంబంధం ఉంటే నలుగురు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థులను ఓడించింది ఏ పార్టీ సభ్యులు అని అడుగుతున్నాను. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే కదా? 2011వ సంవత్సరంలో శాసనసభకు ఎన్నికలు జరిగితే ముగ్గురు టీఆర్ఎస్ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన మాట వాస్తవం,

వారిని సస్పెండ్ కూడా చేయడం జరిగింది. కిరణ్‌కుమార్ రెడ్డి గారి హయాంలో ఎమ్మెల్సీగా రంగారెడ్డి పోటి చేయడం జరిగింది, టీఆర్ఎస్ తరపున మహమూద్ ఆలీ గారు పోటి చేశారు, అప్పటివరకు తెలుగుదేశం పార్టీలో ఉన్న నేను అప్పుడే బీఆర్ఎస్ పార్టీలోకి కొత్తగా వచ్చాను, నన్ను కూడా కాంగ్రెస్ పార్టీకి చెందిన రంగారెడ్డికి ఓటు వేయమని బలవంతం చేశారు నేను ఇప్పుడే బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చాను, వచ్చినప్పుడే వారికి మాట ఇచ్చాను నేను ఓటు వేయడం అంటూ జరిగితే బీఆర్ఎస్ అభ్యర్థికి మాత్రమే ఓటు వేస్తాను తప్ప వేరే అభ్యర్థికి ఓటు వేయనని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారు చెప్పిన మూడు పేర్లు ఏవైతే ఉన్నాయో అవి నేను మళ్లీ రిపీట్ చేయదల్చుకోలేదు, ఆ ముగ్గురు అభ్యర్థులు లాలూచీపడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంగారెడ్డికి ఓటు వేసి గెలిపించుకోవడం జరిగింది.

రెండవది – గౌరవ ముఖ్యమంత్రి గారు బీజేపితో సంబంధం పెట్టుకొని ముఖ్యమంత్రిని మార్చుకోవాలను కున్నామని అన్నారు, మాకేం అవసరం అధ్యక్షా? ఎవరితోనో పొత్తు పెట్టుకొని పర్మిషన్ తీసుకోవడానికి మాకేం అవసరం? మేమే వంద మంది సభ్యులమున్నాము, మాకు ముఖ్యమంత్రిని మార్చే ఉద్దేశం ఉంటే మా వంద మంది సభ్యుల అంగీకారంతో నిర్ణయం తీసుకుంటాం గానీ ముఖ్యమంత్రి గారు అన్నట్లు మాకు వేరే వాళ్ల అనుమతి అవసరం లేదు. ముఖ్యమంత్రి గారికి రిపోర్టులో ఏమి వచ్చిందో మాకు తెలీదు. మా శాసనసభ్యులమే చాలా మందిమి ఉన్నాము, మాకు మా నాయకుడిని మార్చుకునే అవసరమే రాలేదు, రాదు కూడా, ఒకవేళ అలాంటి అవసరమే వస్తే మేమే మా పార్టీలో వంద మంది సభ్యులం ఉన్నాము గనుక మాకు ఎవరిని అడగవలసిన అవసరం లేకుండేది. గతంలో మేమే మా ప్రభుత్వంలో వంద మంది శాసనసభ్యులం ఉన్నాము. దయచేసి మాకు బీజేపి పార్టీతో ఎలాంటి సంబంధం లేదు, మాకున్నది ఒకటే ఫ్రెండ్లీ పార్టీ ఎమ్ఐఎమ్ పార్టీ మాత్రమేనని మీకు మరొకసారి తెలియజేస్తున్నాను.

శ్రీ పాయల్ శంకర్ (ఆదిలాబాద్):– ధన్యవాదాలు అధ్యక్షా, ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్‌గారు చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. నేను ఈ సభకు కొత్తగా వచ్చిన సభ్యుడిని, ఏవైనా తప్పులు దొర్లితే పెద్దలు వాటిని సవరించవలసిందిగా ముందుగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ముందుగా ప్రజా కవి పద్మ విభూషణ్ శ్రీ కాళోజి గారి మాటలను పరిచయం చేస్తూ గవర్నర్‌గారి ప్రసంగం మొదలు పెట్టిన తీరు చాలా సంతోషంగా అనిపించింది. అధికారం ఉన్నదని హద్దూ పద్దూ లేక అన్యాయ మార్గాల నార్జింపబూనిన అచ్చి వచ్చే రోజులు అంతమయినాయి, అచ్చి వచ్చే రోజులు అంతమయినాయి.. రెండు నెలల క్రితమే ఆ ప్రక్రియ జరిగింది, కాంగ్రెస్ పార్టీకి అధికారం కూడా వచ్చింది. నిజంగా ప్రభుత్వం కాళోజి మాటలను నమ్మి అహంకారం లేకుండా న్యాయంగా పరిపాలిస్తదని, ప్రతిపక్షాల సలహాలను, సూచనలను తీసుకుంటుందని మంచి పరిపాలన అందిస్తుందని ఆశిస్తున్నాము. గవర్నర్‌గారి ప్రసంగం అంటేనే కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం యొక్క ఆలోచన విధానాన్ని పరిపాలన తీరును, రాష్ట్ర అభివృద్ధి కొలమానం అన్నీ కలిపి రాష్ట్ర ప్రజల భవిష్యత్తును సూచించేదని భావం.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, వాగ్దానాలన్నింటినీ అమలు పరిచే విధానంపైన గవర్నర్ గారి ప్రసంగం ఉంటుందని మేమంతా భావించాము. కానీ ఎక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో కేవలం కొన్నింటిని మాత్రమే ప్రస్తావిస్తూ మిగతా హామీల గురించి ఎక్కడా మాట్లాడకుండా ఆరు గ్యారంటీలు తప్ప ఈ రాష్ట్రంలో ఏ విషయాలను కూడా మేము పట్టించుకోమనే విధంగా గవర్నర్ గారి ప్రసంగం కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండు నెలలే అయింది, మేము తొందరపడి ప్రభుత్వాన్ని విమర్శించదలచుకోలేదు. కానీ ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఆ రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడిన మాటలు, ఇచ్చిన హామీలన్నింటినీ ఒకసారి గుర్తు చేయదలచుకున్నాను. పార్టీలు లేదా పార్టీ నాయకులు ప్రజలకు హామీలు ఇచ్చినప్పుడు అమలు చేస్తారన్న ఆశతో, ప్రజల జీవితాలు బాగుపడతాయన్న ఆలోచనతో పార్టీలకు

ఓటు వేసి వారికి అధికారం కట్టబెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇస్తారు.

గవర్నర్‌గారి ప్రసంగంలో మూడవ పేజీ ఐదవ పేరాగ్రాఫులో ఒక గొప్ప విషయం మాట్లాడించారు. చాలా సంతోషం, అదేమిటంటే తెలంగాణ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన వారందరికీ నా ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నదని చెప్పారు. ప్రత్యేకించి అప్పటి యూపిఏ ప్రభుత్వంలోని గౌరవ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ గారికి, యూపిఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ గారికి నా ప్రభుత్వం రుణపడి ఉందని ప్రత్యేకంగా ప్రస్తావించారు, చాలా సంతోషం. సహాయం చేసిన వారి గురించి తప్పకుండా గుర్తు చేసుకోవాలి. కానీ అంతమంది బలిదానాల తరువాతైనా వాళ్ల మనసు కరిగి రాష్ట్రం ఇచ్చినందుకు సంతోషం. తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన వాళ్లందరికీ కృతజ్ఞతలు అని అన్నప్పుడు, ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు చెప్పదలచినప్పుడు ఒక్కసారి ప్రభుత్వంలో ఉన్న పెద్దలంతా గుండె మీద చేయివేసుకొని ఒకసారి ఆలోచించాలి. ఆ రోజు భారతీయ జనతా పార్టీ పాత్ర గురించి గానీ, తెలంగాణ ప్రజలంతా తెలంగాణ చిన్నమ్మగా భావించిన స్వర్గీయ సుష్మాస్వరాజ్‌గారి గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం ప్రభుత్వ కుంచిత మనస్తత్వానికి ఇది నిదర్శనం కాదా అనే దాని గురించి ప్రభుత్వం ఒక్కసారి ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. రాజకీయ పార్టీల ఆలోచనల్లో మార్పు రావాల్సిన అవసరం ఉంది. నేను ఏదో ఇతర పార్టీలను విమర్శించాలన్న ఆలోచనతోనే కేవలం ఈ మాటలు మాట్లాడడం లేదు, ఎందుకు ఈ విషయం అంటున్నానంటే ఈ రోజు కొన్ని పార్టీలు ఎన్నికల సమయంలో అమలుకు సాధ్యం కాని హామీలు ఇస్తున్నాయి. అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరిస్తలేదని ఇచ్చిన హామీలను దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు. దానికి ఉదాహరణ గత ప్రభుత్వం ప్రకటించిన అనేక హామీలు హామీలుగానే మిగిలి ఉన్నాయి.

ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది, కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న ప్రేమతో ప్రజలు ఓటు వేయలేదు. గత ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకత, గత ప్రభుత్వంలోని పెద్దలు వ్యవహరించిన తీరు, అహంభావిత వ్యవహారం, దీన్ని గమనించిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం రాకముందు మాట్లాడిన మాటలకు, అధికారంలోకి వచ్చిన తరువాత వాళ్లు మాట్లాడుతున్న మాటలకు ఎక్కడా పొంతన లేకుండా పోతుంది.

అన్నిటికంటే ముఖ్యమైన విషయం రాష్ట్రప్రజల ఆరోగ్యం. కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని పేదలకు మంచి వైద్యం అందించాలని రూ.5,00,000/- నుంచి రూ.10,00,000/-లకు పెంచి అన్ని ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందిస్తామని గొప్పగా చెప్పారు. కానీ ఇప్పటికీ రోగులు ఆరోగ్య పథకంలో అన్ని చికిత్సలు సంబంధిత ఆసుపత్రులు చేయడం లేదని ఇప్పటికీ ఎమ్మెల్యేల చుట్టూ ఎల్‌ఓసిల కొరకు, సీఎంఆర్‌ఎఫ్‌ల కొరకు ఎమ్మెల్యేలు ఇచ్చిన వేల దరఖాస్తులు ముఖ్యమంత్రి కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్నాయంటే నిజంగా పది లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం మన రాష్ట్రంలో సరైన రీతిలో అమలు అయితే నేడు అరవై, డెబ్బై వేల దరఖాస్తులు ఎల్‌ఓసిలు, సీఎంఆర్‌ఎఫ్‌లు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయో ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

12.30 మ. అధ్యక్షా, వెనుకబడ్డ నా ఆదిలాబాద్ జిల్లాలో పేద ప్రజల ఆరోగ్యం కాపాడడానికి నరేంద్ర మోదీగారు తెలంగాణ రాష్ట్రంలో రెండు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను 2014వ సంవత్సరంలో మంజూరు చేశారు. ప్రధానమంత్రి స్వస్థ్య సురక్ష యోజన పథకంలో రూ.150 కోట్లతో మంజూరైన ఆ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి 2017వ సంవత్సరంలో ప్రారంభం కావాల్సి ఉండే కానీ, ఆ రోజు ఉన్న ప్రభుత్వం నిధులను సరైన రీతిలో విడుదల చేయని కారణంగా 2022వ సంవత్సరంలో ఆనాటి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావుగారు ఆ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించారు. డాక్టర్లు లేని దవాఖానాను ప్రారంభించి మీరు మా ఆదిలాబాద్‌ను ఏం చేయదలచుకున్నారని ఆ రోజు మేము హరీష్ రావు గారిని పత్రికాముఖంగా అడిగితే మా ఇంటి ముందు పోలీసు జీపులు పెట్టి మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేసి 90 శాతం డాక్టర్లు

లేని ఆ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించారు. ఇప్పటివరకు కూడా 90 శాతం డాక్టర్లు లేని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆదిలాబాద్ రోగులకు ఒక శాపంగా మారింది. ఏ చిన్న నొప్పి వచ్చినా, ఏ చిన్న రోగం వచ్చినా మేము హైదరాబాద్ రావాల్సిన పరిస్థితి. ఇటువంటి విషయాలను గవర్నర్ ప్రసంగంలో పొందుపరుస్తారని అనుకున్నాము. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కోసం మేము కేంద్రానికి చిన్న కాగితం రాసాము, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఇంత గొప్ప ఆసుపత్రి గతంలో ఉన్న ప్రభుత్వ బాధ్యత, ఈ ప్రభుత్వం డాక్టర్లను నియమిస్తలేదు, మీరేమైనా చర్యలు తీసుకోవాలని గౌరవ ప్రధానమంత్రి గారికి ఉత్తరం రాస్తే కేంద్ర కేబినెట్‌లో ఆదిలాబాద్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి గురించి చర్చ జరిగింది. కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారు ఒక జిల్లాకు ఇచ్చిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి గురించి ఢిల్లీలోని కేంద్ర కేబినేట్‌లో ఈ అంశం ప్రస్తావనకు వచ్చిందంటే ఈ రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వానికి, భారతీయ జనతా పార్టీకి ఏ రకమైన ప్రేమ ఉన్నదో ఒకసారి మీరు అర్థం చేసుకోవాలి. గత ప్రభుత్వంలా కాకుండా అభివృద్ధిని అన్ని జిల్లాలకు విస్తరించే విధంగా ప్రయత్నం చేస్తామని చెప్పారు. చాలా సంతోషం. ప్రభుత్వం ఈ విధంగా పరిపాలన కొనసాగిస్తుందని మేము ఆశిస్తున్నాము.

2014 నుండి 2023 వరకు ఈ దేశంలో కొన్ని వందల ఎయిర్ పోర్టులు నిర్మించారు. తెలంగాణలో కూడా ఎయిర్ పోర్టు మంజూరు చేస్తామని కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చినా గత ప్రభుత్వం అందుకు సహకరించలేదు. దానికి ఉదాహరణ- ఆదిలాబాద్‌లో రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఎయిర్ పోర్టు స్టేషన్‌ను నిర్మిస్తామని, ఆ ఎయిర్ పోర్టులోనే సివిల్ ఏవియేషన్‌కు అనుమతిస్తామని అన్నారు. దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎన్ఓసి ఇవ్వాలని 2014వ సంవత్సరంలో కేంద్రం నాలుగు ఉత్తరాలు రాస్తే ప్రతిపాదనలు, సర్వేలు పూర్తి చేసి భూ సేకరణకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒక్క రూపాయి భారం పడకుండా కావాల్సిన మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని 2014 నుంచి 2023 వరకు అనేక సందర్భాలల్లో కేంద్ర ప్రభుత్వం ఉత్తరాలు రాసినా గత ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదు. అంటే గత ప్రభుత్వం మీద కూడా శాసన సభలో కొంత చర్చ జరగాలి. 2014వ సంవత్సరంలో ఎన్ఓసి కొరకు ముఖ్యమంత్రి కార్యాలయానికి ఒక లెటర్ వస్తే 2023 వరకు ఆ ఉత్తరం పెండింగ్‌లో ఉండే పరిస్థితి వచ్చిందంటే గత పాలకులు ఈ రాష్ట్రాన్ని ఎంత గొప్పగా పాలించారో, ఏ రకమైన చిత్తశుద్ధితో పరిపాలించారో అర్థం చేసుకోవచ్చు. మా ఆదిలాబాద్ జిల్లాను గత ప్రభుత్వమే నిర్లక్ష్యం చేసింది. వెనుకబడ్డ జిల్లాలను పట్టించుకోలేదు కానీ, కొత్తగా బాధ్యతలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయాలను స్పష్టంగా గవర్నర్‌గారి ప్రసంగంలో చేరుస్తారని అనుకున్నాము కానీ చేర్చలేదు. మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి చెప్పదలచుకున్నాను. వారి ప్రసంగంలోనైనా ఈ విషయాలను క్లుప్తంగా చెప్పాలని భారతీయ జనతా పార్టీ తరపున చెప్పదలచుకున్నాను.

కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వానికి కొన్ని ఇబ్బందులు ఉంటాయి, మేము కాదని అనము. కానీ వాస్తవాలు మాట్లాడుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ప్రజలకు గవర్నర్‌గారి ప్రసంగం ద్వారా తెలియజేస్తే బాగుండేది. ఈ విషయాలను ప్రభుత్వం ఎప్పుడో ఒకప్పుడు చెప్పాల్సిందే, ఎన్ని రోజులు దాయగలుగుతారు, గత ప్రభుత్వం చేసిన పాపాలు కావచ్చు, ఇప్పుడు ప్రభుత్వానికి ఉన్న ఇబ్బందులు ఈ శాసన సభ వేదికగా రాష్ట్ర ప్రజలకు పూర్తి సమాచారం ఇవ్వాల్సిందే. గతంలో ఎప్పుడూ కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి గ్రామాలల్లో చర్చ జరగకపోతుండే, కానీ ఈ రోజు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ఏ చిన్న పిల్లవాడిని అడిగినా ఏం ఉన్నది కొత్త ప్రభుత్వం దగ్గర, గత పాలకులే అంతా ఖాళీ చేసి వెళ్లిపోయారనే మాట గ్రామాలల్లో మాట్లాడే పరిస్థితి వచ్చింది. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత ఇబ్బందులలో ఉన్నదో ఒక్కసారి అర్థం చేసుకోవాల్సిన అవసరం వస్తుంది. పార్టీ నాయకులుగా ప్రజలకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. ఎన్నికల సమయం కదా రకరకాల మాటలు మాట్లాడారు అనుకుందాము, కానీ ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత వాస్తవాలను ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉన్నది. గొప్పలకు పోయి కేవలం అప్పుల మీదనే ఆధారపడి మేము

రాష్ట్రాన్ని నడిపిస్తామంటే అప్పులతో నడిచిన రాష్ట్రాలు గానీ, అప్పులతో నడిచిన దేశాలు గానీ ఎప్పుడూ బాగుపడ్డ పరిస్థితి లేదు. ముఖ్యమంత్రిగారిని చూస్తే చాలా ఉత్సాహంగా ఉన్నారు.

సభా నాయకుడు గౌరవ ముఖ్యమంత్రిగారికి కొంచెం పట్టుదల ఎక్కువ. ఆయన వ్యక్తి గతంగా దాదాపు 15 సంవత్సరాల నుంచి నాకు పరిచయం. ఆయన ఏదైనా విషయంపై పట్టుబడితే ఏ విషయంపైన అయినా కొంత ఆలోచించాలి అనుకుంటే కొంత మొండితనం ఉన్న మాట వాస్తవం, కానీ ముఖ్యమంత్రిగారికి ఉన్న చురుకైన వ్యక్తిత్వం, మొండితనం రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి లేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆ రకంగా ఉన్న పరిస్థితులల్లో కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ విధంగా అమలు చేయగలుగుతారో గవర్నర్‌గారి ప్రసంగం ద్వారా స్పష్టంగా చెబితే బాగుండేది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత ఘోరంగా ఉన్నదంటే ప్రతి నెల ఒకటో తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని, ఈ పరిస్థితి కొత్తగా వచ్చిన ప్రభుత్వం వల్ల ఏర్పడింది కాదు. కానీ కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం, పరిపాలన బాధ్యతలు చేపట్టిన మొదటినెలలోనే ఒకటో తారీఖు నాడే జీతాలు ఇచ్చేశాము అంతకన్నా ఎక్కువ మీకు ఏం కావాలనే విధంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చింది ప్రజలు, కేవలం ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వడానికి మాత్రమే కాదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెలబెట్టుకుంటారని, గతంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని పరిపాలించిన తీరులో మీరు రాష్ట్రాన్ని పరిపాలించరని మీకు అధికారం ఇచ్చారు. అంతేకానీ మేము ఒకటో తారీఖు నాడే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాము ఇంతకన్నా గొప్పగా మేము ఏం చేస్తామని మాట్లాడితే ప్రజలు కాంగ్రెస్ పార్టీని క్షమించరు. ప్రభుత్వంలో ఉన్న పెద్దలు మాట్లాడినట్లు గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. నాకు ఒక అనుమానం ఉంది. ఈ ఆరు గ్యారంటీల గురించి మాత్రమే చెబుతున్నారు. మిగతా హామీలకు గ్యారంటీ లేదా? మిగతా హామీలకు ఎవరు గ్యారంటీ ఇవ్వాలి? మేము కేవలం ఆరు గ్యారంటీలకు మాత్రమే గ్యారంటీ ఇస్తున్నాము, మిగతా వాటికి మా పార్టీ నాయకులకు గానీ, మేనిఫెస్టోలో ఉన్న అంశాలకు మాకు సంబంధం లేదనే విధంగా ప్రభుత్వంలోని పెద్దలు మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు.

12.40 మ. నేను అనుకుంటున్నాను ఈ ఆరు గ్యారంటీలు కాకుండా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్న విషయాల మీద గవర్నర్ గారికి స్పష్టంగా వివరించి ఆ హామీలను ఎప్పటివరకు అమలు చేయగల్గుతారనే దాని గురించి గవర్నర్ గారితో చెప్పిస్తే రాష్ట్ర ప్రజలు సంతోషించేవారు. మద్యం ఈ రాష్ట్రంలో ఏరులై పారుతున్నది. గ్రామానికి పది బెల్టు షాపులున్నాయి. ఈ బెల్టు షాపులను గత ప్రభుత్వం నడిపించింది, ఈ ప్రభుత్వం కూడా నడిపిస్తున్నది. గతంలో అధికారంలో ఉన్నవారు కూడా దానికి బాధ్యులే, ప్రస్తుతం ఈ ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కూడా బాధ్యులే. ఈ శాసనసభలో మాట్లాడేటప్పుడు ఈ రాష్ట్రంలోని పేద ప్రజల ఆరోగ్యం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెబుతారు. ఒకవైపు ఈ రాష్ట్ర ఖజానాను నింపుకోవడానికి పేదలకు విచ్చలవిడిగా మద్యం తాగించి మరో పక్కనేమో అదే పేద ప్రజల ఆరోగ్యాలను కాపాడటానికి వేల కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయిస్తున్నామని చెప్పడం మంచి పద్ధతి కాదు.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు కూడా వారు అధికారంలోకి రాకముందు చెప్పిందేమంటే వారు అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో ఉన్న బెల్టు షాపులన్నింటిని మూసేయిస్తామని చెప్పారు. ఈరోజు మహిళా గవర్నర్ గారి చేత సభలో మాట్లాడించిన సందర్భంగా ఈ బెల్టు షాపులు ఎప్పటి నుంచి మూసేస్తారనేది స్పష్టంగా చెప్పి ఉంటే ఈ రాష్ట్ర మహిళలు కొంత సంతోషించేవారు. గాడి తప్పిన ఈ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఏ విధంగా గాడిన పెడతారో.............

మిస్టర్ స్పీకర్:– శంకర్ గారూ, త్వరగా పూర్తి చేయండి.

శ్రీ పాయల్ శంకర్:– అధ్యక్షా, నేను కొత్తగా వచ్చిన సభ్యుడిని కాబట్టి దయచేసి నాలాంటి వారికి కొద్దిగా సమయం ఎక్కువ ఇస్తే బాగుంటుంది. ప్రత్యేకంగా మొదటిరోజే సభాపతి

గారు చెప్పిందేమంటే కొత్తగా వచ్చిన సభ్యులకు అవకాశమివ్వడానికి సభ్యులందరూ సహకరించాలని చెప్పారు. గాడి తప్పిన తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఈ ప్రభుత్వం ఏ విధంగా గాడిన పెడతారనే విషయాన్ని గవర్నర్ గారి నోట చెప్పించి ఉంటే బాగుండేది. ఇప్పటివరకు ఈ తెలంగాణ రాష్ట్రానికి ఎంత అప్పు ఉందనేది గత ప్రభుత్వం గాని ఈ కాంగ్రెస్ ప్రభ్వుతం గాని రాష్ట్రప్రజలకు చెప్పలేదు. ఈ అప్పుల విషయాన్ని కూడా గవర్నర్ గారి ప్రసంగంలో స్పష్టంగా పొందుపరిస్తే బాగుండేది.

రైతులకు పంటల బీమా పథకం అనేది చాలా ముఖ్యమైనది. అనేక సందర్భాలలో గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ రైతులకు పంటల బీమా రావాల్సిందే, అతివృష్టి, అనావృష్టి వల్ల రైతుల పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులు చాలా ఇబ్బందులు పడతారు కాబట్టి మరణించిన తరువాత ఇచ్చే రైతు బీమాకన్న బ్రతికున్నప్పుడు ఇచ్చే పంటల బీమా పథకాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టాలని చెప్పారు. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడింది. మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీగారు ఈ దేశ ప్రజలను ఆదుకోవాలనే ఒక ఆలోచనతో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టారు. గతంలో ఉన్నటువంటి ప్రభుత్వం 2018-19, 2019-20 ఆరోజు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో భాగస్వామ్యం అయింది. ఇందులో మూడు ప్రీమియంలు ఉంటాయి. ఒక వాటా రాష్ట్ర ప్రభుత్వం కట్టాలి, ఒక వాటా కేంద్ర ప్రభుత్వం కట్టాలి, ఇంకొక వాటా రైతు కట్టాలి. రైతు తన వాటా కట్టిండు, కేంద్ర ప్రభుత్వం తన వాటా కట్టింది కానీ గతంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కట్టని కారణంగా నష్టపోయిన రైతులు దాదాపు ధర్నాలు, రాస్తారోకోలు చేయడమే కాకుండా చివరగా నేను హైకోర్టులో రైతులందరి తరపున కేసు వేసిన తరువాత ఫసల్ బీమా యోజన పథకం కింద రైతుల పంటలకు నష్టపరిహారం వచ్చింది. మీద్వారా నేను ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నదేమంటే రాష్ట్రంలో రైతు మరణించిన తరువాత ఇస్తున్న రైతు బీమా పథకం ఏదైతే ఉన్నదో అది ఉండాల్సిందే, సంతోషం, కానీ రైతు మరణించకుండా ఉండాలంటే ఈ రాష్ట్రంలో పంటల బీమా పథకం రావాల్సిందే. ఈ విషయాన్ని ప్రభుత్వం గవర్నర్ గారి ప్రసంగం ద్వారా చెప్పించి ఉంటే ఈ రాష్ట్ర రైతులందరూ సంతోషించేవారు.

ఈ రాష్ట్రానికి ఇప్పటికే 40వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది, చాలా సంతోషం. అభివృద్ధి అంటే కేవలం ఒక్క హైదరాబాదే కాదు మారుమూల జిల్లాలకు కూడా అవకాశమిస్తాం, మా వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా కావచ్చు, కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కావచ్చు, నిర్మల్ కావచ్చు, మంచిర్యాల కావచ్చు ఇటువంటి వెనుకబడిన జిల్లాలకు కూడా ఉపాధి అవకాశాలు రావాలి కాబట్టి పెట్టుబడులు ఏమొచ్చినా కూడా ఆ జిల్లాలకు కూడా పెట్టించే ప్రయత్నం చేస్తామని ఈ ప్రభుత్వం చెప్పింది.

ఉమ్మడి జిల్లాల విభజన జరిగిన తరువాత జిల్లాలలో ఒక గందరగోళమైన పరిస్థితి ఏర్పడింది. ఉపాధి అవకాశాలు, ఉద్యోగావకాశాలు లేక పెట్టుబడులు పెట్టేవారంతా హైదరాబాదుకే వస్తున్నారు, హైదరాబాదుకు ఆనుకుని ఉన్న భూములే కావాలంటున్నారు కానీ వెనుకబడిన ఈ జిల్లాలకు మాత్రం పెట్టుబడులేమీ రావడం లేదు. వెనుకబడిన జిల్లాలలో కూడా పెట్టుబడులు పెట్టించే విధంగా హైదరాబాదులో ఇస్తున్న ఫెసిలిటీస్‌కంటే ఎక్కువ ఆ మారుమూల జిల్లాలలో పెట్టుబడులు పెట్టే వారికి ఇస్తే కొంతవరకు మా వెనుకబడిన ప్రాంతాలలో ఉద్యోగావకాశాలు మెరుగుపడే అవకాశముంటుంది కాబట్టి ఆ రకమైన ప్రస్తావన కూడా గవర్నర్ గారి ప్రసంగంలో చెబితే బాగుండేది.

ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణమైన హామీ ఏదంటే.. అది 2లక్షల రూపాయల రైతు రుణమాఫీ. ఆరోజు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు 2లక్షల రూపాయల రైతు రుణమాఫీని ఏకకాలంలో చేస్తామని చెప్పినప్పుడు, మమ్మల్ని కూడా ఎందరో రైతులు వచ్చి అడిగిందేమంటే – కాంగ్రెస్ పార్టీ గొప్ప హామీ ఇస్తున్నది, అది కూడా ఏకకాలంలో 2లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేస్తారట, మరి బిజెపి పార్టీ ఆలోచన ఏమిటని వారు అడిగారు. మేం ఆరోజే స్పష్టంగా ఏం చెప్పామంటే కొన్ని

రాజకీయ పార్టీలు కేవలం ఎన్నికలలో లబ్ధి పొందడానికి మాత్రమే మాట్లాడతాయి కానీ భారతీయ జనతా పార్టీ అమలుకు సాధ్యం కానటువంటి హామీల గురించి మాట్లాడదని చెప్పాము. కాంగ్రెస్ పార్టీ ఈరోజు అధికారంలోకి రావడానికి ప్రధానమైనది 2లక్షల రైతు రుణమాఫీ కాబట్టి ఆ విషయంలో ఎప్పటివరకు, ఏ విధంగా చేస్తారనే విషయాన్ని కూడా చెప్పలేదు. గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీని 2018లో ఏకకాలంలో మాఫీ చేస్తామని చెప్పి చేయకుండా రైతులను మోసం చేసింది. ఆ ప్రభుత్వం ఏం చేసిందంటే 2018లో మాటిస్తే 2023లో 40శాతం మంది రైతులకే మాఫీ జరిగింది. ఇంకా మిగిలిన 60శాతం మంది రైతులకు రుణమాఫీ జరగలేదు. 2018లో రైతులు తీసుకున్న లక్ష రూపాయలు 2023కు వచ్చే వరకు అది 2లక్షల రూపాయలయింది. 2023లో కూడా రైతులు 2లక్షల రూపాయల రుణం తీసుకున్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేస్తుందని చూస్తున్నారు. ఇంకొక రెండు నెలల్లో వ్యవసాయ పనులు మొదలవుతాయి. ఈ ప్రభుత్వం తరపున ఎక్కడా ఒక స్పష్టమైన హామీ లేదు. ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం మాదిరిగానే 2023లో మాటిచ్చి 2028లో ఆ రుణాన్ని మాఫీ చేసే ప్రయత్నం చేస్తామని అంటే ఈరోజు ఉన్న 2లక్షల రూపాయల అప్పు అప్పటివరకు 4లక్షల రూపాయలుగా మారే అవకాశమున్నది.

పదే పదే ఈ రెండు పార్టీలు ఏం మాట్లాడతాయంటే భారతీయ జనతా పార్టీ బీఆర్ఎస్ పార్టీకి ఫ్రెండ్లీ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ చెబుతుంది. బీఆర్ఎస్ పార్టీనేమో భారతీయ జనతా పార్టీకి కాంగ్రెస్ పార్టీ ఫ్రెండ్లీ పార్టీ అని చెబుతుంది. ఇందాక శ్రీనివాస్‌రెడ్డి గారు మాట్లాడుతూ బిజెపి పార్టీ అభ్యర్థులను ఏ పార్టీ ఓడించిందని అన్నారు. వాళ్లకు ఆ ఒక్క విషయమే తెలుసా? భారతీయ జనతా పార్టీకి ఈ రాష్ట్రంలో రెండు పార్టీలను ఓడగొట్టిన చరిత్ర ఉన్నది. ఈ రెండు పార్టీలు కూడా మాకు సరిసమానమని, ఈ రెండు పార్టీలు కూడా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటంలో ఫెయిల్యూర్ అవుతున్నారు. మా బిజెపి పార్టీ కామారెడ్డిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడగొట్టింది. ఈ రెండు పార్టీలను ఓడగొట్టే అవకాశం కూడా కామారెడ్డి ప్రజలు భారతీయ జనతా పార్టీకి ఇచ్చారు. పదే పదే ఎన్నికలొచ్చినప్పుడల్లా ఈ రెండు పార్టీలు లబ్ధి పొందడం కోసం రాజకీయ ఆరోపణలు చేసి పబ్బం గడుపుకునే ప్రయత్నం చేయడం, ఇది కూడా నిండు శాసనసభలో మాట్లాడటం మంచి సాంప్రదాయం కాదని ఈ సందర్భంగా చెప్పదల్చుకున్నాను.

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో గురించి చెప్పాలంటే బాగా పెద్దగున్నందున మాకు మీరిచ్చిన సమయం కూడా సరిపోదు. ఎక్కువ చెప్పొద్దని అనిపిస్తుంది కానీ కొన్ని విషయాలనైనా సభ దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వం మనసు కూడా ఏమైనా మారి తెలంగాణ ప్రజలకు ఏమైనా మంచి జరుగుతుందనే ఆలోచనతోనే మీ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాను. నేను గత సభలో ఒక విషయం అడిగాను. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు 100 యూనిట్ల వరకు కరెంటు ఉచితం అని చెప్పి 101 యూనిట్ ఉంటే కూడా మొత్తం బిల్లు వసూలు చేసింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అని చెప్పారు. ఇలాంటి సందర్భంలో ఎన్ని యూనిట్లు కాల్చినా 200 యూనిట్లను కట్ చేసి మిగతా యూనిట్లకు బిల్లులు చేస్తారా లేదంటే గత ప్రభుత్వం మాదిరిగానే ప్రజలను మోసం చేస్తారా అనే విషయంపై ప్రభుత్వం స్పష్టంగా గవర్నర్ గారి చేత చెప్పించే ప్రయత్నం చేయలేదు.

12.50 మ.

అధ్యక్షా, ప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దలకు మీద్వారా ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. రాజకీయ బేషజాలకు పోయి తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేయవద్దని కోరుతున్నాను. ఎందుకు ఈ విషయాన్ని నేను ప్రస్తావిస్తున్నానంటే, ఆరోజు మాజీ ముఖ్యమంత్రి గారు స్వయానా ప్రధాన మంత్రి గారు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని శంఖుస్థాపనల కొరకు తెలంగాణ రాష్ట్రానికి వస్తే ఒక రాష్ట్రముఖ్యమంత్రిగా ఆ సభల్లో, ఆ శంఖుస్థాపనల్లో, ప్రారంభోత్సవాల్లో పాల్గొనకుండా తెలంగాణ ప్రజలందరినీ అవమానపరచే విధంగా ప్రయత్నం చేశారు. ఇక్కడున్నటువంటి ప్రభుత్వ పెద్దలు, కేంద్రంలోని నరేంద్ర

మోదీ వద్దకో, భారతీయ జనతా పార్టీ వద్దకో వ్యక్తిగతంగా వెళ్లడం లేదు. ప్రభుత్వ పరంగా జరగాల్సిన కార్యక్రమాలు జరగాలంటే కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వంతోని సఖ్యతగా మెదిలితేనే ఈ రాష్ట్రానికి ఏదైనా మంచి జరిగే అవకాశం ఉంటుంది. కేవలం ఎన్నికల సమయంలో ఈ రకమైన ఆరోపణలు చేసి రాజకీయ పబ్బం గడుపుకోవాలని, కేవలం రాజకీయ విమర్శలు చేసి రాష్ట్రాన్ని పరిపాలించుకోవాలనుకుంటే మాత్రం అది మంచి పద్ధతి కాదు. రాష్ట్ర ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారు.

అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ఒకే ఒక్క ఎయిర్‌పోర్ట్ ఉన్నది. రెండవ ఎయిర్‌పోర్ట్‌ను ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేస్తే, ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి పొందడానికి అవకాశం ఉన్నది. రక్షణ శాఖ అన్ని విధాల నిధులివ్వడానికి సిద్ధంగా ఉంది. కాబట్టి, ఆదిలాబాద్ జిల్లాలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేయడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా పరిశ్రమల పరంగా చూసుకుంటే, వెనకబడినటువంటి ఆదిలాబాద్ జిల్లా చాలా ఇబ్బందుల్లో ఉంది. చాలా ఇబ్బందుల్లో ఉన్నటువంటి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవు. పెట్టుబడులు ఏవి వచ్చినా వెనకబడినటువంటి ఆదిలాబాద్ జిల్లాకు అవకాశాలు కల్పించాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అధ్యక్షా, మా పార్టీ తరఫున మేము ఎనిమిది మంది సభ్యులమున్నాం. మాలో ఒకరికే మాట్లాడడానికి అవకాశం కల్పిస్తున్నారు. కొత్తగా వచ్చిన సభ్యులకు కొంత అవకాశం కల్పిస్తామన్నారు. కాబట్టి, పార్టీ తరఫున మాలో ఎవరైనా ఇద్దరి సభ్యులకు మాట్లాడే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

جناب اکبرالدین اویسی(JANAB AKBARUDDIN OWAISI): جناب پینل اسپیکر صاحب! میں ایم آئی ایم پارٹی کی طرف سے گورنر کے خطبہ پر تحریک تشکر میں حصہ لینے کیلئے کھڑا ہوں اور یہ بات ضرور کہوں گا کہ ایم آئی ایم اپنے احیاء سے لے کر آج تک ریاست اور ملک کی ترقی اور خوشحالی کے لئے اپنی موثر نمائندگی کو پیش کرتی رہی۔ ایم آئی ایم نے اپنے احیاء کے بعد اس وقت سے جدوجہد کا آغاز کیا جب ہماری لہلہاتی ہوئی کھیتیاں اجڑ چکی تھیں، ہمارے محلات ویران ہو چکے تھے، ہماری جاگیریں اور منصب لٹ چکے تھے اور پولیس ایکشن کے نام پر کئی لوگوں کا قتل عام ہوا۔ خوف اور مایوسی کا یہ عالم تھا کہ لوگ گاؤوں کو چھوڑ کر شہر کا رخ کر رہے تھے۔ کنووں میں پانی کم تھا، تیرتی ہوئی لاشیں زیادہ تھیں۔ تو ایم آئی ایم نے ان حالات میں اپنی جدوجہد کا آغاز کیا اور ہر وقت یہی کوشش کرتی رہی کہ پچھڑے ہوئے طبقات، کمزور طبقات اور بالخصوص مسلمان جو زندگی کے ہر شعبہ میں پچھڑے ہوئے ہیں اور پیچھے ہیں، ان کو آگے لانے کیلئے کوشش کی جائے۔ اور اسی کوشش میں ایم آئی ایم اس ایوان میں 1960ء کے دہے سے لے کر آج تک مسلسل نمائندگی کرتی آ رہی ہے۔ جب کبھی مسلمانوں پر ظلم ہوتا ہے یا ان کے ساتھ ناانصافی ہوتی ہے یا ان کی حق تلفی ہوتی ہے تو اس ایوان کے در و دیوار اس بات کی گواہی دیں گے کہ ہر وقت سب سے پہلے ناانصافیوں اور حق تلفیوں پر آواز اٹھانے والی اگر کوئی جماعت ہے تو وہ ایم آئی ایم ہے۔ ایم آئی ایم نے اپنی جدوجہد میں ایوان کے ذریعہ پچھڑے ہوئے اور کمزور طبقات بالخصوص مسلمان جو تعلیم کے میدان میں، معاشی میدان میں اور روزگار میں سب سے پیچھے ہیں، ان کو آگے لانے کی ایک بھرپور کوشش کی۔ اس کوشش کو لوگوں نے کبھی فرقہ پرستی کا نام دیا تو کبھی مسلم پرستی کا نام دیا، لیکن ہم نے ان آوازوں کی پرواہ نہیں کی۔ اگر آج ہم اس ایوان میں آتے ہیں، چاہے میں ہوں یا کوئی اور ہو جو کسی بھی پارٹی سے تعلق رکھتا ہو، ان کی ذمہ داری یہ ہوتی ہے کہ وہ پچھڑے ہوئے اور کمزور طبقات کو آگے لانے کی کوشش کریں۔ اس حقیقت سے کوئی انکار نہیں کر سکتا کہ زندگی کے ہر شعبہ میں سب سے پچھڑا ہوا اور سب سے پیچھے اگر کوئی ہے تو وہ اس ملک کی سب سے بڑی اقلیت یعنی مسلمان ہیں۔ اس بات کی گواہی کبھی سچر کمیٹی نے دی تو کبھی رنگناتھ مشرا کمیٹی نے دی تو کبھی گوپال سنگھ کمیٹی نے دی تو کبھی کئی کمیٹیوں نے اس بات کی نشاندہی کی کہ ملک میں ایس سیز اور ایس ٹیز سے بھی پیچھے اور پچھڑے ہوئے اگر کوئی ہیں تو وہ مسلمان ہیں۔ کوئی بھی ملک اس وقت تک ترقی یافتہ نہیں کہلایا جا سکتا جب تک کہ اس ملک اور اس ریاست میں رہنے اور بسنے والے ہر شہری کو اس بات کا احساس نہ ہو کہ وہ اس ریاست اور ملک کی ترقی کا حصہ دار ہے۔ ہندوستان میں آج مسلمانوں کو دوسرے درجہ کے شہری بنانے کی ایک کوشش کی جارہی ہے اور ایم آئی ایم کو مسلم پرست یا فرقہ پرست کہا جا رہا ہے۔ میں بے شک یہاں کھڑا ہوں تو ایک مسلمان کی حیثیت سے کھڑا ہوں۔ میں یہاں کھڑا ہوں تو تلنگانہ کی ترقی اور خوشحالی کی ایک فکر لے کر اور ایک خواب کو لے کر یہاں کھڑا ہوں۔ اگر میں یہاں کھڑا ہوں تو یہ فکر، یہ خواب اور اس کوشش کو آگے بڑھانے کے لئے کھڑا ہوں کہ میں مسلمانوں کی کمزوری کو دور کروں اور ان کو بھی آگے بڑھاؤں تاکہ وہ یہ محسوس کر سکیں کہ ہاں، ہم اس ملک کے دوسرے درجہ کے شہری نہیں، ہم بھی اس ملک کے برابر کے حصہ دار ہیں، اس ریاست کی خوشحالی میں ہم کو بھی حصہ ملے گا اور اس ریاست اور ملک کی ترقی میں ہم کو بھی حصہ دار بنایا جائے گا۔ میں یہ بات بھی کہوں گا کہ کسی بھی ملک اور ریاست کی ترقی اور خوشحالی کے لئے وہاں امن کی برقراری ضروری ہے۔ میں یہ بات بھی کہوں گا کہ ملک اور ریاست تب ہی ترقی کریں گے جب

وہاں کے کمزور طبقات میں خوشحالی آئے گی اور ان کے مسائل ختم ہوں گے۔ تلنگانہ میں ہماری کامیابی یہی رہی کہ گزشتہ دس سال کے دوران یہاں امن اور بھائی چارگی برقرار رہی اور کمزور طبقات بالخصوص مسلمانوں کی ترقی کیلئے اقدامات کئے گئے۔ ملک کی کئی ریاستوں میں جس طریقہ کے واقعات پیش آرہے ہیں، وہ شرمناک ہیں۔ کئی ریاستوں میں مسلمانوں کے خلاف سفاکی اور بربریت عروج پر ہے ۔مذہبی مقامات کو نقصان پہنچایا جارہا ہے۔ حجاب، بیف، لو جہاد، گھر واپسی، بلڈوزر راج اور پولیس ظلم کی ایک کے بعد ایک مثالیں قائم کی جا رہی ہیں۔ آج وطنِ عزیز کی کئی ریاستوں میں مسلمان اور کمزور طبقات بڑی آزمائشوں اور مصائب کا شکار ہو چکے ہیں۔ تشویش کی بات یہ ہے کہ آج ہی اخبارات میں یہ خبر آئی ہے جس میں ایمنسٹی انٹرنیشنل نے ہندستان کی کئی ریاستوں میں بی جے پی کی حکومتوں سے مطالبہ کیا ہے کہ وہ مسلمانوں کے خلاف بلڈوزر ایکشن بند کریں۔ رپورٹ میں بتایا گیا کہ گزشتہ سال اپریل تا جون، تین ماہ کے دوران 128 املاک کو مسمار کیا گیا، 617 افراد بے گھر ہوئے اور ان کے کاروبار کو تباہ کیا گیا۔ چند دن قبل امریکی ادارہ ہندواچ کی ایک رپورٹ میں بتایا گیا کہ گزشتہ چھ ماہ میں ملک میں 255 مسلم مخالف نفرت انگیز تقاریر کے معاملات درج کئے گئے۔ جن ریاستوں میں الیکشن ہیں، وہاں پر زیادہ زہر افشانی کی گئی۔ تو محترم پینل اسپیکر صاحب! میں یہ بھی کہنا چاہوں گا کہ ملک کی کئی ریاستوں میں فسطائی نظریہ اور ہندوتوا کو فروغ دیا جارہا ہے۔ مذہبی منافرت کینسر سے زیادہ تیزی سے پھیل رہی ہے۔ ہماری ریاست تلنگانہ ان چیزوں سے پاک رہی۔ یہاں مذہبی منافرت نہیں ہے اور فسطائی نظریہ اور ہندوتوا کا اثر بھی نہیں ہے۔ تلنگانہ میں ملک کی دوسری ریاستوں کی بہ نسبت مسلمان محفوظ ہیں اور میں امید کروں گا کہ کانگریس کے دور حکومت میں بھی مسلمان محفوظ رہیں گے اور فسطائی طاقتوں کو شکست دی جائے گی۔ تلنگانہ میں نہ کوئی بلڈوزر راج ہے اور نہ ہی مسلمانوں کے مذہبی مقامات کو کوئی نقصان پہنچایا جارہا ہے۔ یہاں کی خواتین آزادی کے ساتھ حجاب کا استعمال کر رہی ہیں۔ تعلیمی اداروں میں بھی کوئی روک ٹوک نہیں ہے۔ ریاست میں گزشتہ دس سال سے گنگا جمنی تہذیب اور ملی جلی روایت پر جو عمل ہے، ہم چاہتے ہیں کہ وہ برقرار رہے۔ نفرت کے ماحول کو یہاں پر پنپنے نہیں دیا جانا چاہئے۔ محبت کا ماحول اور امن سے ہی ریاست کی ترقی ہوگی۔ ملک میں پارلیمانی انتخابات سے پہلے یہ کوشش کی جارہی ہے کہ فرقہ وارانہ منافرت کو فروغ دیا جائے۔ اس لئے اس ایوان میں موجود ہم سب کی ذمہ داری ہے کہ ایسی طاقتیں جو بدامنی پھیلا رہی ہیں، ہم ان کو ان کے منصوبوں میں کامیاب نہ ہونے دیں۔

کانگریس حکومت نے جب سے اس ریاست میں اقتدار سنبھالا ہے، دو سے تین واقعات یہاں بھی رونما ہوئے ہیں جن کا ذکر کرنا میں ضروری سمجھتا ہوں کہ سنگاریڈی میں دولت آباد کے مقام پر شر انگیزی کی گئی اور وہاں کی مسلم اقلیتوں کو نقصان پہنچایا گیا۔ اسی طرح شب معراج کے موقع پر نظام آباد کے شہر 5th Town Police Station کے حدود میں فرقہ وارانہ کشیدگی کا واقعہ پیش آیا۔ تین مسلم نوجوانوں شیخ سمیر، ارباز خاں اور اظہر خاں پر حملہ کیا گیا۔ شر پسند عناصر انتخابات سے قبل تلنگانہ میں فرقہ وارانہ کشیدگی پھیلانا چاہتے ہیں ۔حکومت کی ذمہ داری ہے کہ وہ ان عناصر کے خلاف سخت سے سخت کارروائی کرے۔ آج ریاست کو ہمیں آگے بڑھانا ہے تو ہم ریاست کو آگے اس وقت ہی بڑھا سکتے ہیں جب اس ریاست میں امن ہوگا، اس ریاست میں بھائی چارگی ہوگی اور اس ریاست میں ہم سب مل کر کام کریں گے تب ہی یہ ریاست آگے بڑھے گی۔

پینل اسپیکر صاحب! میں یہ بھی ضرور کہوں گا کہ دو مہینے کا وقت کسی بھی حکومت کے performance کو judge کرنے کے لئے بہت کم وقت ہوتا ہے۔ تو میں یہ سمجھتا ہوں کہ کسی بھی حکومت کو سنبھلنے کے لئے اور سمجھنے کیلئے وقت دینا ضروری اور لازمی ہوتا ہے ۔میں امید کرتا ہوں کہ یہ نئی حکومت بہت جلد settle down ہو جائے گی، سنبھل جائے گی، مسائل کو سمجھے گی اور انتخابات سے پہلے عوام سے کئے گئے اپنے وعدوں کو پورا کرے گی۔

1.00 మ. Hon'ble Panel Speaker Sir, in the eight weeks that have passed by, the Government has began the work to implement the guarantees, declaration and other promises made in the Election manifesto. The Hon'ble Governor has reiterated the commitment of the Government to fulfill its manifesto promises and guarantees in letter and spirit in a phased manner. The six guarantees and five declarations constitute the corner stone of the Congress Government's agenda for the State.

Sir, I may point out that incidentally the six guarantees have 12 components. The Government has implemented the promise relating to Free Travel for Women and coverage under Aarogyasri up to Rs.10 lakhs. Efforts are on for the implementation of the scheme for provision of LPG Cylinders at Rs.500 and supply of free electricity up to 200 units for the households. The Hon'ble Governor said that the two guarantees have already been implemented and two more guarantees will be implemented very soon. I may point out that one component under 'Mahalakshmi Free Travel for Women' is implemented and other component will be implemented soon. So also under 'Cheyutha' one component is implemented. Under Gruha Jyothi guarantee also the loan component is going to be implemented soon.

Sir, under the first guarantee i.e., Mahalakshmi Free Travel for Women Scheme, the Government has to spell out the timeline for implementing the component relating to the Scheme of Rs.2,500 monthly financial assistance to women and also the guidelines for the selection of beneficiaries since the other two components are being implemented.

Sir, under the second guarantee i.e., Rythu Bharosa, the Government has to announce the

timeline for implementation of enhanced assistance of Rs.15,000 per acre every year to the farmers as also extension of scheme to tenant farmers besides assistance of Rs.12,000 per annum to agricultural labour and provision of Rs.500 for paddy per quintal.

Sir, we hope that the Government will soon come up with the timeline and guidelines for the implementation of the third guarantee relating to Gruha Jyothi Scheme for providing 200 units free electricity to the households. When I was going through the Hon'ble Governor's Address it is seen that she had mentioned as "Eligible" but when I was going through the manifesto, it is written as 200 units free electricity to all households. I want the Government to come clear on this. Sir, in the manifesto, it is not written anywhere that eligibility will be the criteria or any criteria would be laid down to select the beneficiaries.

Sir, now if they say that they are going to have some guidelines or white ration card would be mandatory to select the beneficiaries, the question arises about free travel for women. All the women are allowed to travel free. They are not giving free travel to women who are white ration card holders. They are giving it to every woman. So I hope that the Congress Government would continue the promises made in the manifesto.

Sir, I may point out that while the Congress manifesto speaks about 200 units of free electricity to all households, the Hon'ble Governor in her Address has mentioned that 200 units of free domestic power will be given to all eligible households.

تو یہی بات جو میں نے کہی تھی، پھر سے دہرا رہا ہوں۔

Sir, similarly the Government has to come up with a schedule for implementing the fourth guarantee relating to Indiramma Indlu Scheme under which families not owning house are to be provided with house site and Rs. 5 lakh financial assistance for construction of the house.

1.10 ము. Another component of this guarantee is provision of 250 sq.yards of house sites (plots) for all the Telangana Movement fighters in the State. We would like to know the status of its implementation as well as likely number of beneficiaries. Sir, under the 5th guarantee i.e., Yuva Vikasam, the Government has to come up with the time frame and guidelines for implemention of Vidya Bharosa card for providing financial assistance of Rs.5.00 lakh. When I talk about Yuva Vikasam

میں یہ بھی بولنا چاہوں گا کہ 2021-22 and 2022-23 کے ایس سی، ایس ٹی، بی سی اور مائناریٹی کے کئی طلبہ کی اسکالرشپ اور fees reimbursement کو release نہیں کیا گیا۔ میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کروں گا کہ وہ اسکالرشپس کو release کرے۔ آپ اس کا کچھ تو حصہ release کیجئے۔ پینل اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کرنا چاہوں گا کہ جب تک آپ وہ پیسہ release کرتے ہیں، جن کی فیس due ہے، وہ لوگ آج طلبہ کے سرٹیفکیٹس کو روک رہے ہیں، سرٹیفکیٹس کو جاری نہیں کر رہے ہیں، at least آپ سارے کالجس، یونیورسٹیز اور ڈسٹرکٹس جو کالجس چلاتے ہیں، ان کو instructions جاری کیجئے کہ جب تک فیس reimburse نہیں ہوگی اور پیسہ کالجس کو جائے گا تب تک وہ کسی بھی طالب علم کو ہراساں اور پریشان نہ کریں اور ان کے سرٹیفکیٹس کو جاری کرنے سے نہ روکیں۔

This order has to be issued because many students are suffering; many students have completed their graduation and many students have to submit their original certificates for employment.

جہاں پر بھی طلبہ کو نوکری ملتی ہے، انہیں وہاں پر اپنے سرٹیفکیٹس دینا ہوتا ہے۔ کالجس کے پاس سرٹیفکیٹس ہیں لیکن وہ نہیں دے رہے ہیں کیونکہ ان کو fees reimbursement نہیں ہوا ہے۔ میں امید کرتا ہوں کہ حکومت اس پر توجہ دے گی۔ یہ طلبہ کے مستقبل کا بہت ہی بڑا مسئلہ ہے۔ امید ہے کہ آپ اس پر غور کریں گے۔

A timeline has to be spelt out for establishing Telangana International Schools in every mandal in the State. Under the 6th guarantee i.e., Cheyutha, the Government has to take steps for raising the monthly pension of Rs.4,000 to senior citizens, widows, disabled, beedi workers, single women, weavers, toddy tappers, Aids, Filaria and Kidney patients. The ceiling of assistance under Rajiv Aarogyasri Health Insurance Scheme has been raised to Rs.10 lakh but, the Government

needs to revise the tariff to be charged by private hospitals for treatment of serious ailments requiring hospitalization and surgeries, since rates are fixed many years ago.

Sir, I have already made a request and once again I would like to make a request about the problems being faced in teaching hospitals. There are many procedures which are not allowed or included in the private hospitals' list. Through you, I request the Government to kindly include those procedures of Aarogyasri which are included only in Government hospitals, in all the teaching hospitals as well. If this is included it will give teaching material to the private colleges.

అలాగే వైద్యానికి సంబంధించి బడ్జెట్ కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఉంది. ప్రాథమిక అవసరాలకు అనుగుణంగా పిహెచ్‌సిలను అభివృద్ధి చేయాలి. ఏ గ్రామాల్లో ఉన్నటువంటి పేదవారికి ఆ గ్రామాల్లోనే వైద్యం అందేవిధంగా ఆసుపత్రుల్ని సంపన్నవంతంగా చేయాలి. ప్రభుత్వ ఆసుపత్రులైన ఏరియా ఆసుపత్రుల్లో గానీ, జిల్లా ఆసుపత్రుల్లో గానీ పేషెంట్ చేరినాకా మళ్లీ ఇంకో వైద్యానికి ఇతర ఆసుపత్రులకు వెళ్లకుండా ఉండేవిధంగా అక్కడ మంచి క్వాలిఫైడ్ డాక్టర్లను, మౌలిక సదుపాయాలను కల్పించి, అలాగే ఎప్పటికప్పుడు చెక్ ఉండేవిధంగా చూడాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను. నేను ఈమధ్యనే నిమ్స్ ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. అక్కడ మంచి సౌకర్యాలు ఉన్నాయి, విశాలమైన స్థలం ఉంది. ఉస్మానియాకు వెళ్లాను, గాంధీ ఆసుపత్రికి వెళ్లాను. ఆ ఆసుపత్రులను మనం ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నామో ఆలోచించాల్సిన అవసరం ఉంది. మనకు ఉన్నటువంటి మౌలిక సదుపాయాలు, మన ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్నటువంటి స్థలం మరెక్కడా లేదు. ప్రభుత్వ ఆసుపత్రులకు ఎంపికయ్యే డాక్టర్లందరూ కూడా మంచి క్వాలిఫైడ్ డాక్టర్లే ఉంటారు. కె.ఎల్. మహేందర్ గారని మాకు ఒక పెద్దనాయకుడు ఉండేవాడు. He never visited any corporate hospital. ఏ సమస్య వచ్చినా, he was in the habit of visiting Gandhi Hospital. ఆ విధంగా ఆయా ఆసుపత్రుల్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

అలాగే వైద్యానికి సంబంధించి, మన ప్రభుత్వం ఒక గొప్ప నిర్ణయం చేసింది. ఎల్ఒసి సిస్టమ్‌లో గతంలో చాలా ఇబ్బందులు పడేవారు. వైద్యానికి ముందు వారు డబ్బులు ఖర్చు చేసుకోవాలి. తరువాత ఆ డబ్బులకు గానూ సిఎం రిలీఫ్ ఫండ్ వచ్చేది. ఈమధ్య నేను నిమ్స్‌ని సందర్శించినప్పుడు పరిశీలిస్తే మార్పు కనిపించింది. ఈ ప్రభుత్వం వచ్చాక ఆ పద్ధతిని మార్చారు.

(మైక్ లేకుండా బిఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీ సభ్యులు మాట్లాడుతూ.. ముందే ఉంది సార్ అని అన్నారు)

ముందే ఉందా, thank you, I stand to be corrected. I may be wrong. సరే ఏది ఉన్నా, ముందు నుండి ఈ ఒక్క దాంట్లో ఎందుకు పెట్టారో, అదే పద్ధతిని అన్నింట్లో పెడితే బాగుండేదని నా కోరిక. అయితే ఈ పద్ధతి బాగుంది. సరే, ఏ ప్రభుత్వం పెట్టినా మంచిని మంచిదని అనాలి. చాలా బాగుంది. కానీ, మధ్యలో ఆగిపోతుంది. ఏ పేషెంట్‌కైనా ఐదు లక్షల బిల్లు అయితే రెండున్నర లక్షలకే ఇస్తున్నారు. మిగతా రెండున్నర లక్షలు కట్టలేదని పేషెంట్‌ని బెడ్‌పైనే ఉంచుతున్నారు. ఆ పేషెంట్‌ని విడుదల చేయడం లేదు.

2.20 మ. ఇంకా రెండున్నర లక్షలు తేలేదని ఆ పేషెంటుని డిస్చార్జ్ చేయడం లేదు. చాలా ఇబ్బంది అవుతుంది. ఈ మధ్య ఆరోగ్యశ్రీ నిధులను పది లక్షలకు పెంచాము, డిజిటల్ హెల్త్ కార్డ్స్ ఇస్తామని అన్నారు. కానీ అవి ఇంకా అమలైనట్లుగా లేదు. ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, అందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వాలి. హెల్త్ కార్డులు ఒక్క నిమ్స్‌కే పరిమితం కాకుండా ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులతోపాటూ మిగతా కార్పోరేటు ఆసుపత్రులలో కూడా చికిత్స అందేలా చేయాలి. జబ్బు పేరుతో, కిడ్నీ సమస్య, లివర్ ప్రాబ్లం, ఇతర ఆరోగ్య సమస్యలతో డబ్బులు లేకపోవడం వల్ల చనిపోయాడు అనే ఒక్క మాట రాకుండా చేస్తే రాష్ట్రప్రభుత్వానికి అంతకంటే .. ఎందుకంటే రాజశేఖరరెడ్డి గారి బ్రెయిన్ చైల్డ్ ఈ ఆరోగ్య శ్రీ పథకం. దాన్ని మరింత పరిపుష్టి చేసి మరింత గొప్ప పేరు మీకు రావాలని నేను కోరుకుంటున్నాను.

పారిశ్రామిక విధానంలో ఒక్క హైదరాబాదు మీదనే ఫోకస్ చేయకండి. మీరు ఎక్కడ ఫోకస్ చేస్తున్నారో మాకు తెలియదు. మా దగ్గర ఏమన్నా పెట్టుబడులు జరిగాయా? మా ప్రాంతంలో ఏమైనా పారిశ్రామికీకరణ జరిగిందా? మా ప్రాంతంలో ఉన్న చదువుకున్న పిల్లలకు ఏమైనా ఉద్యోగం వచ్చిందా అనేది మేము చూస్తున్నాము. మా ప్రాంతమే కాదు అన్ని నియోజకవర్గాల్లో.. అందుకని నా రిక్వెస్టు ఏమిటంటే ప్రతి ప్రాంతంలో, ప్రతి నియోజకవర్గాలలో స్థానికంగా దొరికేటువంటి మినరల్స్‌తో, అగ్రీ ప్రొడక్ట్స్‌తో ఆ ప్రాంతాలలో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. జిల్లాకొక ఇండస్ట్రియల్ పార్కో, ఐటి హబ్ లాంటిదో కావాలి. ఆ విధంగా పరిశ్రమలు విస్తరించి డీసెంట్రలైజ్ అవ్వాలి తప్పితే సెంట్రలైజ్ అవకూడదనేది నా కోరిక.

ఇంకొక విషయం అవినీతి- అవినీతి అనకొండలా తయారయింది. అంటే తిమింగళానికంటే మించిన, అనకొండకంటే మించిన అవినీతిని ఈరోజు అన్ని చోట్ల చూస్తున్నాము. ఆ ప్రభుత్వం ఈ ప్రభుత్వం అని నేను చెప్పదలచుకోలేదు. ఈ ప్రభుత్వం కొత్తగానే వచ్చింది. ఇంతకు ముందు పదేళ్ళు టీఆర్ఎస్ ప్రభుత్వం ఉంది. భారతదేశంలో వివిధ రాష్ట్రాలలో వివిధ ప్రభుత్వాలు ఉన్నాయి. నిన్న ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి ఇంటిపై రెయిడ్ చేసి కేవలం 35లక్షల రూపాయలు దొరికాయి, ఎనిమిది ఎకరాల భూమి ఉందని ఆయన్ని కనపడకుండా అటుచేసి ఇటు చేసి అరెస్టు చేశారు. రేపో ఎల్లుండో ఢిల్లీ ముఖ్యమంత్రి అరెస్టు అవుతాడు, అందరూ అవుతారు. కానీ మనదగ్గర పేర్లు చెప్పొచ్చో లేదో నాకు తెలవదు. అధికారులకు సంబంధించి శివ బాలకృష్ణ. పేపర్లో వచ్చింది కాబట్టి చెపుతున్నాను. ఎన్ని వందల కోట్లు, దానిలో కారకులెవరండి? దానికి బాధ్యులు ఎవరు? సోమేష్ కుమార్.. ఆ పేరు కూడా వచ్చింది కాబట్టి చెపుతున్నాను. చాలా స్ట్రిక్ట్ ఆఫీసరుగా పేరు, ఎవరు దానికి బాధ్యత వహించాలి? అంటే ఇక్కడ రియల్ ఎస్టేట్ దారులు, అధికారులు, రాజకీయ నాయకులు ఈ ముగ్గురు నెక్సస్‌తోనే ఒక్కొక్కరూ వేలకోట్లు సంపాదిస్తున్నారు. హైదరాబాదు నగరంలో ఇంకా పేర్లు రానివాళ్ళు ఉన్నారు. ఈ మధ్యనే ట్రాన్స్‌ఫర్ అయినటువంటి ఐ.ఏ.ఎస్‌లు, కన్ఫర్డ్ ఐ.ఏ.ఎస్‌లు ఉన్నారు. ఒక్కొక్కరు వెయ్యి కోట్లు, రెండువేల కోట్లు ఎంతెంత ఆస్తులు సంపాదిస్తున్నారు? ఎక్కడనుంచి సంపాదిస్తున్నారు? ఇవన్నీ ఎక్కడ నుంచి వచ్చాయి? అంటే ఈ హైదరాబాదులో ఉన్న భూములను మింగేస్తున్నారు. నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారూ దయచేసి మీరు హైదరాబాదులో ఎవరెవరి భూములు ఎక్కడెక్కడ ఆక్రమణలు

జరిగాయో వాటిపై మీరు ఒక కమిటీ వేయండి. ఆ భూములు తీసుకోండి. ఆ భూములు తీసుకుంటే ఐదేళ్ళ కాలంపాటు మీ ఆరు గ్యారెంటీ పథకాలు, అందులో ఉన్న కాంపోనెంట్స్‌ని మీరు అమలుచేయగలుగుతారు. అన్ని వేల కోట్ల కుంభకోణాలు. నేనింకా లోతుగా వెళ్ళడం లేదు, మా దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయి. ఎన్ని కుంభకోణాలండీ! సాగు నీటిలో కుంభకోణం, ధరణిలో కుంభకోణం, భగీరథలో కుంభకోణం, ఆహార పదార్థాల కల్తీ కుంభకోణం, భూ మాఫియా, లిక్కర్ కుంభకోణం, ఉద్యోగ నియామకాల్లో కుంభకోణం, సింగరేణిలో కుంభకోణం, జెన్‌కోలో కుంభకోణం.

సింగరేణి సంస్థను తీసుకుంటే, మా సింగరేణి ఒకప్పుడు మచ్చలేని సింగరేణి. మచ్చలేదు. అసలు కరప్షన్ వినపడేది కాదు. ఈరోజు కరప్షన్ అంటే సింగరేణిని మించిన కరప్షన్ లేదు అనే విధంగా తయారైంది. అక్కడ ఒకాయన తొమ్మిదిన్నరేళ్ళు నిర్విఘ్నంగా మహారాజులా ఉన్నాడు. ఈ మధ్యనే ఆయన్ని పంపించేశారు. ఆయనపైన ఏమీ చర్యలు లేకపోతే భవిష్యత్తులో వచ్చేవాడికి భయమెలావుంటుంది? ఎన్ని వేలు తిన్నా మమ్మల్ని ఏమీ చేయరు, కాకపోతే ట్రాన్స్‌ఫర్ చేస్తారు అని ధీమాగా ఉన్నారు. మనల్నేమీ చేయలేరని ఆలోచన వస్తే భవిష్యత్తులో ఎలా ఉంటుంది? అందుకనే నేను ముఖ్యమంత్రిని కోరుతున్నాను. ఇప్పుడు నేను పేరు తీసిన వ్యక్తులు కానీ, పేరు తీయని వ్యక్తులు కానీ మీకు వివరంగా పర్సనల్‌గా వచ్చి ఇవ్వమంటే ఇస్తాను. దయచేసి ఇటువంటి అధికారులపై విచారణ చేయాలి, వారు తిన్న డబ్బులని కక్కించాలి, వారిని జైళ్ళలో పెట్టాలి. అప్పుడు మీరు నిజమైన హీరో అవుతారు రేవంత్‌రెడ్డి గారూ. ఆ విధంగా మీరు చేయాలి. మాకు కూడా సంతోషంగా ఉంటుంది.

ఒక్కొక్కడేమో వేల కోట్ల రూపాయల విలువ చేసే భూములను తింటాడు. పేదవాడు 60 అడుగుల భూమిలో ఇల్లు కట్టుకుంటే వాడేమో భూ కబ్జాదారుడా? వాళ్లకోసమైతే మమ్మల్ని జైల్లో పెడతారా? వీళ్ళకి మద్దతు ఇచ్చిన తరువాత.. మునుగోడులో మేము సపోర్టు చేసిన తరువాత నా మీద నాలుగు కేసులు పెట్టారు. భూమి కోసం అబ్దుల్లాపూర్‌మెట్‌లో జెండా పాతాను, చేవెళ్ళ వెళ్ళా .. ఇలా రెండుచోట్ల కేసులు. నన్ను అసలు బయటకురాకుండా అరెస్టు చేయాలని చూశాడు ఒక సి.ఐ. అంటే మామూలు పేద వాడి భూమి కోసమైతే ఇంత పకడ్బందీగా ఉంటారా, పెద్దల భూముల దగ్గరకొస్తే మాటా మంచీ ఉండదా! పెద్దల భూములకొచ్చేసరికీ అందరూ ఒకటే అనే భావన వస్తుందా? ఎక్కడో ఒక చోట దీన్ని కంట్రోల్ చేయాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఇక ఆఖరు విషయం చెప్పి నేను ముగిస్తాను. ఈరోజు వ్యవసాయ, పారిశ్రామిక, విద్య, వైద్య రంగం గురించి చెప్పుకున్నాము. కానీ ఈ రంగాలు కాని వాళ్ళు అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు వర్కర్లు కొన్ని కోట్ల మంది ఉన్నారు. అప్పుడు కేసిఆర్‌గారు ఒక మంచి మాట చెప్పారు. తెలంగాణ అధికారంలోకి వస్తే ఇక నుంచి కాంట్రాక్టు కార్మికుల పదమే వినపడదు, అవుట్ సోర్సింగ్ పేరే వినపడదని చెప్పారు. మా సింగరేణిలో కూడా చెప్పారు. అంతా నిజమే అనుకున్నాము. సరే ఆయన చేయలేకపోయి ఉండొచ్చు, నేనేమీ తప్పు పట్టను. మీరేమీ అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు పదము ఉండదని చెప్పలేదు. కానీ మా కోరిక ఏమిటంటే చిన్న చిన్నగా వారందరినీ రెగ్యులరైజ్ చేయాలి. గతంలో మినిమం వేజ్ రూ.17,000/-కు ఒక జి.ఓ వచ్చింది. ఈ మధ్య దాన్ని రూ.11,000లకు తగ్గిస్తూ ఒక జి.ఓని విడుదల చేశారు. ఈ విషయం మీకు తెలుసో తెలియదో నాకు తెలియదు ముఖ్యమంత్రిగారు. దయచేసి పరిశీలన చేయవలసిందిగా కోరుతున్నాను. రూ.17 వేలు, 18 వేలు ఉన్న వారి మినిమం వేజ్ రూ.11,000/-లకు తగ్గింది. ఇటువంటివి జరగకుండా వారిని చిన్నగా రెగ్యులరైజ్ చేయడానికి ప్రయత్నం చేయాలి. అంటే 73 రకాల పనులు ఉంటాయి, కోటి ఇర్వై లక్షల మంది ఈ పనుల్లో ఉన్నారు. రూ. 18 వేల నుంచి 11 వేలకు తగ్గిస్తూ జి.ఓ. వచ్చింది. అది కోటి ఇర్వై లక్షల మంది జీవితాల మీద ప్రభావం చూపెట్టబోతుంది.

మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమంలో పనిచేసే వర్కర్లు ఉన్నారు. వారికి నెలకు రూ.3000/- జీతం ఉంటది. ఆశ వర్కర్ల జీతం నెలకు రూ.9,750/-, విఓఎలు గ్రామదీపికలకు నెలకు రూ.5000/- జీతం ఉంటుంది, స్త్రీ నిధి వర్కర్లకు నెలకు రూ.9,000/-, గ్రామపంచాయితీ కార్యకర్తల జీతం

నెలకు రూ.8,600/- మునిసిపల్ కార్మికులకు రూ.10 వేల నుంచి 20 వేలు, అంగన్ వాడీ కార్యకర్తలకు రూ.16 నుంచి 17 వేలు ఉంటుంది. వారికి మినిమం రూ.18,000/- ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టారు..

యూనివర్సిటీలలో పనిచేసే అధ్యాపకులకు ఎన్ని పేర్లు ఉంటాయంటే పార్ట్‌టైం లెక్చరర్లు, టైంస్కేల్ లెక్చరర్లు, గెస్ట్ లెక్చరర్లు, కాంట్రాక్టు లెక్చరర్లు .. అసలు ఇన్ని పేర్లు ఏంటి. వాళ్లందరూ చదివింది ఒకటే, వాళ్లందరూ ఒకే క్లాసు చెప్పడానికి వెళతారు. ఒకసారి ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు నా దగ్గరకు వచ్చారు. వారిని అడిగితే ఒక మెయిన్ ప్రొఫెసర్ వెళతాడు, ఆయన వెళ్ళిన తరువాత క్లాసుకి పార్ట్‌టైం లెక్చరర్ వెళతాడని చెప్పారు. మీరు ఏమి చదువుకున్నారని అడిగితే మేము డాక్టరేట్ చేశాము వాళ్ళు డాక్టరేట్ చేశారు అని చెప్పారు. మీకెంతిస్తున్నారు అంటే గంటకు 700 రూపాయలు, వాళ్ళకేమో నెలకు మూడులక్షలో రెండున్నర లక్షలో ఉంటుందన్నారు. ఈ అవకతవకలను తొలగించాల్సిన అవసరముంది. అన్ని విద్యారంగాలలో వివిధ పేర్లతో ఉన్న దానికి ఒక క్రమ పద్ధతిలో తీసుకురావాల్సిన అవసరముందని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

2.30 మ. అదే విధంగా అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి పేరుతో ఇంగ్లాండ్‌లో చదువుతున్న పిల్లలు ఈరోజు ఉదయం నాకు ఫోన్ చేశారు అధ్యక్షా. వాళ్లు గిరిజన పిల్లలు. వందమంది దాకా అక్కడున్నారు. మీరు వెళ్లి చదువుకోండి, మేము డబ్బు పంపిస్తామని ప్రభుత్వం హామీ ఇస్తే, వెళ్లారు. ఇంతవరకు వారికి ఇంటర్వ్యూలు జరగడం లేదు. వాళ్లని, ఇంకా ఇతర దేశాల్లో ఇటువంటి వారు ఎంతమంది ఉన్నారో వాళ్లని, అందరినీ చూడవలసిన అవసరం ఉంది. ఆటో కార్మికులకు సంక్షేమ నిధిని కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. హమాలీలకు కూడా ఇదే విధంగా సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలి. భవన నిర్మాణ కార్మికులకు కూడా వాళ్ల డబ్బులను వారికి తీసుకు రావాలి. అలాగే BRS and LRS స్కీమ్‌లను కూడా పక్కాగా అమలు చేసినట్లయితే దాదాపు ఇరవై ఐదు, ఇరవై ఆరు వేల కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి వచ్చేటటువంటి అవకాశం ఉంది.

అలాగే ఈఎస్ఐ ఆసుపత్రులలో డాక్టర్ల నియామకం లేదు. దాదాపు 70 లక్షల మంది పేషెంట్లకి అక్కడ ట్రీట్‌మెంట్ జరుగుతూ ఉంటుంది. అక్కడ డాక్టర్‌నే డైరెక్టర్‌గా నియామకం చేయాలని కార్మికులు కోరుతున్నారు. అలాగే తెలంగాణ టూరిజం శాఖలో ఇరవై ఐదు సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. వారిలో ఇంకా 175 మందిని రెగ్యులరైజ్ చేయాలి. అలాగే కానిస్టేబుల్స్ కూడా రోజూ మన ఎమ్మెల్యేలను అభ్యర్థిస్తున్నారు. ఈ విషయం మనందరికీ తెలుసు. జీ.వో. నెంబర్ 46 ప్రకారం హైదరాబాద్‌కి ఒక రకంగానూ, రూరల్ ఏరియాల్లో మరొక రకంగా కొంత డిస్పారిటీ ఉంది. దానిని తొలగించాలి. ఆఖరుగా జర్నలిస్టు మిత్రులు దిక్కులేని పరిస్థితిలో ఉన్నారు. వారి విషయంలో ఒక పాలసీ లేదు. నేను కూడా being a Journalist, I started my career as a Journalist only. వారికి ఏదో పద్ధతిలో గౌరవప్రదంగా జీతాలు అందేలా చూడాలి. వారు సొంత పని చేసుకోలేరు, ఇందులో వారికి సరైన వేతనాలుండవు. ఇంతకుముందు లైన్ అకౌంట్ ఉండేది, ఇప్పుడు ఆ లైన్ అకౌంట్ కూడా లేదు. వారిని ఎలా ఆదుకోవాలి? లైన్ అకౌంట్ ఇస్తే ఆ పేపర్లు మూతపడతాయి. కాబట్టి ఈ జర్నలిస్టుల విషయంలో కూడా ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచన చేయాలని కోరుతున్నాను.

అలాగే నేషనల్ హెల్త్ మిషన్‌కి సంబంధించి కొన్ని వేలమంది పనిచేస్తున్నారు. వారి గురించి కూడా చూడవలసిన అవసరం ఉంది. మా సొంత నియోజక వర్గానికి సంబంధించి ఒక మాట చెప్పి, నేను సెలవు తీసుకుంటాను అధ్యక్షా. మా దగ్గర జెన్‌కో ఉంది. అందులో ఆర్టిజన్స్ పేరుతో దాదాపు 26 వేల మందిని వెట్టి బానిసల్లాగా చూస్తున్నారు. వారు మాకు జీతం పెంచండి అని అడిగినందుకు ఒక్కసారిగా 170 మందిని అనేక చోట్లకు బదిలీ చేశారు, ఆడవాళ్లని సైతం. వారి తరపున నేను రిప్రజంట్ చేస్తుంటే, ఎవరికి చేయాలో అర్థం కావడం లేదు. ఉప ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. అందుకని ఒక పాలసీ నిర్ణయం తీసుకోవాలని నేను కోరుతున్నాను. ఎస్.ఈ. లను డి.ఈ.లుగా డిమోట్ చేశారు. అడిగిన ప్రతి ఒక్కరి పైనా కక్షసాధింపు చేశారు జెన్‌కోలో.

అదే విధంగా ఆర్‌టీసీ గురించి ఇందాకా చాలామంది మాట్లాడారు. ఆర్‌టీసీలో గుర్తింపు పొందిన కార్మిక సంఘాలు గతంలో చురుకుగా పనిచేసేవి. కాని తరువాత అక్కడ సమ్మె చేయకుండా ఉండే విధంగా చట్టం తీసుకువచ్చారు. అక్కడ కార్మికులకు ఎలాంటి హక్కులు లేవు. ప్రభుత్వంలో విలీనం అన్నారు, సంతోషం. అదన్నా చేయండి, లేకుంటే ఇంకోటన్నా చేయండి కాని, వారికి అసలు మాట్లాడే హక్కు కూడా లేకుండాపోయింది. వాళ్ల బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలవదు. ఇటువంటివన్నీ ఉన్నాయి. వీటిని పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

ఆఖరుగా.. మా ముఖ్యమంత్రిగారు కూడా యువకుడు, ఉద్యమకారుడు కాబట్టి మరొక విషయం మనవి చేస్తున్నాను. వేణుగోపాల్‌గారి మీద NIA దాడులు మొదలైనాయి. అంతకుముందు వరవర రావుగారు లోపల ఉన్నారు. సాయిబాబాగారు కూడా అరెస్టయి ఉన్నారు. ఇంకా చాలామంది ఉన్నారు. చాలామంది నాకు రిప్రజెంట్ చేస్తుంటారు, అందులో ఎక్కువగా లెఫ్ట్ లీనింగ్‌లో ఉండేవారు నాతో చెబుతూ ఉంటారు. వాళ్లు మన రాష్ట్రానికి చెందిన గొప్పవాళ్లు. వరవర రావుగారుగాని, సాయిబాబాగారు గాని, వాళ్లు నెలల తరబడి జైళ్లలో మగ్గుతున్నారు. హరగోపాల్‌గారి వంటి వారి పైన ఉపా చట్టం ప్రయోగించారు. ఈ విషయంలో మీరు జోక్యం చేసుకోవలసిన అవసరం ఉందని నేను మిమ్మల్ని కోరుతున్నాను. అదే విధంగా నిషేధించబడినటువంటి సంస్థలను, విప్లవ సంస్థలైన విరసం, ఇటువంటివి ఉన్నాయి. ఇవి తప్పేం చేస్తున్నాయి? పేద ప్రజలు గొంతు వినిపిస్తాయి అవి. గద్దర్‌గారు చేసింది కూడా అదే కదా. గద్దర్‌గారికి మనం సరైనటువంటి నివాళి ఇచ్చాము కదా. వారిని సముచితంగా గౌరవించాం కదా. వారు పనిచేసిన సంఘాలకు కూడా ఇవ్వాళ నిషేధం ఉంది. ఇటువంటి సంఘాలన్నిటిని కూడా మీరు చర్చలకు పిలిచి, లెఫ్ట్ ఓరియంటెడ్‌గా ఉండి, నిషేధానికి గురైనటువంటి సంఘాలను చర్చలకు పిలిచి, వారినుండి మీకు అభ్యంతరకరమైనవి ఏమున్నాయో తెలుసుకుని, అటువంటివి చేయకుండా, మిగిలిన వాటిలో వారికి పర్మిషన్ ఇచ్చి, స్వేచ్ఛగా వాళ్ల భావాలు వికసించే విధంగా, వాళ్ల ఆలోచనలు స్వేచ్ఛగా వికసించే విధంగా సమాజం కోసం మాట్లాడే విధంగా, పాట పాడే విధంగా వాళ్లకు స్వేచ్ఛను కల్పించాలని కోరుకుంటూ, నాకు సమయమిచ్చిన అధ్యక్షుల వారికి హృదయపూర్వకంగా నమస్కారాలు తీసుకుంటూ, సెలవు అధ్యక్షా.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:- అధ్యక్షా, ఈరోజు మనందరికీ గర్వకారణం. తెలుగు బిడ్డ, తెలంగాణ బిడ్డ, ఏకైక మన ప్రాంత బిడ్డ ఈ దేశ ప్రధాన మంత్రిగా, ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి, దేశం యొక్క అభివృద్ధిని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చిదిద్దిన కీర్తిశేషులు పాములపర్తి వెంకట నరసింహారావు గారికి భారత ప్రధాన మంత్రిగా ఎనలేని సేవలందించిన సందర్భంగా భారత రత్న గౌరవ పురస్కారం వారికి దక్కింది. ఆలస్యమయినా వారికి ఈ గౌరవం దక్కడం ఈ దేశ ప్రజలందరికీ కూడా గర్వకారణం. ఈ సందర్భంగా నా తరుపున, ఈ సభ తరుపున, తెలంగాణ ప్రజలందరి తరుపున వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు, అడుగడుగున వారి రాజకీయ ఎదుగుదలకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రధానంగా శ్రీమతి సోనియా గాంధీగారు, వారు ప్రధాన మంత్రిగా ఎన్నిక కావడానికి, ప్రభుత్వాన్ని నడిపించడానికి సహకరించి, నిజాంలకు వ్యతిరేకంగా, రజాకార్ల దాష్టీకాన్ని ఎదిరించి, పోరాటం చేసి, హైదరాబాద్ రాష్ట్ర విముక్తిలో అత్యంత కీలక పాత్ర పోషించిన కీర్తిశేషులు పి.వి.నరసింహారావు గారికి భారత రత్న వచ్చిన సందర్భంగా ఈ సభంతా కరతాళ ధ్వనులతో వారికి, వారి కుటుంబానికి ధన్యవాదాలు చెప్పి, వారి కుటుంబాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాము. ఇది మనందరికీ గర్వకారణం. ఈ సభ ద్వారా వారికి అభినందనలు తెలియజేస్తున్నాను.

(సభ్యుల కరతాళ ధ్వనులు)

MR.SPEAKER:- Now Lunch Break for 30 Minutes.

(భోజన విరామం కొరకు సభ మధ్యాహ్నం 2.38 గంటలకు వాయిదా పడింది)

3.50 సా. **(After Lunch break, the House re-assembled at 3.48 P.M with the Hon'ble Speaker in the Chair)**

MR.SPEAKER:- Discussion on Motion of thanks to the Governor's Address is completed. Now, reply by the Hon'ble Chief Minister.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి (కొడంగల్):- అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ వేముల వీరేశం గారు, సమర్థిస్తూ యెన్నం శ్రీనివాస్ రెడ్డిగారు ప్రసంగించడం జరిగింది. అదే విధంగా ఈ చర్చలో బిఆర్ఎస్ పార్టీ నుంచి డా.పల్లా రాజేశ్వరరెడ్డిగారు, భారతీయ జనతాపార్టీ నుంచి పాయల్ శంకర్‌గారు, ఎఐఎంఐఎం పార్టీ నుంచి శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీగారు, సిపిఐ పార్టీ నుంచి కూనంనేని సాంబశివరావుగారు వివిధ అంశాలను ప్రస్తావిస్తూ గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో పాల్గొన్నారు.

ప్రధానంగా ఈ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియకు మీరు సజీవ సాక్షి. తెలంగాణ రాష్ట్రం, తెలంగాణ రాష్ట్ర సాధన, సాధన క్రమంలో ప్రజల ఆలోచన, ప్రజల భాగస్వామ్యం ఇవన్నీ మనం కళ్లారా చూశాము. మంత్రివర్యులుగా, ఎంపిపిగా ఉద్యమం జరుగుతున్న సందర్భంలో ప్రజలతో కలిసి మనమందరం ఆరోజు తెలంగాణ రాష్ట్రసాధనకు చేసిన ప్రయత్నం అంతా మీకు ఇంకా గుర్తు ఉండే ఉంటుంది. మాకందరికి కండ్ల ముందు ఇంకా కదులుతూనే ఉన్నది. తెలంగాణ భౌగోళిక రాష్ట్రం మాత్రమే కాదు, తెలంగాణ రాష్ట్రమంటేనే నాలుగు కోట్ల ప్రజల భావోద్వేగం. మనందరికి ఈ రాష్ట్రం ఒక ఎమోషన్. తెలంగాణ చరిత్ర లోతుల్లోకి వెళ్లి చూస్తే అడుగడుగున ఉద్వేగం, గుండె బరువెక్కే సందర్భాలు, సంఘటనలే ఉంటాయి. ఇలాంటి సంఘటనలు... సుదీర్ఘ పోరాటం, వందలాది ప్రాణ త్యాగాలు, విద్యార్థులు పణంగా పెట్టిన జీవితాలు, తెలంగాణలో తండాలల్లో, గూడాలల్లో మారుమూల పల్లెల్లో మనకు కనిపిస్తాయి. ఏది ఏమైనా జూన్ 02, 2014న ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినది.

ఈ రాష్ట్ర ఆవిర్భావం, గొప్ప ఆశయాలు, అద్భుతమైన కలలతో నాలుగు కోట్ల ప్రజలు తమ జీవితంలో ఒక కొత్త ప్రయాణాన్ని మొదలుపెట్టారు. ఎన్నో ఆకాంక్షలు, ఎన్నో ఆలోచనలతో 60 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో కన్నకలలను నిజం చేసుకోవాలన్న ఆలోచనతో ఉజ్వల భవిష్యత్తు ఉండాలని బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలు, మహిళలు తమకు రక్షణ ఉంటుందని తమ జీవితాలల్లో వెలుగు వస్తుందని తాము ఆశించిన, తాము సాధించుకున్న తెలంగాణలో తమ కలలు నెరవేరుతాయని ఆకాంక్షించారు.

తొమ్మిదిన్నర సంవత్సరాల తర్వాత ఈరోజు ఈ సభలో మనందరం మళ్లీ తెలంగాణ నేపథ్యాన్ని, తొమ్మిదిన్నర సంవత్సరాలు గత పాలనలో జరిగిన అంశాలను ప్రస్తావించుకుంటూ ఇంకా కూడా ఆనాటి విధ్వంసకర పరిస్థితులు, ఆధిపత్యం చెలాయించడం, పోలీసులను పెట్టి అణచివేయడం, ప్రభుత్వం మారినా మన జీవితాలలో మార్పు వచ్చినా ఇంకా భయం మనల్ని వెంటాడుతూనే ఉన్నది. ఎందుకు నేను ఈ మాట చెబుతున్నానంటే.. వ్యక్తులకు, కుటుంబాలకు వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చి మీ విధానాలను, మీ ఆలోచనలను మీ విధ్వంసకర ధోరణిని మేము తిరస్కరించాము కాబట్టి మీలో మార్పు రావాలి. అందుకే మీ అధికారాన్ని మార్చాము. ప్రధాన ప్రతిపక్షంగా మీ బాధ్యతను నెరవేరుస్తారు, నెరవేర్చాలని ప్రధాన ప్రతిపక్ష హోదా వారికి ఇచ్చి, ప్రజలు ఇంకొక అవకాశం ఇచ్చే ప్రయత్నం చేశారు. దురదృష్టవశాత్తు గవర్నర్ గారి ప్రసంగం రోజు ప్రధాన ప్రతిపక్ష నాయకుడు హజరుకాలేదు. ఈరోజు ఈ చర్చలోనైనా వారు పాల్గొంటే బాగుండేది. సుదీర్ఘమైన రాజకీయ అనుభవం, పరిపాలనలో వారికి అనుభవం ఉన్నది. 80వేల పుస్తకాలు చదివిన తెలంగాణ రాష్ట్రంలో అందరికంటే అతి గొప్ప మేధావిని వారు పదేపదే ప్రస్తావిస్తుంటారు. ఆ మేధావితనం ఈ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల యొక్క అభ్యున్నతి కోసం వారు ఉపయోగించి ఈ సభలో మా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను సహేతుకంగా విశ్లేషించి ప్రస్తావించి ఏవైనా సలహాలు, సూచనలు ఇచ్చి, ఈ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలలో ఏమైనా ప్రజలకు ఇబ్బంది కలిగే అంశాలు ఉంటే వాటిని సవరించి వారు సూచన చేస్తే, వారి సూచనలు తీసుకుని ప్రతిపక్షాన్ని ప్రతిపక్షనాయకుడిని గౌరవించే మా ప్రభుత్వం ప్రజాపాలనను అందించాలన్న ఆలోచనతో ఈ సభలోకి

వచ్చాము. కానీ ప్రధాన ప్రతిపక్షనాయకుడు రాకపోవడం, ఆ కుర్చీ ఖాళీగా ఉండడం ఈ సభ గౌరవానికి మంచిది కాదని తమరి ద్వారా ప్రతిపక్ష నాయకులకు సూచన చేస్తున్నాను.

మనందరిని ప్రజలు ఎన్నుకొని ఒకరిని పాలక పక్షంగా, ఇంకొకరిని ప్రతిపక్షంగా మిగతా పార్టీలను కూడా ఆయా వర్గాల గళాన్ని, బాధను వినిపించడానికి ఈ సభలోకి పంపించినప్పుడు మనం మన పాత్రలను బాధ్యతాయుతంగా నెరవేర్చాల్సిన అవసరం ఉన్నది. భవిష్యత్తులోనైనా ఆ దిశగా ఈ సభలో ప్రతిపక్షనాయకుడు అడుగులు వేయాలని నేను కోరుకుంటున్నాను, భావిస్తున్నాను.

ఏదేమైనా మేము ఈ రోజుకి దాదాపుగా డిసెంబర్ 7, 2023 నుంచి ఫిబ్రవరి 07,2024వరకు 60 రోజులు పూర్తి చేసుకున్నాము. ఈ రోజు ఫిబ్రవరి 09వ తేదీన ఉన్నాము. డిసెంబర్ 09 నాడు మేము కొన్ని నిర్ణయాలు ఇదే అసెంబ్లీలో అమలు చేశాము. అందులో ప్రధానంగా ఆడబిడ్డలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం, బాధతో ఆసుపత్రులలో ఆర్థిక భారం ఎక్కువై వైద్యం అందక చాలా మంది పేదలు చనిపోతుంటే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేయడం జరిగింది. ఈరోజుకు సరిగ్గా పథకాలు అమలు చేసి రెండు నెలలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో ఈ పథకాలు అమలు చేయడానికి సహకరించిన నా మంత్రి వర్గ సహచరులకు మా శాసనసభ్యులందరికీ కూడా మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను.

గతంలో జరిగిన లోపభూయిష్టమైన నిర్ణయాలు ఉన్నాయి. వాటిని సవరించుకుంటూనే, వాటిని సరైన దిశగా తీసుకువెళుతూ ప్రజలకు ఒక మంచి పరిపాలన అందించాలని అహర్నిశలు ప్రతి నిమిషము మా ప్రయత్నం మేము చేస్తున్నాము. ఇందులో భాగంగానే మొన్న జరిగిన కేబినేట్‌లో లేదా గవర్నర్‌గారి ప్రసంగంలో ప్రధానమైన అంశాలను మేము పొందుపరచడం జరిగింది. డా.పల్లా రాజేశ్వరరెడ్డిగారు మాట్లాడేటప్పుడు ప్రభుత్వం తీసుకున్న కొన్ని మంచి పనులను వారు అభినందిస్తారేమోనని నేను చూశాను. అదే విధంగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలలో ఏమైనా ఒక వేళ వాళ్ల దృష్టిలో సవరించుకోవాల్సిన సూచనలు ఏమైనా ఉంటే వారు సూచన చేస్తారేమోనని నేను ఆసక్తిగా విన్నాను. కానీ వారు ఆ దిశగా మాట్లాడుతున్నట్లుగా లేదు. వాళ్ల నాయకుడిని ఒప్పించడానికో, మెప్పించడానికో మా మీద దాడి చేసినట్లుగానే వారు మాట్లాడుతున్నారు, పర్వాలేదు. అదే వాళ్ల విధానమైతే ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. అందుకే ఈ సందర్భంగా మీ ద్వారా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ముందు కొన్ని అంశాలను నేను ప్రస్తావించదల్చుకున్నాను.

మా మంత్రి వర్గంలో తీసుకున్న నిర్ణయాల మీద, ప్రధానంగా తెలంగాణ ఉద్యమం సందర్భంగా ఏ వీధుల్లో చూసినా ఏ వాహనం చూసినా చాలా మంది ఉద్యమకారుల గుండె మీద కూడా టి.జి. అని పచ్చబొట్టు పొడిపించుకున్న సందర్భాలు, ఉదంతాలు మనం చాలా చూశాము. బండ్ల మీద రాసుకోవడమే కాదు, ఆనాడు ఏ.పి. అని ఉంటే ఏ.పి. వద్దు టి.జి. ఉండాలి, టి.జి.కావాలి అని బండ్ల మీద టి.జి. అని రాసుకోవడమే కాదు, గుండెల మీద కూడా పచ్చ పొడిపించుకున్న సందర్భాలు.. తమ రక్తాన్ని చిందించి ఆ రక్తంతో గోడల మీద రాతలు రాసిన యువకులు టి.జి. అని రాసుకున్నారు.

4.00 సా.

కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టి.జి. అని వాళ్లు నోటిఫై చేస్తే జూన్ 2, 2014 నాడు రాష్ట్రం ఏర్పడ్డ మొదటి రోజే ప్రమాణ స్వీకారం చేసిన ప్రభుత్వం వారి రాజకీయ పార్టీకి నకలుగా టి.జి.ని టి.ఎస్.గా మార్చి ఆనాడు నిర్ణయం తీసుకున్నది. అందుకే మేము జరిగిన తప్పిదాన్ని సవరిస్తూ ఈ రాష్ట్రం టి.ఎస్. కాదు, తెలంగాణ ప్రజలు కోరుకున్న విధంగా టి.జి. ఉండాలి, తెలంగాణ ప్రజల యొక్క ఆత్మ గౌరవం, త్యాగాలు ప్రతిఫలించాలి అన్న ఆలోచనతో మా ప్రభుత్వం, మా మంత్రివర్గం టి.ఎస్.ను టి.జి.గా మార్చింది. టి.జి.గా మార్చినందుకు స్వాగతిస్తారనుకున్నాను, ఆ వైపు నుంచి ప్రభుత్వాన్ని అభినందిస్తారని అనుకున్నాను. కాని అది నిరాశను కలిగించింది. అయినా మేమేమి అధైర్య పడాలనే ఆలోచనలో లేము. మేము ముందుకు వెళతాం అధ్యక్షా.

అదేవిధంగా అధికారిక చిహ్నం. ఎక్కడైనా, ఏ రాష్ట్రంలోనైనా, ఏ దేశంలోనైనా ఈ ప్రపంచంలో రాచరిక వ్యవస్థను కాదని, ప్రజాస్వామిక పాలన ఉండాలని, వేలాది, లక్షలాది మంది పోరాట యోధులైయుద్ధంలో ముందు భాగాన నిలబడి రక్తం చిందించి నేలకు ఒరిగే ప్రజాస్వామిక పరిపాలనను సాధించుకున్నారు. ఆ కోవలో భాగంగానే తెలంగాణ రాష్ట్రం, నిజాంలకు, రజాకారులకు వ్యతిరేకంగా, నిటారుగా నిలబడి, కొట్లాడి విముక్తి పొందారు. ఇదేకాదు ఆనాడు కాకతీయ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సమ్మక్క, సారలక్క వీళ్లందరూ పోరాటం చేసి, పన్ను కట్టమంటే, పన్ను కట్టమని తిరగబడి త్యాగాలు చేశారు. సమ్మక్క, సారలమ్మ జాతరను మనం ఈరోజు ఆదివాసి బిడ్డలు జంపన్న వాగులో తలార స్నానం చేసి అక్కడి నుంచి దేవుణ్ణి దర్శించు కుంటున్నారు. అలాంటి త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ ఈ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర అధికారిక చిహ్నంలో ఒక పక్కన చార్మినార్, ఇంకొక పక్కన కాకతీయుల ఆనవాళ్లు ఉన్నాయంటే రాచరికపు పోకడలు ఏ విధంగా ఉన్నాయి, పాలకుల యొక్క ఆలోచన ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా రాచరికపు పోకడలతో రాష్ట్ర అధికారిక చిహ్నంలో రాజ దర్పాలు ఉట్టి పడుతుంటే, ఇంకా కూడా మనం గులాములుగా వెట్టి చాకిరి చేస్తూ, బ్రతకాల్సిందేనా అని మా మంత్రివర్గమంతా ఆలోచన చేసి రాచరికపు పోకడలు, రాచరికపు ఆనవాళ్లు ఎక్కడా ఉండటానికి వీలులేదు, ఈ రాష్ట్రం ప్రజాస్వామిక రాష్ట్రం, ఈ రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వముంది, ప్రజా పాలన సాగుతుందని చెప్పి అధికారిక చిహ్నాన్ని మార్చాలనే నిర్ణయం తీసుకున్నాం. ఆ నిర్ణయాన్నైనా వాళ్లు స్వాగతిస్తారని చూశాం. గవర్నర్ గారి ప్రసంగంలో ఈ అంశాలన్నీ ప్రస్తావించారు. ఎక్కడా కూడా వాళ్ల యొక్క సానుకూలత ఈ విషయంలో కనిపించలేదు.

అలాగే మనమందరం తెలంగాణ బిడ్డలం. దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు తండాలలో, గూడాలలో, ఆదివాసీలు, అడవి బిడ్డలు, మైనారిటీలు, మహిళలు మనందరికీ తెలంగాణ తల్లి అంటే మన అమ్మ, మన అక్క, మన సోదరి. మనం కళ్లారా చూసిన మన అమ్మలు, మన అక్కలు, మన కుటుంబ పెద్దలు ఎవరూ కూడా వజ్ర వైడుర్యాలతో, కిరీటాలు పెట్టుకొని, వడ్డాణాలు పెట్టుకొని ఉన్న మన తెలంగాణ తల్లిని ఎన్నడూ చూడలేదు. కొంతమంది రాజులు, రాచరికపు పోకడలు ఉన్నవాళ్లు గడీలలో ఉన్న పెత్తందారులు ఏమైన కిరీటాలు పెట్టుకొన్నారేమో, భుజకీర్తులు పెట్టుకున్నారేమో, నడుములకు వడ్డాణాలు పెట్టుకున్నారేమో మాకు తెలియదు గాని మా అమ్మలు నడుం బిగించి చాకలి ఐలమ్మ లాగా పోరాటాలు చేసిన స్ఫూర్తి ఈ గడ్డ మీద ఉన్నది. చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా తెలంగాణ తల్లి ఉంటుందని మేము అనుకున్నాం. తెలంగాణ తల్లి అంటే ధీశాలి, పోరాట యోధురాలుగా ఉంటుంది, లేకపోతే దర్పం ఉట్టిపడే విధంగా కళ్లల్లో కాంతి, ముఖంలో వర్చస్సు, చూపులో ప్రేమ, ఆప్యాయత, ఒక తల్లి తన బిడ్డను ఎంత ఇష్టంగా, ఎంత ప్రేమగా చూస్తుందో ఆ విధంగా తెలంగాణ తల్లి ఉంటుందని, ఉండాలని మేము ఆశించినాం కాని రాచరికపు పోకడలతో, కిరీటాలు, వజ్ర వైడుర్యాలతో తెలంగాణ తల్లిని మనకు రుద్దాలనే ప్రయత్నం చేశారు. అందుకే కవులు, కళాకారులకు నిలయమైన ఈ తెలంగాణ రాష్ట్రంలో కవులు, కళాకారుల నుంచి సూచన తీసుకొని మన అమ్మలాగ మన తెలంగాణ తల్లి ఉండాలి, ఆ తెలంగాణ దర్పం ఉట్టిపడే విధంగా తెలంగాణ తల్లి ఉండాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంటే కనీసం తెలంగాణ తల్లి విషయంలోనైనా రాజకీయ విభేదాలను, ఆలోచనలను పక్కనపెట్టి ప్రతిపక్షం కలిసి వస్తుందేమోనని మేము చూశాం కాని మాకు నిరాశనే మిగిలింది.

అదేవిధంగా ఆనాడు ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఇలా ఏ యూనివర్సిటీ, ఏ కాలేజీ, ఏ పాఠశాల, ఏ నగరం చూసినా, ఏ పట్టణం చూసినా, ఏ గ్రామం చూసినా, ఏ వీధి చూసినా ఆనాడు మారుమ్రోగిన గీతం జయ జయహే తెలంగాణ. ఈ గానం అందెశ్రీ అనే ఒక కవి తెలంగాణ ప్రజలకు అందించి గుండెలనిండా ఊపిరి పీల్చుకొని లక్షలాది మంది తెలంగాణ ఉద్యమకారులు, నిరుద్యోగ యువకులు, విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో ముందు భాగాన నిలబడి పోరాటం చేసి ఆనాడు పాలకుల

యొక్క దాష్టీకానికి నేలకు ఒరిగినా కూడా 'జయ జయహే తెలంగాణ' అనే నినాదంతోటి ఈ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. ఈ రాష్ట్రాన్ని సాధించిన జయ జయహే తెలంగాణ గీతం ఈ తెలంగాణ రాష్ట్రీయ గీతంగా మారుతుంది అని చెప్పి 4 కోట్ల తెలంగాణ ప్రజలు భావించారు, ఆశించారు, ఆకాంక్షించారు. కాని ఈ గొప్పతనం ఒక దళిత బిడ్డకు, ఈ గొప్పతనం ఆనాడు ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపించిన ఒక ఉద్యమకారుడికి ఇవ్వకూడదన్న ఆలోచనతో, కుట్రతో నాటి పాలకులు జయ జయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణలో వినిపించకుండా నిషేధించినంత పని చేశారు. అందుకే ఈరోజు ఆ ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమాలను గౌరవించే పార్టీగా, ప్రజల పోరాటాలను గుర్తించి, ప్రజల యొక్క ఆకాంక్షలను మన్నించి ప్రజల యొక్క ఆలోచనలకు అనుకూలంగా పరిపాలన అందించిన పార్టీగా జయ జయహే తెలంగాణ అనే గీతాన్ని రాష్ట్రీయ గీతంగా ఆమోదించినాం. కనీసం ఆనాడు రాష్ట్ర సాధనలో గత తొమిదిన్నర సంవత్సరాలు వారు అనుభవించిన అధికారానికి పునాదులు వేసిన ఈ గీతాన్ని రాష్ట్రీయ గీతంగా మేము ఆమోదిస్తే అభినందిస్తరేమో, అభినందించకపోయినా ఆహ్వానిస్తరేమో అని చెప్పి 4 కోట్ల తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తే నిరాశనే మిగిలింది.

మేము ఏమైనా అతిగా ఆలోచన చేస్తున్నామా, ఏమైనా అతిగా ఆశిస్తున్నామా లేకపోతే ఏమైనా అడగకూడనివి, ఆశించనిది ఏమైనా మేము ఆలోచన చేస్తున్నామా.. నాకైయితే అర్థం కాలేదు. మీరైనా మా ఆలోచనలో ఏమైన తప్పు ఉంటే సూచన చేయండి. ఇన్ని గొప్ప నిర్ణయాలు తీసుకున్న ఈ ప్రభుత్వాన్ని అభినందించడానికి ప్రతిపక్షనాయకుడిగా వారు అక్కడ కూర్చొని ఈ ప్రభుత్వం ఈ మంచి చేసింది, ఈ మంచిని మేము ఆహ్వానిస్తున్నాం, మంచి జరగాల్సిందే, ఇదిగో ఈ పరిపాలనలో మీరు తీసుకున్న నిర్ణయాలలో ఈ లోపాలున్నాయి, ఈ లోపాలను మీరు మార్చుకోండి, ప్రజలకు మంచి పాలనను ఇవ్వండని ప్రధాన ప్రతిపక్ష నాయకుడు అక్కడ కూర్చొని సూచన చేసి ఉంటే వారి గౌరవం పెరిగేదే తప్ప తగ్గదు అధ్యక్షా. ఆ కుర్చీ అట్లా ఖాళీగా కనిపించడం ఈ సభకు ఏమైనా శోభ తెస్తుందా అధ్యక్షా? ఎందుకు వారు అట్లా ఖాళీగా పెట్టి సభకు గైర్హాజరవ్వడమనేది ఈ తెలంగాణ సమాజానికే ఏమైనా ప్రయోజనముంటుందా అధ్యక్షా, మీరు ఆలోచన చేయండి. ఎందుకంటే, ఈ రాష్ట్రం మనది, ఈ ప్రాంతం మనది, ఈ నేల మనది, ఈ గాలి మనది, ఈ ప్రాంత అభివృద్ధి మనది. ప్రజా ప్రతినిధులుగా మన బాధ్యతలను నెరవేర్చాల్సిన అవసరముంది. ఒకవేళ ప్రతిపక్షం దారి తప్పితే గుర్తు చేయాల్సిన బాధ్యత సభాపక్ష నాయకుడిగా నా మీద ఉన్నదనే ఆలోచనతో వారికి సూచన చేస్తున్నాను. ఆపైన వారి ఇష్టం.

అదేవిధంగా ఈ ప్రభుత్వం వచ్చిందో లేదో దివాలా తీసింది, ఈ ప్రభుత్వం దగ్గర చిల్లి గవ్వలేదు, ఈ ప్రభుత్వాన్ని ఎట్లా నడుపుతారు, ఆ పథకం ఎట్లా చేస్తారు, ఈ పథకం ఎట్లా అమలు చేస్తారు, మీ దగ్గర నగదు ఎక్కడ ఉంది అని అంటున్నారు. వారి ఆలోచన ఎట్లా ఉందంటే అలా జరిగితే బాగుండు, వీళ్లు దివాలా తీస్తే బాగుండు, ప్రజలకు ఏమి అందకపోతే బాగుండు, ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే బాగుండు అని ఉట్టి మీద పిల్లి శాపనార్థాలు పెట్టినట్లే ఉంది. పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగి పడుతుందా అధ్యక్షా? అట్లాగే తొమిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉన్న మీరు కనీసం వంద రోజులు కాకముందే రోజూ పొద్దున లేస్తే ఈ శాపనార్థాలు ఏంది అధ్యక్షా? నేను మీకు గుర్తు చేయదలచుకున్నాను.

గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు ఇక్కడ ఉన్నారు, బయట కూడా ఉన్నారు. గత ప్రభుత్వాలు ఎన్ని ఉన్నా ఈ ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తారీఖు నాడు జీతాలు, రిటైర్ అయిన ఉద్యోగులకు పెన్షన్‌లు ఇచ్చేది. కాని గత టీఆర్ఎస్ ప్రభుత్వం 25వ తారీఖు వరకు విడతల వారీగా ప్రభుత్వ ఉద్యోగులకే జీతభత్యాలు ఇవ్వలేనంత పరిస్థితి. ఆర్థిక సంక్షోభాన్ని కల్పించి మొత్తం రాష్ట్రాన్నే దివాళా తీయించి ఈ రాష్ట్రంలో ఉద్యోగస్తులకు జీతభత్యాలు ఇవ్వలేని పరిస్థితులు కల్పించి, ఆ స్థితిలో రాష్ట్రాన్ని మాకు అప్పజెబితే కష్టపడి, ఆలోచన చేసి, విధి విధానాలను సవరించుకొని, మా ఆర్థిక మంత్రి, మా ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క గారు కష్టపడి మొదటి నెల 4వ తారీఖు లోపునే జీతభత్యాలు

ప్రభుత్వ ఉద్యోగుల ఖాతాలో వేశాం. ఈసారి మొదటి తారీఖు నాడు ఈ రాష్ట్రఅభివృద్ధి కోసం, అభ్యున్నతి కోసం నిరంతరం పని చేస్తున్న ఉద్యోగస్తులకు మొదటి తారీఖు నాడు జీతభత్యాలు వారి ఖాతాలో వేశాం.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఏదైనా ఉంటే వారు క్లారిఫికేషన్‌లో మాట్లాడవచ్చు.

4.10 సా. అధ్యక్షా, దాదాపు ఒకటవ తారీఖునాడు నాలుగువేల ఎనిమిది వందల కోట్ల రూపాయలను ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్‌దారులకు....

(Interruption from BRS Party Legislators demanding mike for Sri T. Harish Rao)

Speaker Sir, I am not yielding. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రిగా వారికి పనిచేసిన అనుభవం ఉంది. హరీష్‌రావు గారికి శాసనసభా వ్యవహారాల మంత్రిగా పనిచేసిన అనుభవం ఉండి కూడా సభా నాయకుడిగా నేను సభలో మాట్లాడుతున్నప్పుడు కనీస గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత వారి మీద ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన్‌దారులకు ఈ నెల ఒకటవ తారీఖునాడే వారి జీతభత్యాలు వారి ఖాతాలలో వేశాము. కనీసం ఈ విషయమైనా వారు అభినందిస్తారని ఆలోచించాము కానీ వారికి మమ్మల్ని అభినందించడానికి మనసు రాలేదు. ఎందుకంటే ప్రజాస్వామిక పరిపాలననే వారికి నచ్చదు కాబట్టి వారికి అభినందించాలనే ఆలోచనే రాలేదు. అదే విధంగా పదే పదే రైతుబంధు రైతుల ఖాతాల్లో పడలేదని, వారేదో రైతులను నిజంగా రాజులను చేసినట్టు ఇలాంటి మాటలతో ఇంకా భ్రమలో పెట్టాలనే ప్రయత్నం చేస్తున్నారు. అధ్యక్షా, ఆర్థిక శాఖ మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు, లెక్కలన్నీ ఇక్కడే ఉన్నాయి కాబట్టి నేను అన్ని వివరంగా చెబుతాను, ఆ లెక్కలు కరెక్టు కాదంటే వారికి మీరు అవకాశం ఇచ్చినప్పుడు మీ అనుమతితో ఈ లెక్కల గురించి మాట్లాడమనండి.

రైతుబంధు ఇంకా రైతుల ఖాతాలలో వేయలేదు, ఈ ప్రభుత్వం ఎక్కడ పోయిందని పదే పదే మాట్లడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2018-2019 యాసంగి రైతుబంధు 20-10-2018నాడు మొదలుపెట్టి 30-3-2019కి పూర్తి చేయడం జరిగిందంటే దాదాపు ఐదు నెలల సమయం పట్టింది. 2019 యాసంగి పంట రైతుబంధు అక్టోబర్ నెలలో మొదలు పెడితే మార్చి నెల వరకు రైతుబంధు పైసలు రైతుల ఖాతాలలో వేశారు అంటే ఐదు నెలల సమయం పట్టింది.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

వస్తున్న, వస్తున్న, ఒక్క ఎలక్షన్ ఇయరే కాదు తరువాత సంవత్సరాలు కూడా అలాగే ఉన్నాయి, తొందరెందుకు? 2019-2020వ సంవత్సరంలో 28-01-2020నాడు మొదలు పెట్టి 23-10-2020 వరకు రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలలో వేశారు అంటే తొమ్మిది నెలల సమయం పట్టింది, ఒక్క యాసంగి పంటకు రైతుబంధు వేయడానికి తొమ్మిది నెలల సమయాన్ని ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకుంది.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అభ్యంతరం)

కరోనా వచ్చిందో లేదంటే మీ ఖర్మ కాలిందో నేనేమి చెబుతా కానీ 2020-2021 సంవత్సరంలో యాసంగి పంట రైతుబంధు వేయడానికి 25-12-2020 నాడు మొదలు పెట్టి 22-4-2021 వరకు అంటే నాలుగు నెలల సమయం పట్టింది. 2022-23 సంవత్సరంలో 21-12-2022 నాడు మొదలు పెట్టి 10-4-2023 వరకు అంటే నాలుగు నెలల సమయం రైతుబంధు పైసలు వేయడానికి పట్టింది. ఒకసారి అడిగితే ఎన్నికలు అంటున్నారు, మరొకసారి అడిగితే కరోనా అంటున్నారు, మూడవ సారి అడిగితే మా మామ చెప్పలేదంటున్నారు, నాలుగవసారి అడిగితే మా అల్లుడు తిరగనీకి పోయిండని చెప్పేలా ఉన్నారు. ఈ విధంగా ఉంటే ఎట్లా అధ్యక్షా? మీ బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలనా అధికారిక లెక్కలు స్పష్టంగా సభలో చెప్పాను. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అరవై రోజులు కాలేదు, మేము అధికారంలోకి రాకముందే క్లియర్‌గా చెప్పిందేమంటే వంద రోజులలో అన్ని హామీలను పూర్తి చేస్తామని చెప్పినప్పటికీ ఈ బీఆర్ఎస్ పార్టీ సభ్యులు

పొద్దున లేస్తే కాంగ్రెస్ పార్టీ రైతులకు రైతుబంధు ఇవ్వలేదని గగ్గోలు పెట్టి వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుంటే రైతులేమైనా అమయాకులా, వారికి ఎవరి చిత్తశుద్ధి ఏంటి, ఎవరి ఆలోచన ఏ విధంగా ఉన్నది, ఎవరు ఏ రకంగా వ్యవహరిస్తున్నారో తెలీదా?

అదే విధంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని మా ప్రభుత్వం ప్రవేశపెడితే ఆటో డ్రైవర్లకు నష్టం జరిగిందని ఒక ఆటోరాముడు అంటున్నాడు. కృష్ణానగర్‌లో మొత్తం సినిమాకి సంబంధించిన ఆర్టిస్టులే ఉంటారు, సురభి నాటకం వేసే వాళ్లు, ఎక్స్‌ట్రా ఆర్టిస్టులు అంటే వారిని జూనియర్ ఆర్టిస్టులంటారు, టీఆర్ఎస్ పార్టీకి చెందిన జూనియర్ ఆర్టిస్టు సమావేశానికి అక్కడికి వెళ్లినప్పుడు అక్కడ ఒక ఆటో కనిపిస్తే, ఆటో ఎక్కి ఆటో రాముడు ఆఫీసుకు పోతున్నప్పుడు ఆ ఆటో లోపల మొత్తం కెమెరాలు పెట్టి ఆయన ఎక్కింది, దిగింది షూట్ చేయడానికి ఏంది అధ్యక్షా ఈ డ్రామా? మా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆడ బిడ్డలను ఆదరించి అక్కున చేర్చుకోవాలనే ఆలోచనతో ఆడ బిడ్డలకు మేము ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాము. 2014వ సంవత్సరం నుండి 2019వ సంవత్సరం వరకు ఉన్న మంత్రివర్గంలో ఒక్క ఆడ బిడ్డకు కూడా మంత్రి పదవి ఇవ్వకపోయినా ఆ బీఆర్ఎస్ పార్టీలో ఒక్కరు కూడా ఇవ్వలేదని అడిగిన వారు లేరు. ఎందుకంటే అడిగే సాహసం చేస్తే ఆ ఉండే ఉద్యోగం కూడా ఉండదని వారికి తెలుసు. మా తెలంగాణ కోట్లాది మంది ఆడబిడ్డలకు మేలు చేయడం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, మేము కలిసి ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించాము. ఈ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని దాదాపు పదిహేను కోట్ల ఇరవై ఒక్క లక్షల మంది ప్రయాణాలకు ఆడబిడ్డలు వినియోగించుకున్నారు. రూ. 535.52 కోట్ల రూపాయలను మా ప్రభుత్వం ఈ ఆడబిడ్డల కోసం ఖర్చు చేసింది. ఒక్క మంచి పని చేస్తే అభినందించడానికి నోరు రాకపోయినా, ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, నిరసన తెలియజేస్తూ ఒక ఆటోను తీసుకొని వచ్చి ప్రగతి భవన్ ముందు తగులబెట్టారు. ఆటో నడుపుతున్న వారికి కిరాయి పైసలు రావడం లేదు , సంసారం నడుస్తలేదన్న ఆటో డ్రైవరు ఒక ఆటోను తగులబెట్టిండు. మరి ఆటోను తగులబెట్టడానికి డబ్బులు ఎన్ని కావాలి? మన తెలంగాణ సమాజానికి ఏం సందేశం ఇవ్వదల్చుకున్నామని అడుగుతున్నాను. ఇంకొక నటుడేమో వంద రూపాయలు పెట్టి పెట్రోలు కొనుక్కుంటడు గానీ ఒక రూపాయి పెట్టి అగ్గి పెట్టె కొనుక్కోడు, అతనికి అగ్గిపుల్ల దొరకదు. మన తెలంగాణ కవులకు, కళలకు నిదర్శనమని, నిలయమని మనందరికీ తెలుసు కానీ నటులకు కూడా కొదవ లేకుండా పోయింది. ఒక్క నటున్ని వెతికితే ఇద్దరు ముగ్గురు నటులు దొరుకుతున్నరు. ఈ ప్రభుత్వం నడుపుతున్న విధానం చూడలేకపోతున్నారు కాబట్టి ప్రతిపక్షసోదర, సోదరీమణులకు ఒకటే సూచన చేస్తున్నదేమంటే ఒక మంచి నిర్ణయం మన ఆడబిడ్డల కోసం తీసుకున్నాము, దాని వలన మన రాష్ట్ర దేవాదాయ శాఖకు ఆదాయం కూడా పెరిగింది, నేను మీకు లెక్కలు చెప్పదల్చుకున్నాను. దేవాదాయ శాఖ కింద ఉన్న దేవాలయాలకు, మన రాష్ట్రఆదాయం ఏ విధంగా పెరిగిందో మన వాళ్లకు చెప్పదల్చుకున్నాను. ఆడబిడ్డలు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకొని ఎక్కువ దైవ దర్శనాలు చేసుకోవడం వల్ల దేవాదాయ శాఖ యొక్క ఆదాయం నవంబర్‌లో అంటే ఉచిత బస్సు సౌకర్యం లేనప్పుడు దేవాదాయ శాఖ ఆదాయం 49.28 కోట్ల రూపాయలు. అదే డిసెంబరులో మా కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు కార్యక్రమం ప్రారంభించాక ఆడబిడ్డలు కుటుంబ సభ్యులతో కలిసి యాదరిగుట్టనో, జోగులాంబ లేక భద్రాద్రి రాముల వారిని, వివిధ దేవాలయాలను సందర్శించుకోవడం వలన డిసెంబరు నెలలో దేవాదాయ శాఖ ఆదాయం 93.24కోట్ల రూపాయలు వచ్చింది. జనవరి ఆదాయం 68.69 కోట్ల రూపాయలు అంటే ఈ రోజు మా కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వలన చాలా కాలం నుండి కుటుంబ సభ్యులతో దైవదర్శనం చేసుకోవాలనే ఆలోచన ఉండి అవకాశం రాక, ఆర్థిక పరిస్థితి అనుకూలించక, ఇవాళ మా ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వలన ఆడబిడ్డలు దైవ దర్శనం చేసుకోవడం వలన దేవాదాయ శాఖకు ఆదాయం పెరిగింది, ఇది ఒక

మంచి శుభసూచకం. దీనినైనా బీఆర్ఎస్ పార్టీ వారు అభినందిస్తారని అనుకున్నాను కానీ వారు అభినందించలేకపోయారు.

అదే విధంగా ఉద్యోగాల విషయానికొస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం మాట్లాడితే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు అవి ఎక్కడ పోయాయని పదే పదే అంటున్నారు. అసలు తెల్లారనన్న తెల్లారనీయాలి కదా అధ్యక్షా. ఈ ప్రధాన ప్రతిపక్ష సభ్యులు ఉద్యోగాలు పోయిన దుఃఖంలో ఉన్నారేమో గానీ నిరుద్యోగులు ఆ బాధలో లేరు. ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే దానికొక విధానం, ఒక ప్రాసెస్ ఉంటుంది.

4.20 సా. Just like that ఇట్లా చేయడానికి ఉండదు. గతంలో మీరు చేసినట్లు మేము చేయలేము, జిరాక్సు సెంటర్లల్లో పల్లీ, బఠానీలు అమ్మినట్లు పరీక్ష ప్రశ్నాపత్రాలు ఎక్కడ పడితే అక్కడ సంతలో సరుకులు మాదిరిగా అమ్ముకునే విధానం మేము తేదలచుకోలేదు. మా పేషీలల్లో ఉండే వారు ఎవరూ అట్లాంటి వాటిలల్లో లేరు, మా పేషీలల్లో ఉండే వారి బంధువులు ఎవరూ ఇటువంటి కుంభకోణాలల్లో లేరు, మేము మీలాగా కాదు. మీరు మీ లాగా మమ్మల్ని ఎందుకు అనుకుంటున్నారు. ఒక విధానాన్ని పెట్టుకొని ఆ విధానంలో మేము ప్రయత్నం చేస్తున్నాము. గతంలో టిఎస్‌పిఎస్సీలో మీరు నియమించిన వాళ్లకు సభ్యులుగా ఉండే అర్హత లేదని హైకోర్టు చెప్పింది. వాళ్లను తొలగించమంటే, వాళ్లను రాజీనామా చేయమని అంటే భీష్మించుకొని కూర్చుంటే కొన్ని విధి విధానాల వల్ల వాళ్లను తొలగించడానికి కొంత ఆలస్యమైంది. వాళ్ల వెనకాల కూడా మీరే ఉన్నారా అంటే అది మీరే చెప్పాలి. ఏదేమైనా వాళ్లను తొలగించడం కొత్త నోటిఫికేషన్ ఇవ్వడం, కొత్తగా ఆహ్వానించడం, ఛైర్మన్, సభ్యులను నియమించడం ఇదంతా కూడా ఒక ప్రాసెస్. ఇదే కాకుండా గతంలో ఇచ్చిన నోటిఫికేషన్‌లో కూడా ఎంతసేపూ మీ ఉద్యోగాలను రెన్యువల్ చేసుకోవాలనే ఆలోచనలో పడి ఆ తాపత్రయంలో మీరు ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడం వల్ల వైద్య, ఆరోగ్య శాఖలో మీరు నియామకాలు చేపట్టకుండా వదిలేస్తే, మేము వచ్చి ఆ సమస్యను పరిష్కరించి పెద్దలు దామోదర రాజనరసింహ గారు మొదట ఆ కార్యక్రమాన్ని చేపట్టి 6,956 స్టాఫ్ నర్సు ఉద్యోగాలకు ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందజేశాము, ఇది మా చిత్తశుద్ధి.

మొన్నటికి మొన్న సింగరేణి బొగ్గు గని కార్మిక సంఘంలో రెండుసార్లు వాళ్లే అధికారిక కార్మిక సంఘంగా ఎన్నికయ్యారు, కానీ ఏనాడూ ఆ కార్మికుల బాగోగుల గురించి ఆలోచన చేయలేదు. అందులో కూడా ప్రశ్నా పత్రాల్లో.... అదే విధంగా ఇచ్చిన టెండర్లలో ఏం జరిగిందో భవిష్యత్తులో తెలుతుంది. కారుణ్య నియామకాలు కూడా చేపట్టలేదు, వాళ్ల ఇంట్లో మాత్రం నాలుగు, నాలుగు ఉద్యోగాలు కారుణ్య నియామకాలు చేపట్టారు. ఉద్యోగాలలో ఉండనే ఉంటున్నారు, రెన్యువల్స్ మీద రెన్యువల్స్ ఆశిస్తూనే ఉన్నారు. వెంటనే మంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు సింగరేణి కార్మికుల కారుణ్య నియామకాల విషయంలో స్పష్టమైన నిర్ణయం తీసుకొని 441 కారుణ్య నియామకాలు నెక్లెస్ రోడ్డులో అంబేద్కర్ సాక్షిగా ఉద్యోగ నియామకాలు చేపట్టాము. అదే విధంగా పోలీస్ డిపార్టుమెంటులో నియామకాల కోసం చేపట్టాల్సిన చర్యలు చేపట్టకపోవడం వల్ల 15,000 పోలీసు ఉద్యోగ నియామకాలు...

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

వాళ్లు ఇట్లనే అరిచి గోల పెట్టినా, ఇట్లనే అరుచుకుంటూ కూర్చున్నా తొందర్లోనే పోలీసు శాఖలో 15,000 పోలీసు ఉద్యోగ నియామకాలు చేపట్టి మా చిత్తశుద్ధిని నిరూపించుకునే బాధ్యత మా మంత్రివర్గం తీసుకున్నది. వాళ్లు అరిచి గోల పెట్టినా, చొక్కాలు చించుకున్నా 15 రోజుల్లో వాళ్లు అడ్డంపడ్డా సరే 15,000 పోలీసు ఉద్యోగ నియామకాలు చేపట్టి నిరుద్యోగ యువకులను ఆదుకునే బాధ్యత మేము తీసుకుంటాము. గ్రూప్-1 పరీక్షలను కూడా లోపభూయిష్టంగా నిర్వహించడం వల్ల హైకోర్టు సింగిల్ బెంచ్, హైకోర్టు డివిజనల్ బెంచ్, అన్ని కోర్టులు వీళ్లు అవలంభించిన విధానాలను కోర్టు కొట్టేస్తే లక్షలాది మంది నిరుద్యోగ యువకులు పరీక్షలు రాసి మీ

చేతకాని తనం వల్ల వాళ్ల జీవితాలతో చెలగాటం ఆడుతుంటే కొత్త బోర్డును వేసి అదనంగా మరిన్ని ఖాళీగా ఉన్న పోస్టులను కలిపి గ్రూప్-1 పరీక్షలకు మా ప్రభుత్వం క్లియరెన్స్ ఇచ్చింది. తొందర్లోనే నోటిఫికేషన్ ఇచ్చి గత పాలకుల వల్ల వయసు మీద పడ్డ వాళ్లకు కూడా 46 సంవత్సరాల వరకు ఉద్యోగాలకు అప్లికేషన్ పెట్టుకోవడానికి అర్హత కల్పించి, వయసు మినహాయింపు ఇచ్చి మా ప్రభుత్వం నిరుద్యోగ యువకులను ఆదుకోవాలన్న ఆలోచనతో ముందుకు వచ్చాము.

మా సోదరుడు అక్బరుద్దీన్ ఓవైసీ గారు మైనారిటీలకు సంబంధించిన విషయాల్లో చాలా సమస్యలను వారు లేవనెత్తడం జరిగింది. ప్రతి దగ్గర మైనారిటీలకు అవకాశం ఇవ్వండి అని వారు మా దృష్టికి తీసుకువచ్చారు. నేను వారికి తమరి ద్వారా గుర్తు చేయదలచుకున్నాను, మేము నలుగురిని ప్రభుత్వ సలహాదారులుగా చేర్చుకుంటే అందులో మైనారిటీకి చెందిన మహమ్మద్ షబ్బీర్ అలీ గారిని సలహాదారునిగా ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసి, మైనారిటీల నిధులకు సంబంధించిన దానికి కేటాయించాము, అంటే 25 శాతం మైనారిటీలకు ఇచ్చాము. అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా ఇమ్రాన్ ఖాన్‌ను నియమించాము, ఈయనను ఇంతవరకు ఉమ్మడి రాష్ట్రంలో కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కానీ ఒక్క మైనారిటీని కూడా అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా వేయలేదు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక మైనారిటీకి చెందిన ఇమ్రాన్ ఖాన్‌ను అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా నియమించాము.

అదే విధంగా గతంలో ముఖ్యమంత్రిగారి పేషీలో రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పుడు జన్నత్ హుస్సేన్ అనే వ్యక్తి మైనారిటీకి చెందిన ఐఏఎస్ అధికారిని నియమిస్తే ఈనాడు మా ప్రభుత్వం మా ముఖ్యమంత్రి కార్యాలయంలో షానవాజ్ ఖాసిమ్ అనే ఐపిఎస్ అధికారిని ముఖ్యమంత్రి కార్యాలయంలో మైనారిటీకి అవకాశం ఇచ్చాము. ఆనాడు టీఎస్‌పీఎస్సీలో వాళ్లు ఒక్క మైనారిటీకి అవకాశం ఇవ్వలేదు, కానీ మా ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో, నియామక బోర్డులో అమీర్ ఉల్లా ఖాన్ అనే ఇండియన్ పోస్టల్ సర్వీసు అధికారికి టీఎస్‌పీఎస్సీ బోర్డులో అవకాశం కల్పించాము. మా ప్రభుత్వం ఏ విషయంలో అయినా మైనారిటీల యొక్క హక్కులకు, మైనారిటీలకు రావాల్సిన వాటాలను, కోటాలను చాలా చిత్తశుద్ధితో అమలు చేస్తుంది.

గవర్నర్ కోటాలో మేము ఇద్దరు ఎమ్మెల్సీలను ఎంపిక చేస్తే ఒకరిని మైనారిటీని నియమించడం ద్వారా రాజకీయంగా వాళ్లకు వేదిక కల్పించాలన్న ఆలోచనతో మైనారిటీలకు మేము అవకాశం కల్పించాము. ఈ ప్రభుత్వం క్రిస్టియన్ మైనారిటీ గానీ, ముస్లిం మైనారిటీ గానీ, సిక్ మైనారిటీలకు సముచితమైన స్థానం కల్పించడంతో మైనారిటీల హక్కులను రక్షించడంలో మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. ఇంకా ఏమైనా ఉంటే ఎంఐఎం పార్టీ తరపున అక్బరుద్దీన్ ఓవైసీగారు సూచనలు చేస్తే వాటన్నిటిని కూడా తప్పకుండా పరిగణనలోకి తీసుకుని ముందుకు వెళతామని నేను చెబుతున్నాను.

అక్బరుద్దీన్ ఓవైసీగారు యూనివర్సిటీలలో వైస్ ఛాన్సలర్లలో కూడా మైనారిటీలను నియమించాలని ప్రస్తావించడం జరిగింది. గతంలో యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకాల్లో జరిగిన కాలయాపన గానీ, నిర్ణయాలు గానీ ఏ రకంగా ఉన్నాయో మీకు తెలుసు. అందుకే మీ ద్వారా అక్బరుద్దీన్ ఓవైసీ గారికి నేను చెప్పదలచుకున్నాను. మే నెలలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల ఖాళీలు రాబోతున్నాయి, కానీ ఇప్పుడు సెర్చ్ కమిటీని వేసి పూర్తి స్థాయిలో మేము వైస్ ఛాన్సలర్లను నియమించాలన్న ఆలోచనతో, తొందర్లోనే నియామకాలు జరుగుతాయని తప్పకుండా మైనారిటీలకు రావాల్సిన వాటా, కోటా వస్తుంది. మేము తీసుకున్న నిర్ణయంతో యూజీసీ కూడా తెలంగాణ ప్రభుత్వాన్ని అభినందించింది. ఎందుకంటే సరైన సమయంలోనే తెలంగాణ ప్రభుత్వం స్పందించింది, తప్పకుండా పేద విద్యార్థులకు విద్యను అందించే యూనివర్సిటీలలో ఖాళీలు పెట్టకూడదన్న ఆలోచనతో మేము ఆ నిర్ణయంతో ముందుకు వచ్చాము, తప్పకుండా ఈ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని నేను మీ ద్వారా వారికి చెప్పదలచుకున్నాను.

పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. ప్రజా పాలన మీరు ప్రగతి భవన్‌లో ఒకటే రోజు

మొదలు పెట్టారు. మీరు మాట్లాడారు, ఒక రోజు మీరు వచ్చి వెళ్లారు, మిగతా ఎవ్వరూ రాలేదు, అక్కడ ఎవరో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని అన్నారు. నేను వారికి సూచన చేయదలచుకున్నాను, ఎందుకంటే వారు రెండుసార్లు శాసన మండలి సభ్యునిగా పనిచేశారు, డాక్టరేట్ చదువుకున్నారు, వారికి పరిపాలన పట్ల అందులోనూ ఆనాటి ముఖ్యమంత్రికి కుడి భుజంగానో, ఎడమ భుజంగానో ఉన్నారు, ప్రభుత్వ నిర్ణయాలలో చాలాసార్లు ఉన్నారు. నేను మొదలు పెట్టిన రోజు స్పష్టంగా చెప్పాను మంగళవారం, శుక్రవారం ఇక్కడ ప్రజల తరపున ప్రభుత్వం ఉంటుంది. అక్కడ నేనే కాదు నా సహచర మంత్రులు ధనసరి అనసూయ (సీతక్క)గారు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గారు, కొండా సురేఖ గారు, పొన్నం ప్రభాకర్ గారు ఈ మంత్రులందరూ అక్కడికి వెళ్లడమే కాకుండా.... ఔట్ సోర్సింగ్ కాదు, ప్రతిపక్ష సభ్యులకు ఐఏఎస్‌లకు ఔట్ సోర్సింగ్ సభ్యులకు తేడా తెలియదేమో, ఎందుకంటే రిటైర్ అయినవారందరినీ సలహాదారులుగా పెట్టుకొని ఆ ఆలోచనతో మమ్మల్ని కూడా అట్లాగే అనుకుంటున్నారేమో! దివ్య అనే ఐఏఎస్ ఆఫీసరుకు పూర్తి స్థాయిలో బాధ్యతలు అప్పగించి అక్కడ నియమించాము, అంతేకాకుండా 12 శాఖల నుంచి 21 మంది అధికారులను నియమించాము. ప్రజా భవన్‌కు వచ్చే మెజారిటీ సమస్యలు ధరణి, హౌసింగ్ అంటే ఇది ఎవరి పాపం అధ్యక్షా, ఈ పాపాన్ని ఎవరు మూటకట్టుకున్నారు, ఆనాడు ఇందిరమ్మ ఇండ్లు మేము ఇస్తే పదేండ్లల్లో మీరు ఏ పేద వాడికి ఇళ్లు ఇవ్వకపోవడం వల్లనే కదా ఈ రోజు వేలాది మంది ప్రజలు ప్రజా భవన్ నుంచి పంజాగుట్ట వరకు లైన్లు కట్టింది, అందుకే కదా ట్రాఫిక్ జామ్ అయ్యేది. మీరు ఎన్నడూ ఆ గేట్ల దగ్గరికే రానివ్వలేదు కదా? 15 ఫీట్ల ముళ్ల కంచెలు వేసి, అడ్డం పెట్టి, పోలీసుల పహారాల మధ్య మీరు కాపలా కాసి తెలంగాణ వాడు ఎవ్వడూ ఆ వైపు కన్నెత్తి చూడకూడదని అడ్డుకొని కార్పొరేట్ కంపెనీ వాళ్లు, పెద్దపెద్ద కార్లు ఉన్న వారే లోపలికి బాజాప్తా వస్తుంటే తెలంగాణ బిడ్డలు, తెలంగాణ కోసం త్యాగం చేసిన వాళ్లు రోడ్డు పక్కన దోషుల్లాగ నిలబడి అర్థాకలితో చూస్తుంటే... పెద్ద పెద్ద కార్లల్లో లోపలికి వచ్చే వాళ్లకేమో రాజస్వాగతం పలుకుతుంటే వీళ్లను మాత్రం హీనంగా చూసిన రోజులు పోయి అక్కడ ఉండే 15 ఫీట్ల ముళ్ల కంచెలను డిసెంబర్ ఏడవ తారీఖునాడే బద్దలు కొట్టించాము.

4.30 సా. మా మిత్రుడు మాట్లాడుతూ 9వ తారీఖునాడు ప్రమాణ స్వీకారం చేస్తానని చెప్పి 7వ తారీఖునాడే ప్రమాణ స్వీకారం చేశారని చెప్పారు. వారు చెప్పింది నిజమే. 9వ తారీఖుకు బదులు 7వ తారీఖు నాడే నేను ప్రమాణ స్వీకారం చేయడానికి కారణం.. మా అందరికి ఒక ఆతృత ఏమిటంటే ప్రగతి భవన్ దగ్గర ఉన్న ముండ్ల కంచెలను వెంటనే బద్దలు కొట్టాలని చెప్పి ఆ ముండ్ల కంచెలను, గేట్లను బద్దలు కొట్టి తెలంగాణ బిడ్డల సంపదతో ఆ ప్రగతి భవన్ పేరు మీద గడీని నిర్మించుకొని దుర్మార్గమైన పాలనను అందిస్తున్న ఆనవాళ్లను నేలమట్టం చేయాలన్న ఆలోచనతో 9వ తారీఖునాడు ప్రమాణ స్వీకారం చేస్తామని అనుకున్న మేము 7వ తారీఖునాడు ఏ నిమిషంలో మేము ప్రమాణ స్వీకారాన్ని మొదలు పెట్టామో ఆ నిమిషంలోనే ఆ గేట్లను బద్దలు కొట్టి తెలంగాణ ప్రజలకు ప్రవేశం కల్పించిన సందర్భంగా తెలంగాణ పేద ప్రజల ఆనందం చూస్తే శ్రీలంకలో రాజసౌధం మీద శ్రీలంక ప్రజలు ఏ రకంగా ఆరోజు ప్రవర్తించారో ఇక్కడ కూడా అదే విధంగా తెలంగాణ ప్రజలు అక్కడికి వచ్చారు. ఇది కళ్ల ముందు జరిగిన చరిత్ర. అందుకే 9వ తారీఖున ప్రమాణ స్వీకారం చేద్దామని అనుకున్న మేము 7వ తారీఖునాడే ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ ముళ్ల కంచెలను బద్దలు కొట్టడానికే, ఆ ప్రగతి భవన్ గేట్లు బార్లా తెరిచి మా తెలంగాణ బిడ్డలు అందులోకి రావడానికి అవకాశం కల్పించడానికి కారణం - వాళ్ల రక్తాన్ని చెమటగా మార్చి కట్టిన పన్నులతో నిర్మించిన సౌధాలు అని తెలియజేస్తున్నాను. అవి ఏ సౌధాలని వారు అనుకుంటున్నారో మాకు తెలియదు కానీ మా ప్రజలకు అక్కడి నుంచి మంచి పరిపాలన అందించాలన్న ఆలోచన మాకు ఉన్నది కాబట్టే మేం ఆ ప్రగతి భవన్‌కు జ్యోతీరావు పూలే గారి పేరు పెట్టడం జరిగింది. బలహీన వర్గాలకు ఆరాధ్య దైవమైన, సామాజిక న్యాయానికి ప్రతీక అయిన జ్యోతీరావు పూలేగారి పేరును ఆ భవన్‌కు పెట్టి అక్కడి నుంచి మంచి పరిపాలన అందించాలనే ఆలోచన చేస్తున్నాం.

కనీసం వాళ్లనైనా లేదంటే ఆ నిర్ణయాన్నైనా ఈ బీఆర్ఎస్ పార్టీ అభినందిస్తుందని అనుకున్నాం కానీ ఎందుకో మరి వారికి అభినందించడానికి మనసు రాలేదు.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యులు వేముల ప్రశాంత్‌రెడ్డి గారి నుంచి అంతరాయం)

పాపం ఈ బీఆర్ఎస్ పార్టీ ఆదర్శ దైవం, వాళ్ల కుల దైవం కిరణ్ కుమార్‌రెడ్డి గారే ఉన్నట్టున్నారు. ఎందుకంటే వాళ్లకంటే ముందు కిరణ్ కుమార్‌రెడ్డి గారే ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి వారి వారసత్వాన్ని వీరు పుణికి పుచ్చుకున్నట్టున్నారు. ఏది మాట్లాడినా గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే ఆ ముండ్ల కంచెలను వేసిందని అంటున్నారు. ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే ముందు కిరణ్ కుమార్‌రెడ్డి గారి ప్రభుత్వమే అధికారంలో ఉన్నది. కిరణ్ కుమార్‌రెడ్డి గారు వాళ్లకు ఆదర్శ రాముడా అని నేను అడుగుతున్నాను.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

వాళ్ల అవగాహన ఈ విధంగా ఉన్నది. మేనేజ్‌మెంట్ కోటాలో వస్తే ఇవే ప్రాబ్లమ్స్ ఉంటాయి. చదువుకుంటే, కొంచెం మెరిట్ ఉంటే ఈ సమస్యలు ఉండవు. ఈ ప్రధాన ప్రతిపక్ష నాయకులు కొంచెం అవగాహన కల్పించుకోవాలి. గుంటూరులో చదువుకున్న వాసనలు ఇంకా పోయినట్లు లేవు. ఈ విధంగా తెలంగాణ చరిత్ర మసకబారిపోతే సానబట్టి, వెలికితీసి మట్టిలో మాణిక్యాలను బయటకు తేవాలనే ప్రయత్నం మా ప్రభుత్వం చేస్తున్నది. అందుకే ఈరోజు మేం ఈ విధానాలన్నింటిని కూడా ఒక బాధ్యతాయుతంగా ఒక యజ్ఞంగా మేము ముందుకు తీసుకెళుతున్నాము. ప్రధాన ప్రతిపక్షంగా వారు ఏ సూచననైనా చేయొచ్చు అని, ఓపెన్‌గా నన్ను కలవడానికి ఎవరైనా రావచ్చని చెప్పి స్వాగతం పలికాను. పాపం కొంత మంది ఎమ్మెల్యేలు సాంప్రదాయబద్ధంగా ముఖ్యమంత్రి గారిని కలిసి వాళ్ల నియోజకవర్గ సమస్యలను చెప్పుకుందామని నా దగ్గరికి వచ్చినప్పుడు తప్పనిసరిగా కలవడం జరుగుతుంది. నేను ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని. రాష్ట్రంలో 119 శాసనసభ సభ్యులు, 40 మంది శాసన పరిషత్తు సభ్యులు, 17 మంది లోక్‌సభ సభ్యులు, 7మంది రాజ్యసభ సభ్యులు కాకుండా మిగతా జిల్లా పరిషత్ ఛైర్మన్‌లు ఇంకా ఇతరులు కూడా ఉంటారు. మరీ ముఖ్యంగా ఈ శాసనసభలో ఉన్న సభ్యులు ఎవరు నన్ను కలవడానికి వచ్చినా వాళ్లకు సమయం ఇచ్చి వాళ్ల తీసుకొచ్చిన అంశాలను పరిగణనలోనికి తీసుకొని చేయగలిగింది ఏమైనా ఉంటే చేయాలనేది నా ఆలోచన. సొంత మనుషులను కూడా నమ్మకుండా వాళ్లను అనుమానించినట్లు, వాళ్లను ప్రశ్నించినట్లు, వాళ్లను అవమానపర్చినట్లు పత్రికలలో వార్తలు వస్తున్నాయి. నన్ను కలిసిన ఎమ్మెల్యేలు పత్రికా సమావేశాలు పెట్టుకొని వివరణ ఇచ్చుకునే పరిస్థితి వచ్చింది. నన్ను కలిసిన ఎమ్మెల్యేలను అలా అవమానించకండి, మేం వారి మాదిరిగా బురద జల్లము. గౌరవపూర్వకంగా, మర్యాదపూర్వకంగా సమస్యలను తీసుకొని వినతి పత్రాలు తీసుకొచ్చే శాసనసభ్యులెవరినైనా మా ప్రభుత్వం కలుస్తుంది, వాళ్లు చెప్పేది తప్పనిసరిగా వింటుంది. మా ప్రభుత్వం ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా కాదు. వారు అడిగే దానిని బట్టి ఉంటుంది. వాళ్ల లాంటి వాడు వచ్చి చార్మినార్ రాసివ్వమని అన్నారనుకో, ఆ చార్మినార్ రాసి ఇవ్వాలంటే గతంలో అలాంటివి జరిగి ఉండొచ్చు. కానీ ఇప్పుడు ఆ విధంగా జరగదు. ఇప్పుడు మా ప్రభుత్వం ప్రజలకు ఏమైనా మంచి జరుగుతుందని భావిస్తే తప్పనిసరిగా చేస్తుంది.

అదే విధంగా అక్బరుద్దీన్ ఓవైసీ గారు బిపిఎస్ స్కీం గురించి మాట్లాడటం జరిగింది. గౌరవ హైకోర్టులో "స్టే" ఉన్నది. సుప్రీం కోర్టులో ఉన్న ఇతర రాష్ట్రాలలో ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం కింద ఏమున్నదో అది పెట్టడం వలన ఆగింది. తప్పనిసరిగా అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడి ఈ విషయాలన్నింటిని పరిగణనలోనికి తీసుకొని తప్పకుండా వాటిని కూడా పరిష్కరిస్తాము.

చేయూత పెన్షన్‌లు వృద్ధుల అకౌంట్లలో పడటం లేదని అంటున్నారు. గత ప్రభుత్వంలో రెండు నెలలు ఆలస్యంగా చాలాసార్లు ఇచ్చారు. ఈసారి ఇప్పటికే 80శాతం ఓల్డ్ ఏజ్ పెన్షన్‌లు ఇవ్వడం జరిగింది, మిగతా 20శాతం కూడా ఈనెల 15వ తారీఖు లోపల ఆ పెద్ద మనుషులకు వాళ్ల

కుటుంబాలను ఆదుకోవడానికి వాళ్ల ఖాతాలలో పెన్షన్ డబ్బులు వేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యులు జనవరి నెల పెన్షన్‌లు వెయ్యలేదని పదే పదే చెప్పసాగారు)

మేం ప్రధాన ప్రతిపక్ష పార్టీ మాదిరిగా అబద్ధాలు చెప్పము. ఇప్పటివరకు కేవలం 20శాతం పెన్షన్‌లు మాత్రమే అకౌంట్లలో వేయాల్సి ఉన్నది. నేను పూర్తిగా అధికారిక సమాచారం తీసుకొని ఇక్కడి నుంచి మాట్లాడుతున్నాను. గతంలో జరిగినట్లుగా ఇప్పుడు జరగదు. అలాంటి వాటికి తావు ఉండకుండా గతపు ఆనవాళ్లను సమూలంగా మొత్తం మార్పు చేసే బాధ్యత మాది. ఈ బీఆర్ఎస్ పార్టీ ఆనవాళ్లు ఒక్కటి కూడా కనిపించకుండా చేయడం నాదే జిమ్మెదారి, నాదే బాధ్యత అని మీకందరికీ తెలియజేస్తున్నాను.

అదే విధంగా పదే పదే కాళోజీ కవిత్వం గురించి, వారి గొప్పతనం గురించి బీఆర్ఎస్ పార్టీ సభ్యులు చెబుతున్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారు వరంగల్, నల్గొండ, ఖమ్మం మూడు ప్రాంతాల నుంచి శాసన పరిషత్తు సభ్యునిగా నాకు తెలిసి రెండుసార్లు ఎన్నికయ్యారు. వారి సొంత ప్రాంతం వరంగల్ అని అనుకుంటున్నాను. వరంగల్‌లో కాళోజీ కళాక్షేత్రాన్ని మొదలు పెట్టి తొమ్మిదిన్నర సంవత్సరాలు అయిందో ఎన్ని సంవత్సరాలైందో నాకు తెలియదు గాని అది ఇప్పటివరకు పూర్తి కాలేదు. కాళోజీ గారి గురించి గొప్పగా చెబుతున్న మరియు ఈ ప్రస్తావన తెచ్చిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారికి నేను గుర్తు చేయదల్చుకున్నాను. కాళోజీ కళాక్షేత్రాన్ని మొదలు పెట్టింది ఎప్పుడు? ఈరోజుకు కూడా అది మొండి గోడలతో నిలబడింది. ఈ కళాక్షేత్రాన్ని కూడా పూర్తిచేసి కాళోజీ గారి గౌరవాన్ని నిలబెట్టే బాధ్యత మా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది. కేవలం తొమ్మిది నెలల్లో ప్రగతి భవన్‌ను కట్టుకోగల్గుతారు, అది వారు ఉండడానికి రాజసౌధం. అదే విధంగా ఎంత మంది అడ్డం పడినా వారి వాస్తు సరిగా లేదనో, వారి దశ, దిశ మార్చుకోవడానికో సచివాలయాన్ని ఆగమేఘాల మీద పూర్తి చేసుకున్నారు, బాగానే ఉంది కానీ కాళోజీ కళా క్షేత్రాన్ని ఎందుకు పూర్తి చేయలేదని ప్రజలు అడుగుతున్నారు. కాళోజీ కళాక్షేత్రం ప్రజల సంపద కాబట్టి ప్రజలకు సమాధానం చెప్పాలి. ఇది తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవం కాదా అని అడుగుతున్నాను. కాళోజీ కళాక్షేత్రాన్ని కూడా తొమ్మిదిన్నర సంవత్సరాల సమయం ఇచ్చినా పూర్తి చేయలేని ప్రతిపక్షం మమ్మల్ని అది చేయలేదు, ఇది చేయలేదు అని మాట్లాడుతున్నారు. జీడిగింజను ఏంది నీ సంగతని అడిగింద్రంట, నాకేంటి సిగ్గు, నేను మొత్తం నల్లగనే ఉన్న కదా ఎటు పక్క చూసినా అని అన్నదంట. ఈ ప్రధాన ప్రతిపక్ష పార్టీ వ్యవహారం కూడా అలాగే ఉన్నది.

ప్రాజెక్టులకు సంబంధించి కొంచెం వివరంగా మాట్లాడుకోవాలి. ఎందుకంటే అయిదు సంవత్సరాలు హరీష్‌రావు గారు, అయిదు సంవత్సరాలు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు సాగునీటి పారుదల శాఖ మంత్రులుగా పనిచేశారు. ఇక వారికున్న అనుభవం, వారికున్న జ్ఞానం, వారికున్న మేధో సంపత్తి గురించి వారి మాటల్లోనే మనం చాలాసార్లు విన్నాము.

(అధికారపక్షానికి చెందిన సభ్యులు.. వారిద్దరు ఇంజనీర్లు అని అన్నారు)

వాళ్లే ఇంజనీర్లు, వాళ్లే డాక్టర్లు, వారు 80వేల పుస్తకాలు చదివి వారి మేధస్సుతోని ప్రాజెక్టులను నిర్మించారు. మేడిగడ్డ కడితే మేడిపండు అయింది. అన్నారం సంగతి నేను చెప్పాల్సిన పని లేదు. సుందిళ్ల ఎప్పుడు ఏమైతదో తెలియదు. పంపుసెట్లు ఏమయ్యాయో తెలియదు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి మీద చర్చ వచ్చినప్పుడల్లా కృష్ణా నది జలాలను, ప్రాజెక్టును కేంద్రానికి అప్పజెప్పారని ఈ ప్రధాన ప్రతిపక్ష పార్టీ మాట్లాడుతున్నది.

4.40 సా. నిజంగానే ఈ ప్రాజెక్టుల మీద జరిగిన అవకతవకలు కావచ్చు, తప్పిదాలు కావచ్చు. వాటిని ఎట్లా సవరించుకోవాలి, ఎట్లా ముందుకెళ్లాలి, ప్రాజెక్టులను ఎలా కాపాడుకోవాలని ఆలోచిస్తున్నాం. గతంలో రూ.80,000కోట్ల ప్రాజెక్టుకు లక్షకోట్ల అవినీతి ఎలా జరుగుతుందని మేధావులు మాట్లాడారు. రూ.1,47,000కోట్ల అంచనాలకు ఇప్పటికే

రూ.97,500కోట్లు కాంట్రాక్టర్లకు పేమెంట్స్ చేశారు. ఇంకా పదివేల కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. రూ.97,500కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరంలో 90,000 ఎకరాలకు కూడా నీళ్లు అందలేదన్న మాట వాస్తవం కాదా? నిజం ఇట్లా ఉంటే ఈరోజు ఇంకా మమ్మల్ని ఏదో నిందించాలనే ప్రయత్నం చేయడం ఇదేమైనా సమంజసమేనా? దీనిమీద ఎక్కువ వివరాలకు వెళ్లదలచుకోలేదు. మా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు దీనికి సంబంధించి పూర్తిస్థాయిలో విజిలెన్స్ నివేదిక గానీ, దీనికి సంబంధించిన అంశాలన్నీ కూడా ప్రస్తావిస్తారు. నిన్న, మొన్నటి విజిలెన్స్ నివేదిక ఆధారంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. తమరు అనుమతి ఇస్తే వాటన్నింటిని కూడా వారు ఈ సభలో ప్రస్తావిస్తారని నేను భావిస్తున్నాను.

కృష్ణా నదీ జలాలకు సంబంధించి కృష్ణా ప్రాజెక్టులను అప్పజెప్పారని, కాంగ్రెస్ పార్టీ రాగానే కృష్ణా ప్రాజెక్టులను కాకి ఎత్తుకు పోయిందని, లేకపోతే కేంద్రానికి మేమేదో వ్రాసి ఇచ్చామని అంటున్నారు. అసలు వారు ఏమి మాట్లాడు తున్నారు? అసలు బాధ్యత అనేది ప్రతిపక్ష పార్టీగా ఒక్క శాతమైనా వారు నిర్వహిస్తున్నారా? కృష్ణా నదీ జలాల మీద ఏర్పాటు చేసిన Krishna River Management Board(KRMB)ని 2014 రాష్ట్ర పునర్ విభజన చట్టాల్లో స్పష్టంగా పొందుపరిచారు. ఆరోజు నేను గానీ, మా ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు గానీ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు గానీ, ఇక్కడ ఉన్నవాళ్లం ఎవరం కూడా ఎంపీలం కాదు. ఈ పునర్ విభజన చట్టంలో ప్రతి పదం నన్నే అడిగి, మేమే వ్రాసి, మేమే తీర్చిదిద్దామని ఏరోజు చెప్పుకోలేదు.

ఆరోజు సభలో సభ్యులెవరు అధ్యక్షా.....

శ్రీ టి. హరీష్ రావు (మైకు లేకుండా):- కాంగ్రెస్ పార్టీ ....

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:- అధ్యక్షా, ఆ బిల్లు వచ్చినప్పుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ఎంపిగా ఉన్నారు. ఇటు లోక్‌సభలో గానీ, అటు రాజ్యసభలో కేశవ రావు గారు గానీ ఆ అంశాన్ని అభ్యంతరం పెట్టాల్సిన సందర్భంలో ఈ బిల్లుని మేమే పాస్ చేయించాం, మేమే తెచ్చినాం, దీనిని వ్రాసేటప్పుడు అందరూ మాతోనే మాట్లాడారు, మొత్తం నా సూచనల మేరకే వ్రాశారని చెప్పారు. ఆరోజు రాపిచ్చింది, వ్రాసింది చంద్రశేఖర్ రావు గారే అయితే, ఒకవేళ అందులో లోపమే ఉంటే, ఆ లోపాలకు బాధ్యులెవరు అధ్యక్షా? ఈనాడున్న ప్రతిపక్ష నాయకుడు ఆ లోపాలకు బాధ్యుడు కాదా అని మీద్వారా వారిని అడగదలచుకున్నాను.

2014 నుండి 2023 వరకు Krishna River Management Board (KRMB) సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడల్లా ఉమాభారతి గారు మంత్రిగా ఉన్నప్పుడు చంద్రశేఖర్ రావు గారు వెళ్లారు. వివిధ సందర్భాల్లో వారే అధికారికంగా వెళ్లారు. ఆ సమావేశాలకు మా ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని గానీ, నన్ను గానీ ఇంతవరకు పిలవలేదు, మేము పోలేదు. స్పష్టంగా తెలంగాణ హక్కులను కాపాడటానికి మేము కొట్లాడుతుంటే మా కాళ్లల్లో కట్టెలు పెట్టి మమ్మల్ని బోర్లపడేయాలని వారి తాపత్రయం ఏంది అధ్యక్షా? గుంజుకుంటామని ఎవరన్నారు అధ్యక్షా? నరేంద్ర మోడీ గారు గుంజుకుంటామన్నారు. వీరు ధర్నాలు చేయాలంటే ఎక్కడ చేయాలి అధ్యక్షా? నరేంద్రమోదీ నల్లగొండలో ఉంటాడా? ఎక్కడ ఉంటాడు అధ్యక్షా? ఢిల్లీలో ఉంటాడు. చాతనైతే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు, తన్నీరు హరీష్ రావు గారు, కల్వకుంట్ల తారక రామారావు గారు ముగ్గురు పోయి జంతర్‌మంతర్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేయమనండి, వారిని పోలీసులు తీసుకువెళ్లకుండా, వారు అమరులు అవ్వడమో, లేకపోతే హక్కులను సాధించడం వరకు ఈ ప్రభుత్వం అండగా నిలబడుతుంది. నరేంద్ర మోదీ తప్పిదాల మీద, వారి దౌర్జన్యాల మీద ధర్నా చేయమని చెప్పండి. కానీ, నరేంద్ర మోదీతో కొట్లాడే మా కాళ్లల్లో కట్టె పెట్టి బోర్ల పడేస్తే ఎట్లా అధ్యక్షా. అదేవిధంగా ఎన్నికల రోజు ఇక్కడ పోలింగ్ జరుగుతుంటే పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి ఏకె-47 తుపాకులతో పోలీసులను నాగార్జున సాగర్ డ్యామ్‌కు పంపించడం జరిగింది. నాగార్జున సాగర్ నూటికి నూరు శాతం మన భూభాగంలో ఉంది. మన ప్రాంతం లోపలికి వచ్చి తుపాకులు పెట్టి ప్రాజెక్టులను ఆక్రమించుకుంటున్నాడంటే, వారి సహకారం

లేకుండా వస్తరా అధ్యక్షా? ఇంటిదొంగల సహకారం లేకుండా జగన్‌మోహన్ రెడ్డి గారు లోపలికి వచ్చి నాగార్జున సాగర్ డ్యామ్ మీద పహారాలు కాచే పరిస్థితి వస్తుందా అధ్యక్షా? వాళ్లు పెట్టిన పులుసు తిని నీరిచ్చిన అలుసు వల్లే కదా ఈరోజు ఈ పరిస్థితి వచ్చింది.

ఆరోజు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు రాయలసీమకు వెళ్లినప్పుడు, ఈనాటి మంత్రి శ్రీమతి రోజా గారు పెట్టిన రాగి సంకటి, రొయ్యల పులుసు తిని రాయలసీమను రతనాల సీమగా చేస్తామని చెప్పి మాట ఇచ్చి, పేచీలు లేవు, భేషజాలు లేవు మీరు కొట్టుకపోండని చెప్పారు. వారు కొట్టుకపోయారు. ఇప్పుడు మేము వచ్చాకా అట్లెట్ల కొట్టుకపోతాడంటే, బాధ్యత ఎవరు వహించాలి? వారి కళ్లముందే కదా ముచ్చుమర్రి ప్రాజెక్టును చంద్రబాబు కట్టింది. నీ కళ్లముందే కదా రాజశేఖర్ రెడ్డి పోతిరెడ్డిపాడును 44,000 క్యూసెక్కులకు పెంచి తరలించుకుపోయింది. నీ కళ్లముందే కదా, నీ ఇంట్లో పంచభక్ష పరమాన్నాలు జగన్‌మోహన్ రెడ్డి గారికి పెట్టి జి.ఓ. నెం.203కు నీ ఇంట్లోనే పునాదులు వేసి, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌కు ప్రగతిభవన్‌లో కేసిఆర్ గారి డైనింగ్ టేబుల్‌మీద పునాదిరాయి పడ్డది. పునాదిరాయి వేసింది వారే కదా. ఒక్కో రోజుకి ఎనిమిది టిఎంసిల నీటిని తరలించుకుపోవడానికి అనుమతినిచ్చింది, టెండర్లు పిలిచింది, కాంట్రాక్టర్లకు అప్పజెప్పింది పనులు పూర్తి చేసింది వారు అధికారంలో ఉన్నప్పుడే కదా. కృష్ణా నదీ జలాలు మహారాష్ట్ర, కర్ణాటక దాటి మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల నుండి పాలమూరులోని అలంపూర్‌కు ఎంటరై తుంగభద్ర నదిలోకి వచ్చే నీళ్లు, తుంగభద్ర నుండి సుంకేసులకు వచ్చిన నీళ్లు, జూరాల నీళ్లు కలిసి ప్రయాణమై పాలమూరు జిల్లానుండి మొదలై రాయలసీమకు పోయి నంద్యాల నుండి తిరుక్కొని శ్రీశైలం ప్రాజెక్టు మీదకు వచ్చినప్పుడు, శ్రీశైలం ప్రాజెక్టు కొంత తెలంగాణలో ఉంటే కొంత ఆంధ్రాలో ఉంది. అంతకు ముందు ప్రాజెక్టులు లేవు. అంతకుముందు పోతిరెడ్డి ప్రాజెక్టు 11000 క్యూసెక్కులే ఉండే. అది 44,000 క్యూసెక్కులకు పెరిగింది. అంతకుముందు లేని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్, ఈరోజు ఎనిమిది టిఎంసిలను తరలించడానికి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కట్టారు. ముచ్చుమర్రి నుండి అర టిఎంసిని తీసుకువెళ్లడానికి కట్టారు. మొత్తం కలిపి రోజుకు 12 నుండి 12.5టిఎంసిలు. ఒక్కనెల రోజులు మనం కళ్లు మూసుకుంటే శ్రీశైలంలో బురద కూడా ఉండదు.

రాయలసీమ లిఫ్ట్‌ను 797ఎఫ్ఆర్ఎల్ దగ్గర కట్టారు. కుండను ఇలా నిలబెడితే, కుండ సైడుకు పొక్కపెట్టలేదు, కుండ కింద పొక్కపెట్టాడు. నీళ్లు పిలిచి పంచభక్ష పరమాన్నాలు పెడితే, జగన్ మోహన్ రెడ్డి గారు నీళ్ల కింద బొక్క పెట్టాడు. బొక్కపెట్టి మొత్తం తరలించుకుపోతుంటే మిన్నకుండా ఉన్న వారు ఈరోజు మాట్లాడుతారు. నేను మిత్రుడు హరీష్‌రావు గారిని సూటిగా అడుగుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు (మైకు లేకుండా):- సార్, సార్.........

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:- అధ్యక్షా, రాజకీయాలను పక్కకు పెట్టండి. ఈరోజు రాయలసీమ జిల్లాల్లో ఉన్న...... స్పీకర్ గారి అనుమతి తీసుకొని మీకు అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా చెప్పండి. I am not yielding. స్పీకర్ గారు మీకు మైకు ఇస్తారు, నేను కాదు మీకు మైకు ఇవ్వాల్సింది. అధ్యక్షా, ఈరోజు మన భూభాగంలో ఉన్న నాగార్జున సాగర్ మీదకు జగన్‌మోహన్ రెడ్డి గారు తుపాకులతో వచ్చి ఆక్రమించుకుంటూ ఉంటే చేతగాక, చేతగాని సన్నాసుల్లాగా ఇక్కడి ప్రభుత్వం చూస్తూ ఉంటే.. రాయలసీమకు ప్రాజెక్టుల నుండి నీళ్లు తరలించుకుపోతుంటే ఎవరు అడ్డుకోవాలి అధ్యక్షా? ఒక పక్కన వారు ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటుంటే నీళ్లు ఇక్కడ..... ఆనాడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు కొట్లాడి నల్లగొండ జిల్లాలో ఉన్న ఫ్లోరైడ్‌ను పారద్రోలాలని, అక్కడి బాధితులను ఆదుకోవడానికి ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టును మంజూరు చేయించారు. Rajiv Gandhi Tiger Reserve Forestలో పర్యావరణ అనుమతులు లేకపోతే టన్నెల్ బోర్ మిషన్‌తో ఆ గుట్టను త్రవ్వి నీళ్లు తేవాలని 42 కిలోమీటర్ల టన్నెల్‌ని మొదలు పెట్టించి 2014 వరకు 32కిలోమీటర్ల టన్నెల్ తవ్వారు. తెలంగాణ వచ్చాకవారికి అప్పజెప్పితే మిగతా పది కిలోమీటర్లు సంవత్సర కాలంలో పూర్తి చేయాల్సిన దానిని

పది సంవత్సరాల్లో 1.5కిలోమీటర్లు పూర్తి చేశారు. ఇంతకంటే చేతగాని తనంతో తెలంగాణ ద్రోహి ఎవరైనా ఉంటారా? ఒకవేళ ఆ ప్రాజెక్టు పూర్తయి ఉంటే నల్లగొండ జిల్లాలో 3.64లక్షల ఎకరాలకు గ్రావిటీ ద్వారా నీళ్లు వచ్చే ప్రాజెక్టును పడావు పెట్టి ఈరోజు వారు వదిలేయడం వల్ల నల్లగొండ జిల్లా ప్రజల మీదవారు మరణ శాసనం వ్రాశారు. అదేవిధంగా కల్వకుర్తి లిఫ్ట్‌ను ఈనాటికి పూర్తి చేయలేదు.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో రూ.27,000కోట్లు ఖర్చు పెడితే గుంట భూమికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఈరోజు కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి, ఎస్ఎల్‌బిసి ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి అయితే కూడా ఒక్కో రోజుకి మనం రెండు టిఎంసిల నీటిని కూడా తీసుకోలేము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పూర్తి చేసుకున్న ప్రాజెక్టులు ఒక్కో రోజుకి 12.5టిఎంసిల నీళ్లు తరలించుకుపోవడానికి ఉంటే తెలంగాణలో కృష్ణా నదిమీద కట్టిన ప్రాజెక్టులు మొత్తం కలిపి రెండు టిఎంసిలు కూడా కాదు. పది సంవత్సరాలు అవకాశం ఇచ్చినా, ఈ పాలమూరు-రంగారెడ్డి గానీ, కల్వకుర్తి ప్రాజెక్ట్ గానీ, లేకపోతే ఎస్ఎల్‌బిసి పూర్తి చేయకపోవడానికి వీళ్లు కారణం కాదా అధ్యక్షా?

4.50 సా. ఇంత అన్యాయం ఉమ్మడి రాష్ట్రంలో కూడా తెలంగాణ ప్రాంతానికి జరగలేదు. వీళ్ళ పాలనలో తెలంగాణ ప్రజల పట్ల, కృష్ణానదీ జలాల మీద మరణ శాసనం రాశారు. మీకేమైనా చిత్తశుద్ధి ఉంటే మేము చేసే ప్రయత్నంలో, మేము చేస్తున్న పోరాటంలో రాజకీయాలు ప్రక్కన పెట్టి ముందుకు రావాలి కానీ మా కాళ్ళల్లో కట్టె పెట్టి క్రింద పడేస్తే ఏమొస్తది? వీళ్ళకి అధికారం వచ్చుడు సంగతి దేవుడెరుగు కానీ వారి రాజకీయ స్వార్ధం కోసం తెలంగాణ రైతుల జీవితాలతో చెలగాటం ఆడుకున్నారు. ఇదా వీళ్ళ నుంచి ఆశించేది? ప్రజలు వీళ్లకు పదేళ్ళు అధికారం ఇచ్చినా ఇంకా అధికార దాహం తీరలేదు. సెంటిమెంటును రెచ్చగొట్టాలి, దానికి ఆయింట్‌మెంట్ పూయాలి, వచ్చే ఎన్నికలలో డబ్బాలో ఓట్లు వేసుకోవాలనే ధ్యాస తప్ప ఈ సమస్యని ఎట్లా ఎదుర్కోవాలి, ఈ సమస్య పరిష్కారానికి కలిసి వస్తామనే ఆలోచన ఎందుకు వీళ్లకి రావడం లేదని మీద్వారా వారిని అడుగుతున్నాను. ఇంత కీలకమైన అంశాన్ని ఈరోజు సభలో ఉండి చర్చించి వారి అనుభవమంతా రంగరించి వారు చదివిన 80 వేల పుస్తకాల జ్ఞానాన్ని మాకు కొంతైనా పంచితే ఈ ప్రభుత్వం సరైన దిశగా ఇంకా వేగవంతంగా పనిచేయడానికి ఉపయోగపడుతుంది కదా అధ్యక్షా. వారేమో రారు. వీరేమో నిజాలు మాట్లాడరు. ఇది వాళ్ళ ఆలోచన.

ఈరోజు కృష్ణానది జలాల గురించి మిత్రులు పదే పదే ప్రస్తావిస్తున్నారు. అసలు కృష్ణానదీ జలాలను వారికి అప్పజెప్పింది ఎవరు అధ్యక్షా? 2015 సంవత్సరంలో వెళ్ళి సంతకం పెట్టి వచ్చిందెవరు, వీళ్ళు కాదా? అప్పుడు వారే సాగునీటి శాఖ మంత్రి కాదా (శ్రీ హరీష్‌రావుని ఉద్దేశించి)? మురళీధర్ రావు గారు ఇ.ఎన్.సి కాదా? సాగునీటిపారుదల శాఖ సలహాదారు విద్యాసాగర్ గారు వాళ్ళ పార్టీ సభ్యుడు కాదా? వీళ్ళందరూ వెళ్ళి 811 టిఎంసిల నికర జలాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తే ఆనాడు తెలంగాణ ప్రాంతంలో 68% క్యాచ్‌మెంట్ ఏరియా ఉంటే, ఆ 68% నీళ్ళ వాటా మాకు రావాలని కొట్లాడాల్సింది పోయి 811 టిఎంసిలలో 512 టిఎంసిలు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తే, వీళ్ళు అధికారికంగా సంతకం పెట్టి మన తెలంగాణ రైతుల హక్కులను వారికి ధారాదత్తం చేసి తెలంగాణకు కేటాయించిన 299 టిఎంసిలకు సంతకం పెట్టి వచ్చిందే వాళ్ళు. ఇంకా కూడా అబద్ధాలతో బుకాయించాలి అనుకుంటున్నారు.

నామా నాగేశ్వర రావు గారు, ఖమ్మం జిల్లా ఎం.పి. పాపం ఆయనకి తెలియక నిన్న పార్లమెంటులో ఒక ప్రశ్న అడిగారు. దానికి పార్లమెంటులో జలశక్తి మంత్రి సమాధానం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఒప్పుకుని సంతకాలు పెట్టినందుకు నీటి కేటాయింపులు చేశాము, ఇద్దరూ కలిసి సంతకం పెట్టారు, సంతకం ప్రకారం 2015-16 సం.లో 512.04 టిఎంసిలు ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చాము, తెలంగాణకు 298.96 టిఎంసిలు ఇచ్చామని లోక్‌సభలో మంత్రిగారు సమాధానం చెప్పారు. 2014 జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే సంవత్సరం తిరిగే లోపల 18th & 19th June 2015 సం.లో వీళ్లు పోయి సంతకాలు పెట్టారు. మొదటి సంవత్సరంలో

ఒకవేళ తెలిసో తెలవకనో, అవగాహన ఉండో లేకనో అధికారంలోకి వచ్చిన ఆనందంలో ఏడ సంతకం పెడుతున్నామో చూసుకోక పెట్టారు అనుకుంటే సరే మనమేదైనా అనుకోవచ్చు. కానీ మళ్ళీ 2016-17 సం.లో దాని ప్రకారమే 21 జూన్, 2016 నాడు ఒకసంతకం పెట్టారు అధ్యక్షా. 2017-18 లో మళ్ళీ 7th meeting of Board held on 04-11-2017, ఇట్లా 2023-24 సంవత్సరం వరకు కూడా సేమ్ సంతకాలు పెట్టారు. ఇదిగో ఇదే అధ్యక్షా నిన్న పార్లమెంటులో కేంద్ర జలశక్తి మంత్రి సమాధానం ఇచ్చిన పేపరు (పేపరును స్పీకరుగారికి చూపిస్తూ). ఇది నేనో ఇంకెవరో చేసింది కాదు. వాళ్ల పార్టీ నాయకుడు నామా నాగేశ్వర రావు గారు లోక్‌సభలో అడిగితే వారికే జవాబు ఇచ్చారు అధ్యక్షా. దీనికి ఏమి జవాబు చెపుతారని నేను మిత్రులు హరీష్‌రావు గారిని అడుగుతున్నాను. దీనికి ఏమి జవాబు చెబుతావు?

(మైకు ఇవ్వండి చెబుతాను .. అని శ్రీ టి. హరీష్‌రావు అన్నారు)

తెలంగాణ జల హక్కులని సర్వం ధారాదత్తం చేసి సంతకాలు పెట్టి తెలంగాణ ప్రజల హక్కుల మీద మరణ శాసనం రాసిన మీరు ఇప్పటికైనా తప్పు తెలుసుకొని మేము చేస్తున్న ప్రయత్నంలో కలిసివస్తారేమో అని అనుకున్నాము కానీ ఇంకా కూడా ఇదే విధానం కొనసాగిస్తే ఈసారి అక్కడ కూడా ఉండరయ్యా. అక్కడెక్కడో ఉంది కదా నాంపల్లి దర్గానో లేకపోతే బిర్లా మందిరో, అక్కడికెళ్తారు అధ్యక్షా.

అదేవిధంగా పదే పదే మా మిత్రులు, సోదరులు వరంగల్ గురించి చాలా సార్లు మాట్లాడుతూ ఉంటారు. ఒక్క నిమిషం మీరు అవకాశం ఇస్తే ఒక జి. ఓ కాపీని ఇస్తాను, వారి గొప్పతనం గురించి చెప్పదలచుకున్నాను అధ్యక్షా. అధ్యక్షా ప్రొఫెసర్ జయశంకర్ మీకందరికీ తెలుసు. వారొకవేళ మర్చిపోయినా మనందరం మర్చిపోలేము. ఆయన తెలంగాణ సిద్ధాంత కర్త. ఆయన గ్రామం అక్కంపేట్. పరకాల శాసనసభ నియోజకవర్గంలో ఉంటుంది ఆ గ్రామం. వారు పుట్టి పెరిగిన అక్కంపేట్ విలేజ్‌ను రెవెన్యూ విలేజ్ క్రింద కూడా వారు ప్రకటించలేదు. ధరణి తెచ్చినాం, దందాలు చేశామని చెపుతారు తప్ప కనీసం జయశంకర్‌గారు పుట్టి పెరిగిన ఊరు, ఆయన చివరి కోరిక రెవెన్యూ విలేజ్‌గా అక్కంపేట్‌ను మార్చమని కోరుకుంటే తొమ్మిదిన్నర సంవత్సరాలైనా ప్రొఫెసర్ జయశంకర్‌గారి సొంత ఊరిని తెలంగాణ రాష్ట్ర చిత్రపటం మీద రెవెన్యూ విలేజ్‌గా కూడా గుర్తించక ఒక అనాధలాగా వదిలేస్తే మా ప్రభుత్వం వచ్చిన తరువాత జి.ఓ.ఆర్.టి.నెం.5 తేది 07.12.2023, అంటే డిశంబరు ఏడవ తారీఖునాడు అధికారం చేపట్టిన మరుక్షణం ప్రొఫెసర్ జయశంకర్‌గారి సొంత ఊరును రెవెన్యూ విలేజ్‌గా ప్రకటించి ఆ సిద్ధాంత కర్తను గౌరవించిన చరిత్ర మా ప్రభుత్వానిది. వారి గ్రామాన్ని రెవెన్యూ విలేజ్‌గా తీర్చిదిద్దింది మా ప్రభుత్వం. ఈ గొప్ప వ్యక్తులను మేమెప్పుడూ చిన్న చూపు చూడలేదు. వారు పార్టీ పెట్టుకున్నప్పుడు వారికి నిలువ నీడనిచ్చిన కొండా బాపూజీ జలదృశ్యాన్ని వాళ్ళ పార్టీ ఆఫీసుకిస్తే కనీసం ఆయన చనిపోయినపుడు చివరి చూపుకు కూడా వారిని చూడటానికి, వారి కుటుంబాన్ని పరామర్శించడానికి పోలేదు. అలాంటి మీరు తెలంగాణ గొప్పతనాన్ని గురించి, తెలంగాణ త్యాగాల గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుంది. వీళ్లని చూస్తే వీళ్ళను మాతోని పోల్చుతున్నారేంటని దయ్యాలు కూడా సిగ్గుపడేటట్లే ఉన్నాయి. అవి కూడా వీళ్లని చూస్తే కొంచెం వెనుకా ముందూ అయ్యేటట్లున్నాయి.

అదేవిధంగా కొమరం భీం. ఎవరు అధ్యక్షా కొమరం భీముడు? "జల్ జమీన్ జంగిల్" అని ఆరోజు ఆదివాసీల కోసం యుద్ధం చేసిన పోరాట యోధుడు. మన స్ఫూర్తి ప్రదాత. కొమరం భీం ఘాట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించి దాన్ని పూర్తి చేయక గాలికి వదిలేశారు. అక్కడ 30 ఇళ్ళు మంజూరు చేసి కొమరం భీం వారసులకు అక్కడ ఇళ్ళు కట్టించడానికి వీళ్ళు తొమ్మిదిన్నర సంవత్సరాలు నిధులు ఇవ్వకపోతే ఒక ఆరు మంది వారి సొంత డబ్బులతో ఇళ్ళు కట్టుకున్నారు. ఒక ఆరు మంది మాకు వద్దని పునాదులు వేయలేదు. మిగతా 18 మంది నిధులు లేకమొండి గోడలతో నిలబడితే మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కొమరం భీం వారసులకు ఇళ్ళు కట్టించడానికి రూ.10 కోట్లు

మంజూరు చేసి ఆ ప్రాంతాన్ని మొత్తం అభివృద్ధి చేయాలని 7వ తారీఖు నాడు మేము నిర్ణయం తీసుకున్నాము.

ఇంద్రవెల్లి – ఇంద్రవెల్లి అంటేనే రోమాలు నిక్కబొడుచుకుంటాయి. దళితులు, గిరిజనులు, ఆదివాసీలు పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ ప్రపంచం ముందు నిటారుగా నిలబడి నేలకొరిగారు తప్ప ఎవరికీ లొంగలేదు, వంగలేదు. అట్లాంటి ఇంద్రవెల్లిని తొమ్మిదిన్నర సంవత్సరాలలో ఒక స్మృతివనం క్రింద మారుద్దాం, ఒక స్ఫూర్తినిచ్చే పుణ్యక్షేత్రంగా చేద్దామని ఏరోజైనా ఆలోచన చేశారా అధ్యక్షా? మేము ఆలోచన చేశాం. ఎకరం భూమిని కేటాయించాము, కోటి రూపాయలతో స్మృతివనం చేసి పోరాట యోధులకు సముచితమైన స్థానం కల్పించడమే కాదు, ఆనాడు 1981 ఏప్రిల్ 21వ తారీఖునాడు నేలకొరిగిన కుటుంబాలను వెతికి వెతికి ఎక్కడున్నారో వారిని చేరుకుని వారికి ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకోవడానికి ఇంటి స్థలంతోపాటు ఇళ్ళు కట్టుకోవడానికి ఐదు లక్షల రూపాయలు ఆ కుటుంబాలకు ఇచ్చి ఆదుకున్న చరిత్ర మాది.

5.00 సా. అధ్యక్షా, మా ప్రభుత్వమే, మా పార్టీనే త్యాగాలకు నిలయం అధ్యక్షా. మా పార్టీ చేసిన త్యాగాలతో పోలిస్తే, పదేపదే మా పార్టీ గురించి, మా నాయకుల గురించి మాట్లాడుతున్నారు. అసలు ఏమైనా పోలికుందా? అసలు ఈ పార్టీని నడిపింది ఎవరు? ఈ పార్టీకి అధ్యక్షులు ఎవరున్నారు? ఈ పార్టీ జండాను మోసిందెవరు? మహాత్మాగాంధీ నుండి మొదలుపెడితే, సర్దార్ వల్లభాయ్ పటేల్, భగత్ సింగ్ వరకు, సుభాష్ చంద్రబోస్ వరకు ఈ పార్టీని నడిపించిన చరిత్ర ఉంది. ఈ పార్టీ నాయకురాలిగా, ఈ దేశం కోసం ప్రాణాలర్పించిన శ్రీమతి ఇందిరా గాంధీ, శ్రీ రాజీవ్ గాంధీ గార్లు ఈ పార్టీకి అధ్యక్షులుగా పని చేశారు. రాజీవ్ గాంధీగారు చనిపోయిన తరువాత ఎన్నిసార్లు అధికారంలోకి వచ్చినా, కుర్చీ ఎక్కకుండా, పదవీ త్యాగం చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ గార్ల చరిత్ర మా పార్టీకి ఉంది. కాని ఒక్క రోజైనా, ఒక్క గంటైనా, ఒక్క నిమిషమైనా ఈ కుటుంబం పదవులకు దూరంగా ఎప్పుడైనా ఉన్నదా అధ్యక్షా? మీరు పదేపదే కాంగ్రెస్ పార్టీని కుటుంబ పాలన, కుటుంబ పాలన అంటుంటారు. మాది త్యాగాలు చేసిన కుటుంబం. మా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిగారు ఆనాడు మంత్రిపదవి త్యాగం చేస్తే, మళ్లీ తెలంగాణ వచ్చేవరకు పదవి తీసుకోలేదు. త్యాగం అంటే అది. వాళ్లు మూడు నెలల కోసం త్యాగం చేసి, ఎలక్షను, కలెక్షను.. కలెక్షన్ రావాలనుకున్నప్పుడల్లా, రాజీనామా డ్రామాలు. ఖర్చులకు నగదు కావాలంటే, నగదు బదిలీ పథకం పెట్టాలంటే, రాజీనామా చేయడం, ఎన్నికలు పెట్టడం. త్యాగానికి పేరు మా వెంకట్‌రెడ్డి. ఆయన తెలంగాణ రాష్ట్రం వచ్చేవరకు మంత్రి పదవి తీసుకోనన్నాడు. ఉమ్మడి రాష్ట్రంలో తీసుకోలేదు. మళ్లీ తెలంగాణ వచ్చినంకనే మంత్రి పదవి చేపట్టిండు. మీలాగా కాదు, మూడు నెలల తర్వాత వచ్చి కుర్చీలో కూర్చోవడానికి. ఆ అలవాటు ఇక్కడ లేదు. కాబట్టి మీకు అసలు మాట్లాడే అర్హత ఎక్కడిది?

అలాగే గూడ అంజన్న గురించి మీకందరికీ తెలుసు. దొరేందిరో, దొర పీకుడేందిరో అని నినదించిన గొప్ప కవి. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాడు. గ్రామగ్రామాన దళితుల్లో చైతన్యం తీసుకువచ్చాడు. గూడ అంజన్న క్యాన్సర్ వచ్చి చనిపోయే ముందు ఆయన కోరిన చివరి కోరిక ఏంది అధ్యక్షా? పక్షవాతంతో బాధపడుతూ, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చూడాలని ఆయన చివరి కోరిక కోరుకున్నాడు. మొదట అంజయ్యను పరామర్శించడానికి కేసీఆర్‌గారు వస్తున్నారని, ముఖ్యమంత్రిగారు వస్తున్నారని వారికి సమాచారం అందింది. కాని చివరికి వారు రావడం లేదని వారి భార్య హేమమాలిని గారికి సమాచారం అందించారు. గూడా అంజన్న చివరి కోరిక. ఒక్కసారి కేసీఆర్‌గారిని కలవాలి, పలకరించాలని. కాని గూడ అంజన్నను పరామర్శించడానికి కూడా రాజసౌధంలోంచి వీళ్లు బయటకు రాలేదు. అంటే ఈ తెలంగాణ సమాజంలో కవులకు, కళాకారులకు వీళ్లిచ్చిన గౌరవము, మర్యాద ఇది! గూడ అంజన్న పరిస్థితే ఇట్లుంటే, తెలంగాణలో పరిస్థితులు ఎట్లున్నయో మీరొక్కసారి ఆలోచన చెయ్యాలి. నేను ఎందుకు చెబుతున్నానంటే వాళ్లలాగా మేము కాదు అధ్యక్షా. గద్దరన్న వినతి పత్రం ఇద్దామని ప్రగతి భవన్ ముందుకు పోయి, ఎర్రటి

ఎండలో, మిట్ట మధ్యాహ్నము, మూడు గంటలు అక్కడ నిల్చుంటే కూడా లోపలికి రానివ్వలేదు. గద్దరన్న చనిపోయిన రోజు ఆసుపత్రి నుండి పోలీసులు శవాన్ని అక్కడి నుంచి అక్కడనే తీసుకుపోయి, దహన సంస్కారాలు చెయ్యాలని ప్రయత్నం చేస్తే, మేము అక్కడికి వెళ్లి నిలబడి, గద్దరన్న శవాన్ని తీసుకొచ్చి ఎల్.బి. స్టేడియంలో ప్రజల సందర్శనార్థం పెడితే, లక్షలాది మంది ప్రజలు సందర్శించే విధంగా చేసి, గద్దరన్నకు నివాళులర్పించే అవకాశం తెలంగాణ సమాజానికి మేము కల్పించాము. కాని చంద్రశేఖర్‌రావు గారికి పది నిమిషాలు గద్దరన్నకి నివాళులర్పించడానికి సమయం దొరకకపోతే, వీళ్లా తెలంగాణ ఉద్యమకారులని గౌరవించేది అని మీ ద్వారా అడుగుతున్నాను అధ్యక్షా. అందుకే ఏ గద్దరన్న చరిత్ర పుటల్లో ఉండకూడదని వాళ్లు అనుకున్నారో, ఏ గద్దరన్న చరిత్రని వాళ్లు కప్పెయ్యాలని చూశారో ఆ గద్దర్‌గారి పేరు మీదనే నంది అవార్డు, నంది పురస్కారాలను గద్దర్ పురస్కారాల క్రింద మార్చి శాశ్వతంగా, ప్రతి సంవత్సరం గద్దరన్నని స్మరించుకునే విధంగా చేయాలని నిర్ణయం తీసుకున్నాము.

అలాగే వీళ్లు వద్దనుకున్న అందెశ్రీ గారి జయజయహే తెలంగాణ గీతం వాళ్ల చెవుల్లో మార్మోగాలని ఇవ్వాళ మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇవన్నీ మా నిర్ణయాలు కావు. ప్రజల యొక్క అభిప్రాయాన్ని మేము శాసనం చేశాము. ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం. ఈ ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచి ప్రయత్నం అధ్యక్షా ఇది. ఈ ప్రయత్నాలను అభినందించకపోతే పోయారు. వాళ్లకు మనసు రాదు. వాళ్లకు ఆ ఉద్దేశం లేకపోవచ్చు. మేము ఇక్కడ ఉన్నామని చూడడానికే ఇష్టపడకపోవచ్చు. ఈ కుర్చీలో ఒక పేదవాడు, ఒక రైతు కొడుకు ఇక్కడికొచ్చి కూర్చోవడం కొంతమందికి నచ్చకపోవచ్చు. వాళ్లు జీర్ణించుకోకపోవచ్చు. ఒక రైతు పిల్లగాడేంది, ఇక్కడిదాకా వచ్చి, ఇక్కడ కూర్చోవడం నేను నా కళ్లతో చూడలేను, నాకీ శిక్ష వద్దు అని వారనుకుంటే, దానికి నేనేం చేస్తా అధ్యక్షా? అట్లా ఎవరన్నా అనుకుని, కళ్లలో సీసం పోసుకుంటే, దానికి మనమేం చేస్తాం అధ్యక్షా? అది వాళ్ల ఇష్టం. దానికి నేనేం అనటం లేదు. కాబట్టి నేను అడిగేది ఒకటే. పెద్దలు పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు లేవనెత్తిన అంశాలుగాని, మిత్రులు అక్బరుద్దీన్ ఓవైసీగారు ప్రస్తావించిన అంశాలుగాని, మా మిత్రుడు పాయల్ శంకర్ మాట్లాడిన విషయాలుగాని, కూనంనేని సాంబశివరావుగారు కూడా సింగరేణికి సంబంధించిన రెగ్యులరైజేషన్ మరియు ఉద్యోగాల గురించి చాలా అంశాలు ప్రస్తావించారు. వాళ్లందరు ఏవైతే అంశాలు ప్రస్తావించారో వాటన్నిటిని కూడా మా మంత్రివర్గం, మా అధికారులు రాసుకున్నారు. తప్పకుండా, చట్టపరిధిలో చేయవలసిన అన్ని పనులను చేస్తాము. మేము మీ నుండి సహకారం ఆశిస్తున్నాము. ప్రజలు కూడా కోరుకుంటున్నారు. మీరు ప్రజల మేలు కొరకు పనిచేయండి, ఎన్నికల సమయంలోనే రాజకీయాలు, ఎన్నికల తరవాత ఈ రాష్ట్రం సంక్షేమ రాజ్యంగా, అభివృద్ధి రాష్ట్రంగా ముందుకు నడిపించాలి. ప్రతిపక్షాలుగా మీ బాధ్యతను నెరవేర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజాభిప్రాయానికి భిన్నంగా మీరు వ్యవహరించి, రాజకీయ చదరంగంలో మేమేదో ఎత్తులు వేస్తాం, పైఎత్తులు వేస్తాం అని ఒకవేళ మీరనుకుంటే మంచిది, అది కూడా చూద్దాం అని తమరి ద్వారా వారికి చెప్పదలచుకున్నాను అధ్యక్షా.

క్రింది నుండి, వ్యవసాయ కుటుంబం నుండి, నల్లమల అడవి నుండి మెట్టు మెట్టు ఎక్కుతూ ఇక్కడికి వచ్చాము అధ్యక్షా. ఇక్కడున్న వాళ్లెవరూ ఉత్తగా రాలేదు. మేమెవరమూ ఆశామాషీగా, మేనేజ్‌మెంట్ కోటాలో, తండ్రిపేరో, తాతపేరో చెప్పుకునో, ఉద్యమం ముసుగులోనో, ఎవరో త్యాగాలు చేస్తేనో, ఎవరో అనుభవించే విధానంలో ఇక్కడికి రాలేదు అధ్యక్షా. జిల్లా పరిషత్ మెంబర్‌గా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎం.పి.గా, ఈరోజు ముఖ్యమంత్రిగా ఈ దేశంలో ఉన్న అన్ని చట్టసభల్లో పనిచేసిన అనుభవంతో ఇక్కడొచ్చి కూర్చున్నాము అధ్యక్షా. ప్రజల యొక్క అభిప్రాయాన్ని అరవై రోజులు మొత్తం తియ్యండి అధ్యక్షా. ఏ ఒక్కరోజైనా, ఏ ఒక్క గంటైనా ప్రజలకు అందుబాటులో లేకుండా మా ప్రభుత్వం ఉన్నదా? ఆనాడు నేనే స్వయంగా పార్టీ అధ్యక్షుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా సచివాలయంలో ఒక అధికారిని కలవడానికి వెళితే, వందలాది పోలీసులు చుట్టుముట్టి, అంతర్జాతీయ తీవ్రవాదిని నిర్బంధించినట్లు మొత్తం బంధించి తీసుకుపోయి మా ఇంటి

దగ్గర పడేశారు అధ్యక్షా. అలాగే ఒక ఆదివాసి బిడ్డ సీతక్క సెక్రటేరియట్‌కు పోయి, ఒక వినతి పత్రం ఇస్తామంటే, ఆడబిడ్డ అని కూడా చూడకుండా ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. ఎవరికోసం ఆ సచివాలయము? ప్రజాప్రతినిధులు, ప్రజల సందర్శన కోసం కాదా? ఎవరి ఆస్తి అది, ఎవరి కోసము? ఎవరి పరిపాలన అక్కడనుండి జరగాలి అధ్యక్షా? ప్రజలనే రానివ్వని ప్రగతి భవన్‌లు, ప్రజలనే రానివ్వని సచివాలయాలు ఈ తెలంగాణ రాష్ట్రంలో ఎంతకాలం సాగుతాయని వాళ్లు విర్రవీగుతున్నారు అధ్యక్షా? అందుకే ప్రగతి భవన్ గోడలు బద్దలు కొట్టినాము, సచివాలయం గేట్లు బార్లా తెరిచినాము. ప్రజా ప్రతినిధులందరినీ రమ్మని చెప్పాము, వాళ్లు చెప్పేది వింటామని చెప్పాము. మానవత్వంతో సమస్యలు పరిష్కరిస్తామని చెప్పాము.అందుకేవారు ఈ రోజు బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా సమస్యలను లేవనెత్తండి, పరిపాలనలో సహకరించండి, కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా ప్రాజెక్టుల్లను ఆక్రమించుకోవాలనుకుంటే, రండి, కలిసి కొట్లాడుదాం.

5.10 సా. ఈ రాష్ట్రానికి వచ్చినప్పుడు మీరు మేము వేరు ఉండవచ్చు. పక్కవాళ్లు మన మీదకు వచ్చినప్పుడు మనమందరం ఒకటి కావాలి. వాళ్లకు ఈ సందర్భంగా నేను గుర్తు చేయదల్చుకున్నాను. కౌరవులు, పాండవులు పక్క రాజ్యము వాళ్లు వస్తే 105మంది, వాళ్లకు వాళ్లు వస్తే 100మంది ఒక పక్కన 5మంది ఇంకొక పక్కన ఉంటారు. కానీ పక్కరాజ్యం వాళ్లు దండెత్తినప్పుడు 105మంది ఒక్కటిగా ఉండేవారు. గతంలో మా వాళ్లు 5మంది, మీరు 100మంది ఉండేవారు. సరిగ్గా లెక్క కూడా అలాగే ఉన్నది. లెక్క అంతే ఉంది కదా అధ్యక్షా. బయటి వాళ్లు వచ్చినప్పుడు కనీసం కొంచెం విజ్ఞత ప్రదర్శించండని నేను చెబుతున్నాను. నేనేమి కాని కోరికలు కోరడం లేదు. ప్రజలు ఒక తీర్పు ఇచ్చారు. ప్రజల తీర్పును గౌరవించండి. ప్రజాస్వామ్యాన్ని బ్రతికించడానికి మనం పని చేద్దాము. మీకేమి వయస్సు అయిపోలేదు, ఉంది కదా. ఇంకా ముందుముందు ఏమైనా ఉండవచ్చు కదా, ఎందుకంత ఆత్రం పడుతున్నారు? ఆ ఒక్కని కోసం వీళ్లందరిని బలి ఇచ్చేట్లు ఉన్నారు. ఇంగ్లీషులో సన్ స్ట్రోక్ అంటారు కదా, అలాంటి పరిస్థితి ఈ రాష్ట్రానికి తగలొద్దని కోరుకుంటున్నాను. మీ ద్వారా దాదాపుగా అన్ని విషయాలు నేను ప్రస్తావించాననే అనుకుంటున్నాను. సభ్యులేదైనా అడిగిన విషయాలు ఇంకా ఉంటే కూడా అవసరమనుకుంటే వాళ్లను ఈ సమావేశాలు పూర్తి కాగానే పార్టీ పరంగా ఇటు మా మిత్రులు భారతీయ జనతా పార్టీ శాసనసభ్యులు కూడా ప్రజల అభిప్రాయం, ప్రజలు ఎన్నుకుంటేనే ఇక్కడికి వచ్చారు. వాళ్లతో, ఎంఐఎం పార్టీసభ్యులతో, సిపిఐతో, టిఆర్ఎస్ ఇప్పుడేదో పేరు మార్చారు, వాళ్లే కన్ఫ్యూజన్‌లో ఉన్నారు. అంటే ఆయన ..... కేటీఆర్ఎస్ అని అదేదో ఉన్నట్లుంది కదా ఇంకా అదే ఉందేమో అనుకుంటున్నాను. మార్పు రాలేదు. అది కూడా మార్పు రావాలి కదా. అందుకోసమే ఎవ్వరికైనా మేము అందుబాటులో ఉంటాము. మేము మీ కోసం, ప్రజల కోసం, ప్రజల సమస్యలు మీరు ఏమి తీసుకొచ్చినా వింటాము. మాకు మనస్సు ఉంది. ఈ ప్రభుత్వం మనసున్న ప్రభుత్వం. మేము బాధ్యతతో వ్యవహరిస్తాము. ఒకవేళ ఇంకా ఏమైనా ఉంటే రాబోయే చర్చలల్లో మిగతా విషయాలు మాట్లాడుదాము. ఎప్పుడైనా సచివాలయంలో నేను అందుబాటులో ఉంటాను. నా కార్యాలయ అధికారులు అందుబాటులో ఉంటారు. ప్రతిరోజూ వచ్చిన వాళ్లందరిని మేము కలుస్తూనే ఉన్నాము. మేము ఎవ్వరిని కలువకుండా వివక్ష చూపించము. మాకు భేషజాలు లేవు. మీరు వచ్చి కలిసినంత మాత్రాన అనుసర్థమైన ప్రచారాలు కల్పించే దుర్బుద్ధి కూడా మాకు లేదు. మీరెవ్వరూ భయపడాల్సిన పని లేదు. అక్కడున్న 39మందిలో ఎవరైనా ఎప్పుడైనా రావచ్చు, కలవచ్చు, ఎవరైనా మిమ్మల్ని అవమానించినట్లు చూస్తే, మీకు ఏమైనా ఇబ్బంది ఉందని అనుకుంటే అలాంటివన్నింటిని పక్కన పెట్టండి. రండి.. మన రాష్ట్రాన్ని పునర్నించుకుందాము. తొమ్మిదిన్నర సంవత్సరాలలో జరిగిన విధ్వంసాన్ని మళ్లీ ఈ రోజు పునర్నిర్మించుకోవడానికి అవసరమైన సహకారం అందరి నుంచి నేను ఆశిస్తున్నాను. ఒక రైతు బిడ్డగా చిన్న వయస్సులో నాకు ఈ గొప్ప అవకాశం వచ్చింది. ఎంతో మంది మేధావులు, విజ్ఞులు, చాలామంది రాజకీయ దురంధరులుండవచ్చు, వారికెవ్వరికీ రాని అవకాశం

ఈరోజు మాపార్టీ, శ్రీమతి సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గేగారు నాకు అవకాశం ఇచ్చారు. మా ఎమ్మెల్యేలందరూ కూడా అండగా నిలబడ్డారు. నేను పార్టీ అధ్యక్షుడిగా ప్రజల దగ్గరకు వెళ్లాను. నా అధ్యక్షతన ఎన్నికలలో పోటీ చేశాము. వారి అధ్యక్షుడి పేరు మీద వారు వెళ్లారు. మా పార్టీ నా అధ్యక్షతన ఎన్నికలకు వెళ్లమన్నారు. ప్రజలు తీర్పునిచ్చారు. ఆషామాషీగా ఇక్కడకు రాలేదు. తప్పకుండా ప్రజాతీర్పును గౌరవిస్తాము. ప్రజా సమస్యలను పరిష్కరిస్తాము. ప్రతిపక్షంగా మీ బాధ్యతను నెరవేర్చండి. మిగతా విషయాలు ముందు ముందు మాట్లాడుకుందామని తెలియజేస్తూ, ఇంత అవకాశం ఇచ్చి, ఇన్ని వివరాలు చెప్పడానికి మీరు అవకాశం ఇచ్చినందుకు మీకు మరొక్కసారి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఈరోజు గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో పాల్గొన్న గౌరవ సభ్యులకు మాత్రమే క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇవ్వబడును. పల్లారాజేశ్వర్‌రెడ్డిగారూ.....

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

డా. పల్లారాజేశ్వర్‌రెడ్డి:- అధ్యక్షా, హరీశ్‌రావుగారి పేరును తీసుకున్నారు కాబట్టి వారికి మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి. ముఖ్యమంత్రిగారే చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- పల్లారాజేశ్వర్‌రెడ్డిగారు మాట్లాడిన తర్వాత సభానాయకుడు హరీశ్‌రావుగారి పేరును తీసుకున్నారు కాబట్టి వారికి తర్వాత అవకాశం ఇస్తాము. పల్లారాజేశ్వర్‌రెడ్డిగారూ, మీరు మాట్లాడండి.

డా. పల్లా రాజేశ్వర్‌రెడ్డి:- అధ్యక్షా, చాలా సంతోషం, చాలా తక్కువ వయసులో చాలా అనుభవం సంపాదించి అందరి ఆశీస్సులతో, దయతో ఖచ్చితంగా ముఖ్యమంత్రి అయ్యారు. కానీ వారు ఇప్పుడు మాట్లాడిన దాదాపు గంట సమయంలో కూడా ప్రజలకు సంబంధించిన విషయాలల్లో కాకుండా అనేక విషయాలు వారు మాట్లాడారు. తప్పనిసరిగా తెలంగాణ తల్లిని గత ప్రభుత్వం కానీ లేక బీఆర్ఎస్ ప్రభుత్వం 2014 తర్వాత వచ్చి చేసింది కాదు. ఉద్యమ సమయంలో అనేక మంది శిల్పులు తయారు చేశారు తప్ప బీఆర్ఎస్ పార్టీనో లేక ఆనాడున్న టిఆర్ఎస్ పార్టీ తయారు చేసింది కాదు. అది వాస్తవం. చెప్పేది వినలేకపోతే ఓకే.. కానీ మీకు తెలియదు కాబట్టి చెబుతున్నాను. తెలంగాణ ఉద్యమ సమయంలో మీరు ఎక్కడున్నారండీ. జయ జయహే తెలంగాణ అని వారు చెప్పారు. కొత్తగా ఈరోజు జయ జయహే తెలంగాణ అంటున్నారు సంతోషం. ఉద్యమ సమయంలో ఎక్కడున్నారు? వీళ్లందరూ తెలంగాణ శిబిరంలో ఉన్నారు. వాళ్లందరూ కాంగ్రెస్ శిబిరంలో ఉన్నారు. ముఖ్యమంత్రిగారు ఆనాడు 2014లో చంద్రబాబునాయుడు గారి ధర్నా శిభిరంలో ఉన్నారు. అది వాస్తవం. నేడు ఒకరి మీద ఒకరం అనుకోవడం కాదు. దయచేసి గద్దర్ యొక్క ఉద్యమ చద్దర్ కప్పుకొని తప్పుకుందా మనుకుంటున్నారు. మా పార్టీ తరఫున కూడా ఈరోజు గోరేటి వెంకన్నను ఎమ్మెల్సీని చేసుకున్నాము. పి.వి.నరసింహారావు గారి పేరును ఒక ఇనిస్టిట్యూషన్‌కు పెట్టుకున్నాము. జయశంకర్‌గారి పేరును ఒక జిల్లాకు పెట్టుకున్నాము. జయశంకర్‌గారి పేరును ఒక యూనివర్శిటీకి పెట్టుకున్నాము. కొండా లక్ష్మణ్ బాపూజీ గారి పేరును ఒక యూనివర్శిటీకి పెట్టుకున్నాము. అనేక ఉద్యమ నాయకుల్ని, సిద్ధాంతకర్తలను తెలంగాణవాదులను అద్భుతంగా గత తెలంగాణ ప్రభుత్వం గౌరవించుకున్నది. శ్రీకాంతాచారి గారి తల్లి శంకరమ్మగారికి మీరు గౌరవం ఇవ్వలేదని వారు చెప్పారు. మేము పోటీలో నిలబెడితే, ఆ పోటీలో వద్దని ఉత్తమ్ కుమార్ రెడ్డిగారిని ఆరోజు రిక్వెస్ట్ చేశాము. కానీ ఎవరండీ, మీరే కదా పోటీ చేసి ఈ రోజు శంకరమ్మ గారిని ఓడించి అగౌరవపరిచింది. ఇప్పుడు మమ్మల్ని అడిగితే ఎట్లా? జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతం లేదని మీరు చెప్పారు. నాలుగు కోట్ల ప్రజల యొక్క ప్రతి నాలుకమీదకు తీసుకొచ్చి రికార్డు చేసింది, వినిపించింది, పాడింది బీఆర్ఎస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ. జయజయహే తెలంగాణను రాష్ట్ర గీతం చేయాలని అనుకున్నా కూడా రచయిత గారు పది జిల్లాల్లో కొన్ని యాక్సెప్ట్ చేయలేదు కాబట్టి రాష్ట్ర గీతం మనకు అవసరం లేదు మనకు, జాతీయ గీతం ఉందని చెప్పి అన్నాము తప్ప ఏనాడూ వారిని మేము

అగౌరవ పరచలేదు. ఆ పాటను తీసుకుంది మేము, రికార్డు చేసింది మేమని చెప్పి మీకు తెలియజేస్తున్నాము.

ప్రసంగంలో ఒక మాట చెప్పారు. నేడు హైదరాబాద్ వైభవాన్ని చూపిస్తాము. తెలంగాణ వైభవాన్ని చార్మినార్‌ను గొప్పగా చూపిస్తామని అన్నారు. చార్మినార్ ఎప్పుడో 450సంవత్సరాల క్రింద వచ్చిన దాన్ని, అదే విధంగా మత సామరస్యానికి ప్రతీకగా ఉన్న దాన్ని, కాకతీయులు అద్భుతమైన సేవ ఈ తెలంగాణ ప్రాంతానికి చేశారు. గొలుసుకట్టు చెరువులు తీసుకొచ్చారు. ఈ ప్రాంత ప్రజలు తినడానికి కావాల్సిన నీళ్లు, నీళ్లకు కావాల్సిన చెరువులను వాళ్లు కట్టారన్న ఉద్దేశంతో ఆ రాజ ముద్రలో పెట్టుకున్నాము తప్ప రాచరికాన్ని కాదు మరొకటి కాదు. ప్రజలకు కావాల్సింది తీసుకొచ్చారని పెట్టాము. అంతే తప్ప వేరే కాదు. ముఖ్యమంత్రిగారు అన్నింటిలో కూడా మీ సహకారం కావాలని వారొక మాట అన్నారు. కానీ అంతర్జాతీయ సమావేశాలకు వెళ్లి అక్కడ కూడా మమ్మల్ని తిట్టడం ఎట్లా సబబు? అక్కడ కూడా రైతు భరోసా మేము ప్రకటించామని చెప్పారు. మేము ఈరోజు వారు ఏ పథకం ఇచ్చినా ఆ పథకం జరగాలని చూసుకుంటున్నాము. రైతు భరోసాను అక్కడే మేము ప్రారంభించామని అసత్యం చెప్పారు. అది ఎట్లా సబబు అని మేము అడుగుతున్నాము. ఆటో డ్రైవర్ చేత అతని ఆటోను తగలబెట్టుకునే విధంగా ఉసిగొల్పారని అన్నారు. అధికారం మీ చేతిలో ఉన్నది. ఎంక్వైరీ చేయండి. ఇంటలిజెన్స్ ద్వారా రిపోర్టు తెప్పించుకోండి. ఇటువంటి సత్యదూరమైన మాటలు చెప్పడమనేది సబబు కాదని వారికి తెలియజేస్తున్నాము.

ఉద్యోగాల గురించి చెప్పారు. నర్సులు, సింగరేణి ఉద్యోగాలు కానీ, నేడు ఇచ్చే 15వేల పోలీసు ఉద్యోగాలకు కానీ ఎవ్వరు నోటిఫికేషన్ ఇచ్చారు? పోలీసు శాఖలో ఇప్పటివరకు 32వేల ఉద్యోగాలను మా ప్రభుత్వ హయాంలో ఇచ్చాము. ఏరోజు ఇబ్బంది రాలేదు. ఆరు లేక ఏడు విద్యాసంస్థలు నేడు హెల్త్ డిపార్ట్‌మెంట్ కానీ, సోషల్ వెల్ఫేర్‌కానీ మొత్తం అనేక ఇతర డిపార్ట్‌మెంట్లవన్నీ కూడా ఒకే ఒక సమస్య గ్రూప్-1లో 500 ఉద్యోగాలకు సంబంధించింది వస్తే దాన్ని రాద్ధాంతం చేసి మొత్తం మమ్మల్ని బదనాం చేసి ప్రచార పటాటోపంతో మమ్మల్నందరినీ ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు తప్ప ఒక లక్షా అరవై వేల ఉద్యోగాలలో ఒక చిన్న తప్పు కూడా జరగలేదు. ముఖ్యమంత్రిగారు రాబోయే రోజుల్లో ఇచ్చే 15 వేల ఉద్యోగాలు కూడా మేము నోటిఫికేషన్ ఇచ్చి మేము పరీక్ష పెట్టి చేసినవి మాత్రమే. అయినా పర్వాలేదు ప్రభుత్వం కాబట్టి ఖచ్చితంగా నడుస్తుంది. కనీసం దాన్ని వారు ఒప్పుకుంటే మేమందరం సంతోషపడే వాళ్లము.

5.20 సా. అంతేకాదు ఇవ్వాళ పేర్లు పెట్టలేదు, ఇంకొకటి పెట్టలేదని మేము అనలేదు అధ్యక్షా, వారి నాయకుడు రాహుల్ గాంధీ గారే చెప్పారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంలో అంతకుముందున్న బిజెపి ప్రభుత్వం పేర్లు మారుస్తుంటే పేర్లు, బిల్డింగ్‌ల మార్పు వల్ల అభివృద్ధి అనుకుంటే కాదని మీ రాహుల్ గాంధీ గారు చెప్పింది విని పేర్లు మార్పు కాదు మిగతావి మార్చాలని మేము అడుగుతున్నాం. అంతేకాదు ప్రగతి భవన్‌కి పూలే గారి పేరు పెట్టామని వారు చెప్పారు. భారతదేశంలో 29 రాష్ట్ర సచివాలయాలు ఉంటే తెలంగాణ రాష్ట్రసచివాలయానికి బి.ఆర్. అంబేద్కర్ గారి పేరు పెట్టింది కేసీఆర్ గారి ప్రభుత్వం. మీ దగ్గరకి అందరు ఎమ్మెల్యేలు వస్తున్నారు, వారందరూ వస్తే మీరు భయపడకుండి, మేము కూడా అందరినీ రిసీవ్ చేసుకుంటామని వారు చెప్పారు. ఇదే సభలో ఇంతమంది ఎమ్మెల్యేలలో నలుగురితోపాటు ఇంకొంత మంది నిజంగానే వారిని కలిసారు. వారు ఏమి చెప్పారు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలతో పాటు అన్ని పార్టీల వారు నాకు సమానమే అని చెప్పారు. మరి గెలిచిన ఎమ్మెల్యేలకు ఎందుకు ప్రోటోకాల్ ఇవ్వడం లేదు అధ్యక్షా? ఇవ్వాళ SDP కి రూ.10.00కోట్లు ఇచ్చింది కదా. మా లక్ష్మీ అక్క అక్కడికి పోయి మాకు ఇలా ఇవ్వడం లేదని అడిగితే... అంటే వారు చెప్పిన దాంట్లో ఎంత నిజాయితీ ఉందంటే, నేతి బీరకాయలో నేతి ఎంతుందో వారు చెప్పిన దాంట్లో నిజం కూడా అంతే ఉంది. మా అందరినీ సమానంగా చూస్తానని వారు చెప్పారు. ఇచ్చారా మరి? నిజంగా నిజాయితీ గనుక ఉంటే ఈ 119 ఎమ్మెల్యేలలో ఒక కాంగ్రెస్ సభ్యులే కాదు బిజెపి గాని, ఎంఐఎం గాని, సిపిఐ గాని మా అందరి

తరఫున ముఖ్యమంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాం, మేము కూడా ప్రజల చేత ఎమ్మెల్యేగా ఎన్నుకోబడ్డాం కాబట్టి మాకు ఇచ్చే నిధులు గాని, విధులు గాని, ప్రోటోకాల్స్ గాని ఇమ్మీడియెట్‌గా అమలు చేయాలని కోరుతున్నాను. చివరి మాట ఒకటే అధ్యక్షా. (మైక్ కట్)

శ్రీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి:- స్పీకర్ సార్, మీ ద్వారా గౌరవ సభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారిని అడుగుతున్నాను, రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ గారి పేరు పెట్టామని చెప్పారు. పది సంవత్సరాలలో ముఖ్యమంత్రిగా ఏనాడైనా అంబేద్కర్ గారి జయంతి రోజున గాని, వర్ధంతి రోజున గాని వెళ్లి దండ వేసిండా? నివాళులు అర్పించిండా? అంబేద్కర్ గారి జయంతి రోజున గాని, వర్ధంతి రోజున గాని నివాళులు అర్పించని దేశంలో ఒకే ఒక ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆర్ గారే. 80 సంవత్సరాల వయసు ఉన్న రోశయ్య గారు కూడా అర్ధగంట ముందు వచ్చి నివాళులు అర్పించి అక్కడే 3 గంటలు గడిపే వారు. అంబేద్కర్ గారి పేరు తీసుకునే అర్హత కూడా మీకు లేదు. ఇవ్వాళ వీళ్లు సచివాలయాన్ని కట్టి....... అంబేద్కర్ గారి పేరు పెట్టింది ఎవరు అధ్యక్షా? ఆరోజు మేము పెట్టాం. అందుకే గౌరవ సభ్యులకు చెబుతున్నాను. ఇంతకుముందు మా ముఖ్యమంత్రి గారు అన్నీ సత్యాలే చెప్పారు. ఇవ్వాళ కానిస్టేబుల్ కృష్ణయ్య కుటుంబం ఎటు పోయింది? శంకరమ్మ గారి గురించి మాట్లాడారు. మొన్న అమర వీరుల స్తూపం దగ్గర ఎంత అవమానమంటే, స్తూపం ఓపెనింగ్ ముందురోజు ఆమెకు బుల్లెట్‌ప్రూఫ్ కారు, ఇద్దరు గన్‌మెన్‌లను ఇచ్చి పంపారు. ఆమెను రాజ్యసభ సభ్యురాలిగా తీసుకుంటారా లేక ఎమ్మెల్సీ పదవి ఇస్తారా అని మేమందరం అనుకున్నాం. ఆ స్తూపం ప్రారంభించారు, ఓపెనింగ్ అయింది, స్టేజ్ మీదికి పిలిపించారు. మధ్యాహ్నం ఆ కారు, గన్‌మెన్‌లను వాపస్ తీసేసుకున్నారు. ఎంత అవమానకరమైన బతుకో ఒకసారి ఆలోచించుకోండి. మరొక్కసారి అంబేద్కర్ గారి పేరు గాని, అమరవీరుల గురించి గాని, తెలంగాణ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు. చావు నోట్లో తలకాయ పెట్టలేదు వీళ్లు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, పోరాటం చేసింది సకల జనులు, కాంగ్రెస్ నాయకులైతే, కేసీఆర్ చావు నోట్లో తలకాయి పెట్టారని అంటున్నారు. నిమ్స్ ఆసుపత్రిలో దీక్ష చేస్తరా? నేను మెడికల్ సర్టిఫికెట్స్ తీసుకువస్తాను. ఆయన ఏ మెడిసిన్ తీసుకున్నాడో తెలుస్తుంది. ఆ మెడిసిన్‌తో మణిపూర్‌లోని ఒక మహిళ 15 సంవత్సరాలు ఆసుపత్రిలోనే బతికి ఉన్నది. కేసీఆర్ గారు చావు నోట్లో తలకాయ పెట్టలేదు, అన్నీ దొంగ దీక్షలు చేసుకుంటా, దొంగమాటలు మాట్లాడిండు. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు, ఇవ్వాళ జయశంకర్, కాళోజి నారాయణ ఆడిటోరియంలు లేవు. ఎక్కడ కమీషన్లు వస్తాయో అని కట్టాలి మోసం చేయాలి. ఇకనైనా అబద్ధాలు మానుకోండి. లేకపోతే మా గౌరవ ముఖ్యమంత్రి అన్నట్లు, నాంపల్లి దర్గా దగ్గర అల్లా దేదే బాబా అనుకుంటూ ఉంటారు మీరు.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- గత ముఖ్యమంత్రి గారు ఎప్పుడు, ఎక్కడ, ఎవరికీ నివాళులు అర్పించారో ఆ ఫొటోలు కావాలంటే మేము ఇస్తాం. గద్దర్ గారి భౌతిక కాయానికి మేము నివాళులు అర్పించలేదని ముఖ్యమంత్రి గారు చెప్పారు. గద్దర్ గారు చనిపోకముందే ఆసుపత్రిలో కావలసిన ఏర్పాట్లు చేసింది కూడా నేనే. పల్లా రాజేశ్వర్ రెడ్డిగా నేను అక్కడికి పోయాను. రెండవది – ఎల్.బి. స్టేడియంలో గద్దర్ భౌతిక కాయానికి తగిన ఏర్పాట్లు చేసి, అక్కడి నుండి ఇంటిదాక తీసుకు పోయింది నేనే. ఎల్.బి. స్టేడియంలో కార్యక్రమాలు ముగిసిన అనంతరం మా కేసీఆర్ గారిని తీసుకొని పోయి గద్దర్ గారి భౌతికకాయానికి నివాళులు అర్పించింది కూడా మేమే. ఇంత అబద్ధాలు చెబితే ఎట్లా అధ్యక్షా? ఇంత అబద్ధాలు చెప్పకూడదు. నేను చెబుతున్నా కదా, గద్దర్ యొక్క ఉద్యమ చద్దర్ కప్పుకోవడానికి ప్రయత్నం చేయండి. జేఏసి ఛైర్మన్ కోదండరాం లాంటి వారి భుజాల మీద తుపాకి పెట్టి ఇవన్నీ చేస్తున్నారు. ఇవన్నీ అబద్ధాలు. కరెక్టు కాదు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ :- క్లారిఫికేషన్స్ అడగండి.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి :- ఒకటే మాట అధ్యక్షా. అంబేద్కర్‌గారి వల్లనే ఇవ్వాళవారు ఆ సీట్లో కూర్చుంటున్నారు. ఇప్పటికి వరకు భారతదేశంలో అద్భుతమైన అంబేద్కర్ గారి విగ్రహాన్ని పెట్టి గౌరవించిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ గారి

ప్రభుత్వం. అంతేకాదు 29 రాష్ట్ర సచివాలయాలలో ఒకే ఒక సచివాలయానికి అంబేద్కర్ సచివాలయం అని పేరు పెట్టింది కూడా కేసీఆర్ గారి ప్రభుత్వం. అద్భుతమైన స్టడీ సర్కిల్ పెట్టింది కూడా ఇవ్వాళ కేసీఆర్ గారు.

మిస్టర్ స్పీకర్ :– పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారూ, క్లారిఫికేషన్స్ అడగండి.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:– చివరగా మేము ముఖ్యమంత్రి గారిని ఒకటే మాట రిక్వెస్ట్ చేస్తున్నాం. గంట సేపట్లో వారు చెప్పిన విషయాలు, రాజముద్రలు, చిన్న మార్పులు చేసి ఇదేదో మార్పు జరిగిందని ప్రజలకు చెప్పకండి. మీరు ఏదైతే 6 గ్యారంటీలు ఇచ్చారో, లేక 13 అంశాలు ఇచ్చారో, 420 మాన్యుఫెస్టోలో చెప్పారో, దాన్ని మీరు ఒక్కొక్కటిగా చేస్తుంటే మేము ఖచ్చితంగా సహకరిస్తాం. మిగతా అన్నింటిలో కూడా ఇంకా వ్యంగమనేది పనికి రాదు, ఇంకా తూలనాడడమనేది పనికి రాదు. మీరు మా సహకారం కావాలని అనుకుంటున్నప్పుడు 60 రోజుల తర్వాత కూడా మేము చేయలేమని అనుకున్నప్పుడే ఇతరులను తిట్టడమనేది జరుగుతది. చేసే శక్తి గాని, దమ్ము గాని ఉంటే ఖచ్చితంగా మీ యొక్క పని విధానం చేసుకుంటూ మా దగ్గర నుంచి సహకారం కోరాలి తప్ప, ఇది సరైనది కాదు.

మిస్టర్ స్పీకర్:– కంక్లూడ్ చేయండి.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:– చివరగా నేను ఒకటే మాట చెబుతున్నాను. మీరు ఏదైతే గవర్నర్ ప్రసంగంలో పెట్టలేకపోయారో, యువజనులకు సంబంధించి యువ వికాసం గాని, చేయూత గాని ప్రజలకు చేయాల్సినవి అన్నీ కూడా చెప్పిన విధంగా ఖచ్చితంగా వంద రోజుల్లో చేయాలని కోరుతూ ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, జై తెలంగాణ.

(సభ్యులు శ్రీ టి. హరీష్‌రావు గారి నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :– హరీష్‌రావు గారూ, నేను తప్పకుండా మీకు మైక్ ఇస్తాను.

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు:– గౌరవనీయులు హరీష్ రావు గారి పేరు తీయడం జరిగింది గనుక తప్పకుండా మాట్లాడటానికి అవకాశమిస్తామని స్పీకర్ గారు చెప్పారు. You have to trust Hon'ble Speaker Sir's words. డెఫినెట్‌లీ స్పీకర్ గారు అవకాశమిస్తామని చెప్పారు, అందుకోసం ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడ కూర్చోని ఉన్నారు. దయచేసి ప్రశాంత్ రెడ్డి గారూ, వారు క్లారిఫికేషన్స్ ఇచ్చిన తర్వాత డెఫినెట్‌లీ హరీష్‌రావు గారికి అపర్చ్యునిటీ ఇవ్వడం జరుగుతుందని స్పీకర్ గారు చెప్పడం జరిగింది.

శ్రీ టి. హరీష్‌రావు (మైక్ లేకుండా)**:–** ముఖ్యమంత్రి గారు వివరణ ఇచ్చిన వెంటనే క్లారిఫికేషన్స్ ఇవ్వడమనేది సభ సాంప్రదాయం, ఎప్పుడో లాస్ట్‌లో ఇచ్చే సాంప్రదాయ ముండదు.

శ్రీ డి. శ్రీధర్ బాబు:– వారు డిస్కషన్స్‌లో పాల్గొన్నారు గనుక మొదట అవకాశమిచ్చి, మీకు కూడా ఇస్తారు, కొద్దిగా ఓపికతో ఉండండి.

శ్రీ టి. హరీష్ రావు (మైక్ లేకుండా)**:–** సభ సాంప్రదాయానికి విరుద్ధం ఇది.

శ్రీ డి. శ్రీధర్ బాబు :– అసలు విరుద్ధమే కాదు, స్పీకర్ గారు తీసుకున్నదే తుది నిర్ణయం.

5.30 సా. **శ్రీ వేముల వీరేశం:–** అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అనేక అంశాలను ప్రస్తావిస్తూ గవర్నర్ గారి ప్రసంగానికి సార్థకత తెచ్చారని నేను భావిస్తున్నాను. ఈ రోజు మన గౌరవ ముఖ్యమంత్రిగారు వాస్తవాలు చెబుతుంటే, సత్యాలు మాట్లాడుతుంటే ప్రధాన ప్రతిపక్షం వారిలో చాలా అసహనం కనిపిస్తుంది. వారు అధికారం కోల్పోయాక అధికారం కోసం ఎంత వెంపర్లాడుతున్నారో వారిని చూస్తే అర్థం అవుతుంది. ఈ రోజు సమాజం మొత్తం ఈ సభలో ఏం జరుగుతుందని చూస్తుంది. కనీసం మర్యాద లేకుండా గౌరవ సభానాయకుడు మాట్లాడుతున్నప్పుడు మధ్యలో మైకు అడగడం సమంజసం కాదని అనుభవజ్ఞులైన నాయకులు కూడా అర్థం చేసుకోకపోవడం చాలా, దుర్మార్గం, దురదృష్టకరం, తెలియకపోవడం .....

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మీ బీఆర్ఎస్ పార్టీ ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడైనా ఏ ఒక్కరికైనా మైకు ఇవ్వనిచ్చి మాట్లాడనిచ్చారా? మీ బీఆర్ఎస్ పార్టీ సభ్యులు గంటలు గంటలు మాట్లాడుతుంటే మేము వినలేదా? భట్టిగారిని ఎన్ని సార్లు డిస్టర్బ్ చేశారు మీరు, భట్టి గారికి మీరు ఎంత సమయం ఇచ్చారు. ఒక దళితుడు కేబినేట్ హోదాలో కూడా ఉండడాన్ని, ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం ఇష్టపడని మీరా ఈ రోజు మాట్లాడుతున్నారు, ఏం మాట్లాడుతున్నారు మీ బీఆర్ఎస్ పార్టీ వారు? గతంలో ప్రతిపక్ష నాయకుడిగా ఒక దళితుడు ఉండడం ఇష్టం లేకనే కదా కొనుగోలు కార్యక్రమం చేపట్టారు. ఈ రోజు మీరు మాట్లాడేదానికి కొంచెమైనా అర్థం ఉండాలి. మీ ద్వారా ప్రతిపక్ష నాయకులను కోరేదేమంటే సభాపక్ష నాయకుడు మాట్లాడుతున్నప్పుడు గౌరవం లేకుండా కూర్చోండని, మైకు ఇవ్వండని, మేము మాట్లాడుతామని అనడం ఇలాంటి చర్యలన్నీ అహంకారపూరితమైన ధోరణి కాబట్టి బీఆర్ఎస్ పార్టీ నాయకులు అహంకారాన్ని మానుకోవాలని మీద్వారా వారిని కోరుతున్నాను.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అవును వందశాతం మీరు చేసిన అవమానాలు, గుండెమీద చేయి వేసుకొని చెప్పండి కేవలం నేను కాదు నాలాగా ఈ సభలో మీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది బాధ పడ్డారు. సొంత పార్టీ వాళ్ల మీద కేసులు పెట్టిన చరిత్ర మీ బీఆర్ఎస్ పార్టీది. సొంతపార్టీ వారికి సభ్యత్వం ఇవ్వని చరిత్ర మీది. మీరు నా గురించి మాట్లాడుతారా? మీరు నా గురించి ప్రశ్నిస్తారా? ఈరోజు మీరు ఈ సభలో మాట్లాడుతున్న ప్రతి మాటను ప్రజలు అసహ్యించుకుంటున్నారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకోండి, ఇకనైనా మారండి. ఇకనైనా మీ మైండ్‌సెట్ మార్చుకోండి, మీ ఆలోచనా ధోరణి మార్చుకోండి. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు మధ్యలో లేచి డిస్టర్బ్ చేయకండి, మీ బీఆర్ఎస్ పార్టీ సభ్యులకు ఆ భగవంతుడు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి హరీష్‌రావు (సిద్ధిపేట):- అధ్యక్షా, అధికారపక్షం వారు మీకే డిక్టేట్ చేస్తున్నారు. మైకు ఇస్తే కూర్చోమంటున్నారు, మీరు వద్దంటే మైకు ఇవ్వమంటున్నారు. దయచేసి వారు చెప్పినట్లు వినకుండా మా ప్రతిపక్షం వారిని కూడా చూడండి. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రధాన ప్రతిపక్ష పాత్రను సరిగా నిర్వహించండని సలహా ఇచ్చారు, చాలా సంతోషం. మా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు ప్రజల తీర్పును గౌరవిస్తారు. ప్రజలు సభలో మిమ్మల్ని ప్రశ్నించడానికే ఇక్కడ కూర్చోబెట్టారు. ప్రజలు మాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజల తరఫున, బీఆర్ఎస్ పార్టీ అధికార పక్షంలో ఉన్నా, ప్రధాన ప్రతిపక్షంలో ఉన్నా మేము ఎల్లప్పుడూ తెలంగాణ ప్రజల పక్షాన, తెలంగాణ రాష్ట్రప్రయోజనాల కోసం పోరాడుతాము. గౌరవ ముఖ్యమంత్రిగారు బయట మాట్లాడినప్పుడు మీరు శాసన సభలో ఎంతసేపు ఏ విషయాలపైనైనా మాట్లాడండి మీకు సమయం ఇస్తాము. మైకు కట్ చేయమని చెబుతారు కానీ శాసనసభ లోపటికి వచ్చాక మా పార్టీ తరఫున మాట్లాడడానికి మైకు అడిగి అడిగి మా గొంతులు మూగబోయే పరిస్థితి కనిపిస్తుంది తప్ప మైకు ఇచ్చే పరిస్థితి లేదు. కాబట్టి దయచేసి మాకు అవకాశం ఇవ్వవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా సత్యదూరమైన విషయాలు చెప్పారు. సభ హుందాతనాన్ని తగ్గించే విధంగా మాట్లాడారు. కాబట్టి నేను సభలో రికార్డును రెక్టిఫై చేయడానికి మాట్లాడుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను ఒక సూచన చేయదల్చుకున్నాను. వారు ఒక మాటన్నారు. నాకు ఇంత చిన్న వయసులో గొప్ప అవకాశం వచ్చిందన్నారు నిజమే కానీ మీ మాటలలో వ్యంగ్యం ఎక్కువైంది, వ్యవహారం తక్కువైంది కాబట్టి వ్యవహారం మీద దృష్టి పెట్టండి. మీరు ఒక ముఖ్యమంత్రిగా ఈ తెలంగాణ రాష్ట్రబాగు కోసం మీరు చక్కగా మాట్లాడండి. మా బీఆర్ఎస్ పార్టీ మీకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నది. ఈ రోజు మన రాష్ట్రానికి ఒక మంచి రోజు, చాలా గొప్ప రోజుగా చెప్పవచ్చు. ఎందుకంటే కేంద్రప్రభుత్వం మన గౌరవ పి.వి. నరసింహారావు గారికి భారతరత్న అవార్డు ఇవ్వడం మన తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి కూడా

గర్వకారణం. మీ ద్వారా మన ప్రభుత్వానికి నా అప్పీల్ ఏమనగా ఇదే శాసనసభలో మనం పి.వి. నరసింహారావు గారికి భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవ తీర్మానం చేసి పంపిస్తే ఈ రోజు కేంద్ర ప్రభుత్వం వారికి భారతరత్న ఇచ్చినందుకు ఈ సభలో ఏకగ్రీవ తీర్మానం చేసి ఈ సభలో కేంద్రప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పి మన పి.వి. నరసింహారావు గారి గౌరవాన్ని పెంచుకోవాలి. మీ కాంగ్రెస్‌పార్టీ వారు పి.వి. నరసింహారావు గారిని పట్టించుకోకపోయినా మా బీఆర్ఎస్ ప్రభుత్వంలో పి.వి. ఘాట్ నిర్మించాము, అసెంబ్లీలో పి.వి. చిత్రపటం పెట్టాము, శతజయంతి వేడుకలు ఘనంగా జరిపాము. పి.వి. గారి కూతురికి ఎంఎల్‌సి పదవి ఇచ్చాము. పి.వి. గారికి భారతరత్న ఇవ్వాలని నినదించాము. అది నిజం కావడం యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గర్వకారణం. కాబట్టి భేషజాలకు పోకుండా కాంగ్రెస్ పార్టీ నాయకుడు పి.వి గారికి భారతరత్న వచ్చినందుకు శాసనసభ తరపున కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతూ ఏకగ్రీవ తీర్మానం చేయాలని మీ ద్వారా శాసనసభా నాయకుడిని కోరుతున్నాను.

గౌరవనీయులు ముఖ్యమంత్రిగారు నా దగ్గరికి ఎవరైనా ఎమ్మెల్యేలు కలవడానికి వస్తే మీ పార్టీ నాయకత్వానికి నమ్మకం లేదు వారితో ప్రెస్‌మీట్‌లు పెట్టించామన్నారు. నమ్మకం లేనిది మా అధిష్టానానికి కాదు, మీ అధిష్టానానికి నమ్మకం లేదు కాబట్టే మీరు ప్రధానమంత్రిని కలవడానికి పోతే మీ వెంట ఉప ముఖ్యమంత్రిని పంపించిన చరిత్ర మీ కాంగ్రెస్ పార్టీది. ఈ విషయం గుర్తు పెట్టుకుంటే మీకు మంచిది. నమ్మకం లేనిది మీ అధిష్టానానికా, మా అధిష్టానానికా అనే విషయం అందరికి తెలుసు.

గౌరవ ముఖ్యమంత్రిగారు ఒకటవ తేదీనాడే జీత భత్యాలు ఇచ్చామని చెప్పారు. ఇది పూర్తిగా సత్యదూరమైన విషయం. నిన్న ఏడవ తారీఖు వరకు కూడా ఉద్యోగస్తులకు జీతాలు పడుతున్నాయి. ఈ రోజు పొద్దున్నే నా దగ్గరికి కాంట్రాక్ట్ లెక్చరర్లు వచ్చి అన్నా మాకు రెండు నెలల నుండి జీతాలు రావడం లేదు ఈ రోజు అసెంబ్లీలో మాట్లాడండని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో పన్నెండు వేల ఆరు వందల అరవై మంది ఈజీఎస్ ఉద్యోగులకు జీతాలు ఈ రోజు వరకు పడలేదు. వేలాది మంది ఐకేపీ ఉద్యోగులకు, వీవోఏలకు ఈ రోజువరకు జీతాలు పడలేదు, హాస్పిటల్స్‌లో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు, రెండు నెలలుగా వేతనాలు పడని పరిస్థితి. విద్యాశాఖలో సర్వశిక్షా అభియాన్‌లో ఇప్పటివరకూ జీతాలు రాని పరిస్థితి ఉన్నది. నేను మీ ప్రభుత్వాన్ని విమర్శించడం కోసం చెప్పడం లేదు. మీరు ఒకటో తారీఖున వేతనాలు ఇచ్చామని సత్యదూరమైన విషయం ఈ సభలో చెప్పారు. కరెక్షన్ చేసుకోవాల్సిందిగా చెబుతున్నాను. మీరు ఒకటో తారీఖు నాడు ఇవ్వలేదు ఆరు, ఏడు తారీఖు వరకు జీతాలు ఇచ్చారు. ఇంకా వేతనాలు రానటువంటి చాలా మంది ఉద్యోగులు ఈ రాష్ట్రంలో ఉన్నారు. వారికి కూడా జీతాలు ఇవ్వాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా పెన్షన్లు గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. నేను వారికిసవాళ్లు విసరడం చేయగల్గుతాను కానీ మీరు కొత్తగా ఎన్నికైనారు ఇంకా పరిపాలన మీద గ్రిప్పు రాలేదు, ఇంకా రావాలి సమయం పడుతుందని మీరు కరెక్షన్ చేసుకోవాలని మీకు చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. జనవరి నెలలో .....

మిస్టర్ స్పీకర్:- గౌరవ హరీశ్‌రావు గారూ, మీ పేరు తీసుకొని ఏ విషయమైతే మాట్లాడారో ఆ విషయం గురించి మాత్రమే మాట్లాడండి.

శ్రీ టి హరీష్ రావు:- అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు అని నా పేరు తీసుకొని చెప్పారు కాబట్టి నేను చెబుతున్నాను. వారు జనవరి నెలలో వృద్ధులకు, వితంతువులకు ఆసరా పెన్షన్లు ఇచ్చామని చెప్పారు కానీ రాష్ట్ర ప్రజలకు జనవరి నెలలో ఆసరా పెన్షన్ ఇవ్వలేదు జనవరి నెల పెన్షన్లు ఫిబ్రవరి ఒకటో తారీఖు, రెండో తారీఖు నుండి ఇవ్వడం మొదలు పెట్టారు మరి అది జనవరి పెన్షనా, ఫిబ్రవరి పెన్షనా? జనవరి నెలలో ఆసరా పెన్షను ఈ రాష్ట్రప్రజలకు అందలేదు. జనవరి నెలలో ఇవ్వాల్సింది ఫిబ్రవరి నెలలో ఇవ్వడం మొదలు పెట్టారు. ఈ ఫిబ్రవరిలో జనవరి నెలది, ఫిబ్రవరి నెలది కలిపి ఇస్తే కరెక్టు అవుతుంది కానీ మీరు గొప్పగా ఏమి చెబుతున్నారు మేము ఒకటో తారీఖు ఆసరా పెన్షన్ ఇచ్చామని. గొప్పలు చెప్పుకునే ప్రయత్నంలో పప్పులో కాలు వేశారు. కాబట్టి

నేను గౌరవ ముఖ్యమంత్రి గారు దానిని సరిజేసుకోవలసిందిగా రిక్వెస్టు చేస్తున్నాను.

5.40 సా. రైతు బంధు విషయంలో కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. రైతు బంధు విషయంలో కొన్ని సంవత్సరాలది ఉటంకించే ప్రయత్నం చేశారు. రైతుబంధులో ముఖ్యమంత్రిగారు చెప్పినదాంట్లో కొంత వరకు సత్యం కొంత సత్యదూరమైన విషయం ఉన్నది. మేము చిన్న రైతులకు రూ.7,500 కోట్లు రైతు బంధు వేయాల్సి ఉంటే దాదాపు రూ.6,000 కోట్లు మొదటి నెల రోజుల్లోనే ఇచ్చాము, ఏదైనా చివరి సుమారు రూ.200 కోట్లు, రూ.300 కోట్లు, రూ.500 కోట్లు ఉంటే ఆలస్యం జరిగి ఉండవచ్చు. కానీ మీ హయాంలో మొదలు రూ.200 కోట్లు, రూ.300 కోట్లు ఇచ్చింది, ఇవ్వాల్సింది చాలా ఎక్కువ ఉందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తెస్తున్నాము.

(గౌరవ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారి నుంచి అంతరాయం)

మీరు మాట్లాడకండి అంటే కూర్చుంటాము అక్కా... ముఖ్యమంత్రిగారు ప్రతీసారి నా మీద ఒక అగ్గి పెట్టె ముచ్చట తీసుకొని వస్తారు. ఆ ఆవేదన, ఆ తపన, మా తన్లాట ఉద్యమకారులకు తెలుస్తుంది. ఎందుకంటే మీరు ఏనాడూ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన వారు కాదు, ఏనాడూ అమరవీరుల కుటుంబాలను పరామర్శించిన వారు కాదు. ఏనాడూ పాడె మోసిన వారు కాదు. ఉద్యమకారులపై తుపాకులు పట్టుకొని పోయిన మీకు అమరవీరుల గురించి, తెలంగాణ పోరాటం గురించి మీకు తెలుస్తుందని నేను అనుకోను. ఏదైనా అంటే అరిగిపోయిన గ్రామ్ ఫోన్ రికార్డులాగా ఈ అగ్గిపెట్టె ముచ్చట మాట్లాడడం బంద్ చేయండి. అది మా ఉద్యమ స్ఫూర్తి. మేము ఆ రోజుల్లో పోరాటంలో మా ప్రయత్నాన్ని మీరు అట్లా కించపరిచో, తగ్గించో రాజకీయంగా విమర్శ చేస్తామనుకుంటే అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను.

ఎస్ఎల్బిసి టన్నెల్ విషయంలో.. ఇరిగేషన్ మీద చర్చ పెడితే చాలా సవివరంగా అన్ని విషయాలను చెబుతాను. ఎస్ఎల్బిసి టన్నెల్ గురించి మొన్న ప్రెస్ కాన్ఫరెన్స్లో, ఈ రోజు అసెంబ్లీలో కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు సభను తప్పుదోవ పట్టించారు. మొన్న ప్రెస్ కాన్ఫరెన్స్లో పదేండ్లల్లో ఒకటే కిలోమీటరు తవ్వారని చెప్పారు. ఇవ్వాళ అసెంబ్లీలో ఒకటిన్నర కిలోమీటరు మాత్రమే తవ్వారు ఈ పదేండ్లలో అని ఒక తప్పుడు మాటను చెప్పి రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. మా హయాంలో పదకొండు కిలోమీటర్లు ఎస్ఎల్బిసి టన్నెల్ తవ్వడం జరిగింది. దయచేసి ముఖ్యమంత్రి గారు దీనిని కరెక్షన్ చేసుకోవాలి, ఇంకోసారి మాట్లాడేటప్పుడు డబుల్ చెక్ చేసుకొని మాట్లాడండి, అది మీ పొజిషన్కు, ఆ కుర్చీకి, మీకు తగదని గౌరవ ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు నాగార్జున సాగర్ డ్యాం గురించి కూడా మాట్లాడారు. నేను మీకు ఇచ్చే సూచన, నేను విమర్శ చేయాలంటే చాలా చేయగలుగుతాను. అఫ్ కోర్స్ మళ్లీ నా మైక్ కట్ అవుతుంది. గతంలో శ్రీశైలం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కంట్రోల్లోకి మరియు నాగార్జున సాగర్ను తెలంగాణ ప్రభుత్వ కంట్రోల్లోకి ఇచ్చారు. కానీ ఎన్నికలు జరిగే రోజున ఆంధ్రప్రదేశ్ పోలీసులు దుర్మార్గంగా వచ్చి నాగార్జున సాగర్ను స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికలు జరిగేటప్పుడు ఎట్లా ఉంటుంది? మనమందరం ఎలక్షన్ కమిషన్ పరిధిలో ఉంటాము. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉంటారు. నేను మిమ్మల్ని కోరేది ఏమిటంటే ఇవ్వాల్టికి రెండు నెలలు అయినా సిఆర్పిఎఫ్ భద్రతలో నాగార్జున సాగర్ ఉన్నది. శ్రీశైలం మాత్రం ఈ రోజుకీ ఆంధ్రప్రదేశ్ పోలీసుల హయాంలో ఉంది. మీరు వెంటనే నాగార్జున సాగర్ను మన రాష్ట్ర ఆధీనంలోకి తీసుకునే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. శ్రీశైలం ఆంధ్రప్రదేశ్ ఆధీనంలో ఉన్నప్పుడు నాగార్జున సాగర్ తెలంగాణ ఆధీనంలో ఉండాలి. దానికి మీరు రమ్మని చెబితే అన్ని రకాలుగా మీ వెంట రావడానికి, సహకరించడానికి మేము సిద్ధంగా ఉన్నామని మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాము.

కెఆర్ఎంబి విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు మళ్లీ మళ్లీ చాలా ఆరోపణలు చేశారు. నాకు క్లారిఫికేషన్‌కు సమయం లేదు. నేను అడిగేది ఒక్కటే కెఆర్ఎంబిని అప్పజెప్పింది ఎవరు, మీరు కాదా, మినిట్స్ చదివి వినిపించమంటారా? రెండు మినిట్స్‌లో మీరు మీ ప్రభుత్వం వచ్చిన తరువాత 17వ తేదీ, 1వ తేదీన రెండు సమావేశాలు జరిగాయి. 17వ తేదీ ఢిల్లీలో జరిగిన కెఆర్ఎంబి సమావేశంలో చాలా స్పష్టంగా మీరు ఒప్పుకొని వచ్చారు, Both the States will hand over 15 prioritized components / outlets of Nagarjunasagar Project and Srisailam project to KRMB within one month time period. ఇది ఎందుకు ఒప్పుకొని వచ్చారు? మేము గతంలో ఒప్పుకోలేదు కదా, ఇది నా కథ కాదు, నేను చెబుతున్నది కాదు. ఇది కేంద్ర ప్రభుత్వం ఇష్యూ చేసిన మినిట్స్. నెల రోజులలోగా అప్పచెబుతామని మీరు చెప్పి వచ్చారు. ఈ విషయంలో తరువాత రోజు పత్రికల్లో వార్తలు వచ్చాయి. అయ్యో మనకు విద్యుత్తు ఎట్లా, మన రాష్ట్రానికి అన్యాయం జరిగింది, జగన్ విజయం సాధించాడని పత్రికల్లో వస్తే ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి ఈ ప్రభుత్వాన్ని తట్టిలేపాము.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

Let me complete. మొత్తం చెప్పిన తరువాత క్లారిఫై చేయమని చెప్పండి. మొత్తం చెప్పిన తరువాత క్లారిఫై చేస్తే ఇంకా వారికే మంచిగా ఉంటుంది. నేను విమర్శ చేస్తలేను.

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్‌గారు క్లారిఫికేషన్ ఇస్తారు.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- అధ్యక్షా, రెండు మూడు విషయాలపై మీ ద్వారా మొత్తం శాసన సభకు, తెలంగాణ ప్రజానీకానికి మొదలు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారిని నేను కరెక్ట్ చేయదలచుకున్నాను. వారు శంకరమ్మను నా మీద అభ్యర్థిగా నిలబెట్టినప్పుడు నేను సిట్టింగ్ ఎమ్మెల్యేను. మీరు ఏ సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేటలో నిలబెట్టకుండా మా మీద నిలబెట్టి మేము ఏదో నిలబడినట్లు మీరు చేస్తే అది చాలా విచిత్రంగా ఉంది. నేను ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను. ఎప్పుడో ఒకసారి మధ్యలో ఒక క్యాండిడేట్‌ను తీసుకొచ్చి తీసుకెళ్లారు. అదే విధంగా కృష్ణా నదీ జలాలపై గౌరవ ప్రతిపక్ష శాసన సభ్యులు హరీష్ రావుగారు, గతంలో నీటిపారుదల శాఖ మంత్రి గారు కొన్ని విషయాలు చెప్పారు. నేను ఈ రోజు శాసన సభ ద్వారా యావత్ తెలంగాణ ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. తెలంగాణ రైతాంగానికి తెలియజేస్తున్నాను. రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం కృష్ణా నదిపై ప్రాజెక్టులు ఎవరికీ అప్పజెప్పలేదు, అప్పజెప్పే ప్రసక్తేలేదు.

(అధికార పార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

మీరెక్కడినుంచో మినిట్స్ తీసుకువచ్చి చదివి మేము ఏదో చేశామంటే దానికి మేమెందుకు జవాబు చెబుతాము? ఇంకో విషయం స్పీకర్ సార్, మీ ద్వారా యావత్ తెలంగాణ ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. తెలంగాణలో కృష్ణా నదీ జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగిందంటే అది కేవలం టిఆర్ఎస్ పార్టీ వల్లనే జరిగింది. ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయం నేను మళ్లీ రిపీట్ చేస్తున్నాను, సాంప్రదాయంగా water sharing allotment is based on catchment area; it is based on drought prone area and it is based on population. ఈ అన్ని పారామీటర్లలో కృష్ణా నదీ జలాలపై తెలంగాణకు రావాల్సిన 68-70 శాతం వాటా 2014-15 నుంచి పోయిన సంవత్సరం వరకు వాళ్లు వదులు కొని తెలంగాణకు 299 టిఎంసిలు, ఆంధ్రప్రదేశ్ 512 టిఎంసిల నీటిని ఒప్పుకుంది టిఆర్ఎస్ ప్రభుత్వమే, ఈ వాటాను ఒప్పుకొని శాశ్వతంగా తెలంగాణకు అన్యాయం జరిగింది మీ ప్రభుత్వ హయాంలోనే. ఇది నేను చెబుతున్న విషయం కాదు, నామా నాగేశ్వరరావుగారు నిన్న పార్లమెంటులో అడిగిన ప్రశ్నకి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జవాబు. గతంలో రెండు ప్రభుత్వాలు దానికి ఒప్పుకున్నాయి. This is a biggest and serious damage caused to the interests of Telangana farmers. హరీష్‌రావుగారూ, మీకు తెలుసు. ఎన్నివిధాలుగా కృష్ణా నదీ జలాలపై తెలంగాణకు అన్యాయం మీ పదేండ్ల పరిపాలనలో జరిగింది.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

Definitely, Speaker Sir, we should have separate discussion on the Krishna Water in this House. Let me summarise. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసిఆర్‌గారు ముఖ్యమంత్రి ఉండగా తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కింద రోజుకు ఎనిమిది టిఎంసిల నీటిని తీసుకువెళ్లడానికి అనుమతించారు. దాని ముందు, దాని తరువాత కేసిఆర్‌గారు, జగన్ మోహన్ రెడ్డి ఏకాంత చర్చలు జరిపారా లేదా? అక్కడనే ఈ కుట్ర జరిగిందా లేదా? యావత్ తెలంగాణ ప్రజానీకానికి ఈ విషయం తెలియాలని మనవి చేస్తూ నేను ఆన్ రికార్డ్ ఇరిగేషన్ మినిస్టర్‌గా ఈ శాసన సభకు, తెలంగాణ ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు కెఆర్ఎమ్‌బికి అప్పజెప్పడానికి మేము ఒప్పుకోలేదు, ఒప్పుకోబోము అని మనవి చేస్తున్నాను.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

5.50 సా. **మిస్టర్ స్పీకర్:–** హరీష్‌రావు గారూ, ఒక్క నిమిషంలో పూర్తి చేయండి.

శ్రీ టి. హరీష్ రావు:– అధ్యక్షా, నేను నా ప్రసంగాన్ని పూర్తి చెయ్యకముందే మధ్యలో ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు లేచి నామీద ఆరోపణలు చేస్తున్నారు, వాటిని నేను క్లారిఫై చెయ్యాలా వద్దా అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– మీరు ఇరిగేషన్ మీద మాట్లాడినందుకు ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు మధ్యలో లేచారు.

శ్రీ టి. హరీష్ రావు:– నేను చదువుతున్న పేపర్లను ఎక్కడినుంచో తెచ్చి ఇక్కడ మాట్లాడుతున్నారని వారన్నారు. ఇది ఎక్కడినుంచో తేలేదు, ఇది కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుది, కేంద్ర జలవనరుల కార్యదర్శి, తెలంగాణ ఇరిగేషన్ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ కార్యదర్శి అందరూ సంతకాలు పెట్టి నెల రోజుల్లోగా ఆ ప్రాజెక్టులు అప్పజెప్పుతామని వచ్చిన మినిట్స్ ఆఫ్ ది మీటింగ్. ఇది మీద్వారా పంపిస్తున్నాను, వాళ్లను చదువుకోమనండి. దీనికి సంబంధించి ఒక్క మీటింగు కాదు, రెండవ మీటింగు కూడా జరిగింది. 17వ తారీఖున................ (మైక్ కట్)

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:– ఆ మినిట్స్ యొక్క మొదటి పేరాగ్రాఫ్‌లో Secretary, Government of Telangana has not agreed to the proposal అని రాసి ఉన్నది, ఆ లైన్ చదవండి హరీష్‌రావు గారు.

మిస్టర్ స్పీకర్:– మంత్రి గారూ, మీరు చదవండి.

SRI N.UTTAM KUMAR REDDY:- I will just read it out. " the Secretary, Irrigation Government of Telangana" "status quo as on 28.12.2023 on Nagarjunasagar may be maintained."

He further highlighted the various issues including the sharing of water between Andhra Pradesh and Telangana and stated that Telangana State is continuously demanding water sharing in equal ratio. He further added that water regulation issues may be brought before the Apex Council. అంటే మేం ఒప్పుకోలేదు, ఈ ఇష్యూస్ ఇంకా అన్ రిజాల్వ్‌డుగా ఉన్నాయని చెప్పడం జరిగింది. హరీష్‌రావు గారూ రెండు, మూడు విషయాలు చెబుతాను. అందులో ఒకటి 511 and 299 tmc allotment is permanent damage to the interests of Telangana.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

Speaker garu, I am requesting you to please place on record our Government..... రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో మా ప్రభుత్వం కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు ఇవ్వడానికి ఒప్పుకోలేదు, ఒప్పుకోబోము. దయచేసి ఈ విషయంపై స్పెషల్ డిస్కషన్ పెట్టాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు:– అధ్యక్షా, స్టేటస్‌కో దేని మీద అంటే నాగార్జునసాగర్‌ను తెలంగాణ చేతుల్లో నుంచి గుంజుకుని సిఆర్‌పిఎఫ్ చేతుల్లో పెట్టినము......................

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:– అధ్యక్షా, మీరు మైకు ఇస్తే ఆ అవకాశాన్ని క్లారిఫికేషన్లు అడగడానికో లేదంటే వివరణ

ఇచ్చుకోవడానికో ప్రయత్నం చేయడం లేదు. తిరిగి ఆరోపణ చేయడానికి ఆ సభ్యుడు దుర్వినియోగం చేస్తున్నాడు. ఈ సభ ద్వారా తెలంగాణ ప్రజలకు ఒక అంశాన్ని స్పష్టంగా నేను చెప్పదల్చుకున్నాను. 2023-24లో The Government of Telangana policy statement on the Demand for Grant on Irrigation and Command Area Development Department, for 2023-24. Chief Minister K.Chandrasekhar Rao. 2023 – 24 బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు డిమాండ్ ఫర్ గ్రాంట్లో స్పష్టంగా పేజి నెం.114లో "The State of Telangana has proposed to handover the component of the common projects namely Srisailam and Nagarjuna sagar in Krishna basin and Peddavagu Medium Irrigation Project in Godavari basin accordingly. If accepted, the State has to deposit one time seed money to the respective Boards for exercising jurisdiction over above projects in proportion to the command area under the project in each of the State. KRMB (Krishna River Management Board) and GRMB (Godavari River Management Board) had to furnish the detailed proposal in this regard.

దీంట్లో స్పష్టంగా 200 కోట్ల రూపాయల చొప్పున తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు నిధులు కేటాయించడం జరిగింది. Both States of Telangana and Andhra Pradesh have to provide one time seed money of Rs.200 Crores each to the KRMB & GRMB. చాలా స్పష్టంగా గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డు కృష్ణానది రివర్ మేనేజ్మెంట్ బోర్డులకు ఈ ప్రాజెక్టులను అప్పజెప్పిన తరువాత వాటిని నిర్వహించడానికి 200 కోట్ల రూపాయలు కృష్ణానది నిర్వహణ కోసం, ఇంకొక 200 కోట్ల రూపాయలు గోదావరి నది నిర్వహణ కోసం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముఖ్యమంత్రిగా సాగునీటి పారుదల శాఖ మంత్రిగా 2023 బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన డిమాండ్ ఫర్ గ్రాంట్స్. ఇంత స్పష్టంగా అప్పజెప్పడమే కాకుండా నిధులు కేటాయించినప్పుడు ఆర్థిక మంత్రిగా హరీష్‌రావు గారే ఉన్నారు. ఏ పాపం చూసినా, ఏ పాపం వెతికినా అంటే సాగునీటి పారుదల పాపాలు వెతికినా హరీష్‌రావు గారే కనిపిస్తారు, అదే విధంగా ఆర్థిక శాఖలో పాపాలు వెతికినా హరీష్‌రావు గారే కనిపిస్తారు. ఈ పాపాలకు మొత్తం ఆ పాపాల భైరవుడు హరీష్‌రావు గారే కారణం. 2023 బడ్జెట్‌లో స్పష్టంగా నిధులు కేటాయించారు. ఈ కాగితం నేను మా ఇంట్లో తయారు చేసింది కాదు, ఈ శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రిగా హరీష్‌రావు గారు ప్రవేశపెట్టినది. కాబట్టి ఈరోజు వారు బుకాయించినంత మాత్రాన వాస్తవాలు అవాస్తవాలు కావు. నేను తమరి అనుమతితో మా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారికి విజ్ఞప్తి చేసేదేమంటే 12వ తారీఖునాడు ఈ కృష్ణానది జలాల మీద పూర్తి స్థాయిలో చర్చకు ప్రతిపక్ష సభ్యులు ముందుకు రావాలి, దీనికి తమరు కూడా దయచేసి అనుమతివ్వాల్సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి సంబంధించి 13వ తారీఖునాడు ఈ సభలో ఉన్న 119 మంది శాసన సభ్యులను మేడిగడ్డ పర్యటనకు బస్సులు పెట్టి మనం తీసుకెళదాం, అక్కడ వారి అందం, సందం, ఆ మేడిపండు పిసుకుతే పొట్టలో ఎన్ని పురుగులు ఉన్నాయో మొత్తం తీసుకెళ్లి చూపిద్దాం, దయచేసి తమరి ద్వారా ఈ సభలో ఉన్న 119 మంది శాసన సభ్యులకు, శాసన పరిషత్తులో ఉన్న 40 మంది శాసన పరిషత్తు సభ్యులకు 13వ తారీఖునాడు ఉదయం పదిన్నర గంటలకు ఈ శాసనసభ నుంచి అందరం వెళ్లడానికి సంపూర్ణంగా ఏర్పాట్లు మా ప్రభుత్వం చేస్తుంది. ఈ రాష్ట్రం, ఈ ప్రజలు, ఈ నీళ్ల కోసం, తెలంగాణ సాధన కోసం చావు నోట్లో తలకాయలు పెట్టిన పెద్దలు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు కూడా 12వ తారీఖునాడు చర్చలో భాగస్వామ్యం తీసుకోవాలి, 12వ తారీఖునాడు కాళేశ్వరం పర్యటనకు కూడా రావాల్సిందిగా ఈ వేదిక నుంచి వారికి మా ప్రభుత్వం ఆహ్వానం పలుకుతున్నది, 12వ తారీఖునాడు ఎల్‌ఓపి గారు చర్చలో పాల్గొనడానికి, 13వ తారీఖునాడు కాళేశ్వరం పర్యటనకు

రావాలని మీరు ఆదేశాలివ్వాల్సిందిగా సంబంధిత సభ్యుడికి మరియు తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఈ దశలో బీఆర్ఎస్ పార్టీ సభ్యులు తమ సభ్యుడు హరీష్‌రావు గారికి మైక్ ఇవ్వాలని కోరసాగారు)

శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారికి ఒక మనవి ఏమిటంటే ప్రతిపక్ష సభ్యులు సభలో ఎంతసేపు మాట్లాడినా మైకులు కట్ చెయ్యమని బయట ఉపన్యాసాలు చెప్పడం కాదండీ, అది చేతల్లో రుజువు చెయ్యండి, మైకు ఇచ్చి మేం చెప్పేది కూడా సావధానంగా వినండి, అవసరమైతే క్లారిఫై చెయ్యండి. మా గొంతు ఎందుకు నొక్కుతారండీ? మా ప్రభుత్వ హయంలో అయిదారుగురు సభ్యులే ఉన్నప్పటికీ భట్టి గారికి, శ్రీధర్‌బాబు గారికి మేం గవర్నర్ ప్రసంగం మీద మాట్లాడేందుకు గంటన్నర సమయం ఇచ్చాం, ఇద్దరిద్దరికి క్లారిఫికేషన్‌లకు అవకాశం ఇచ్చాం. అలాంటి మాకు ఇప్పుడు మీరు మా గొంతు ఎందుకు నొక్కుతున్నారని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం తప్పే చెయ్యనప్పుడు గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు ఎందుకు మా మైకు కట్ చేస్తున్నారు. మా గొంతు ఎందుకు నొక్కుతున్నారు?

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారూ, సబ్జెక్టుకు రండి.

శ్రీ టి. హరీష్ రావు:- సార్, ఇప్పుడు నేను ఉత్తమ్ గారికి సమాధానం చెప్పాలి, రేవంత్‌రెడ్డి గారికి సమాధానం చెప్పాలి కాబట్టి దయచేసి నాకు సమయం ఇవ్వాలి. గౌరవ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎక్కడినుంచో తెచ్చిన కాగితాల నుంచి హరీష్‌రావు గారు చదువుతున్నారని చెప్పారు. నేను ఎక్కడి నుంచో తేలేదు. ఇది కేంద్ర ప్రభుత్వం యొక్క అఫీషియల్ రిలీజ్, మినిట్స్ ఆఫ్ ది మీటింగ్. రెండవ మీటింగులో కూడా Paragraph no.3, Page No.2 "When all the outlets are handed over to KRMB, these will be under the control of KRMB and will be manned by the staff from both the States in equal proportion. The staff will report to KRMB though their salary and their benefits will be paid by the respective State Governments." మీరు ఇవ్వకనేపోతే ఉద్యోగుల డెప్యూటేషన్ ఎందుకు వస్తుంది, KRMB నడుపుతుందనే ప్రస్తావన ఎందుకు వస్తుంది? ఇప్పుడు బేసిక్‌గా ఏందంటే ఈ ప్రభుత్వం KRMBకి అప్పజెప్పడానికి ఒప్పుకున్నది. ఇప్పుడేందంటే కుడితిలో పడిన ఎలుక లెక్క గిల, గిల కొట్టుకుంటున్నారు. ఇప్పటికైనా మాది తప్పయింది, తెలిసో, తెలియకనో ఇచ్చాము, మేం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటామని స్పష్టంగా చెబితే మేం దానికి సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము.

6.00 సా. గౌరవనీయులు రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ, బడ్జెట్‌కు సంబంధించిన కాగితం తీసుకొని రూ.200కోట్లు బడ్జెట్‌లో పెట్టారని చెప్పారు. అవును, బడ్జెట్‌లో ప్రతిపాదించాము తప్ప, ఒక్క రూపాయి కూడా కెఆర్ఎంబికి విడుదల చేయలేదు. మేము కెఆర్ఎంబికి కొన్ని షరతులు పెట్టాం. షరతులు ఏమని పెట్టాం... ఈ షరతులు ఒప్పుకుంటే........ (మైక్ కట్)

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- అధ్యక్షా, హరీష్ రావు గారు సభను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా పోయిన బడ్జెట్ స్పీచ్‌లో ఉన్నదానిని word to word గౌరవ ముఖ్యమంత్రి గారు చదివారు. You have put a proposal in the budget speech to handover to KRMB. వారు ప్రపోజ్ చేసి సిద్ధమయ్యారు. వారు బడ్జెట్ కేటాయింపు చేశారు, మేము హ్యాండోవర్ చేయలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మినిట్స్‌ని జాగ్రత్తగా చదువుకోండి. మేము వ్యతిరేకించామని ఉన్నది. తెలంగాణ సెక్రటరీ ఈ మినిట్స్ రాంగ్ ఉన్నాయిని చెప్పి రిప్లై వ్రాశారు. మీరు సభను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈవిధంగా శాసనసభలో అబద్ధాలు చెప్పవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా విషయాల్లో నా పేరును తీసుకున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ గారి మీద వారికేమో ప్రేమ ఉన్నట్లు మాట్లాడారు. మేము ప్రొఫెసర్ జయశంకర్ గారి పేరు మీద ప్రొఫెసర్

జయశంకర్ జిల్లా పెట్టాం. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అని పేరుపెట్టాం. కొండా లక్ష్మణ్ బాపూజీ గారి మీద వారికి ఏదో ప్రేమ ఉన్నట్లు చెబుతున్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ గారి పేరు మీద Horticulture University పెట్టాం.

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావు గారూ.. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు ఇవన్నీ చెప్పారు. మీమీద ఏమి మాట్లాడారో అది మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు:- అదే చెబుతాను సార్. గౌరవనీయులు ముఖ్యమంత్రి గారు బడ్జెట్‌లో పెట్టిన దాని గురించి చదివారు. అయితే దానికంటే ముందు జరిగిన అంశాల కాపీలు కూడా ఉన్నాయి. వాటిని ప్రభుత్వానికి అందజేస్తాను. మేము కేంద్ర ప్రభుత్వానికి కొన్ని షరతులు పెట్టాం. కృష్ణా నీటిలో 50:50 రేషియో ఇవ్వాలని చెప్పాం, పోతిరెడ్డిపాడుకు 34టిఎంసిల కంటే ఒక్క చుక్కనీరు కూడా ఎక్కువ తీసుకుపోవడానికి వీలు లేదు, శ్రీశైలం ఎండిడిఎల్ 830 మెయింటెన్ చేయాలి, అదేవిధంగా త్రాగునీటిలో 20శాతం మాత్రమే అకౌంటబుల్ చేయాలి. ఇవన్నీ ఒప్పుకుంటే బోర్డుకు ఇవ్వడానికి మాకు అభ్యంతరం లేదని అన్నాం. వాళ్లు ఒప్పుకుంటానంటే బడ్జెట్‌లో ప్రతిపాదించాం, వాళ్లు ఒప్పుకోలేదు నయా పైసా కూడా మేము విడుదల చేయలేదు. కానీ వారు మాత్రం ఆగమాగం పోయారు. రెండు నెలల్లోనే పోయి, బోర్డుకు నెల రోజుల్లోనే అప్పజెపుతామని ఒప్పుకోని వచ్చి ఈరోజు వారు మళ్లీ ఉల్టా దబాయించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికీ నాగార్జున సాగర్ ఎందుకు పోలీస్ కస్టడిలో ఉంది.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి :- అధ్యక్షా, హరీష్ రావు గారు మాట్లాడుతూ, పదే పదే అసత్యాలు పలుకుతున్నారు. ఈ మినిట్స్‌లో తెలంగాణ సెక్రటరీ, ఇరిగేషన్ వ్యతిరేకించారు అని వ్రాసి ఉంది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం ఏదో వ్రాశారని చెబుతున్నారు.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు ... అక్కడ సిఆర్‌పిఎఫ్ లేదా అని అన్నారు)

సిఆర్‌పిఎఫ్ ఎట్లా వచ్చింది. అధ్యక్షా, ఓటింగ్ డే నాడు వారు రాజకీయ లబ్ధి కోసం ఒక conspiracyతో ఆంధ్రా పోలీస్ ఫోర్సెస్ నాగార్జున డ్యాం మీదకు వచ్చాయి. అప్పుడు వారు ప్రభుత్వంలో ఉన్నారు. వారు ఈ విషయం మాట్లాడితే ఎలా? నేను పదే, పదే చెబుతున్నాను. ఈ మినిట్స్‌లో ఎక్కడా కూడా తెలంగాణ ప్రభుత్వం ఒప్పుకున్నట్లుగా లేదు. అధ్యక్షా, 12వ తేదీ నాడు చర్చ పెట్టండి we will clarify the issues.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, కెఆర్ఎంబి సృష్టికర్తలే కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు. ఈ రెండు పార్టీలు Andhra Pradesh Re-organisation Bill లో కెఆర్ఎంబి ప్రస్తావన వచ్చినప్పుడు, ఆరోజు కాంగ్రెస్ పార్టీ బిల్లు తయారు చేసినప్పుడు టిఆర్ఎస్ పార్టీ చాలా గొప్పగా చెప్పింది. దగ్గరుండి మేము డ్రాఫ్ట్ తయారు చేయించాము, తెలంగాణ భవిష్యత్తు నిర్మాణమంతా కూడా దగ్గరుండి తయారు చేయించామని చెప్పారు. ఈరోజు లేని నాటకాన్ని తెరమీదకు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు నరేంద్ర మోదీ గారిని, భారతీయ జనతా పార్టీని ఈ శాసనసభ అభినందించాలి అధ్యక్షా . ఎందుకంటే, 2023లో నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో 2014లో Andhra Pradesh Re-organisation Bill ద్వారా ఏదైతే గతంలో ఇచ్చినటువంటి ట్రైబ్యునల్ గానీ, గతంలో ఇచ్చినటువంటి బచావత్ అవార్డులు గానీ, వాటివల్ల తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నది కాబట్టి, తిరిగి ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు జరగాలని కేంద్ర క్యాబినెట్ తీర్మానం చేసింది.

అధ్యక్షా, ఈరోజు కనీసం తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం విషయంలో భారతీయ జనతా పార్టీ నుండి నరేంద్ర మోదీ గారు ఇంత గొప్పగా ఆలోచిస్తే ఈ శాసనసభ నుండి అభినందించాల్సింది పోయి, మాకు సంబంధం లేనటువంటి అంశాల మీద కూడా కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు రెండు మాట్లాడే ప్రయత్నం చేస్తున్నాయి. అధ్యక్షా, 2014లో Andhra Pradesh Re-organisation Bill లో ఆరోజు ఈ విషయాన్ని

ప్రస్తావించినప్పుడు, ఆరోజు కెఆర్ఎంబి విషయం వచ్చినప్పుడు ఈరోజు కృష్ణా పరివాహక ప్రాంతమంతా కూడా 68శాతంగా ప్రవహిస్తున్నప్పుడు ఈ నికర జలాల వాటాలో మిగిలిన జలాలను తెలంగాణకే పంచాలని ఆరోజు బిల్లులో ప్రస్తావించినప్పుడు ఈరోజు మాట్లాడుతున్నటువంటి టిఆర్ఎస్ పార్టీ ఆరోజు నోరు మెదపలేదు. వీళ్ల నజరంతా ఏముండే అంటే, కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ నజర్ అంతా కూడా ఎప్పుడు తెలంగాణ బిల్లు వస్తుందా, రాష్ట్రం వేరు కాగానే ఎప్పుడు పోయి మేము కుర్చీలో కూర్చుంటామా అని ఆలోచించారు తప్పితే తెలంగాణ బిల్లులో ఎక్కడ ఏమి వ్రాసి ఉందో ఏరోజు కూడా వాళ్లు ఆలోచించలేదు.

అందుకే ఈరోజు నరేంద్ర మోదీ గారు తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అన్యాయాన్ని గానీ, అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ............ (మైక్ కట్)

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, పాయల్ శంకర్ గారు ఏదో మాట్లాడుతున్నారు. అధ్యక్షా, వారి పార్టీ ప్రధానమంత్రి గారు నిండు పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విధానాన్ని అవమానపరచారు. తెలంగాణ అమరవీరులతోపాటుగా, తెలంగాణ కోసం పోరాడిన వారందరినీ అవమానించిన పార్టీ వారిది ఒక్క కీర్తిశేషులు సుష్మాస్వరాజ్ తప్ప. ఈరోజు కూడా నేను అడుగుతున్నాను. తొమ్మిది, పది సంవత్సరాలు అవుతోంది, ప్రభుత్వం తరువాత ప్రభుత్వం వచ్చింది. ఏ విభజన హామీని అమలు చేశారో చెప్పండి. వాళ్లు అడగరాయే, మీరు ఇవ్వరాయే. తెలంగాణ హామీల విషయంలో మా ప్రభుత్వం సానుకూలంగా ఉంది. మొన్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో కూడా ఎన్ని నిధులు కేటాయించారో చెప్పాలి. కేంద్ర మంత్రినో, పార్టీలో అధికారంలో ఉన్నవాళ్లు తెలంగాణ కొరకు ఇగో ఇవి ఇచ్చామని నిండు సభలో చెప్పే ధైర్యం ఉందా భారతీయ జనతా పార్టీ దగ్గర. భారతీయ జనతా పార్టీ ఏడు మండలాలు తీసుకొనిపోయి ఆంధ్రప్రదేశ్‌లో కలిపితే ఆనాడు ప్రభుత్వంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ మాట్లాడదు, ఆర్డినెన్స్ తెచ్చి కలిపిన వారు మాట్లాడరు. భారతీయ జనతా పార్టీ విభజన హామీలు అమలు చేయలేదు. తెలంగాణ ఏర్పాటును భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సాక్షిగా క్రిటిసైజ్ చేసింది. తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ అభివృద్ధికి నిధులేమి తెచ్చిందో ఒక్కసారి శ్వేత పత్రం విడుదల చేసి రేపు పొద్దున ఎన్నికలకు వెళ్లాలని కోరుతున్నాను. తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా తెలంగాణ గురించి మాట్లాడే హక్కు ఎక్కడిది వారికి. ఉన్న నలుగురు పార్లమెంట్ సభ్యులుంటే అనేక మాటలు మాట్లాడుతున్నారు. మా పథకాలకు ఫోటోలు పెట్టుకోవాలని మొన్నటిదాకా కొట్లాడిన వీళ్లు ఈరోజు మాట్లాడితే ఎట్లా అధ్యక్షా. వాళ్లు వాళ్ల పరిధిలో మాట్లాడాలి గానీ, ఊరికే వేరేవారిని తిడుతుంటే ఎవరూ చూస్తూ ఊరుకోరు. భారతీయ జనతా పార్టీ కార్యాలయానికి ఈ రాష్ట్రంలో తాళం వేసుకోవాలి. విభజనను తిట్టిన తరువాత వారికి హక్కు ఎక్కడిది సార్?

6.10 సా.

శ్రీ పాయల్ శంకర్:- నేను రాజకీయ విమర్శ చేయదలచుకోలేదు. గౌరవ మంత్రిగారు మాట్లాడినట్లు నేను తిరిగి మాట్లాడదలచుకోలేదు. కానీ అధ్యక్షా, కొన్ని ఆరోపణలు చేసినపుడు.. ఈరోజు గౌరవ మంత్రి గారికి మీద్వారా ఒక విషయం స్పష్టం చేయదలచుకున్నాను. ఆరోజు పార్లమెంటులో బిజెపి మద్ధతు లేకుంటే కాంగ్రెసుపార్టీ బిల్లు పెట్టడానికి ముందుకొస్తుండెనా? బిల్లు పెట్టడానికి మీకు శక్తి ఉండేనా? టిఆర్ఎస్ పార్టీకి ఇద్దరే పార్లమెంటు సభ్యులు ఉంటే, వారెక్కడున్నారో ఆరోజు టివి ఫుటేజీలలో కనిపించలేదు. కానీ భారతీయ జనతాపార్టీ మద్ధతుతో, స్వర్గీయ సుష్మాస్వరాజ్ గారి మద్ధతుతోనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్న విషయం గౌరవ మంత్రిగారు మర్చిపోయినట్లున్నారు. అధ్యక్షా ఈ తెలంగాణ సాంప్రదాయం ఏంటంటే ఎవరైనా సాయం చేస్తే చచ్చేదాకా గుర్తుంచుకుంటారు. కానీ అంతగొప్ప సాయం చేసినటువంటి భారతీయ జనతాపార్టీ మీద ఆరోపణలు చేయడానికి వీళ్లకి మనసెట్లొస్తున్నదో నాకైతే అర్థం అయితలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈరాష్ట్ర ప్రయోజనాల కొరకు కేంద్ర

ప్రభుత్వంతో మేము సఖ్యతగా ఉంటామని ఒక మాట మాట్లాడారు, ఆ మాటకి నేను చాలా సంతోషపడ్డాను. గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడిన మాటలు విన్న తరువాత నాకు చాలా సంతోషం అనిపించింది. ఎందుకంటే గతంలో ప్రధానమంత్రిగారు ఈ రాష్ట్రానికి శంకుస్థాపనలకు, ప్రారంభోత్సవాలకు వచ్చినపుడు గత ప్రభుత్వ ముఖ్యమంత్రిగారు ఈ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా ఆ శంకుస్థాపనలలో, ప్రారంభోత్సవాలలో పాల్గొనలేదు. దానివల్ల తెలంగాణకు అన్యాయం జరిగిందని కొంత భయపడ్డాము. కానీ గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడిన మాటలు విన్న తరువాత మేము చాలా సంతోష పడ్డాము. ఈరోజు కెఆర్ఎంబి విషయంలో లేదా జరిగినటువంటి విషయాల మీద కేంద్ర ప్రభుత్వంతో సరైన రీతిలో చర్చిస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి జరిగినటువంటి అన్యాయాన్ని కూడా మనం సవరించుకునే అవకాశం ఉన్నది. కేవలం రాజకీయ ఆరోపణలు చేసి ఈ రాష్ట్రానికి అన్యాయం చేయొద్దని కాంగ్రెస్, టిఆర్ఎస్ రెండు పార్టీలకు చెప్పదలచుకున్నాను.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, through you I would like to ask few clarifications. In my speech, I had requested for this Ramzan arrangement…

رمضان کے لئے میں نے خصوصی میٹنگ بلانے کا مطالبہ کیا تھا۔ سی ایم صاحب نے اس کے بارے میں کچھ نہیں کہا۔ دو دن پہلے شب معراج تھی۔ سی ایم آفیس سے ڈی جی پی کو یہ بولا گیا تھا کہ مسلمانوں کی جاگنے کی رات ہے۔ اس لئے رات میں تھوڑی دیر تک دکانوں اور ہوٹلوں کو کھلی رکھنے کی اجازت دی جائے۔ لیکن اس کے باوجود کئی دکان والوں کے خلاف کیسس اور مقدمات بک کئے گئے۔ سی ایم آفیس سے جو احکامات جاری کئے گئے تھے، ان پر عمل آوری نہیں کی گئی۔ اس تعلق سے میں یہ کہنا چاہتا ہوں کہ ایک مہینہ میں رمضان کا آغاز ہوگا۔ تو ابھی سے اگر رمضان کے انتظامات کے لئے میٹنگ بلائی جاتی ہے اور احکامات دئے جاتے ہیں کہ رمضان کے مہینہ میں کاروبار کرنے والوں کو کاروبار جلدی بند کرنے پر مجبور نہ کیا جائے، کیونکہ وہ تراویح کی نماز کو جاتے ہیں اور تراویح پڑھ کر آتے ہیں۔ اس لئے اگر رمضان کے انتظامات کے لئے میٹنگ بلائی جاتی ہے تو اس سے کافی سہولت ہوگی۔

The second issue which I have raised was about the fruit market. Now the season for mangoes will be coming. I know the matter is *sub judice*. But, this can be sorted out if the Government comes forward and gives the Patti Passbook to the Fruit Market which has been established at Pahadi Shareef. Also I had spoken about the IT Park. That also hasn't been spoken about by the Hon'ble Chief Minister saheb. I have also spoken about the two bedroom houses which were allotted to the beneficiaries. In spite of being getting the allotment letter and their names being in the list, they have not yet been handed over with the keys. I have also mentioned about the old areas where GHMC Quarters and PWD Quarters were there and where we have carried out the construction. Those flats are also not handed over. I need a clarification on that. I have also spoken about food adulteration. Hon'ble Chief Minister saheb hasen't spoken anything about that. An important issue I had raised is about the traffic problem of Hyderabad City. I had requested for a meeting of City Legislators to be called so that we could give our suggestions regarding this. About the Wakf Board, the CBCID enquiry was ordered and I had requested to please speed-up the CBCID enquiry and place the report of CBCID. About that also nothing has been told. I have also spoken about the religious tourism and pilgrimage. There is a need for provision for including the famous Gurudwaras of the City, also the famous Churches like the Medak Church and also the Parsi Temples and also the Shia community Tabarrukats at Bibi ka Alaawa, Khilwath Mubarak, Ashoor Khana, Alaawa Sartok and also the famous Dargahs can be included therein. So, Hon'ble Chief Minister has not spoken about that. Sir, I have also requested for speedy completion of Charminar Pedestrianisation Project. This Pedestrianisation Project was started in 1991 and still it is pending. I have also spoken about the summer contingency plan because summer is coming and then Ramzan is there. There are many unserved areas in the City where there is a scarcity of water. So, every time in summer and Ramzan time, the HMWS&SB

gives some special tankers for supply of water to the identified localities and also few mosques. So, I request that a meeting on this may be called. I have also spoken about Yuva Vikasam guarantee and Vidya Bharosa cards with financial assistance of Rs.5.00 lakhs. Hon'ble Chief Minister has not spoken anything about that. I have also spoken about the Praja Palana applications which were received for ration cards. I would like to know as to how many applications were received for issue of new ration cards now, apart from the applications pending before the present Government. Sir, lastly, I would like to know from the Hon'ble Chief Minister, I haven't spoken, but I am speaking right now about Kaleswaram Project. Sir, the Telangana High Court has expressed its inability to spare a Sitting Judge for Judicial Enquiry. Now, I would like to know which enquiry the Government is going to order. Are they going to go for a CBI enquiry? Because we need to find out. So many allegations we are reading like this happened and that happened. So, I think it is the need that an enquiry should be ordered, if not CBI, at least CB CID or through a retired Judge. But there has to be an enquiry so that the truth comes out. I need the clarifications about this.

آخر میں میں نے ایک اہم مسئلہ اٹھایا تھا کہ مہنگائی بڑھ رہی ہے۔ چاول، تیل، دال وغیرہ کی قیمتیں بڑھ رہی ہیں اور غریب اور اوسط درجہ کے لوگ پریشان ہیں۔ اس تعلق سے بھی میں نے کہا تھا لیکن سی ایم صاحب اس پر خاموش رہے۔ میں امید کرتا ہوں کہ میں نے جو مسائل اٹھائے ہیں، سی ایم صاحب اس تعلق سے جواب دیں گے۔ رمضان سے پہلے ہمارے پاس شب براءت بھی آئے گی۔ اس کے لئے بھی میں چاہوں گا کہ خصوصی انتظامات کئے جائیں کیونکہ اس رات لوگ قبرستان کو جاتے ہیں اور اپنے مرحومین کی قبروں پر پھول چڑھاتے ہیں ۔ میں پھر سے آپ کے ذریعہ حکومت سے گزارش کروں گا کہ وہ رمضان کے انتظامات کے لئے میٹنگ کا اعلان کرے اور میں نے جو مسائل اٹھائے ہیں ان کا جواب دے۔

میں نے اردو کے تعلق سے بھی کہا تھا کہ اردو کو دوسری سرکاری زبان کا موقف دیا گیا ہے۔ سرکاری دفاتر میں، وزراء کے دفاتر میں اور ہر جگہ پر اردو کے چلن کو زیادہ سے زیادہ عام کرنے کے لئے میں نے جو ضروری اقدامات کرنے کا مطالبہ کیا اور سرکاری زبان کمیشن میں اردو داں کے تقرر کا مطالبہ کیا، میں چاہوں گا کہ سی ایم صاحب اس تعلق سے بھی جواب دیں۔ شکریہ۔

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:- వాస్తవానికి అక్బరుద్దీన్ ఓవైసీ గారు చాలా విషయాలను ప్రస్తావించారు. ఒక ప్రత్యేక మైన సమావేశాన్ని ఏర్పాటు చేసి వీటన్నిటిపైన వివరణ ఇద్దామనుకున్నాము. అయితే వారు ప్రస్తావించారు కాబట్టి మీద్వారా అక్బరుద్దీన్‌గారికి, వారి ఎంఐఎం పార్టీకి కొన్ని వివరాలు పూర్తిగా ఇవ్వదలచుకున్నాము.

జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం, ఇ.డబ్ల్యు.ఎస్, వ్యాంబే హౌసింగ్ స్కీముల క్రింద ఉన్న ఇళ్ళన్నీ కూలిపోయి శిథిలావస్థలో ఉన్నాయి. జి.హెచ్.ఎం.సి దగ్గర నిధులు లేకపోవడం వల్ల హెచ్.ఎం.డి.ఎ నుంచి వంద కోట్లు ఇప్పటికే ఏర్పాటుచేయడం జరిగింది. జి.హెచ్.ఎం.సి కూడా వాటి పునరుద్ధరణ కోసం రూ.206 కోట్ల వ్యయంతో కూడుకున్న వివరణాత్మక అంచనాలను రూపొందించింది. పనులు త్వరలోనే ప్రారంభిస్తాం.

ఓల్డ్ సిటీ కృష్ణాజలాల విషయంలో కూడా వారు ప్రస్తావించారు. రిపేర్లు చేసినపుడు మధ్యలో కొంత అంతరాయం కలిగింది. పూర్తి స్థాయిలో కృష్ణానదీజలాలను ఓల్డ్ సిటీలో ఇవ్వడానికి కూడా మేము ముందుకువచ్చాము. చాంద్రాయణగుట్ట ఏరియాకి సంబంధించిన సివరేజ్ నెట్ వర్క్ విస్తరణ, అభివృద్ధి సేవలు బలోపేతం చేయడానికి ప్రభుత్వం రూ.301 కోటి రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. దీనికోసం జి.ఓ.నెం.544 తేది.05.08.2023 నాడు జారీ చేసింది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు టెండరు ప్రక్రియ కొనసాగుతుంది. ఈ ప్రక్రియను త్వరలోనే పూర్తి చేసి రెండు సంవత్సరాలలో పని పూర్తి చేస్తాము.

6.20 సా. అధ్యక్షా, వేసవిలో నీటి ఎద్దడి గురించి కూడా వారు ప్రస్తావించారు. దానికి అవసరమైన నీటి సరఫరా, డిమాండ్లను తీర్చడానికి కావలసిన నీటి పంపింగ్‌కు అత్యవసరమైన ఏర్పాట్లను చేశాము. అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటాము.

GHMC کے ذریعہ رمضان کے لئے سب کچھ انتظامات کرنے کے لئے ریاستی حکومت نے پانچ کروڑ روپے بجٹ منظور کئے۔ حکومت جلد سے جلد ٹنڈر بلوا کر وہ کام کرنے کے لئے پوری طرح سے تیار ہے۔ HMWS&SB رمضان کے موقع پر پینے کے پانی کی سربراہی کے کام میں لگا ہوا ہے۔ آپ نے سچ کہا کہ الیکشن کوڈ آجائے تو رمضان کے بارے میں ہم کوئی review نہیں کر سکتے، یہ ہمیں بھی معلوم ہے۔ اسمبلی کا یہ سیشن ختم ہوتے ہی ہم سارے ایم ایل ایز کو بلا کر ایک خصوصی میٹنگ منعقد کریں گے اور آپ لوگ جو بھی مسئلہ اٹھائیں گے، اس کو حل کرنے کے لئے میں اپنے عہدیداروں کو احکام جاری کر دوں گا۔ اسی طرح آج جاگنے کی رات ہے۔ ہم alrealdy پولیس کمشنر اور متعلقہ محکموں کو رات دیر تک دکانات کھلی رکھنے کے لئے احکامات دے چکے ہیں۔ کسی کو تکلیف نہ ہو اس کے لئے دو دن پہلے ہم نے ہماری چیمبر میں review کیا۔ آج رات کسی کو تکلیف نہ ہوگی۔ آپ کے بھروسہ کے لئے میں یہیں سے اپنے عہدیداروں کو ہدایت دیتا ہوں خاص کر سٹی پولیس کمشنر، جی ایچ ایم سی کمشنر اور پرنسپل سکریٹری، MA&UD کو، کہ آج رات کسی کو تکلیف نہ ہو۔ اس کے لئے ہم ہر چیز کا انتظام کر رہے ہیں۔

ఇంకా పాతబస్తీకి సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయి. SRDP నిధులుగాని లేదా మెట్రోకి సంబంధించి, గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు 75 కిలోమీటర్ల వరకు పనుల కొరకు టెండర్లు పిలిస్తే, 69.5 కిలోమీటర్ల వరకే పని చేశారు. ఐదున్నర కిలోమీటర్లు, గౌలిగుడా బస్టాండ్ నుండి ఫలక్‌నుమా వరకు వేయవలసిన మెట్రో రైల్‌ని ఎల్ అండ్ టి సంస్థ నిర్మించలేదు. దానికి సంబంధించిన .....

پچھلی حکومت نے 75 کلومیٹرس تک میٹرو ریل کے لئے ٹنڈر بلوایا اور وہ کام ایل اینڈ ٹی کے حوالہ کیا، مگر ان لوگوں نے صرف 69.50 کلومیٹرس تک ہی میٹرو ریل کا کام کیا جبکہ گولی گوڑہ بس اسٹانڈ سے فلک نما تک پرانے شہر میں میٹرو ریل کا جو کام کرنا تھا، انہوں نے نہیں کیا۔ ہماری حکومت آتے ہی ہم نے میٹرو ریل اور شہر حیدرآباد کے بارے میں جائزہ لیا۔ آج میں یقین اور ذمہ داری سے کہنا چاہتا ہوں کہ گریٹر حیدرآباد میں غریب لوگوں کے لئے میٹرو ریل کی بہت ضرورت ہے۔ اسی لئے گولی گوڑہ سے فلک نما، فلک نما سے چندرائن گٹہ تک میٹرو ریل چلانے کے لئے ہم ہدایت دے چکے ہیں۔ اسی طرح ناگول سے ایل بی نگر اور ایل بی نگر سے اویسی ہاسپٹل تک اور اویسی ہاسپٹل سے چندرائن گٹہ اور چندرائن گٹہ سے پی سیون روڈ تک اور وہاں سے راست انٹرنیشنل ایرپورٹ تک ہم میٹرو ریل کو لے جا رہے ہیں۔ اسی طرح ایل بی نگر سے حیات نگر تک ہم میٹرو ریل لے کر جا رہے ہیں۔ ایسے ہی کوکٹ پلی سے آگے چندا نگر سے لے کر بی ایچ ای ایل اور راجیند را پورم تک بھی ہم لے جانے کی کوشش کر رہے ہیں۔ ہم گچی باولی ہائی ٹیک سٹی سے لے کر، یعنی ویرو جنکشن سے جہاں امریکہ کا کونسلیٹ سنٹر ہے، وہاں تک بھی حکومت تلنگانہ نے اسے آگے لے جانے کے لئے منظوری دی۔ یہ سارے representations ہم مرکزی حکومت کے اربن ڈیولپمنٹ منسٹر کو دے چکے ہیں۔ ہم مرکزی حکومت سے negotiate کر رہے ہیں کیونکہ اس کے لئے بجٹ مرکزی حکومت کو دینا ہے۔ اسی لئے ہم کوشش کر رہے ہیں کہ مرکزی حکومت سے کچھ پیسے لے کر اس میٹرو ریل کو آگے لے جانے کے لئے کام کر رہے ہیں۔ حیدرآباد شہر کے لئے گزشتہ میٹرو ریل کا کام بھی ہم ہی نے کیا تھا اور آج یہ بھی میٹرو ریل کا کام ہم ہی کر رہے ہیں۔ اس سے پہلے کی حکومت نے کندوکور میں فارما سٹی کے بارے میں جو کہا، وہاں پر اچھی ترقی لانے کے لئے ایرپورٹ سے لے کر کندوکور میں فارما سٹی کے لئے جو جگہ حاصل کی گئی ہے، وہاں تک بھی میٹرو ریل کو لے جانے کی ہماری کوشش ہے۔ اکبر صاحب! آپ کو حیدرآباد شہر کی ساری جانکاری ہے کیونکہ آپ سات مرتبہ یہاں سے ایم ایل اے کا الکشن جیت چکے ہیں۔ یہ heritage precincts یعنی قلی قطب شاہ ٹومبس سے لے کر چار مینار تک بہت سارے بڑے خوبصورت محلات ہیں۔ ان کو دیکھنے کے لئے ساری دنیا سے لوگ آ رہے ہیں۔ اسی لئے موسی ریور فرنٹ کے نام سے موسی ندی کی ترقی کے لئے ہم نے ایک بہت بڑا پراجیکٹ بنایا۔ اسی سلسلہ میں ہم لوگ حکومت کی جانب سے لندن روانہ ہوئے تھے اور اکبر صاحب! آپ بھی ہمارے ساتھ شامل ہوئے تھے۔ جو ماہرین ہیں، ان کے ساتھ ہماری میٹنگ ہوئی تھی۔ اسی لئے عثمان ساگر اور حمایت ساگر سے لے کر ناگول سے آگے 55.50 کلومیٹرس تک موسی ندی کو ترقی دینے کے لئے ہماری حکومت پوری کوشش کر رہی ہے۔ اس کے لئے آپ لوگوں کی مدد ضروری ہے۔ ہم آپ کی مدد لیں گے۔ ہم حیدرآباد شہر کو بہت خوبصورت شہر بنائیں گے۔ یہاں بنگلور، دہلی، ممبئی وغیرہ سے ہم لوگ مقابلہ نہیں کرنا چاہ رہے ہیں۔ ہم پوری دنیا میں ہمارے شہر حیدرآباد کو بہت خوبصورت شہر بنانا چاہ رہے ہیں۔ آؤٹر رنگ روڈ ہمارے ہی وقت میں ہم ہی نے بنایا تھا۔ انٹرنیشنل ایرپورٹ ہم ہی نے بنایا تھا۔ میٹرو ریل ہم ہی نے بنایا ہے۔ کرشنا ندی سے حیدرآباد تک پینے کا پانی لانے کے لئے اکبر الدین اویسی صاحب اور جنا ردھن ریڈی صاحب نے اسی اسمبلی میں چیخ چیخ کر شہر حیدرآباد کے لوگوں کے لئے پینے کے پانی کا مسئلہ اٹھایا تو کانگریس پارٹی نے کرشنا ندی سے پانی لانے کا انتظام کیا۔ اسی طرح گوداوری ندی سے بھی شہر حیدرآباد کے لئے پینے کا پانی ہم ہی نے

لایا۔ آگے بھی ہماری ذمہ داری ہے۔ میں میری حکومت کی طرف سے تلنگانہ کی چار کروڑ عوام کو یہ یقین اور بھروسہ دلانا چاہتا ہوں کہ ہم لوگ شہر حیدرآباد کو اگلے لیول پر لے کر جانے والے ہیں۔ اسی لئے حیدرآباد میں آؤٹر رنگ روڈ کے اندر جو شہر ہے، وہ اربن تلنگانہ، آؤٹر رنگ روڈ سے لے کر نئے رنگ روڈ کو بنانے کے لئے جو تیاری ہو رہی ہے، وہ سیمی اربن تلنگانہ اور ریجنل رنگ روڈ سے لے کر تلنگانہ کی سرحد تک کے علاقہ کو رورل تلنگانہ کہا جائے گا۔ اکبر صاحب! ہم لوگ 2050، ماسٹر پلان بنانے کے لئے کوشش کر رہے ہیں۔ ہم لوگ تلنگانہ کے لئے ایک بڑا نقشہ لے کر آنے والے ہیں۔ تلنگانہ کو دنیا کی سب سے خوبصورت جگہ بنانے کے لئے ہماری کوشش جاری رہے گی۔ ہم نے جو بھی اچھا کیا، آپ نے اس کی تعریف کی۔ اس کے لئے میں آپ کا شکریہ ادا کرنا چاہتا ہوں۔ آپ الیکشن کے موقع سیاسی طور پر کچھ بھی بول سکتے ہیں۔ حکومت بنانے کے بعد حکومت کو چلانے کے لئے اور اپنی ریاست کو آگے ترقی دلانے کے لئے ہم لوگوں کی کوشش جاری رہے گی۔ میں آپ کا تعاون ضرور لوں گا۔ آپ نے جتنے مسائل اٹھائے، میرے پاس ان سب کا ریکارڈ ہے۔ جو بھی مسائل بچے ہوئے ہیں، ان کے حل کے لئے میں ایک الگ میٹنگ بلاؤں گا۔ میں آپ کے ساتھ الگ میٹنگ لوں گا، بی جے پی کے ایم ایل ایز کو الگ بلاؤں گا۔ میں کے سی آر صاحب کو بھی یہیں سے دعوت دے رہا ہوں، KCR ji also as a learned, senior and experienced Member of this House, تلنگانہ کی ترقی کے لئے ان کا بھی جو مشورہ ہے، ہم لوگ لے لیں گے۔ ان کو بھی ہم welcome کر رہے ہیں۔ اکبر صاحب! ہم لوگوں نے اسپیکر کی اجازت سے یہ طے کیا۔ بہت سارے چھوٹے چھوٹے اضلاع میں بڑے بڑے کلکٹریٹس بنائے گئے ہیں، ہمارے وینکٹ ریڈی صاحب چیخ چیخ رہے ہیں کہ ہمارا اتنا بڑا شہر ہے، جس میں ایک کروڑ سے زیادہ لوگ ہیں، لیکن حیدرآباد شہر اور ضلع کے لئے مناسب کلکٹر آفیس نہیں ہے۔ حیدرآباد کلکٹر کے تحت جتنے بھی آفیس ہیں، وہ

الگ الگ مقامات پر ہیں۔ اگر کسی کو بلایا جائے تو وہ دوسرے دن آتا ہے۔ ٹرافک جام میں وہ چلتے چلتے آئے تک پورا دن ختم ہو جارہا ہے۔ اسی لئے ہمارے وینکٹ ریڈی صاحب اور ان کے آفیسرس گزارش کررہے ہیں کہ شہر حیدرآباد کے لئے ایک اچھا multi purpose Collectorate بنایا جائے۔ اکبر صاحب! شہر حیدرآباد کے لئے ایک اچھا اور شاندار کلکٹر آفیس بنانے کے بارے میں اس موقع پر آپ لوگوں کو بھروسہ دے رہا ہوں۔ اسی لئے ہم چھپا کر کوئی کام کرنے کے بارے میں نہیں سوچ رہے ہیں۔ ہم سب کے سامنے یہیں پر مباحث منعقد کریں گے۔ ہم تلنگانہ کے لئے جو بھی اچھا سوچ سکتے ہیں، اگر ہماری سوچ سے بھی آگے آپ کی سوچ ہو تو بے شک ہم آپ کی مدد لیں گے۔ اس میں تو آگے پیچھے ہونے کا کچھ نہیں ہے۔ اسی لئے میں اکبر صاحب کو یہ یقین دلانا چاہتا ہوں کہ ہم ہر چیز میں آپ کی مدد لے کر تلنگانہ کی ترقی کے لئے کوشش کریں گے۔ شکریہ۔

శ్రీ కూనంనేని సాంబశివరావు:- అధ్యక్షా, ప్రాజెక్టులకు సంబంధించి మంచి విజ్ఞానదాయకమైన చర్చ జరిగింది. అలాగే ముఖ్యమంత్రిగారు కూడా చాలా మంచి వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా నేను కొన్ని సూచనలు చేయాలనుకుంటున్నాను.

6.30 సా. ఈ రాష్ట్ర ప్రయోజనాలైన కృష్ణా జలాలకు సంబంధించిన అంశం. అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా మన తెలుగు సోదరులే ఉన్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య కూడా సత్సంబంధాలు ఉన్నట్లుగా మనకు తెలుస్తున్నది. అంతకు ముందు కేసీఆర్‌గారికి జగన్‌మోహన్‌రెడ్డిగారికి చాలా మంచి సంబంధాలు ఉండేవి. అలాగే రేవంత్‌రెడ్డిగారికి, జగన్‌మోహన్‌రెడ్డిగారికి కూడా పెద్ద వైరుధ్యాలైతే ఏమి లేవు. ఎక్కువగా జగన్‌మోహన్‌రెడ్డిగారికి, కేసీఆర్‌గారికి బాగా అనుబంధం ఉన్నది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిగారు కేసీఆర్‌గారికి తమ్ముడో శిష్యుడవుతారో నాకు తెలియదు. ఇరు రాష్ట్రాలు కలిసి మాట్లాడి ఈ పరిష్కారం చేసుకుంటే మంచిది. అలా కాకుండా అలిగేషన్స్ అండ్ కౌంటర్ అలిగేషన్ పెట్టుకోవడం అనేది మంచిది కాదని నా అభిప్రాయం.

ప్రజావాణి సందర్భంగా అసలు ఎన్ని అప్లికేషన్లు వచ్చాయి? మొత్తం రాష్ట్రంలో కోటీ ఇరవై ఎనిమిది లక్షల అప్లికేషన్లు వచ్చాయని అన్నారు. జిల్లాల్లో వచ్చిన అప్లికేషన్లకు పెద్ద ఇబ్బంది లేదు అక్కడి కలెక్టర్లు బాధ్యత వహిస్తారు. ఇక్కడ ప్రజావాణి దగ్గరకు వచ్చిన అప్లికేషన్లకు తిరిగి ..... ఇంతకు ముందు ఒక సాంప్రదాయం ఉండేది. జీఏడి నుంచి కానీ లేకపోతే ఆయా మంత్రిత్వ శాఖల నుంచి ఎవరైన ఒక రెప్రజెంటేషన్ చేస్తారో దాని స్టేటస్ తెలియజేసి తిరిగి ఉత్తరం పంపించే సాంప్రదాయం ఉండేది. అది నేను ఈ మధ్య కాలంలో చూడడం లేదు. అది పరిపాలనపరమైన సౌలభ్యం కనుక దానిని పాటించాలని నేను కోరుతున్నాను. ఒక్కమాట చెప్పి నేను సెలవు తీసుకుంటాను.

ఇంతకు ముందు కొన్ని అంశాల మీద ప్రస్తావన చేశాము. ముఖ్యమంత్రిగారు నోట్ చేసుకున్నామని చెప్పారు. వాటి మీద కొద్దిగ సీరియస్‌గా తీసుకోవాలి. మీరు అన్ని విషయాలకు పాయింట్ టు పాయింట్ వివరణ ఇవ్వాల్సిన పని లేకపోయినా మీ అధికారులు రాసిన దాన్ని మీరు గమనంలోకి తీసుకుని వాటిని పరిష్కరించి, నేను చేసిన ఆరోపణల పైన విచారణ చేయించడానికి మీరు సిద్ధపడాలని కోరుతున్నాను.

ఆఖరిగా.. మా దగ్గర స్పాంజ్ ఐరన్ పరిశ్రమ ఉంది. ఒకప్పుడు అది దక్షిణ ఆసియాలోనే పెద్ద పరిశ్రమ. 500 ఎకరాలలో ఉంటుంది. దాన్ని ఎన్ఎమ్‌డిసి తీసుకుని ఇప్పుడు క్లోజ్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. బయ్యారంలో ఉన్న ఐరన్ ఓర్‌ను బేస్ చేసుకుని, అది రా మెటీరియల్‌గా పనికి వస్తుందని ఆ స్పాంజ్ ఐరన్ పరిశ్రమని అప్పుడు ప్లాన్ చేశారు. మనకేమో విభజన చట్టంలో బయ్యారం స్టీల్ ప్లాంట్ ఇస్తామని చెప్పి అంగీకరించబడింది. అది కూడా అడుగు ముందుకు పడడం లేదు. స్టీల్ ప్లాంట్ అయినా రావాలి లేకపోతే ఆ బయ్యారం ఐరన్ ఓర్‌ను ఎన్ఎమ్‌డిసి ఆధ్వర్యంలోని స్పాంజ్ ఐరన్ ప్లాంట్‌కు లింక్‌అప్ చేయడం ద్వారా రెండు ప్రాంతాలను కూడా బ్రతికించే చర్య తీసుకుంటే తెలంగాణలో కొన్ని వేల మందికి ఉపయోగంలోకి వచ్చి ఉపాధి కల్పించబడుతుందని నేను గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళుతూ ఈ అంశాలపైన శ్రద్ధ పెట్టాలని నేను కోరుతున్నాను.

MR.SPEAKER:- There are no amendments to the Motion of Thanks to the Address by the Governor.

(ఈ దశలో కొంత మంది బీఆర్ఎస్ పార్టీ సభ్యులు వారి స్థానాల్లో నిలబడి ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

The question is:

"That the following Motion moved by Sri Vemula Veeresham and seconded by Sri Yennam Srinivas Reddy is before the House."

That an Address be presented to the Governor as follows:-

"That the Members of Telangana Legislative Assembly assembled at this Second Session are deeply grateful to the Governor for the Address which she has been pleased to deliver to the Members of Third Telangana Legislative Assembly on 08.02.2024."

Those who are for the Motion, please say 'Ayes',

Those who are against, please say 'No'.

"Ayes have it", "Ayes have it",

The Motion is carried.

సభను రేపు అనగా శనివారం, ఫిబ్రవరి 10, 2024 మధ్యాహ్నం 12.00 గంటలకు తిరిగి సమావేశం అగుటకు వాయిదా వేస్తున్నాను. ధన్యవాదాలు.

(The House then adjourned at 6.35 P.M. to meet again on Saturday, the 10th day of February, 2024 at 12.00 Noon.)

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”